UNIVERSAL
LIBRARY
OU_204403
UNIVERSAL
LIBRARY

ఆంధ్ర గ్రంథ రత్నాకరము, ౬వ రత్నము.

భీష్మ.

నాటక రచనా ధురంధరులగు

శ్రీ ద్విజేంద్రలాల్ రాయుల

బంగాళీ గ్రంథమునకు

అనువాదకర్తలు,

జంధ్యాల శివన్న శాస్త్రిగారు

ప్రకాశకులు

ఆంధ్ర గ్రంథ రత్నాకర

కార్యాలయము,

గుడివాడ.

1926.

కాపీరైటు రిజిష్టరు.

చందాదార్లకు 1—0—0] [ఇతరులకు రు 1—4—0

౧౪ ,, ఉప్పలపాటి నాగయ్యగారు, గురజ
౧౫ ,, జొన్నలగడ్డ శ్రీరామచంద్రయ్యగారు, గుడివాడ.
౧౬ ,, రాళ్ళభండి కుటుంబరావుగారు, బల్లిపఱ్ఱు.
౧౭ ,, చాపరాల వెంకటాద్రిగారు, కోడూరు.
౧౮ ,, గూడవల్లి గోపాలకృష్ణయ్య అండ్ బ్రదర్సు
౧౯ ,, శిష్టా లక్ష్మీపతిసోమయాజులుగారు
౨౦ ,, డా సి. కే. దుర్గాప్రసాదరావుగారు గుడివాడ.

పోషకులు.

౧ ,, కందూరు వరాహలక్ష్మీనృసింహంగారు
౨ ,, సింగలి కుటుంబరావుగారు, లింగాల.
౩ ,, కూచిభట్ల వెంకటాచలపతిశాస్త్రిగారు కొర్నిపాడు.
౪ ,, గో॥ భా॥ రామచంద్రరావు దొరగారు, ఉంవభద్ర
౫ ,, యలమంచలి నాగయ్యగారు, నూజెల్ల
౬ ,, శిరిపురపు వెంకటరత్నంగారు, ఎలమఱ్ఱు.
౭ ,, కోనేరు నారాయణరావుగారు బార్లపూడి
౮ ,, అట్లూరు వెంకటపతిగారు, చవుటపల్లి.
౯ ,, పాటిబండ్ల సీతారామయ్యగారు, ఆరుకొలను.
౧౦ ,, సీతంరాజు హనుమంతరావుగారు, జువ్వనపూడి.
౧౧ ,, కూరాడ వెంకటాచలంగారు, కూరాడ.
౧౨ ,, మొవ్వ భూషయ్యగారు, ముకునూరు
౧౩ ,, పర్వతనేని గంగయ్యగారు, పోలుకొండ.
౧౪ ,, శివలెంక మల్లికార్జునరావుగారు. పెసరమిల్లి.
౧౫ ,, చెలసాని వెంకటరత్నంగారు, చిరుచింతల.
౧౬ ,, వల్లభనేని చౌదరయ్యగారు, గొలివేపల్లి.
౧౭ ,, వల్లభనేని రామశాస్త్రులుగారు, డిటో
౧౮ ,, శింగవరపు రామయ్యగారు, కొమరవోలు.
౧౯ ,, పొట్లూరి సీతయ్యగారు, డిటో

౨౦ ,, ముదునూరు గురురాజుగారు, గుడివాడ.
౨౧ ,, పొట్లూరి వెంకటరత్నంగారు, డిటో
౨౨ ,, హరి గుండేరావుగారు, కల్వపాముల.
౨౩ ,, మానికొండ కుటుంబరావుగారు, ఉరుటూరు.
౨౪ ,, కోవెలమూడి పరంధామయ్యగారు, కోలవెన్ను.
౨౫ ,, ఈడుపుగంటి సీతయ్యగారు, నందివాడ.
౨౬ ,, కొత్తపల్లి రామకుటుంబయ్యగారు, గుడివాడ.
౨౭ ,, బ్రహ్మభొట్ల పట్టాభిరామశర్మగారు, డిటో
౨౮ ,, రాజ వెంకట్రామయ్యగారు, పసుమర్రు
౨౯ ,, నూకల వీరరాఘవయ్యగారు, కానుమోలు.
౩౦ ,, పోతిన శ్రీనివాసరావుగారు, బెజవాడ.
౩౧ ,, అడుసుమిల్లి వెంకటకృష్ణయ్యగారు, చిరుచింతల
౩౨ ,, ఉప్పులూరి ఆదినారాయణమూర్తిగారు గుడివాడ.
౩౩ ,, తిపిర్నేని సుబ్రహ్మణ్యంగారు, డిటో
౩౪ ,, పరిమి వెంకటపిచ్చయ్యగారు, వడాలి.
౩౫ ,, కొల్లి చినవెంకటరామయ్యగారు, అప్పికట్ల.
౩౬ శ్రీమతి వల్లూరికల్లి కనకదుర్గమ్మగారు, వేల్పూరు.
౩౭ మ॥ రా॥ శ్రీ॥ పిసికెల సూర్యనారాయణగారు, పునాదిపాడు.
౩౮ ,, పాలకుర్తి వాలేశంగారు పాలపర్రు.
౩౯ ,, గూడూరు మల్లికార్జునరావుగారు, వంగూరు.
౪౦ ,, కోడూరు రంగయ్యగారు, కోసూరు.
౪౧ ,, అడుసుమిల్లి కృష్ణయ్యగారు, డిటో
౪౨ ,, కొండపల్లి నారాయణస్వామిరెడ్డిగారు, జొన్నపాడు.
౪౩ ,, కొడాలి వీరభద్రయ్యగారు, చినపారుపూడి.
౪౪ ,, కరెడ్ల రామయ్యగారు, గుడివాడ.
౪౫ ,, గూడవల్లి రామబ్రహ్మంగారు, బెజవాడ.

ఇంతవఱకు చందాసొమ్ము బాకీయున్న పోషకులు దయచేసి వెంటనే చెల్లింపఁ బ్రార్థితులు. నం॥ శివరావు

సంపాదకుఁడు.

భూమిక.

సుమారు మూడుసంవత్సరములకు పూర్వమే నేనీనాటకమును బంగాళీభాషనుండి తెనిఁగించి కృష్ణాపత్రికలోఁ బ్రకటింపఁజేసితిని. కొన్ని నాటకసమాజములవారు దీనిని గ్రంథరూపమునఁ బ్రకటింపుఁడని కోరుటయు నింతదనుక ఆంధ్రగ్రంథ రత్నాకరమువారు ద్విజేంద్రుని చారిత్రికనాటకములనే ప్రచురింపుచు నిపుడు ఆతని పౌరాణిక నాటకములలో నగ్రగణ్యమగు నీ 'భీష్మ' ను బ్రకటింపవలెనని తలంచుటయు నేతద్గ్రంథప్రకాశమునకు హేతువులయ్యెను.

చరిత్రానుసరణము నాటకమునకుఁ బ్రధానముగాదను నంశమును సంస్కృతాలంకారికులును ఒప్పుకొనిరి. చరిత్రవిరుద్ధవిషయములు సంస్కృతనాటకమునందు పెక్కుగలవు, కాని యస్వాభావికతకునందు పర్యాప్తమగు స్థానముగలదు. అనైసర్గికమగు గుణైకవర్ణనముకన్న మానవసహజమగు దౌర్బల్యముతోడి క్రమవికాసజీవితమే ఆదర్శపాత్రముల చరిత్రము నుజ్జ్వలముఁజేయునని ద్విజేంద్రుని తలంపు. (కాళిదాసభవభూతులు చూడుడు.) తక్కునాటకములందువలె ద్విజేంద్రుఁడు ఈ నాటకమందును తనసహజప్రతిభాలబ్ధమగు స్వాతంత్ర్యమును పూర్తిగ నుపయోగించెను. సత్యవతి తనకన్యావస్థలో ధర్మభ్రష్టయగుటయు ఋషివరముచే ననంతయౌవనయగుటయు భారతప్రసిద్ధములే. దానినాధారముగఁగొని ద్విజేంద్రుఁడు మానవసహజములగు నామెయుత్థానపతనములను చిత్రించెను. భీష్మ పతనవార్తవిని నిమేషములో ఆమె వృద్ధయగుటయు ద్విజేంద్రుని సృష్టియే. ఇట్లే భీష్ముని యాదర్శమును అత్యున్నతముగఁ జేయుటకును కవి కల్పనను స్వీకరించెను. భీష్ముని యాదర్శమునింతకంటె నుజ్జ్వలముచేయుటకు మఱియొకరికి సాధ్యముగాదు. ఇట్టి యాదర్శనాటకములఁ బ్రయోగించి ఆంధ్రనాట్యరంగమునున్నతదశకుఁ దెచ్చుట నాటకాభిమానుల కర్తవ్యము. ఈనాటకము ప్రదర్శించుటకు పెద్దదని భావించువారు కథాంశమునకు బాధలేని కొన్నిదృశ్యములను తగ్గించి మొదటినుండి చతుర్థాంకమందలి చతుర్థదృశ్యము వఱకును, ఆయంకాంతమందలి అంబాభీష్ముల భాషణములను గ్రహించి నాటకమును ముగింపవచ్చును.

జంధ్యాల శివన్నశాస్త్రి.

సమర్పణము.

సీ॥ జన్మమాదిగ బ్రహ్మచర్యవ్రతంబును
నిష్కళంకమ్ముగా నెఱపెనెవఁడు
దీనజనోద్ధార దీక్షితుండై తన
సర్వస్వమర్పింపఁ జాలెనెవఁడు
తానుపూనిన మహాకార్యమ్ము నెఱవేఱు
దక్షదృఢాత్ముఁడై దనరునెవఁడు
జగదీశుపూజ, ప్రజాహితసేవయు
సమమని యొకభంగి సలుపునెవఁడు

గీ॥ అమలహృదయుఁడు నాదు శ్రేయోభిలాషి
రమ్యనిజవంశ కైరవారామచంద్రు
డయిన గూడూరి రామచంద్రార్యవర్యు
పాణిపంకేరుహముల నర్పణముసేతు॥

జంధ్యాల శివన్నశాస్త్రి.

పాత్ర సూచిక.

—• పురుషులు. •—

శంతనుఁడు — హస్తినాపురము రాజు.

భీష్ముఁడు
చిత్రాంగదుఁడు } శంతనుని పుత్రులు
విచిత్రవీర్యుఁడు

మాధవ్యుఁడు — శంతనుని నర్మసఖుఁడు

శాల్వుఁడు — సౌభరాజు

వ్యాసుఁడు, దాశరాజు, మంత్రి, కాశీరాజు, పాండవులు కౌరవపక్షమువారు, శివుఁడు, శ్రీకృష్ణుఁడు, పరశురాముఁడు.

—• స్త్రీలు. •—

అంబ
అంబిక } కాశీరాజు కూతుళ్ళు
అంబాలిక

గాంధారి — కౌరవుల తల్లి

కుంతి — పాండవులతల్లి

సునంద, దాశరాజ్ఞి, వేశ్యలు, మొదలగువారు.

భీష్మ.

ప్రథమాంకము.

ప్రథమదృశ్యము.

స్థానము - వ్యాసుని ఆశ్రమోద్యానము, సమయము—ప్రభాతము.

[వ్యాసభీష్ముల ప్రవేశము]

వ్యాస—

భూపాల - ఏకతాళము

నీమము, హితమును, అత్యద్భుతము నిరుపమము ॥నీమ॥
ప్రేమ నీరూపము— ప్రేమ నీధామము దేవా
ప్రేమ మంత్రరాశి— ప్రేమ సత్యభూత పూత ॥నీమ॥
మనుజులహిత సాధనము చేయుఁగ
ఘనదుసుఖము గాదాన మొసఁగుటయు
నిను గనుంగొనంగ మార్గము సుమ్మదె
నిఖిలలోక— భరణ శ్రీకర— రా ॥నీమ॥

వత్సా! ప్రేమరహస్యము చాల నగాధము.

భీష్మ- స్వామీ! నేను దాని నెచ్చట నన్వేషింపను?

వ్యాస— నీహృదయాంతరమందే యన్వేషింపుము

భీష్మ— నేను దాని నెవ్విధమునఁ బొందఁ గలను?

వ్యాస— వత్సా! సమాహితమనస్కుఁడవై చెవియొగ్గి వినుము. సుమధురమును, ఆచ్ఛాదితమును, ధ్రువమును, గాఢము నగు నాగంభీరగీతము నీహృదయమందే వినఁబడును.

భీష్మ— ఎచ్చట?— ఏమియు వినఁబడుట లేదు స్వామీ!

వ్యాస— తప్పక వినఁబడును. నేను నీకు దివ్యజ్ఞానము నిచ్చితిని. దేవవ్రతా! ఈమాటలు వినుము. హృదయవీణాతంత్రిపై

౧౪ ,, ఉప్పలపాటి నాగయ్యగారు, గురజ

౧౫ ,, జొన్నలగడ్డ శ్రీరామచంద్రయ్యగారు, గుడివాడ.

౧౬ ,, రాళ్ళభండి కుటుంబరావుగారు, బల్లిపఱ్ఱు.

౧౭ ,, చాపరాల వెంకటాద్రిగారు, కోడూరు.

౧౮ ,, గూడవల్లి గోపాలకృష్ణయ్య అండ్ బ్రదర్సు

౧౯ ,, శిష్ట్లా లక్ష్మీపతిసోమయాజులుగారు

౨౦ ,, డా సి. కే. దుర్గాప్రసాదరావుగారు గుడివాడ.

పో ష కు లు.

౧ ,, కుందూరు వరాహలక్ష్మీనృసింహంగారు

౨ ,, పింగళి కుటుంబరావుగారు, లింగాల.

౩ ,, కూచిభట్ల వెంకటాచలపతిశాస్త్రిగారు కొర్నిపాడు.

౪ ,, గో॥ భా॥ రామచంద్రరావు దొరగారు, ఉలవభద్ర

౫ ,, యలమంచిలి నాగయ్యగారు, నాగాజెళ్ల

౬ ,, శిరిపురపు వెంకటరత్నంగారు, ఎలమఱ్ఱు.

౭ ,, కోనేరు నారాయణరావుగారు బార్లపూడి

౮ ,, అక్కూరు వెంకటపతిగారు, చవుటపల్లి.

౯ ,, పాటిబండ్ల సీతారామయ్యగారు, ఆరుకొలను.

౧౦ ,, సీతంరాజు హనుమంతరావుగారు, జువ్వనపూడి.

౧౧ ,, కూరాడ వెంకటాచలంగారు, కూరాడ.

౧౨ ,, మొవ్వ భూషయ్యగారు, ముకునూరు

౧౩ ,, పర్వతనేని గంగయ్యగారు, పోలుకొండ

౧౪ ,, శివలెంక మల్లికార్జునరావుగారు. పెసరమిల్లి.

౧౫ ,, చెలసాని వెంకటరత్నంగారు, చిరుచింతల.

౧౬ ,, వల్లభనేని చౌదరయ్యగారు, గొలివేపల్లి.

౧౭ ,, వల్లభనేని రామశాస్త్రులుగారు, డిటో

౧౮ ,, శింగవరపు రామయ్యగారు, కొమరవోలు.

౧౯ ,, పొట్లూరి సీతయ్యగారు, డిటో

ఘము దేవవ్రతా!

భీష్మ— విదితమగుచు

వ్యాస— మనస్సు ... ... సామగానము జపింపు
ము. క్రమముగా నిసరిగమ మంత్రము స్పష్టముగ వినఁబ
డును, ప్రపంచమందలి సంగీతములన్నియు నీ మహాసంగీ
తమునందె సమైక్యమగును. ఈసామగానము
వేణునాదముతోఁ బ్రారంభమై శంఖనాదముగఁ బరిణమిం
చి సమాప్తినొందు ... జపింపుము.

భీష్మ— చిత్తము మహర్షీ!

మ॥ కలుషాచ్ఛన్న పదార్థ శోధకము, సత్కల్యాణసంసాధకం
బలి ... ... సత్యాగ్ని దీక్షమ్ము చే
నిల నాకున్నమ మొసంగిన మహర్షీ! శిష్యసంత్రాణ వ
త్సల! తత్సాధ్య ... దీవింపుమా॥

వ్యాస— ... దీవింపుమనాఁడు. నీవు తప్పక కృతకృత్యుఁ
డవుదువు ... ఆశ్రమము లోనికిఁ బో
దము. (ఇద్దరు నిష్క్రమించెదరు)

ద్వితీయ దృశ్యము

స్థానము— ... రేవు సాయంకాలము

(దాశరాజకన్యయగు సత్యవతి ప్రవేశించుచు.)

సత్య—

చ॥ ఇదుగో ... చరించుచున్నవి, పోల్చి ... భిత్తిపై
దనరెడు ... ... నీల ... ...
మ్మునఁ ... ... లెక్కకు మీఱుచు నిజో
పనతసితప్రభ ... ... నియ్యెడన్

ఆహా! నేఁడు నా కానందశోభాపూర్ణమగు సాయం
కాలము స్మృతికి వచ్చుచున్నది. యమునాజలమున నేనొం
టిమై నావ నడపుచుంటిని. చాయనచాయగల దీర్ఘకాయు

ముతో శోకమునిమగ్నుండు వద్దననియుఁబడి సుందరీ! నన్నావ లిద్దరికి నశ్యము. ప్రతిఫలముగా నాశీర్వాదము గొనుము అని ఆయన వేసిన గడ్డపు వెంట్రుకలు గాలికి కదలుచున్నవి. ఆయన స్వరము జాలిగను, దీనముగను ఉండెను అంత నేను నావను ఒడ్డుకుఁ బట్టించి యమ్మునిని నావ నెక్కించుకొంటిని. యమునాజలమున నావ నడచుచుండెను నేను సన్నని మాతచే నదీజలములఁ బ్రతిబింబితమగు సంధ్యారాగము జూచుచును, తరళ తరంగ సంగీతము వినుచును ఉంటిని ఇంతలో నాయువతిరిఁ జేయితగులుటచే నా గూఢ స్వప్నము భగ్నమయ్యెను తరువాత నొక —

(సఖి ప్రవేశము)

౧ స — ఇదిగో నమ్మా! మత్స్యగంధి యిచ్చటనేయున్నది

౨ స — ఏమె ఒంటరిగ నేయున్నది

3 — రమ్ము సఖీ! యింటికిఁ బోదము

౪ స — రమ్ము పోదము

సత్య — నేను వచ్చుచున్నాను. మీరు పొండు.

౧స — నవ్వులాటయా! నిన్నొక్కతెను ఇచ్చట విడచిపోదుమా?

సత్య — (కోపముతో) నేను చెప్పుచున్నాను మీరు పొండు.

౨ స — ఏల యిట్లు కోపగించెదవు సఖీ? మేమేమి తప్పుచేసితిమి?

సత్య — (శాంతముగా) మీరేమియుఁ దప్పు చేయలేదు. సఖులారా! నా యీ క్రోధమును క్షమింపుఁడు. (చేతులొగ్గును.)

3 స — రాజకుమారీ! అది యేమిపని?

సత్య — నిజముగ నన్ను క్షమింపుఁడు.

౪ స — మంచిది. క్షమించితిమి! ఇంటికి రమ్ము

సత్య — మీరు నన్ను ప్రేమించుచుంటిరా?

౧ స — (నవ్వి) ప్రేమింపుచుంటిమా? ఎవ్వరన్నారు?

౨ స — ప్రేమింపుచుంటిమా? నేడు — వట్టిది

3 స — ప్రేమింపుచుంటిమో లేదో యని అడుగుచుంటివా?

సత్య— నిజముగఁ బ్రేమింపుచోఁ బాపినియగు నీధీవరకన్యను ఏవగింపుఁడు.

౧ స— ఏమి అట్లనెదవు?

సత్య—మీ రేమని యెఱుఁగుదురా నే నెవ్వతెనో?

౨స—ఎఱుఁగుదుము. సత్యవతివి.

సత్య—ఇంక నేమని యెఱుఁగుదురా?

౩స—దాశరాజకన్యవు, అనంతయౌవనవు.

సత్య—ఇంక నేమైన?

౪స—ఇంతయే. ఇంక మేమేమియు నెఱుఁగము

సత్య—అయితే మీ కేమియు తెలియదు. ఇంక తెలియఁబోదు. పొండు ప్రియసఖులారా! అందఱు నింటికిం బొండు. నేను రాను

౧స—ఏమి?

సత్య—నేను చెప్పను

౨స—ఏమి?

సత్య—ఈ 'ఏమి' కి సరియైనజవాబు ఎన్నటికిని బొందఁజాలరు. పొండు. ఇంటికి పొండు నేను రాను నా కిల్లువాకిలి యేమియు లేదు (ఏడ్చును)

౧స—ఏల యేడ్చెదవు సఖి?

సత్య—లేదు లేదు మీరు పొండు.

౨స—ఏమి సమాచారము?

(సత్యవతి యూరకొనును.)

౩స—మత్స్యగంధీ! ఊరకొంటివి ఏమి ఆలోచించుచుంటివి?

సత్య—ఏమియు లేదు.

౪స—చెప్పవా?

సత్య—ఏమి ఆలోచించుచుంటినో నాకే తెలియదు.

౩స—చెప్పవుగాదు సఖి?

౪స—నీ వెప్పుడు సుందరప్రభాతసమయమున దూరమున గనుపట్టు

[illegible] శమాలికల నుదాసీనదృష్టితో తెప్పయార్పక
[illegible] లసేవ సూచుచుందువు. నాంటనేనీకన్ననుండి వెచ్చని
[illegible] కన్నులుబట్టలువలె సహానుభూతితో వెడ
[illegible] స్పృహ నీవు ఏగో చెప్పుచుచెప్పుచు మోగినే.
[illegible] గతి [illegible] గుటచే చప్పున వీణాయూనట్టులాగిపోదువు.
[illegible] తువు నేను కప్పు గాంచుచుందును సఖీ!
నీకును [illegible] మేమి?

సత్య—[illegible]—ఏమి లేదు నీ ఇంటికి బొంకు

గీ॥ తి [illegible] పరిస్థితు చేతి
[illegible] గ్నంబుగాంగ జనా [illegible] కెందు
[illegible] ము దిక్కుల [illegible] భావితమ్ము
నంధ [illegible] మమ్ము దా నగుచునుండు॥

సఖులారా [illegible] నాథు ఎక్కడ? ఎప్పుడు? ఏమి లేదు
(శంతనుఁడు ధనుర్బాణధరుఁడై వచ్చి దూ
[illegible] చి [illegible] జూచుచువినుచుండును సత్యనతి
మెల్లగా సఖులతోఁబోవును. శంతనుఁడు నిలచియుండును.)

(ఇద్దఱు బస్తవాండ్రు ప్రవేశింతురు)

౧ బె—ఈ కూలి [illegible] బాగో లేదురా!

౨ బె—[illegible] బాగోరా.

౧ బె—పదా ఇంటికెళ్ళాము.

౨ బె—పదా.

౧ బె—అగే ఇప్పుడు రేత్రిరా పోగలా?

౨ బె—రేలిరే.

౧ బె—అయితే సీకటి లేదాం?

౨ బె—సూట్టాలా నెల మొడిసింది.

౧ బె—సరేకాని సంకృష్ణి సూత్తే బయమేత్తుందేం?
మొండిపడిపడుతు [illegible] డాడు

౨ బె—నిబద్దంగానే ఈయనొంక సూసేటట్టు లేదు

౧బె—సంద్రుడా మంచోడా సూరుడా సెప్పు?

౨బె—సూరుడే

౧బె—పోఅద్దే

౨బె—యేం?

౧బె—సంద్రుడే మంచోడు

౨బె—ఎందుకో సెప్పు?

౧బె—ఎందుకంటే సంద్రుడు లేకపోతే ప్రపంచకంలంతా సీకటిగా వుంటాది సంద్రుడే మాపటేల యెలుగిచ్చేది.

౨బె—మరి సూరుడో?

౧బె—ఆడేంటో పగటేల యెల్తురిత్తాడా యేను పగటేల సూరుడ్తో అక్కర్లేదసలు

౨బె—నువ్వు బాగా ఆలోసించావురా

౧బె—ఆ మొత్త ఆలోసించి ఆలోసించే నేనింత సిక్కిపోయాను.

(వాడు అసలు స్థూలకాయుడు)

౨బె—అది ఆపాడుతు నేవుందిలే.

౧బె—అరె అదేంటిరా?

౨బె—ఏదర?

౧బె—(శంతనుని చూపించి) అదుగో! అదుగో!

౨బె—మడిసేరా.

౧బె—మడిసేరా

౨బె—మడిసేగాని బతికినోడా సచ్చినోడా?

౧బె—సచ్చినోడేరా

౨బె—ఎట్టాగో సెప్పు?

౧బె—అదేం కదలడం లేందే. బతికినోడైతే కదలడూ?

౨బె—సచ్చినోడు తాడిసెట్టాలే నిలమడి వుంటాడేం?

౧బె—నిజమేరో. ఇది పెద్దసిక్కే.

౨బె—సిక్కన్నసిక్కా సాల పెద్దసిక్కు. ఇది ఇయ్యాలొదలదు.

౧బె—ఇది వొదిలేది కాదు. ఈమడిసి బతికుంటే కదలకుండా

ఎట్టుంటాడు?

౨బె—ఎవళ్ళైనా కదలొద్దని వొట్టెట్టారేమో?

౧బె....సచ్చిపోతే నిలాగ్గా మాత్రం ఎట్టావిలకుమతాడు? ఇట్లాంటి దెక్కడ సూడలా.

౨బె—సూసినట్టు నాకూ గేపకం లేదు.

౧బె—ఈసందేగ మెట్టా మోతుంది?

౨బె—ఊఁహూ మోయేతట్టు లేదు.

౧బె—అయితేసూడూ ఆణ్ణే అడిగిసూద్దారే?

౨బె—(ఆలోచించి) ఆఁ ఇది కూస్త బాగుంది

౧బె—పదా. అడుగుదాము (ఇద్దఱు శంతనువద్దకుఁ బోయెదరు)

౨బె—ఏహే! ఏహే!

౧బె—ఓపెద్దమడిసోయ్! మాటాడ్డేం?

౨బె—సచ్చాడల్లేవుంది రా!

౧బె—పోనీ నేను సచ్చిమొయ్యానని ఆమాటే సెప్పరాదూ? ఈ పాటికి నిచ్చింతగా మనం ఇంటి కెళ్ళిమోదుంగా!

౨బె—అదే యేం తెల్లా. పదా ఇంటికిమోదాం.

(ఇద్దఱు నిష్క్రమింతురు)

శం—ప్రావృడాగమమున నిసుమడించిన నర్మదానది ఇరుప్రక్కల నొరయుచుఁ గడువేగమునఁ బ్రవహించుచున్నది. పూర్ణచంద్రుఁ డుదయించినాడు. కలువలు వికసించినవి ఏమియుఁ గొఱఁత లేదు. ఇదియంతయు నీరూపరాశియొక్క పూర్ణసన్నాహము. ఈరూపవర్ణనమున భాష అశక్తయై మౌనము నహించినది. ఈరూపమపూర్వము. ఇదియొకస్వర్గీయజ్యోతి. విశ్వముయొక్క విస్మయము. ఇంతదనుక నేను తన్మయుఁడనగుటచే నేమియు నాలోచింపఁ జాలకపోయితిని. ఇప్పుడు మరల నాలోచనశక్తి వచ్చుచున్నది. ఈసుందరి యెవరు? ఎవరికన్య? ఈమె యుల్లెక్కడ? ఈవైపుగా వెళ్ళినది. ఈమెయందు జాడ నెవ్వరు సెప్పుదురు.

సీ॥ దినదినమ్మును దఱుంగనిమోము, గెంపుఁగను
పడెఁ గాని ప్రకృతిసౌష్ఠవపుకల్మి
అంటినఁ గందెడు నతికోమలత యొప్పు
గొజ్జఁగిమొగ్గల యొజ్జతనము
మల్లెపూమాలికల్ మానిసియై తెంచు వ
సంతవాతముల సౌజన్యగరిమ
తగు నలంకారపదన్యాసము, మఱి
గలుగు కవిబ్రహ్మకల్పితసృష్టిఁ
గీ॥ వలఁపఁజేసి సుఖాంబమై వసరు మధుర
బంధురస్వప్నమట్టులఁ బాయ నపుడ
ఖండవేదనఁగూర్చ నీకెలిమిఁ గనిన
నెంతమాత్రి కేలొకో చిగుళ్ళెత్తుచుండె॥

మాధవుఁడు—(ప్రవేశించి) రమ్ము నేను జెప్పెదను. ఇదియేమి ఇం
కఁ గొంచెమగుచో గానేవచ్చునది

శాంత—ఏమి?

మాధ—ఇంక నేమున్నది? మూర్ఛ! నేనుమాట్లాడుటకు నీవు
పిడుగుపడినట్టు లులికిపడితివి

శంత—లేదు లేదు. మిత్రమా! ఏమి సమాచారము?

మాధ—మృగము పాఱిపోయినది

శంత—పోనిమ్ము కాని — అపూర్వసుందరి.

మాధ—ఎవరు?

శంత—ఒకయువతి. ఇంతనుక నేను నిశ్చలముగనుండి—

మాధ—ఓహో! తెలిసినది, మదనబాణమునకు లక్ష్యమైతివి.

శంత—అబ్బా!

మాధ—పాపము చాల గొప్పబాధ! చాలగొప్పబాధ! ప్రాణము
లు పోవుచున్నవి. అంతేకాదు?

శంత—వయస్యా!

మాధ—కాని ఆమె ధీవరకన్య

శాంత—నీవు చూచితివా?

మాధ—చూచితిని.

శాంత—మరల నొకమారు చూపింపఁగలవా?

మాధ—చూచి ఏమి చేసెదవు?

శాంత—నే నామెను బాగుగఁ జూడలేదు మఱియొకమారు చూచెదను.

మాధ—మంచిది. తెలిసినది రమ్ము ఈదారిని నడువుము,

(ఇద్దఱు నిష్క్రమింతురు)

తృతీయ దృశ్యము

స్థానము—దాశరాజు గృహము సమయము—ప్రాతః కాలము

(దాశరాజు అతిచింతతో దిగులుపడుచుండును. ఆతని మంత్రికూడ నతనివెంట తిరుగుచుండును.)

దాశ—ఇగో నాకు కోపంవచ్చింది—సాలా కోపంవచ్చింది. రాణికొక్కర్తెకే ముఱ్ఱుగిపుట్టలా. ఇంటిల్లిపాతికిన్ని ఉఁహూ! నేను రేపే రాజ్జెం ఇడిసిపోతాను

మంత్రి—సత్తెంసామీ—

దాశ—నాకీ 'సిత్తంసామి' అక్కర్లా పని కావాలి. పని సేయలేక పోతే తోకముడత్తు

మంత్రి—సిత్తం పణిసేస్తాను. ఐతే—

దాశ—ఐతేలేదు. కైతేలేదు అందరి నోటంబడీ ఇదేమాట ఐతే ఐతే ఈఅయితేలో ఏమంత ఇసేసిగం వుందో నాకేం తెలియలా నేను—లేదు నేను సచ్చిపోతాను,

(దాశరాజురాణి ప్రవేశించును)

రాణి—సత్తేసావరాదూ. సావడంఅంటే అంత సులకంగావుందేం? పతిరోజూ సత్తాసత్తానని బెదిరిత్తావు. మళ్ళీ వొకనాడూ సచ్చేదిలేదు. ఆపదేచ్చేంటో నాయెదుటసావు, ఊఁ సావూ. సావవేం? సావూ.

దాశ అయితే సావనుంటావా?

రాణి—సావమనేదేంటి. సావ్వా

దాశ—ఇదుగో మంతిరీ! సావనా?

మంత్రి—ఇట్టా వ్రాళ్ళైనా సేత్తారా?

దాశ—అవును వోళ్ళైనా సేత్తారా? విన్నావా రాణీ! మంతిరి వొద్దు అంటున్నాడు లేకమోతే ఇయ్యాల తప్పక సొచ్చి ముయ్యి వోణ్ణే

రాణి... యాంటి?? (మంత్రితో) యాంటికి నువ్వు వద్దంటుండావు ఎవోడవు వొద్దంటానికి? నేను రాణ్ణి ఆగ్గాపిస్తుండాను. నామాటకు ఎదురా? పో నిన్ను పనిలోనుంచి తీసేశాను.

దాశ—ఆఁఆఁ! మంతిరి లేకమోతే రాజ్జెకారం జరిగేదెట్టా?

రాణి. అగ్గో నీదమూ పర్గ రాజ్జెం బెస్తలోళ్లకు పెద్దాతేనే రాజ్జై నావేం? రాజ్జైమంట! వోతవ్వాకూ ఏట్లో సాహం బాఘుం. అదేకా నీ రాజ్జెం? ఎట్టోచూ సెర్లోనూ వాలేసి నేపలుపట్టడం ఇదేకా నీరాజకారెం? రాజకారెం ఎట్టాజరుగుతోందని [illegible]? నా [illegible] జరిపిస్తుంటే నువ్వు సచ్చిమో.

దాశ ... నువ్వు సెప్పితే సచ్చిమోతానా? రాణీ! ఇంటోకిపా.

రాణి—ఓరీ నా భాగ్యం పాచ్చినోడా! మంత్రికి నీగొప్పతనం చూపిస్తుండావే? సత్తానని బెదిరిత్తుండావా? నేనురాణిని, నా మాట కెదుర్లేదు

దాశ .. ఛీ సిగ్గుమాలిందానా—రాణి!

రాణి . ఏదా ఇంటికి వదా లేకమోతే—

దాశ—లేమోతే యాంజేస్తా?

రాణి. ..సీపిరికట్టటి నాలుగుతికి గెంటుతాను.

దాశ—సీపిరికట్టటి గెంటుతావా?

రాణి....సీపిరికట్టతో గొట్టి బురిగెంటుతాను.

దాశ... బలే! ఏదేశం రాజైనా రాజును సీపురుకట్టతో గొట్టి గెంటడం [illegible] యున్నారా? మంతిరీ నువ్వున్నావు?

మంత్రి.. .లేదు సామీ!

రాణి—ఇప్పుడు ఎగాత్తావులే. (నిష్క్రమించును.)

మంత్రి....మీరు పారిపోండిదొరా! ఇదేసమయం. రాణి మాంచి కోపంమీద వుంది. ముందేపారిపోండి.

దాశ.. ఏమీ? నేనురాజుని ఆడదానికిరసి పారిపోతానా? ఎవడురా అక్కడ? నాఇల్లంయులు ఇట్టా తీసుకురా

మంత్రి ఏమీ సేయలేరు నామాటవిని పారిపోండి.

దాశ—అట్టాగా.

మంత్రి—నాను సెపుతుండాను పారిపోండి.

దాశ...మంచిది నువ్వు సెపుతుండావు. నువ్వే నామంతిరివి. సిమాట యిటాను (వెళ్లబోవును)

(శంతనుడు మాధవుడు ప్రవేశించెదరు.)

మాధ—బహుశః ఈయనయే దాశరాజు — ఇక్కడి రాజుగారు మీరేనా?

దాశ—నేనుకాకపోతే నీవారాజువా? సూడు — కబురంపకుండా లోనికెందుకొచ్చారు? పైగా మీరేనా రాజని అడుగుతుండావు? నావద్దకొచ్చేవోళ్ళు ఏం చేస్తారో మీకు తెల్వునా?

మాధ—లేదండీ! మేమెరుగము

దాశ.. ఆళ్ళు ముందిస్తిగా మామంతిరి మేనత్తకొడుక్కు నజరానా పంపుతారు

మాధ. చిత్రము మేనత్తకొడుకునకా!—

దాశ—గరిమిలాన మామంతిరి పిన్నమ్మ కొడుక్కుదగ్గరగా సేతులుజోడించి నిలబడుతారు.

మాధ...బాబో యింతమున్నాదా!

దాశ—నాను రాజును. యేమంటుంటిరి?

మంత్రి—సిత్తం పబో!

మాధ—ఇది యెవ్వరో పుప్పకొనరు?

దాశ—వప్పుకుంటుండారా?

మాధ. ఏగే వప్పుకొనుచున్నా ॥

దాశ—ఈసరేకు అద్దంయాంటి మంత్రీ?

మంత్రి— ఈసరేకు అద్దం నాకు బాగా తెలియులా.

దాశ—రామయ్యో! మాకాడ సరేలు గిరేలు గాకప్పు నాను రావను. సెప్పండి యూంసెపుతానో.

మాధ నేను చెప్పునదియేమన నా ప్రియమిత్రుండగు—ఇదుగో ఈ యన— అనంగా మన్మథుండీయనను బాణముచే కొట్టెను అందుచే ఈయన కొట్టుకొనుచుండె

దాశ. మన్మథుడోరయ్యా? మంగిరీ! ఆడెవడు? ఆడు పాపం ఈ పెద్దమడిసిని బాణమెట్టి ఎందుకుకొట్టాడు? ఆణ్ణి పట్టుకులాక్కురా నే నీయవారం ఆలోచిస్తాను. బాణమెట్టి ఎందుకు కొట్టాడో?

మాధ— నీకు కొకపిల్ల ఉన్నదని విన్నాను నిజమేనా?

దాశ—ఔనండి

మాధ— నా ప్రియమిత్రుండామెను చూచెను అది యీయన చేసిన తప్పు దీనికై మన్మథుం డీయనను బాణముచే కొట్టెను. మహారాజా! తా మీ వ్యవహారమును విచారించుడు

దాశ—అట్లుండండి యిచారిస్తాను. నా పిల్లను సూత్తే నీన బాణమెట్టి కొట్టినోణ్ణి ఆడెంకకొట్టాలి? మంత్రీ!

మంత్రి— నిబ్బంగానే మారాజా!

దాశ— మన్మథు డిట్టా బాణాలేసుకు సూా తిరుగుతాడేం?

మాధ— సత్యము మహారాజా! అతని కదియే పని

దాశ—ఎందుకే?

మాధ—అదియే. ఎవ్వరి మొగమేని కించె సుందరముగా నున్నచో, అంగసౌష్టవము చక్కగనున్నచో వారి నీతండు స్త్రీప్రకరణము వారు స్త్రీలింగప్రకరణములోంజేరుచో, వీరు— అనగా వీరి ఆకలిదప్పికలుండవు. రాత్రింబగళ్ళు నిద్రయుండదు. పగలు రాత్రి జీవన విసకుచుండవలయు ప్రాణము ముక్కిరిబి

క్రీడకును ప్రతిక్షణము ఆవసాపాలు పడుచుందురు

దాశ— యెంటికి?

మాధ— మన్మథుడు బాణములు వేయును.

దాశ— ద్రోహాదే మంతిరీ! దీనికి యొంటి నీసలహా?

మంత్రి— స్థిరం మీకేం బాగాశోస్తే అనే.

మాధ— మీమంత్రి చాలచతురుడుగా గనుపట్టుచున్నాడు ఇంతటి మంత్రి గలుగుభాగ్యమే రాజునకేని యున్నదో లేదో తెలియదు బుద్ధికి సాక్షాత్తు బృహస్పతి

దాశ— ఈయనకు సాలా పళ్ళు వున్నాయిలెగుండి.

మాధ— కనుకనే యింతబుద్ధి

దాశ— మంతిరీ! ఆమన్మథుణ్ణి పట్టితీసుకురానిరా, నేనిచారిస్తాను.

మాధ— మన్మథుని నెవరును పట్టజాలరు. ఇదియే గొప్పచిక్కు

దాశ.... పట్టలేరా?

మాధ— అవును

దాశ— అయితే మరెట్టా?

మాధ— తాము తమపిల్లదానిని ఈయనకిచ్చి పెండ్లిచేయుదురో ఈ మారు ఈయనకు మన్మథబాధ తప్పును.

దాశ.... పెళ్ళే!

మాధ— అసలు పెండ్లి అక్కఱయేలేదు గాని ఈయనకెక్కడిదు రభ్యాసమో తెలియదు. ఈవిషయములో ఈయనయందు కొంచెము కవిత్వము తక్కువ పెండ్లిచేయుట మీకిష్టమేనా

దాశ— మంత్రీ?

మంత్రి— మీపుత్తురునికి మారాజుగారి కూతుర్నిచ్చి పెళ్ళిసేయాలనా?

మాధ.. ఆ అదే. మీరు బాగుగ తెలిసికొంటిరి.

మంత్రి. అయితే ఇప్పుడు మీరిత్తురోయని ప్రశ్న

(దాశరాజు తలయూగించుచు మనస్సులో మంత్రిబుద్ధిని పొగడును.)

మాంధ—మీ ప్రశ్న కిప్పుడే నే నుత్తర మిచ్చుచున్నాను. మా మిత్రుడు హస్తినాపురమునకు రాజు

మంత్రి—(ఆశ్చర్యముతో) అస్థినాపురంమారాజా?

మాంధ. చిత్తము.

మంత్రి. సంతనుమారాజా?

మాంధ అవును

మంత్రి—(దాశరాజుతో) సింహాసనం దిగండి, సింహాసనం దిగండి

దాశ—యాంటికి? సింహాసనందిగడం యాంటికి?

మంత్రి ముందు దిగండి తరవాత సెప్పుతా. లేకపోతే—

దాశ—లేకపోతే యేం?

మంత్రి. లేకపోతే మనరాజెం పోయిందేయిక.

దాశ—ఆ! ఆ! లేకపోతే రాజెంపోయిందా? (కొంచెము లేచి) లేకపోతే రాజ్జెం పోయిందా?

మంత్రి—ఔను.

(దాశరాజు సింహాసనము నుండి లేచి నిలబడును.)

మంత్రి—మారాజా! 'హస్తినాపుర మారాజు' ఇయ్యాల మేం తరించాం మీరిక సింహాసనం మీద కూర్చోండి

దాశ (ఆశ్చర్యముతో) ఆ అదేంది?

శాంత.. అవసరము లేదు దాశరాజా! మీరు సింహాసనముమీద కూర్చుండుడు

దాశ—(తత్తరపాటుతో) మంత్రీ!—

మంత్రి..కూర్చోండి. మారాజుగారు సెలవిత్తుండారు. సేతులు జోడించి మరీ కూర్చోండి.

(దాశరాజు అటులనే చేయును)

మాంధ....ఇంక మా ప్రార్థన—

దాశ—మంత్రీ!— (మంత్రి దాశరాజు చెవిలో నేదియో చెప్పును)

దాశ—అట్టాగే మారాజా! నే నిప్పుడే వొస్తాను.

(దాశరాజు మంత్రితో నిష్క్రమించును.)

మాంధ. దాశరాజు తనభార్యతో నాలోచించుటకు వెళ్ళినట్లున్నది
మహారాజా! ఈమనాగరికుని జూచికూడ నింకనుసీత
నిప్పిల్లను పెండ్లియాడఁగోరుచుంటిరా!

శంత—అయితే నాకీసుందరి ధీవరకన్యగాదని తెలిసినది.

మాంధ— ఈతఁడు పెంచినకన్యయేకదా? ఈమూర్ఖుని యొద్దనేగదా
ఆమె శిక్షవడసినది?

శంత—ఒకానొకఋషివరముచే నామె అనంతయౌవనయు బుద్ధి
మతియు నయ్యెనని వింటిని

మాంధ—ఆఁ ఇది నిజమేకాని దీనికి గొప్పగాథగూడ నున్నదని విం
టిని. ఇట్టి యజ్ఞాతకులశీలను పెండ్లియాడుట అంత యుచిత
ము లేదు

శంత—మిత్రమా! నాకిదియంతయు విచారించుట కవకాశము లే
దు. నా కామె కావలయును.

(దాశరాజు మంత్రితో ప్రవేశించును.)

మాంధ—రాణి యేమి నిర్ణయించినది?

దాశ—రాణెందుకూ?

మంత్రి .. మహారాజుగారికి మొగసంతానం వున్నదా!

మాంధ. .ఉన్నది

మంత్రి—లేదే,

మాంధ...అనేమనగా?

మంత్రి . మహారాజా! అదే,

దాశ ఆఁ అదే.

మాంధ .మహారాజా! అయితే పెండ్లిసేయుట మీకిష్టములేదా?

దాశ—అదే,

మాంధ...అయితే యిష్టములేదా?

దాశ—అదే—యూం మంత్రీ?

మంత్రి—అదే

దాశ—అదే.
మంత్రి—అదే.
మాధ—ఇష్టమా కాదా?
దాశ—అదే
మంత్రి—అదే
మాధ—ఒకటే జవాబీయుడు.
దాశ—అదే
మాధ—'అదే' అనుటయేనా మీ యంత్యోత్తరము?
దాశ—మంత్రీ! (మంత్రి దాశరాజుచెవిలో నేదో చెప్పును)
దాశ—ఇదుగోండి. పానంపోయినాసరే వున్నాసరే, నాకూతురిబిడ్డే సింహాసనకె రాజుకావాలని నాకోర్కె దీనికి మారాజొప్పుకుంటారా? సులభంమాట మంతిరీ! ఇప్పిసెప్పు.
మంత్రి—మారాజా! మారాజుగారిపతిగ్గ యేంటంటే ఏలిన్వారి అసంగారం ఇప్పిం కిష్టిపోగా అస్తినాపురానికి రాజు కావాలనం, దీనికి మీరొప్పుకుంటారా?
శంత—లేదు—అదియెట్లు? నాకు జ్యేష్ఠపుత్రుడు గలడు.
దాశ—అయితే ఇంక ఈపెళ్లి కాదు సులబంమాట మంతిరీ! ఇప్పి సెప్పు
మంత్రి—అంతేను మారాజా! యివాగం కాదు.
శంత—ఇదియే మీ స్థిరసంకల్పము?
దాశ—ఆఁ ఇదియే మా—ఏమి మంత్రి—థిరసంక—ఇప్పుడన్న మంత్ర యేటి?
మాధ—సంకల్పము రెండు మహారాజా! ఇంక నేమి యాలోచించు చున్నారు?
శంత—దాశరాజా! మీ యిచ్ఛకు విరుద్ధముగా మీ కన్యను పెండ్లియాడుట లేదు. అవివాహితయగుకన్యపై తండ్రి కధికారముగలదు దాశరాజా! ఇంక వెళ్ళుచున్నాము. రమ్ము మిత్రమా (ఇద్దరు నిష్క్రమింతురు.)

దాశ—మంత్రీ?
మంత్రి—సిద్ధం.
దాశ—నన్ను తీసుకువెళ్ళి పక్కమీదపరుండబెట్టు లేకపోతే—
మంత్రి—లేకపోతే?
దాశ—లేకపోతే యిక్కడే పళ్ళు కరుసుకుపోతాయేమో
(మంత్రి తీసికొనిపోవును)

చతుర్థ ప్రవేశము

హస్తినాపుర రాజప్రాసాదము పరిభాగము.

(భీష్ముఁడు చింతాపరుఁడై యొక స్తంభమునానుకొని నిలుచుండును)

భీష్మ—

మ॥ పరకార్యమ్ము ప్రియంబుఁ జేయుటకునై స్వార్థమ్ము నర్పించు టే
పరధర్మంబగు, మానుమయ్యెడ తలంపన్ స్వార్థకార్యార్థి కీ
ధరనంచున్ ఎఱిఁగించె వ్యాసముని, ప్రత్యక్షంబైన గూఢార్థ మే
తఱి నా జీవితమునందుఁ బాలసరిదీ ధ్యానమ్ము గావించెదన్॥

అమ్మధర్మసంకేతము క్రియామూలకం నా హృదయము శక్తి
మంత్రముగ్ధముగు నదీకలస్వనము నిర్ఝరిణీగంభీరనాదరూ
పమును ధరించినట్లు వినఁబడుచున్నది

(తనలోఁ దాను వాగుకొనుచు మాధవుఁడు ప్రవేశించును.)

మాధ—పనిలేదు. మంగలి ప్రిత్తలగారి కట్టయున నిదియే ఆమె సుంద
రియగు గంగానదినే మ్మనిపోయినది?

భీష్మ—బాబు! మీరెవరో నే విూరు ప్రేలించుచున్నారు

మాధ—(వినకయె) అమ్మా! నీవు నిద్రాహారములేక తదేకధ్యాన
ముగ్గా త్రోంచుచున్నావు. ఇంతకు కారణము ఆమె
సుందరి ఓటమా' ఆ సుందరియగు దానిని నీవు మ్మెపోయి
నది?

భీష్మ—ఎవ్వరా సుందరి?

మాధ—నాటనుండి వాడిపోవుచుంటివి.

భీష్మ—ఎవ్వరు?

మాధ—ఇంకనెవ్వరు, మీతండ్రి—అదుగో చెప్పనే చెప్పితిని.

భీష్మ—బాబూ! నాయనగారి కేమి?

మాధ—చెప్పెదను. ఎంతవఱకు అణచియుంచెదను? అగ్ని యెంతవఱకు అణగియుండును? రాజ్యమున అల్లకల్లోలము కొంపలో నల్లకల్లోలము చలికాలములో నారుబైట బరుండుట చేసెను, చంద్రునికంటె చూచుట చేసెను, నిట్టూర్పు విడుచుట చేసెను — కనుక క్షయరోగము వచ్చెను. ఇంతకు గారణము ఆమె మొగము చక్కనిది ఇంక—ఇంక చెప్పవలె నా? [illegible]

భీష్మ—బాబూ చెప్పుడు. నాయనగారి కీదశ యేలకల్గెను? [illegible] ఱుంగునా?

మాధ—[illegible]? అంతయు నెఱుంగుదును.

భీష్మ—అట్లయిన చెప్పుడు. నేను వారిని నడిగిన వారు నాకేమియుఁ జెప్పుటలేదు.

మాధ—[illegible] ఒకప్పుడు హస్తినాపురమునకు రాజు— [illegible] చక్రవర్తి—[illegible] ఒకనైపున ఆవశ్యకతచే [illegible]తుంచెను.

భీష్మ—[illegible] చెప్పుడు నాయనగారు ఆరోజున కారో [illegible] చేఁ గృశించుచు నేఁ [illegible] యీడుల వలిపోవుచు నా[illegible]?

భీష్మ—[illegible] గారేమో మాసాంక[illegible]మో,

భీష్మ—[illegible]?

మాధ—ఏం నాకు? ఒక జాలరిపిల్ల. ఆమె అగుపడుచుండెను, గాని ఆమె కులము చెప్ప[illegible] గొట్టును ఆమెను పెండ్లియాడవలెనని రాజుగారికి ఇచ్ఛయైనది

భీష్మ—అట్లైన నాయనగారు ఆమెను పెండ్లి యేల యాడలేదు?

మాధ...ఇదియే ఆయనకొక దురభ్యాసము. క్షత్రియుఁడవు రాజాధిరాజువు. ఇచ్ఛయున్నచో కట్టిపోయుము. కార్యము సాధింపుము. అది యేమియు లేదు ఆపిల్లతండ్రి కాళ్ళపైఁ బడుట తరువాయి నేను దగ్గఱలేనిచో అదియు చేయువాఁడే.

భీష్మ—పిల్లతండ్రి యెవరు?

మాధ. ఇంక నెవరు? ఒకబెస్తనాయకుఁడు—ధీవరరాజు. ఈ రాజబిడ్డను మూతని కెవ్వరిచ్చిరో తెలియదు.

భీష్మ—పిల్లతండ్రి పిల్లనిచ్చుట కొప్పుకొనెనా?

మాధ.. మామిడాగా నప్పయున్నది ఆతని పట్టుకొనుబుట్టిన వాఁడే రాజు కావలెనని యొకనిబంధనము పెట్టినాఁడు. దీనికై మహారాజు శపథము చేసినను ఒప్పుకొనుచున్నను

భీష్మ.. నాయనగారిది యొప్పుకొనలేదా?

మాధ. ఎట్లొప్పుకొనును? యోగ్యుఁడగు జ్యేష్ఠపుత్రుని నిన్ను విడచి వేఱొకనికి పిల్లకొడుకునకుఁ బట్టము కట్టునా? నే నిప్పుడే పోయి మరలి వచ్చెదను మహారాజు ఎక్కడనుండి రాజులు ... నాకుఁ గోచుట లేదు.

(ప్రస్థానము)

భీష్మ.. ఆహా! దేవప్రతము ... చే దెట్టయ్యెను ... ముననుఁ గాలయ్యెను! పరిమళపూర్ణమగు పితృదేవుని కట్టి సంతటియు పేడయా!

సీ॥ శాంతిగంభీర తేజము నీదు మొగమున
 ... చంద్రికల్ పగిలవయ్యె
అమృతంపుసోనల నవఘుంటించెడునటుల్
 ... గాలివయ్యె
అపారాధయ్యును ... నగుగు ... దృష్టి
 ... సంబు నాప్పవ నిలుప యయ్యె
రాజకార్యంబులఁ బ్రబల ...
 చిన్తించు ... యయ్యె

గీ॥ వేడ్క దేవవ్రతా యంచుఁ బిలచి తొలుత,
నేమి లేదని తుదకుఁ బూరించు పడిని
జనకుని చిత్తవిభ్రమమునకు హేతు
వరయ నేనఁట నాకన్న నధముఁడున్నె?॥

హా తండ్రీ! నీమనోరథమును ఇంతగనుక నాకేల చెప్పక దాచితివి? దేవవ్రతుఁడు పితృతుష్టికై సర్వము చేయుటకు సమర్థుఁడని యెఱుఁగవా? ఈయధమపుత్రునిపై నీ కింత మమకారమా!— మంచిది. నీయీయగాధప్రేమమునకు నే ననర్హుఁడఁగానని చూపించెదను. నీసుఖమునకై నాప్రాణమర్పించెదను.

(ప్రస్థానము.)

(ఆకాశమున గౌరీశంకరులు ప్రవేశించెదరు.)

శంక.... నేఁడు మానవజాతియొక్క ఇతిహాసములో నూతనాధ్యాయము ప్రారంభమైనది పార్వతీ! చూడుము ఆచెట్టుక్రింద చింతామగ్నుఁడై కూర్చునియున్న గౌరవర్ణుఁడును. దీర్ఘకాయుఁడునగు సుందరయువకుఁడు ప్రపంచమునకు గంభీరమగు నొకనూతనసంగీతము వినిపించును. ఆసంగీతము నింతవఱకు నెవ్వఁడు నెన్నఁడును వినలేదు.

గౌరి... ఏమిసంగీతము ప్రాణేశ్వరా?

శంక.... స్వార్థత్యాగసంగీతము ఈత్యాగము శుష్కతపస్య, శాస్త్రవిచారము, ధర్మప్రచారములందే కట్టుపడియుండలేదు. ఈ త్యాగము కర్మమార్గమునుండి లోకహితమునకు వ్యాపించినది ప్రేయసీ! ఈపిల్లవాఁడు త్యాగమంత్రమును వేదవాక్యముచేగాక జీవితసర్వస్వమునందలి యాచరణముచే లోకమునకు వినిపించును.

గౌరి — ఈయువకుఁడా? వీనిపేరు?

శంక — దేవవ్రతుఁడు,

గౌరి — వీనితండ్రియెవరు?

శంక—శంతను మహారాజు.

గౌరి. నీ నీతల్లి?

శంక—నీసవతియగు గంగ.

పంచమదృశ్యము.

దాశరాజు గృహము — ప్రభాతము.

(దాశరాజు, మంత్రి, భీష్ముఁడు నిలచియుందురు.)

దాశ—ఈయనేనా అస్తినాపురం రాజుకొడుకు?

మంత్రి—అవును. ఈనే అస్తినాపురం యువరాజు.

దాశ—(భీష్మునితో) నీపేరేటయ్యా?

భీష్మ—దేవవ్రతుఁడు.

దాశ—బలేపేరు. ఈడ కెందుకొచ్చావు?

భీష్మ—ఆత్మసమర్పణము చేయుటకు?

దాశ—ఏం సేయడానికి?

భీష్మ—ఆత్మసమర్పణము చేయుటకు

దాశ—అంటేయేమంటి మంతిరీ?

మంత్రి—యువరాజుగారూ! మీకోరిక వాడికి బాసలో సెప్పండి. మీ రేంకోరుతున్నారు?

భీష్మ—దాశరాజు కన్యను.

దాశ—అయితే ఇప్పుడేంటో సేయడానికొచ్చానన్నావు కాదంటయ్యా? (మంత్రి రాజు చెవిలో నేదో చెప్పును.)

దాశ—ఇదివాడుక బాసలో సెప్పరాదూ? నీకింకా పెళ్ళికాలేదూ?

భీష్మ—నేను అవివాహితుఁడను

మంత్రి—అంటే మీకు పెళ్ళికాలేదన్నమాటేకాదూ?

భీష్మ—అవును.

దాశ—మంతిరీ!—(మంత్రితో నాలోచించి) నువ్వు పెళ్ళాడితే మాయమ్మాయిపిల్లాడే రాజౌతాడుగాదూ?

భీష్మ—మీరు పొరపడుచున్నారు దాశరాజా! నేను మీపిల్లను స్వయముగా పెండ్లి యాడుతలంపుతో రాలేదు. నేనామెను

తల్లిగా వరించుటకు వచ్చితిని
దాశ—మళ్ళీ ఇంకోమాటా? మంత్రీ! నువ్వు ఈయనతో మా
ట్లాడు. నాకీనమాట బొత్తుగా తెలియడంలా.
మంత్రి—యువరాజా! దయచేసి చెప్పవలసింది వాడుక భాసలో సె
ప్పండి తల్లిగావరించుటకు వచ్చితినంటే యేంటి అర్ధం?
భీష్మ—నేను దాశరాజకన్యను నాయనగారికి పట్టమహిషినిగాఁ
ప్రార్థించుటకు వచ్చితిని
దాశ ఈయనెక్కడో పిచ్చోడల్లేవుండాడు. మంత్రీ!—
మంత్రి..అయితే సూడండియూరాజా! సంతనమా రాజున్నారు,
సత్తెవ్నతున్నా పెళ్ళివిషయంలో నోమాటు పట్టిపసంగం జ
రిగిందే?
భీష్మ—అది నేనెఱుఁగుదును.
మంత్రి. అయితే మరేంటి?
భీష్మ...నే నాస్వర్థ ప్రస్తావమునే మరలఁ గొనివచ్చితిని. నాయన
గారికిప్పుడుపుట్టినవానికి రాజ్యమీయనొల్లక వెళ్ళిరికాదు?
మంత్రి—ఆఁ అంతే ఇప్పుడు జరిగింది.
భీష్మ—వారు నాకతముననే ఒప్పుకొనలేదు. మహారాజునకు నే
నేకపుత్రుఁడను
మంత్రి. ఆమాట యిన్నాం యువరాజా.
భీష్మ...నే నిప్పు డాప్రస్తావము నొప్పుకొనుచున్నాను.
మంత్రి—అయితే మరి సంతనుమారాజు వొప్పుకోలేదు గా?
భీష్మ—ఆయన దేమున్నది? రాజ్యముపై హక్కు నాది నాహక్కు
ను వదలుకొనుచున్నాను.
మంత్రి..(ఆశ్చర్యముతో) మీరు రాజ్జంపైనిహక్కు వదలు కొం
టున్నారా?
భీష్మ—అవును వదలుకొనుచున్నాను.
మంత్రి—మీస్వబుద్ధితోనా?
భీష్మ...ఆఁ నాస్వబుద్ధితో.

దాశ—పిచ్చోడు. వట్టి పిచ్చోడు.

మంత్రి—ఆశ్చర్యం!

భీష్మ—ప్రపంచములో నేమియు నాశ్చర్యములేదు మంత్రీ! ఎవ్వని కేది యసాధ్యమో వాని కది యాశ్చర్యముగానుండును. ఒకనికి దస్సాధ్యమగుపని మఱియొకనికి సులభముగ నుండును నేఁడొకనికి కఠినముగనున్న పని రేపు సులభముగఁగూడ నుండవచ్చును. గనుకనే ప్రపంచమున నేమియు నాశ్చర్యములేదు.

మంత్రి—మీరు మీరాజ్జెంహక్కు వదలుకుంటుండారా?

భీష్మ...ఆఁ వదలుకొనుచుంటిని.

మంత్రి.. బాగా ఆలోసించుకుండారా యువరాజా? గుప్పిట్లోవున్న రాజ్జానికి—ఏరాజ్జెంకోసరం సభ్యజాతులు పోట్లాడుకొంటారో, మనిసి మనిసిని సంపుతాడో, అన్నతమ్ములు ఒకళ్ళనొకళ్ళు సంపుకుంటారో, కొడుకు తండ్రికి యిరోది అవుతాడో, మీరారాజ్జానికి ఆశహక్కు వదలుకుంటుండారా? మళ్ళీ యింకోమాలి బాగా ఆలోసించుకోండి.

భీష్మ—గుప్పిటనున్న దుమ్మువలె వదలుచుంటిని.

మంత్రి....యాంటికి?

భీష్మ...తండ్రిగారి సంతుష్టికై.

మంత్రి—ఇప్పుడేనా?

భీష్మ...ఇప్పుడే.

దాశ—అబ్బాయీ! నీకేదో మతిబ్బమ కలిగింది.

భీష్మ...లేదు. దాశరాజా! నాకు మతిభ్రమ కలుగలేదు, నన్నుపరీక్షింపఁజేయుఁడు. నేఁడునాకంటె స్వస్థచిత్తుఁడును. స్థిరసంకల్పుఁడునగు మానవుఁడు ప్రపంచమున లేఁడు.

దాశ—నువ్వు నిజంగా రాజ్జెం విడిసిపెడుతున్నావా?

భీష్మ...నిజముగ విడిచిపెట్టుచుంటిని.

దాశ—సపథం శాస్తుండావా?

భీష్మ—చేయుచుంటిని. ఇది క్షత్రియశపథము.

(దాశరాజు మంత్రితో నాలోచించును.)

దాశ—మంచిది. ఇహ పెళ్లిసేయడానికి నాకేం బాధలేదు.

దాశరాజురాణి—(ప్రవేశించి) బాదవుంది

దాశ—యేంటి రాణి?

రాణి—మాట్టాడమాకు. నేను రాణ్ణి నాకు బాదవుందంటున్నాను.

భీష్మ—ఏమి?

రాణి—నువ్వు రాజ్జెనికి తగూలిస్కరావునరే, సీతర్వాత సీపిల్లలు తగూ తెస్తే?

దాశ—ఇదీ నిబద్దమే.

భీష్మ—అవును. వారు తేవచ్చును కాని దానికి నే నేమి చేయుదును?

రాణి—నువ్వు సేయతల్సుకుంటే సేయొచ్చు నువ్వు పెళ్ళాడకమోతే ఈగడబిడవుండదు—ఏంమంతిరీ?

మంత్రి—రాణిసెప్పింది బాగోంది. పెళ్ళి లేకమోతే పిల్లలుపుట్టరుగా.

భీష్మ—వివాహసంకల్పముగూడ విడువవలయునా?

మంత్రి—ఇదితప్పితే రెండోవుపాయం లేదు.

భీష్మ—(తనలో) ఇన్నిరోజులనుండి తలపోసిన నా యభిలాషను, ఏకాంతలాలితయగు నాయాశనుగూడ తుదకుఁ ద్యజింపవలయునా? ఇది చాలకష్టమైన త్యాగము! దీనిపై పిండతర్పణములు లేక అనంతకాలము పున్నామనరకమునఁబడి కొట్టుకొనవలయును!—ఇది చాలకఠినము! చాలకఠినము!

సీ॥ అతిధికత్యాగతి కన్యోదకము లిచ్చి
    ధర జీవితముఁ బరార్థమ్ముఁ జేయు
జవరాలిసహజప్రేమవిశిష్టమైన యా
    త్మార్పణమ్మునకు మాధుర్యమ్ము నొలుపు
పసికందువు॥ మిసిపసనుబుగ్గల ముద్దు

లిఖపట్లఁ జింతలనెల్లఁ బాపు
పితృదేవతర్షి దేవతల ఋణమ్ములను
దీర్పు సాధనమయి తేజరిల్లు
గీ॥ అదియు నిదియన నేల గృహస్థమార్గ
మవనిఁ గల్యాణములకెల్ల నాలవాల
మహా! దీనినిఁ ద్యజియించుటనఁగ నింక
వేఱయున్నదె ప్రాణము ల్విడుటగాక॥
సీ॥ శారదచంద్రికాసాంద్రరాత్రులకు నే
ర్పఱచిన యల్లకార్యక్రమమ్ము
నీలజలమ్ముల కేళికూళులకును
నొసగిన వాగ్దానవిసరములను
ఆమని నవమల్లికామనోజ్ఞము వన
మ్మున కొనగట్టిన ముడిపములను
తొలకరిమబ్బులతోలిగర్జితముల కై
కట్టిన కల్పనాగారములను
గీ॥ భవ్యహేమంతశృంగారభవనములను
గుదువయుంచిన వెలలేనిగొప్పధనము,
అక్కటా! చేతులారగ నొక్కమాఱు
విస్మృతిమహాబ్ధి నియొడవిడ మెట్లు?॥
గీ॥ పెద్దకాలమ్ముఁ గల్పనాబ్ధిని మథింపఁ
బుట్టిన యనేక సందేహములను బెక్కు
ప్రశ్నల సమస్యలను నివారణముసేయ
వేచియుంటిని నిఁక నవి విడుటెట్లు?
ఇదిచాలకష్టసాధ్యము!

మంత్రి—అయితే మీరిందు కొప్పుకోరా?

భీష్మ....(తనలో) చాల కఠినము—కాని నాత్యాగమహావ్రతము ప్రథమపరీక్షాసంఘాతముననే చూర్ణమగునా? నేనుమాను ష్యుఁడనుగానా?

దాశ.. ఐతే నీకొప్పుదల లేదా?

భీష్మ...(మోకరిలఁబడి చేతులు పైకెత్తి) ఓస్వర్గీయ దేవతలారా
మా! బలహీనుండను, దుచ్ఛుఁడన్, గువిషయవ్యాపారలోలుండ, దు
ర్గలితస్వార్థపరత్వహస్తయుగఖేలత్కామపాంచాలికా
కలనోపేతుఁడ, నిస్సహాయుఁడ నను గావఁగ గృపఁ బూనకే
ఛలశూన్యంబొనరించి యాత్మకు మహాశక్తిం బ్రసాదింపరే!

ఓ దేవతలారా! దుర్బలుఁడను, అశక్తుఁడనగు నాకు బలమొసంగుఁడు. నాయీహృదయవాసనను నిర్దయభావముతోఁ జూర్ణము సేయుఁడు. నాయహంకారము నెల్లతొలగింపుఁడు. నాస్వార్థమునంతయు భస్మము సేయుఁడు. నామర్మమును (హృదయమును) గాఢాంధకారముచేఁ గప్పుఁడు. దానిపై కేమాత్రమును బ్రకాశము రానీయవలదు. ఓ దేవతలారా! నాకుశక్తొసంగుఁడు.

బాగేశ్వరి = కురుజంపె.

సురలార! కర్తవ్య - శూన్యుండ నే నైతిఁ
గరుణ వీక్షమునఁ - గావుఁడీ నన్ను
బలితంపు స్వార్థమ్ము - బలిమిమై నన్నుఁబట్టి
కలుషితహృదయుని - గాఁ జేయసమకట్టె
హృదయదౌర్బల్యమ్ము - నెడబాపి సుజ్ఞాన
మొదవఁ బగీశులో - నుత్తీర్ణుఁ జేయుఁడు ॥సుర॥

రాణి పిచ్చోడు! పిచ్చోడు!

మంత్రి—యువరాజా! నిచ్ఛయం చేసుకున్నారా?

భీష్మ...(లేచి) దాశరాజా! నాయీక్షణికమగు దౌర్బల్యమును క్షమింపుఁడు. మంత్రీ! నిశ్చయించుకొంటిని, వివాహసంకల్పమునుగూడ విడిచితిని.

రాణి—ఎప్పటికి పెళ్లిసేసుకోవా?

భీష్మ...చేసికొనను,

మంత్రి—ఇది యేనిశ్చయమా?

భీష్మ—ఇదియే నిశ్చయము.

మ॥ నిజకర్తవ్యపదారవిందములపై నే నైహికామూష్మిక
ద్విజగమ్ముల్ త్యజియించి నేఁడుమొదలైతిన్ సత్యసన్యాసిన
క్కృజ మవ్వాసనయుం దొలంగె నద, శంకాచ్ఛిత్తినాకయ్యె, న
ద్విజయంబున్ సమకూరె స్వార్థపరతావిచ్ఛిత్తిమై నీయెడన్॥

రఘుంఝూమారుతమెల్ల శాంతించినది పైన కేవలము శాంత
మగు నీలాకాశమున్నది. క్రింద దానిపాదములపై గంభీరసా
గరము గర్జించుచున్నది.

రాణి...నపదం సేసుండావా?

భీష్మ—నాయీశపథము నకు దేవతలెల్లరు సాక్షులు.

గీ॥ గగనమండలమెల్ల వ్రక్కలగుఁగాక
కువలయము రసాతలమునఁ గ్రుంకుఁగాక
ఏడుసంద్రమ్ములొకపరి నింకుఁగాక
పట్టినప్రతిజ్ఞ విడఁడు దేవవ్రతుండు॥

రాణి...మంత్రీ! నేను సెప్పలా ఒట్టిపిచ్చిపిల్లోడు.

భీష్మ...నేనుపిచ్చివాఁడనుగాను. నేనునాతండ్రినిఁ బ్రసన్నునిఁ జేసి స
మస్తదేవతలను సంతుష్టులఁజేసితిని
పితా ధర్మః పితా స్వర్గః పితాహి పరమం తపః
పితరి ప్రీతి మాపన్నే ప్రీయంతే సర్వదేవతాః

షష్ఠ దృశ్యము

హస్తినాపురరాజభవనము — ప్రభాతము.

(శంతను మాధవుల ప్రవేశము)

శంత—నాకుగా దేవవ్రతుఁడు సన్యాసిఅయ్యెనా?

మాధ—అవును.

శంత. ఆశ్చర్యము!

మాధ—నిజముగ నాశ్చర్యము.

శంత...నాపుత్రుఁడింత ఉన్నతహృదయుఁడా? పుత్రగర్వముచే నేఁడు నాహృదయ ముప్పొంగుచున్నది.

మాధ....నీకై నీవు గర్వపడుట కేమియు లేదు.

శంత—నాకుగా నాపుత్రుఁడు బ్రహ్మచారియయ్యెనా?

మాధ—మహారాజా! మీరీ సత్యపాశమునుండి పుత్రుని విడిపింపుడు.

శంత—ఎట్లు?

మాధ—మీరీ ధీవరకన్యను పెండ్లియాడకుఁడు.

శంత—ఆమె ధర్మభ్రష్టకావలసివచ్చును.

మాధ...ఎందుకు? ఆమె స్వబుద్ధిచే మిమ్ములను బలిగా వరించలేదుగదా?

శంత.... దేవవ్రతునకుఁ గష్టముగనుండును

మాధ—ఏమియు నుండదు. మీరీ ముసలితనమున సుందరియగు నాజవరాలిని గ్రహించి యేమి చేసెదరు? మీరీ తలఁపు మానుఁడు.

శంత—నాకీ వృద్ధాప్యములో నొకస్త్రీయుండుట యేలాగో తప్పదు మంచానఁగుంచానఁబడిన నాకుపచార మెవ్వరు చేసెదరు?

మాధ—దాసదాసీజను లెందఱో కలరు.

శంత—వారియుపచారమునఁ బ్రేమభావముండదు.

మాధ.. ఇంక నామెవచ్చి మీపై ప్రేమతో నుండునని మీరనుకొనుచుంటిరా? మీరు వృద్ధులు. ఇంక నామె ఋషివరముచే ననంతయౌవనయని వింటిని. ఇంక నీపాత్రేమియు నతుకదు

శంత—ఎందుకుఁగాదు? సాక్షాత్తు శంకరుఁడే—

మాధ—మహారాజా! ఇచ్ఛకనుకూలముగ యుక్తులెన్నియేని దొరకును. మీకీ వివాహము వద్దు. దీనిచే సర్వనాశనమగును

శంత...మిత్రమా! నీవు నా విదూషకుఁడవు. మంత్రివిగావు.

మాధ...మహారాజునకు ఇచ్ఛావిరుద్ధముగా సఫలయుక్తి చెప్పగల మంత్రి ప్రపంచమునఁ బుట్టలేదు. విదూషకుఁడు విదూషకుఁ

దే మహారాజా! మీకు తర్వాత పస్తాయించెదరు.

శంత... పస్తాయించవలసియున్నచో పస్తాయించెదను.

మాధ... అయితే పొండు. మీకై సర్వనాశనద్వారము తెఱచియే యున్నది పొండు. (కోపముతోఁ బోవును)

శంత—ఏమిసుందరి! అపూర్వసుందరి! నాగుప్పిటలోనికి వచ్చిన దానిని విడిచెదనా? మాధవా! నీవు నీరసబ్రాహ్మణుఁడవు నీకేమి తెలియును—

(భీష్ముఁడు ప్రవేశించును.)

శంత—ప్రియకుమారా! నీవు నాకై ఆజన్మబ్రహ్మచర్యమూనితివా?

భీష్మ—నాయనగారికోరికయే నాకోరిక.

శా॥ గార్హస్థ్యమ్ము పితౄణముక్తికని వక్కాణించు శాస్త్రమ్ము. లా
గార్హస్థ్యమ్ము తలంగియుఁ బితృఋణాఖ్యాకంబుబంధమ్ము త్యా
గార్హంబౌనెడ నింతకంటెవలెనే లేకున్న నా మేనిలన్
గర్హాయోగ్యము గాదె పిత్రభిమతాకాంక్షా విధానమ్మునన్॥

శంత. నీయీభీష్మప్రతిజ్ఞకుమెచ్చి దేవతలు నీపేరుభీష్ముఁడనియుంచిరి. వత్సా! నేనును నీయపూర్వ పితృభక్తికిఁ బురస్కారము గ స్వచ్ఛందమరణము నొసఁగుచున్నాను.

చ॥ కలరు ధరిత్రిపై జనకుకార్యము నొదలఁదాల్చి చేయు పు
త్రులు పలువంది, కాని పితృతుష్టికి జీవితమెల్ల హోమముల్
సలిపిన గొప్పత్యాగి భువనమ్ముల వేఱొకఁడుండఁబోఁ డు
జ్జ్వలచరితమ్మునన్ భరతవంశము దన్పితివయ్య పుత్రకా॥

భీష్మ—విశ్వదేవుని యాశీర్వాదము శిరోధార్యము. (ప్రస్థానము.)

(రెండవవైపునుండి చింతితభావముతో శంతనుఁడు పోవును)

సప్తమదృశ్యము.

కాశీరాజప్రమదావనము — ప్రభాతము.

(రాజపుత్రికయగు అంబ ఒకచెట్టుక్రింద నిలఁబడియుండును)

అంబ—ఈసమయమునఁ గేవలమాతఁడే స్మరణకు వచ్చుచున్నాఁ

డు. చల్లని యీ యమునానీడను, ఈ గంగ యొడ్డున పల్లవితప్రకృతి శోభితంబగు వసంతోత్సవమున నాతని సుందర సౌమ్యముఖము స్మృతికి వచ్చుచున్నది, ఓ విశ్వసౌందర్యసారమా! ఈ కుంజవనమునందే నిశ్శబ్దమగు నీ యేకాంతస్థానమునందే తొలుదొల్త నాకనులముందు ప్రభాతసూర్యునివలె నుదయించితివి. పసిమివన్నె మిసిమిఁ దోఁడుగ నీయొడలునఁ గాషాయపుట్టము గ్రాలుచుండెను నీలనేత్రములతో నీవు నావంక తెప్పవాల్చక చూచితివి. నేను లికిపడి నీ వెవరవు సన్యాసీ! అని అడిగితిని. నీ నిమ్నదృష్టిని నమ్రమగు నీయుత్తరమును నేనింతదనుక మరవలేదు. నీవు సుందరీ! నేను నీరూపభిక్షుకుఁడ నని యంటివి. నీవు భరతఖండమునకుఁ గాఁబోవు చక్రవర్తివని యెవ్వరెఱుఁగుదురు?—ఆశ్చర్యము! నాకిప్పుడును మనస్సులో శంకయే కలుఁగలేదు. ఆ శాంతసుకుమారమూర్తి, సౌమ్యమగు నాస్మేరాననము. విస్మయభరితమగు నాదృష్టి, ఆమంథరగమనము. ఆగంభీరస్వరము. ఆనీటు సామాన్యులకు సంభవమా? చంద్రుఁడెన్నఁడేని పృథ్విపై నుదయించునా?

శా। ఆమందస్మితసుందరాననము నాయౌదార్యశాంతిచ్ఛటా
ప్రేమావిష్కృతమై కన్నుఁగవ యావిఖ్యాతగాంభీర్యమా
శ్యామామండలవాంఛనీయమగు సర్వాంగీణసౌందర్యమా
హా! మన్మానసమెల్ల కొల్లగొనె నేకాలోకమాత్రంబునన్।

గీ। కరమునఁ గరాసనమ్ము వెన్కను నిషంగ
మాస్యమున సుప్రసన్నత యలర రూపు
దాల్చు వీరశృంగారశాంతములరాసి
నాఁగ, దేవవ్రతుఁడు మనోజ్ఞతవహించు।

హిందోల్ - ఆదితాళము

సుకుమారాకారుఁడే సమర - శూరుఁడే
అకలంకధీయుక్తుఁడే గు - ణాకరుఁడే శ్రీకరుఁడే ।సుకు।
ఆ కమనీయుని పక్కనఁ జేర్చు

ప్రాకటభాగ్యము నాకెపు డబ్బునో
ఓకరుణాకర - రాజగన్నాయక
నాకోర్కెదీర్పుమ - నీకు వందనముల సమర్పించెద నుకు

(సఖిద్వయ ప్రవేశము.)

౧స...నీవిచ్చటనుంటివా?
౨స—నిన్నిచ్చట వెదకి వెదకి విసిగివేసారితిమి.
అంబ—ఏమి నాతో నేమిపని?
౧స—ఒకసంగతియున్నది.
అంబ. ఏమిసంగతి?
౨స—విన్నచో నానందించెదవు.
అంబ—అయితే చెప్పుము.
౧స...ఎందుకుం జెప్పెదము?
౨స—ముందు మాకేమి యిచ్చెదవో చెప్పు.
అంబ—వస్తువునుబట్టి ధర పెట్టెదరు.
౧, ౨స—అయితే చెప్పుదమా?
అంబ—చెప్పుడు
౧స—సంగతి ఏమనంగా—మీ ఆయన—
౨స—చాలు. నేడింతవఱకే ఇంకచెప్పకుము.
అంబ—ఆయన యెవరు?
౧స—చెప్పుదునా?
౨స—ఓసీ! మెల్లమెల్లగా—వినిన సఖికి మూర్ఛవచ్చును.
అంబ—వినెదను, ఎవ్వరు?
౧స—నీప్రాణేశ్వరుండు
౨—హాస్తినాపురయువరాజు—
౧స—ఆయనవచ్చి మమ్ము రాజకుమారి యెక్కడ అని అడిగిరి
౨స....ప్రమదోద్యానమున నున్నదని మేము చెప్పితిమి.
౧స—తర్వాత నీప్రియుండు మావంకచూచి ఆమెతో నేమి కొంచెము మాటాడం దలంచితినని చెప్పుండు అనెను.

అన—తర్వాత మేము తిరిగివచ్చితిమి.

గ...అయితే ఇంకనాలస్యమెందుకు? మేము మంగళాచరణమాచరించుదుమా?

అన ...మంచిది. (ఇష్టులు పాడుదురు.)

నృత్యగీతము.

ఋతురాజం బరుదెంచె వసంతము
ద్యుతి తుల్లి వహియించెన్
వితతవ-శీకామధురగానములు
విపినముల వ్యాపించెన్
మృదులసుగంధకళోని వాతములు
పొగరళ్ళ్ లీచెన్
ముదితకోకిలాకలకూజితములు
ముఖరితమ్ము వనిఁ దోఁచెన్
తడవిఁ కేల ధరియింపు సిలప
స్రము దాల్పుము సుమమాలన్
నడువు విరహిణీసఖి! వేగము కుం
జగృహాముల కీవేళన్
మంచిమంచి కుసుమములు గోసి ర
చించెద నులభుల సెజ్జన్
కొంచపడకు హృదయేశుఁడు నేఁడరు
దెంచి మించు నీసజ్జన్

అంబ—వారు వచ్చుచున్నటులున్నారు.

గన....వారే.

అంబ—ఎక్కడ? కాదు. వారుకాదు.

అన...ఎక్కడ?

అంబ—అయితే ఈపదధ్వని యెవరిది?

గన...పదధ్వని యెక్కడ?

అంబ. జీర్ణపత్రములమర్మరధ్వని.

౨స.. నిజముగా మాకేమియు వినిపించలేదు సఖీ!

అంబ— నాగుండె దడదడ కొట్టుకొనునది

౧స... కావచ్చును

౨స.. అవును,

౧స. సఖీ! యించుక నా ప్రాగ్దిక్కువంకఁ జూడుము, పూర్ణ శశాంకుం డెట్లు విరాజిల్లుచున్నాఁడో!

౨స. ఈవేళ పూర్ణిమయా?

౧స— అవును నేఁడు పూర్ణిమ.

౨స— చల్లగాలి వీచుచున్నది

అంబ— కాని నాయొడలియందు దుష్టంక్యము ప్రవహించుచున్నది. తన, సకాలికతే నాదృట?

౧స— వానికొఱ కనిసెదవు?

౨స— ప్రేమికుఁడు ప్రేమికయు సంయోగసమయమున తమవెంట నెచ్చెలులుండుట కిష్టపడరు

౧స ఇష్టపడకుండుటయే కాదు, వారినొక పీడగా దలంచెదరు వారు తమసుఖము నపహరించెదరనునట్లు తలఁచెదరు రమ్ము పోదము! పోయెదము సఖీద్వయము నిష్క్రమించును)

అంబ— నాపదములేల యిట్లు వణఁకుచున్నవి? నేనేమియు పసికూనను కాదుగదా. నేఁడు నాహృదయము భయసంశయములచే నేల కొట్టుకొనుచున్నది,

(అలక్షితభావముతో భీష్ముఁడు ప్రవేశించును)

భీష్మ— ఇదిగో ఆమె యిచ్చటనే యున్నది. క్షణమాత్రమీ సువర్ణప్రతిమను జూచెదను మరల నీమెను విస్మృతిజలమున విడిచెదను ఆహా! ఎట్టి అపూర్వగరిమ! నీలనిర్మలాకాశమున వెలుంగు ఉషయా? లేక దూరసుశ్రుతమగు సముద్రసంగీతమా! ఈమె గావితువలయుచు! స్వర్గీయ దేవతలారా! ఈహృదయమునకు బలమిండు సందేహద్వైవిధ్యములచే గొట్టుకొను ఈ వ్యాకులచిత్తమును శాంతపఱచుఁడు దేవతలారా! నన్ను

యగ్నిసాక్షిగా నన్ను గృహిణిఁ జేయుచుండు. నాయహంకారమును
చూర్ణము సేయుచుండు. నా ప్రగల్భతనము పరీక్షసేయుచుండు.
(అంబ నగ్రమునఁ బోయి మెల్లగా) దేవీ! నేను నీయొద్దకు వచ్చితిని

అంబ—రమ్ము దేవవ్రతా! ఇంతవరకు నిచ్చట నిన్నే తలపోయు చుంటిని నీరాకనే నిరీక్షించుచుంటిని రమ్ము ప్రియతమా!

భీష్మ—దేవీ! నేను నీభిక్షుకుండను నీయొద్దకు వచ్చినాఁడను.

అంబ—దేవా! నీ వెట్టిభిక్షుకుఁడవు, నేను నీకేమి భిక్ష పెట్టగలను? ఇప్పుడు నాయొక్క నింకేమున్నది? ఉన్నదేమో నీచరణము లయందు దర్పించితిని—ఇంక నేమియు లేదు నీయీసుందర సౌమ్యముఖము నేనాఁడు గాంచితినో నాఁడే నాసర్వస్వము నీ కర్పించితిని. నీచరణములయం దీరూపము, ఈజవ్వనము ఈహృదయము—

భీష్మ—ఆ ఋణము—

అంబ—సర్వము సమర్పించివేసితిని నాటనుండి సర్వము మఱచితిని. కేవలము నిన్నే స్మరించుచుంటిని నిన్ను స్మరించుచునె న్నిరో గ్రీష్మదాఘవాసరములను దీర్ఘనిశ్వాసముల చే మంచియు నత్యుష్ణములుగఁ జేసితిని ఎన్నియో దీర్ఘనిశీథను లయంధకారమునకు నాయశ్రుజలముచే నభిషేకముచేసి తిని.

భీష్మ—కాని యిప్పుడిది యంతయు మఱచిపోయి ఇంక—
ఇంక—దేవీ! నన్ను క్షమించుము

అంబ ...ఇది యేటి రహస్య?

భీష్మ! దేవీ! నేను నీ ప్రేమసన్యాసియగు దేవవ్రతుని మరచి పోయెన్ని ఒకనాఁడు వేనేఁడు ఆతురుఁడును. సశంకుఁడు, కంపిత హృదయుఁడు శుష్కాధరుఁడునై మెడయెత్తుకొని నమ్రభా వమున నీచరణములముందునిలుపఁబడెను. ఒకనాఁ డతఁడు రూపమందిరమున నిన్ను పూజించెను. అప్పుడతఁడు క్షుధి తుఁడు తృషితుఁడు, తప్తుఁడునగు నీయొక్క ప్రేమికుఁడు.

అగ్నిజ్వాలవలెను, ఝంఝూవాతమువలెను కాలరాహువు వలెను భయంకరమగు స్వార్థమే యిప్పు డత్యధర్మము నేడు నీ వా దేవవ్రతుని మఱచిపొమ్ము వానిస్థానమున నే డీనూతనసన్యాసియగు దేవవ్రతుని కన్నెత్తి చూడుము. సర్వత్యాగమే వీనిధర్మము. జీవితమువరకుసాధనముచేయుటయే వీనిపని. సన్యాసమే వీనివ్రతము. వీనిప్రేమ వాసనచే నుద్వేలముగాదు. కామముచే నుగ్రముగాదు. స్వార్థముచే నంధముగాదు. కామస్పర్శముచే నపవిత్రముగాదు. సుఖలాలసత్వముచే తీవ్రముగాదు. వీనిప్రేమ యనన్యకము నుదారము. వీనిప్రేమ ఆకాశమువలె వ్యాప్తము, సముద్రము వలె స్వచ్ఛము, పృథ్వివలె సహనశీలము ప్రభాతసూర్యుని వలె ప్రకాశమానము. మాతృస్నేహమువలె శాంతము, నిరపేక్షము, నిర్మలము, నిర్బాధము దేవి! నే డదవ్రతునిఁ జూడుము. నీపాదములయందు దీనుఁడు ప్రేమభిక్షుకుఁడు గాఁడు.

అంబ.. నాకేమియు తెలియుటలేదు నేను మేల్కొనియే యుంటినా? నీ వేమి చెప్పుచుంటివో నాకేమియు తెలియుట లేదు శంతనుకుమారా! నీవు నన్ను పెండ్లియాడుటకు గాలేదా?

భీష్మ—బాగుగా నెఱిఁగితివి.

అంబ—మఱి యేలవచ్చితివి?

భీష్మ—ఈజన్మాంతరమువఱకు నీతో నావీడ్కోలు తెఱగించుటకు వచ్చితిని.

అంబ—వీడ్కోలా?

భీష్మ—అవును. జన్మాంతమువఱకును.

మ॥ నిరతానందసముజ్జ్వలమ్మును, శరన్నీరేజపత్రాక్షసుం
దరమున్, మందవిముగ్ధహాసకిరణోదారంబు, నిర్వ్యాజప్రే
మరసావిష్కృతమున్, మనోజ్ఞము, త్రపామాన్యంబు రాకానిశా
కరతుల్యంబగు నీముఖంబు నిఁక నేఁగాంచన్ జుమీ కోమలీ॥

దేవీ!

గీ॥ సమధికావేశపూరనిండి సరళమలయి
స్రమతయు శిహ్వాలతయు గొనసంగుసూప
మించి ప్రేమామృతంబు వర్షించ నీవు
పలుకు లింక విసరుజుమ్మ యుగ్రఫాలాక్షి॥

అంబ—ఏమి దేవవ్రతా! నేఁడేల యిట్టి దారుణ వచనమ్ములు పలుకుచుంటివి!

సీ॥ కరములనొగ్గి మోకరిల గూర్చుని రూప
భిక్షుకుండ నటన్న విన్నపంబు
పలుకపల్కున వ్యంగ్యభావంబు గల్పించి
రసముట్టిపడగ వాగ్రచన సేత
పెరకన్నియని సుంత వెఱవక ప్రేమవ
ర్ణనకుఁ దొడంగిన నాటి చొరవ
ముందుకేగుచు నేపమ్మున వెన్కకుఁ జూచి
నగుమోము పంకించు నాటి వడుపు

గీ॥ అన్నియును నింతలో మాయమయ్యెనొక్కొ
నాదు ప్రేమను వీక్షింపఁగాఁ దలంచి
బొల్లుకైతల నీగతి నల్లెదొక్కొ
చాలు దేవవ్రతా! నీదు జాణతనము॥

గీ॥ నాదు జీవితసర్వధనమ్ము నీదు
పంఘ్రులకుఁ జేసియుంటిని నర్పణమ్ము
ధర్మపన్నాలు సెప్పెదు తలఁపవింత
వలచినపడంతిఁ దలఁగుట పాడియగునె॥

భీష్మ—ప్రాభాతికసౌవర్ణకిరణోజ్జ్వలమగు నొకమేఘప్రాసాద మాకాశమున లీనమయ్యెను ఒకఝుంకారము వెడలుటకుమున్నే నిలచిపోయెను ఒకసువర్ణస్వప్నము తునియలై నీపాదముల క్రిందఁ బడినది.

అంబ—ఏమి!ఏమి ప్రియతమా?

భీష్మ— నీకును నాకును మధ్య నొక యనూనసముద్రము బొబ్బరిల్లు

అంబ...ఏమి? చెప్పుము! చెప్పుము! (చూచుచున్నది.)

భీష్మ—సోదరీ! నేను శాశ్వతబ్రహ్మచర్యవ్రతంబును బూనితిని.

అంబ— ఎందుకు?

భీష్మ. మా నాయనగారి సంతుష్టికై నేను ప్రతిజ్ఞ నొనర్చితిని ఇంక నా కీజన్మములో వివాహమున కధికారము లేదు

అంబ.. నిర్దయుఁడా ఇప్పుడు నన్ను ప్రేమింపుట లేదని నిజమేల చెప్పవు.

భీష్మ... ప్రేమింపుచున్నాను చాల ప్రేమింపుచున్నాను. నాప్రాణములకంటె నెక్కువగ ప్రేమింపుచున్నాను కాని కర్తవ్యముకంటె నెక్కువగ కాదు. ఇంక నన్ను వీడ్కొల్పుము.

అంబ— దేవవ్రతా! (ఏడ్వసాగును)

భీష్మ— దేవీ!

ఉ॥ నీదయనాంబుపూరమున నీరజలోచన! నాయతీశసౌ
ఖ్యానుభవంపు సంస్మృతియు, నైహికమున్, బరమున్, జరాగణం
బౌనల చిత్తశాంతియును నన్నియుఁ గొట్టుకపోవుగాక స,
మ్మానితమాచు నాప్రతిన మాత్ర మచంచలమై తనర్చుతన్॥

దేవీ! యుత్తరంగితమగు నీయశ్రుధారాసముద్రమున సర్వస్వము నష్టమగుఁగాక, కొట్టుకొనిపోవుఁగాక, నాకర్తవ్యము మాత్రము పర్వతమువలె గర్వముచే దలయెత్తుకొని నిలఁబడి యుండుఁగాక. ప్రాణాధికప్రియవగు సోదరీ! ఇంక నాకు పోవుటకు ననుజ్ఞ యిమ్ము

అంబ— వద్దు—వద్దు—వెళ్ళవద్దు,

భీష్మ—దేవవ్రతా! దృఢచిత్తుఁడవు గమ్ము. సోదరీ! వెళ్ళుచున్నాను.

అంబ... ప్రియతమా! వెళ్ళవద్దు.

భీష్మ—

మ॥ కనుదోయిన్ దెఱవేయుమాశ్కిలిగడున్ గాఢాంధకారమ్ము న
వ్వెను, గన్పట్టుట లేదు నాకిపుడు దారిన్ జూపు కర్తవ్యమా!

ఘనమా నీవికటానిలంబున నలంఘ్యంబౌచు నీబిడ్డబా
ల్గునగా కారు, పాటింపుమింక మతిన్ గోల్పోక దేవవ్రతా।
దేవీ!ఇదియే నీకడసారిచూపు.

అంబ—వెళ్ళవద్దు, వెళ్ళవద్దు

భీష్మ...సోదరీ! వెళ్ళుచున్నాను.

అంబ—నేను ప్రార్థించుచున్నాను వెళ్ళవద్దు.

భీష్మ—కాదు సోదరీ! వెళ్ళనిమ్ము వెళ్ళుచున్నాను.

అంబ—నీకాళ్ళపైఁ బడుచున్నాను.

భీష్మ—నామాట వినుము వెళ్ళుచున్నాను.

అంబ—హృదయేశ్వరా! (కౌగిలించుటకు ముందుకుఁబోవును.)

భీష్మ—లేదు వెళ్ళుచున్నాను (ప్రస్థానము)

(అంబ మూర్ఛితయై క్రిందఁబడును.)

భీష్మ.

ద్వితీయాంకము.

ప్రథమ దృశ్యము.

శంతనుని పడకటిల్లు — రాత్రి

(శంతనుఁడు కూర్చుండియు సత్యవతి నిలువఁబడియు నుందురు)

శంత—ఇరువది వర్షములనుండి తదేకనిష్ఠగా విషయభోగముల నొందుచుంటి అయినను తనివిదీఱలేదు ఇరువదేండ్లనుండి నీవు నాతృషితనేత్రములలో యౌవనామృతమును బోయుచుంటివి కాని పాత్రమే మాత్రమును తరుగక సుధాపూర్ణముగ నున్నది

సత్య...మహారాజా! కాటికికాళ్లుసాచితివి. ఇంకను నీతృష్ణ దీరలేదా? అగుచో నీవాయమృతము నింకను ద్రావుము, ఇంకను ద్రావుము, మృత్యుపర్యంతము త్రావుము. ఇంక నెన్నిరోజులు! బ్రతికియున్నంతవఱకు త్రావుము.

శంత...ప్రేయసీ! నిజము చెప్పితివి ఇంక నెన్నిరోజులు జీవించెదను. ఆనాటికానాఁడు జీవనసోపానములనుండి అతిత్వరితముగ క్రిందకు దొరలుచుంటిని జీవనహ్రదముయొక్క అంతస్థలము చాల చేరువనున్నదని నేనెఱుఁగుదును ఇంక నెన్ని రోజులు! సత్యవతీ! నీవు నిజము చెప్పితివి. ఇంక నెన్నిరోజులు!

సత్య...జీవించినన్నిరోజులు సుఖముగ త్రాగుము.

శంత—సుఖముగనా! సుఖముగఁగాదు ప్రేయసీ! నీసౌందర్య మమృతముగాదు. అది గాటమైనమద్యము

గీ॥ క్రోలుకొలఁదిని చిత్తంబు గొల్లకొట్టి
అంధకారంబు గన్నుల నావరింపఁ
జెలఁగి జనులఁ గర్తవ్య వర్జితులఁ జేయు
మద్యమట్టుల సౌందర్యమదము జగతి॥

సత్య—అట్లైచో దాని నేల త్రాగెదవు?

శంత—అలవాటునుబట్టి ప్రేయసీ! జలము మద్య మేల త్రావెదవు? ఇదుగో చూడుము, నిన్ను ప్రేయసీయని పిలుచుటయు నలవాటునుబట్టియే

సత్య—నిన్ను ప్రేమసంబోధనము గోరునదెవరు?

శంత—నీవు గోరుటలేదని నే నెఱుఁగుదును. ప్రేయసీ! కాని యేమిచేయుదును, అది యొకఅలవాటుపోయినది ఈనీయతిసుందరమగు రూపమును, నీయనంతయౌవనమును విషమని యెఱింగియు దానిని నేను గ్రోలుచున్నాను. ఈసుందరదేహము నాదికాదని యెఱింగియు. ఈహృదయశూన్యమగు పాషాణప్రతిమను నాతురతచేఁ గౌగిలించుచుంటిని,

సత్య—మహారాజా! నన్ను వృథాగా నిందించుచుంటివి.

ఉ॥ ఎంతటిలాలసానను లెస్సి! మగవారిల నీశసృష్టిలోఁ
గాంతములైనవస్తువులఁ గాంచిన నీశ్వరభక్తి హెచ్చఁ దా
మెంతయుఁ బ్రాజ్యభావన వహించుట న్యాయ్యముగాక యిట్టిదు
శ్చింతన లూనగా నెటులఁ జెల్లు నొ యింత వివేకశూన్యులే!

గీ॥ సహజసుందరవస్తుల సహజప్రేమ
ధనము వెచ్చించి కొనుట యుక్తంబుగాక
బలము నైశ్వర్యమును జూపి బలిమిఁ బడయు
టెంతటియమానుషంబుగా నెంచవలయు॥

గీ॥ మించి మోహాంధులై క్రిందుమీఁదు గనక
యెట్టి కష్టములకై నొడిగట్టుచుందురో
అట్టివారలు దీనుపనిస్మౌటనరయవలయు
నీమహాత్ములనైన గాశ్యహృదయములను॥

మీపురుషజాతి చాలకఠినమైనది, మమకారశూన్యము నై యున్నది. మీ రేచటనేని యొకసుందరిని జూచెదో అంధులౌనానసులై దాసులై పసుగత్తెదరు తల్లియొడినుండి దా ని లాగికొనుచున్నఁడు. మీకు నిరత్రిల్లెదు. కామవ

శులై దానిని కుత్సితదృష్టితోఁ జూచుచు పైఁగా అది మిమ్ము ప్రేమింపవలయునని యాసించెదరు. మీ రెంతసుందరులును గుణవంతులును—ఇంక మీముందు స్త్రీజాతికి హృదయము, ఇచ్ఛ, స్వాతంత్ర్యము లేనే లేవు. ఆమది మీకు కొని తెచ్చుకొనినదాసి. అదుది మీకు రమణిగాదు, కామిని. మీరు ప్రభువులు. స్త్రీ మీకు భార్య. భరింపఁదగినది నీవైశ్వర్యబలముచే నాశరీరమును గొంటివి. కాని నా హృదయమును గొనలేదు.

శంత....పతిపత్నీసంబంధము పూర్వజన్మసిద్ధమని నే నెఱుఁగుదును ఇది కల్పితముగాదు. శాస్త్రవచనము.

సత్య—అయితే నీవు పూర్వజన్మమునుండియే యీభార్యాశతమును నీకాళ్ళ కంటఁగట్టుకొంటివా? మహారాజా! నీ వీజన్మములో పాపముఁజేసి ముందు జన్మములో పశువుగనో వృక్షముగనో జన్మించినచో అప్పుడును నీ కీవందలకొలఁది భార్యలుందురా? కాదుకాదు మహారాజా! విధాత నిశ్చయముగా జన్మజన్మాంతరములందును పురుషులకు బానిసలగాఁ జేయుటకే స్త్రీజాతిని సృజింపలేదు శాస్త్రవచన మనుచుంటివా? శాస్త్రమెవరు నిర్మించినది మహారాజా! పురుషులే తమ సుఖమునకై, తమశాంతికై, తమస్వతంత్రతకై, తమవీలునకై శాస్త్రముల రచించిరి. శాస్త్రకారులు స్త్రీలేయగుచో శాస్త్రవిధానము మఱియొకవిధముగ నుండెడిది. ఈక్రీతశరీరమును గ్రహించి సంతుష్టుఁడవు గమ్ము. నీవీహృదయమును బొందలేదు. ఇఁక నెన్నటికిని బొందవు.

శంత—ప్రేయసీ! ఎఱుఁగుదును. వైముఖ్యతవహించు నీయధరమందును, శీతలమగు నీదృష్టిపాతమునందును, అనిచ్ఛాకృతంబును నిర్జీవమునగు నీశిథిలాలింగనమునందును, నా కది బాగుగా అనుభవమైనది. నే నెఱుఁగుదును. అక్కటా! మొదటనే యెఱిఁగియున్నచో—

సత్య—ఎఱుఁగుటకు నీ వెన్నఁడేని ప్రయత్నించితివా మహారాజా? ఉన్మత్తాహంకారమును, అంధవాసనయు నిన్నింతగా వశప అచుకొనుటచే నీవెప్పుడును నే నెవ్వతెనో, నాస్వభావ మున నేమి లోప మున్నదో, నే నెన్నఁడేని యెవ్వరికేని నాహృదయ మర్పించితినో లేదో, నే నెవ్వనికేని యుప భుక్త నైతినో లేదో అని నీవు విచారించి తెలిసికొన లేదు ఈయపూర్వరూపమును చూచీచూచుటతోడనే మ నస్సు నిలుపుకొన లేకపోతివి. ఉన్మత్తుఁడవు, అధీరుఁడవు, అం ధుఁడవు, కామదాసుఁడవు—అసలు మీపురుషజాతియే యి ట్టిదికదా! ఛీ! ఈ జాతి కనేకధిక్కారములు.

శంత...సత్యవతీ! నీవు చెప్పినది సత్యము. కటువైనను యథార్థము ప్రేయసీ! ఏమిచేయుదును? మందు రోగికి మధురముగనుం డదుగదా! ధనముచే రూపము గొనవచ్చునుకాని ప్రేమ కొన బడదు నీదోష మేమియు లేదు. దోషమునాదే.

సత్య...ఇప్పటికి తెలసినది.

శంత—నేను పొరబడితిని

సత్య....ఇంకనేమి దానిఫల మనుభవించుచుంటివి. నే నేమి సేయు దును? నన్నుఁబని లాభము లేదు

శంత...(విచారముతో) ఎఱిఁగియున్న దో—

సత్య...ఎఱిఁగియున్నచో నా? ఇప్పటికిని నీ వేమియు నెఱుఁగవనియే నాకు విచారము.

శంత...ఎఱుఁగుదును.

సత్య—ఏమియు నెఱుఁగవు నీ విదియే యెఱుఁగుదువు—నేను ధీ వరకన్యను. ఋషివరముచే రూపవతిని. అనంతయౌవనను నీ విదియే యెఱుఁగుదువు—నీవలన నాకు ఇద్దఱు పుత్రులుగలి గిరి అంధకారబంధురమగు నాపూర్వచరిత్రము నీ వేమి యె ఱుగుదువు? అది యెఱిఁగినచో మంటలోఁబడిన యాకువలె మలమలమాడి మసియయ్యెడివాఁడవు.

శంత—అదియేమి ప్రేయసీ! ఆయపూర్వచరిత్రమేమి?

సత్య—ఎఱిఁగి యేమి చేసెదవు? దాని నెఱుఁగుటకు నీ వెన్నడు ను దలఁపవద్దు. ఈ బ్రతికెడు రెండురోజులు నాయంధకార ములోనే కడపుము నీవు వృద్ధుఁడవు. ఎఱుఁగవలదు.

శంత—ఏమైనఁగానిమ్ము. నే నెఱుఁగఁ గోరితిని.

సత్య—కాదు కాదు. నేను చెప్పఁజాలను మహారాజా! నే నెప్పుడే ని ఈమాట చెప్పవలయునని నన్నాలుక రాదు. ఒకవేళ వచ్చిన ను భయముచే నిష్ప్రభమగు నాయధరము ఎచ్చి వెంటనే నోరు మూయును. కన్నులముందు నంధకారమే కనుపట్టును. ప్రపంచములో నొక్క యార్తనాదముదక్క వేఱేమియు నా కువినిపించదు మహారాజా! శాంతింపుము. ఆశబ్దములు విని నదోడనే నీపితృకులమంతయు నార్తనాద మొనరించును. నీ మాతృవంశమంతయు నొక్కమాఱుఁగ గంపించును.

(అతిశీఘ్రముగ నిష్క్రమించును)

శంత— ఆయంధకారసమయమునగు నిశిహాస మెయ్యది? ఇదిగూఢసం కేతముగ నున్నది ఇంతకన్న స్పష్టముగ వక్కాణించిన బా గుగా నుండెడిది. అహా! సుందరీ! నీ వెంతభయానకవు. ఎం తస్నేహసౌమనస్యవు నిమేషమాత్రమున ప్రపంచమునఁ బ్రళ యముపుట్టింపఁ గలుగుదువు.

(చిత్రాంగద విచిత్రవీర్యులు ప్రవేశము.)

ఇద్దఱు...నాయనగారూ! నాయనగారూ! ఈవేళ—

శంత—పొండు. నన్ను విసిగించకుఁడు (ఇద్దఱు పోవుదురు) వీ రె వ్వరు? వీరు నాపుత్రులా? ఇది యేమి! ప్రపంచమంతయు పొగమంచుగప్పినటు లున్నది.

(మాధవుఁడు ప్రవేశించును.)

శంత—ఎవ్వరు? మాధవా! నీవు చెప్పినది సత్యము.

మాధ—ఏమియది మహారాజా?

శంత—చెప్పను. దాని నుచ్చరింపను. చెప్పినచో నీవునువిజభావము

తో నాఁడు నేను చెప్పలేదా అందువు అసలు ఉపదేశమే కటువు. అందులో నీ 'నేను చెప్పలేదా' అనునది మఱియును కటువుగ నుండును. మిత్రమా! నాయపగాధముల నెల్ల క్షమింపుము. కమ్ము, నిన్నొకమాఱు కౌగిలించుకొందును

(కవుగిలించుకొనును.)

మాధ—నా కేమియు తెలియుటలేదు.

శంత—తెలిసి ప్రయోజనములేదు

మాధ—మహారాజా! నేఁడు కొంచె మస్వస్థతగా నుంటిరా?

శంత—అస్వస్థమా?—అద్భుతము.

మాధ—చూచెదను. (నాడిచూచి) ఇదియేమి మహారాజా?

శంత—ఏమి? ఎట్లులున్నది?

మాధ—మీకు జ్వరముగానున్నది. వైద్యుని పిలుతునా?

శంత...నాయీవ్యాధిని కుదిర్చు వైద్యుఁడు ముల్లోకములందును లేఁడు. మానవునియారోగ్యదుర్గమును ముట్టడించిన మృత్యుసేనయోయన జ్వరము, వాతము, విషూచిక, క్షయము మున్నగు నెన్నియోరోగములు గలవు. ఇవిగాక మానవుని శరీరములో నింక నెన్నియో రోగములు గలవు. వీనిపేళ్ళు ఆయుర్వేదములో లేవు. వీనికి చికిత్సలేదు ఇవి క్రమక్రమముగ, గానరాకుండ జీవితంపు పునాదులను ద్రవ్వివేయును. మానవుని లలాటమున దీర్ఘరేఖలను గీచును. నేత్రములపై గాఢాంధకారమును గప్పును ఈమాట లటుండనిమ్ము—వినుము. నీవు నా శోకమిత్రుఁడవే కావు

మాధ...విదూషకుఁడను.

శంత...నీయిచ్చ వచ్చినటుల నెత్తిగొట్టుదువుము, దుర్భాషలు పలుకుము. తలవంచుకొని అన్నియు సహించెదను. మాధవా! యిప్పుడు నాప్రార్థన యొకటి యున్నది. నేను చచ్చిపోయినపిమ్మట నీ వీయిద్దఱపిల్లలను గనిపెట్టియుండుము— కాదు కాదు నీ వేమియుఁ జెప్పకుము. మఱియు వినుము మిత్రమా!

దేవవ్రతుని నాయొద్దకుఁబంపుము నీ వేమియుచెప్పకుము. మిత్రమా! మఱియొకప్పుడు నీవు చెప్పఁదలఁచినది చెప్పుదువుగాక ఇప్పుడు నేనేమియు వినఁజాలను. పొమ్ము మిత్రమా

(మాధవుఁడు నిష్క్రమించును)

శంత...తనపుత్రుని సన్యాసినిఁ జేసి తండ్రి విషయలోలుఁడగుట ఈఅన్యాయమును. ఈస్వేచ్ఛాచారమును ప్రకృతిసహింపఁగలదా? ఈక్రమవ్యతిక్రమము పోయినది. ప్రకృతి మరల యథాస్థానమునొందినది.

(శాల్వుఁడు ప్రవేశించును.)

శంత—సౌభనరపతియా?

శాల్వ—మహారాజా!—

శంత....ఏమియు చెప్పవలదు. ఇంక—ఇంక—సౌభనరపతీ! సుఖముగ నుంటివా?

శాల్వ—నేనా? సుఖముగ నుంటిని.

శంత—సౌభరాజా! ఆనందమా?

శాల్వ—ఆనందము.

శంత...నీకు అతిథిసత్కారము యథోచితముగ జరిగినదా?

శాల్వ...బాగుగ జరిగినది.

శంత—సౌభరాజా! దానికిఁ బ్రత్యుపకారము బాగుగఁ జేసితివి. దానికిబదులుగ నిన్నొకభిక్ష గోరుచున్నాను.

శాల్వ—ఏమిశంతనూ?

శంత—నాయెదుటనుండి తొలఁగిపొమ్ము. ఇంకరావలదు. పొమ్ము పొమ్ము సౌభపతీ' (శాల్వుఁడు పోవును.)

శంత—తగినశాస్తి జరిగినది. భోగలాలసకు దగినశాస్తి జరిగినది కన్నకొడుకుకు వంచనచేసి, లేదు లేదు— ఏమియు దుఃఖము లేదు—ఈశ్వరా! నీనియమ మత్యద్భుతము. నిజసుఖమును వర్జించి పుత్రునికి శుభముగూర్చుట తండ్రికిఁ గర్తవ్యము కాని నేను పుత్రునిసుఖము — (గద్గదస్వరముతో) లేఁ

లేదు—ఏమియు దుఃఖము లేదు.

(భీష్ముఁడు ప్రవేశించి నమస్కరించును.)

శంత... దేవవ్రతా! వచ్చితివా?

భీష్మ...వచ్చితిని నాయనగారూ! మీ దేహ మెటు లున్నది?

శంత—బాగుగ నున్నది. కుమారా! నీవలన నే నొకభిక్ష నపే క్షించుచున్నాను. నాకు దాని నొసఁగెదవా దేవవ్రతా?

భీష్మ—నాయనగారూ! ఏల యటులనెదరు? మీయాజ్ఞయగుచో నేను ప్రాణములేని ఈయఁజాలుదును.

శంత—ప్రియకుమారా! నే నిది యెఱుఁగుదును. మంచిది విను ము—ప్రాణాధికకుమారా! మరణించుటకుమున్న నినొ్న కపనికై నిర్బంధపెట్టుచున్నాను. నీవు తప్పక వివాహముచేసి కొనుము. ఇదియే నానిర్బంధము.

గీ॥ మొనసి జనకునిలాలసాపూర్తియందు
నిహమునెల్లను హుళికముగావించితీవు
సేఁటుసెప్పక పుత్రికా! పెండ్లియాడి
పరమునేనియు నింకఁ గాపాడికొనుము॥

దేవవ్రతా! ఇవ్విషయమై నీప్రతివాదమును నేను వినఁ గోరుటలేదు తప్పక వివాహముచేసికొనుము. ఇంక నేమి చెప్పుదును కుమారా?

ఉ॥ కాటికిఁగాళ్ళుసాపు ముదికాలమునం దతిలాలసాంధుఁడై
చేటుకుఁజంక కాత్మజునిజీవితమెల్లను బుగ్గిసేసి మీ
మోటములేక యాతఁడను భార్యపకీర్తి వహించినాఁడ నా
లోటును పైపుకుయ్యి మదిలోఁ గృశఁబూనగదయ్యపుత్రికా॥

భీష్మ—ఏమి యట్లనెదరు నాయనగారూ?

శంత...వద్దు వద్దు. ఏమియు నడ్డుచెప్పవద్దు, నాహృదయముముక్క లుముక్కలగుచు పోవుచున్న దేవవ్రతా! పోవుచున్నప్రాణాధికా! మఱియొకమాట. వత్సా! నేను పోయినపిమ్మట నాయుప రాధములను సాధ్యమైనంతవఱకు దయతో విచారింపుము,

ద్వితీయాంకము.

పొమ్ము నిద్రపోయెదను. తలుపువేసిపొమ్ము.

(పరదంపడును)

ద్వితీయదృశ్యము

హస్తినాపుర రాజప్రాసాదము వద్ద సౌకచిన్నయిల్లు

ప్రాతఃకాలము.

(దాశరాజును అతనిమంత్రియు)

దాశ...అల్లుడి యిల్లుగదాయని వచ్చాను కాని ఇక్కడ ఎవరూ నా అతిథిగతి కనుక్కోవడం లేదు. ఏం మంత్రీ?

మంత్రి...ఏదీ కనుక్కోడం లేదే.

దాశ...అయితే నేనూ ఒక రాజునేగా?

మంత్రి—ఈ రాజగృహంలోని వారెవ్వరూ అది ఒప్పుకోడంలేదు.

దాశ...ఒప్పుకోవాలి. ఇది కాకుండా నా మనుమడే రాజౌతాడు. ఏం మంత్రీ?

మంత్రి—అదెట్టాగో రాసిందే.

దాశ...అయితే ఈ సంగతి వారూ ఆలోచించడం లేదు.

మంత్రి...లేదు.

దాశ...ఇది తోసిపుచ్చాలని చూస్తుండారు.

మంత్రి...అట్టాగేవుండి.

దాశ...ఇది కావడానికి ఈల్లేదు. దీనికోసం పోట్లాడ్తాను.

మంత్రి...వాళ్ళు అసలు ఒప్పుకుంటేగద.

దాశ...ఒప్పుకోరా? నేను మారాజుగారిమామను. ఇది ఒప్పుకోరూ?

మంత్రి...ఎక్కడ ఒప్పుకుంటారు?

దాశ...ఒప్పుకునేటట్టు లేదా?

మంత్రి...ఏమాత్రమూ లేదు.

దాశ—ఏం! ఇదేంగొట్టుమాట కాదే. మా రాజుగారూ అమ్మాయిని

యి హాగంఅడాను దీన్నిబట్టి మామనుకాకపోతే మరే
మవుతాను?
మంత్రి...ఇది చాల తెలికిమాట.
దాశ...అయితే ఇది తెలిసికోడానికిఈళ్ళ కింతసే పెంకుపట్టాలి?
దాశ—ఊం (మీసాలు మెలిపెట్టుచు) ఏం మంత్రీ! నామొహం
పెద్దమడిసి మొహం ఆలే వుందా?
(భృత్యునితో విచిత్రవీర్యుఁడు ప్రవేశించును.)
దాశ—ఇదుగో ఈడే ఈడే నామనుమడు. రా, అబ్బాయీ!
విచిత్ర—ఇతఁ డెవరు?
భృత్య—ఒక అడవి మనుష్యుఁడు.
దాశ—(కోపముతో) ఏమీ?—అడవి మడిసా?
భృత్య—రండు రాజకుమారా! (భృత్యునితో విచిత్రవీర్యుఁడు
నిష్క్రమించును)
దాశ—(ఆశ్చర్యముతో) ఆ తెలిసిఁది మంత్రీ బాగా తెలిసింది.
బలేయాసం యేశాను. ఏంలాభం లేకపోయింది.
మంత్రి....మహారాజా! ఇక్కడ మనకేం బాగావుండేటట్టు లేదు,
దాశ—వుండేటట్టులేదు?
మంత్రి—లేదు. యెల్దాం పదండి.
దాశ...ఆఁ! యెల్దామా? యెందుకూ ఎల్లడం?
మంత్రి . లేకపోతే మెడపట్టి గెంటుతారు.
దాశ—ఆఁ! ఆఁ! మెడపట్టా? ఏమన్నావూ?
మంత్రి—పెళ్ళానికి జడిసి అల్లుడింటికి పిలవకుండా లగెత్తుకొచ్చేవా
ళ్ళకు ఇలాంటి మర్యాదే మారాజా!
దాశ—ఇలాంటిమర్యాదేనా?
మంత్రి.. నా కల్లాగే కనపడుతూంది.
దాశ....అల్లాగే కనబడుతుందా?
మంత్రి...పద్ద తేం బాగోలా, మారాజా! పదండి.
దాశ...ఊఁహూ. నేను యెల్లను. నేను యెల్లను నేను రాజుకు మా

మానను. నాకు పట్టిచ్చి తీరాలి

మంత్రి—పోటీ స్వేచ్ఛగా గుర్రాలసావిడి

దాశ—గుర్రాలసావిడా?

మంత్రి—అవును,

దాశ...మంత్రీ! మన్నించడం పొరపాటు. నేను రాజును, రాజుగారి మామను. నాకుంటానికి—

మంత్రి గుర్రాల సావిడి.

(భృత్యునితో చిత్రాంగదుఁడు ప్రవేశించును.)

దాశ.. ఈతడే నా పెద్దమనుమడు

భృత్యు—నీమనుమడా?

మంత్రి—శంతను మా రాజుగారి పెద్దకొడుకంటారు ఈయననేనా?

భృత్యు అవును. అయితే ఏమి?

దాశ అయితే నాకు మనుమడే

భృత్యు.. నీమనుమడా? ఓహోహో!

దాశ—నవ్వుతావేమిటి?— మంత్రీ!

మంత్రి. పిచ్చిమామా, అదినాకు తెలియడంలేదు...మీరాజెవరు?

దాశ—ఆఁ మీ రాజెవరు?

భృత్యు.. శంతను మహారాజు

దాశ...నే నాతని మామను. (భృత్యుడు బిగ్గరగా నవ్వును.)

చిత్రాం.. (భృత్యునితో) ఎవ్వరీతడు?

భృత్యు.. ఒక పిచ్చివాఁడు.

చిత్రాం—రాజభవనములో పిచ్చవాఁడెందుకు? వెళ్ళఁగొట్టుము

దాశ...ఆఁ యెట్లా యెల్లగొడుతావు?

చిత్రాం—(భృత్యునితో) వెళ్ళగొట్టుము. (నిష్క్రమించును)

దాశ....ఎట్లా మంత్రీ?

భృత్యు—వెడలిపొమ్ము.

దాశ ..ఎందుకు వెలతాను? నేను రాజుకుమామను. రాజువడీ?

భృత్య. వెళ్లిపొమ్మన్నా లేచిపో మెడపట్టి గెంటుతాను.

దాశ.... నేను రాజుమామను. నన్ను మెడపట్టి గెంటుతారా? (కొంకుసంకించి) నేను యుద్ధం చేస్తాను. యుద్ధం చేస్తాను.

భృత్య ఓరీ! (కత్తిదూయును)

దాశ. ఓరి బాబోయ్! (వెనుకకు పోవును)

భృత్య... వెళ్లిపొమ్మన్నా (మెడపై చేయివేయును.)

దాశ ఇదుగో వెడతాను.

మాధ (ప్రవేశించి) ఆఁ ఇదియేమి?

భృత్య. ఈ ముసలిని గెంటుచున్నాను

మాధ.. ఎందుకు?

భృత్య. రాజకుమారుని మామట

మాధ— కాదు కాదు. ఈయన రాజుగారి మామ

భృత్య. అట్లయినా? నే నిక పిచ్చివాఁడనుకొంటిని.

మాధ— పిచ్చివాఁడగుదో మామ కాఁగూడదా? రండయ్యా ఏమియు ననుకొనకుడు

దాశ... ఏమియు ననుకోనద్దా? బాగా అనుకుంటాను. నన్ను అవమానం చేస్తాడా? నేను ఇద్ద చేస్తాను. నీకు తెలియదూ నేను రాజునా — మంత్రి?

మంత్రి— మహారాజా! వూరకోండి వూరకోండి.

దాశ. ఆఁ మహారాజునా? (మంత్రి సంజ్ఞ చేయును,) మంచిది. ఐతే భరిస్తున్నాను. రాజుగారేడీ?

మాధ. ఆయన చాల జబ్బుగానున్నారు. వారు ఎవ్వరికిని దర్శన మివ్వ స్థితిలో లేరు.

దాశ... అయితే అంతఃకక్ష నాకు వుంటానికి గుఱ్ఱాలసావిడి యిస్తారా? నేను రాజుగారి మామనని యెఱుఁగరా?

మాధ... పొరపాటయినది. మీరుండుటకు నేను చూపెదను రండు.

దాశ— ఎక్కడ?

మాధ— పిచ్చిఆసుపత్రిలో.

దాశ—పిచ్చి ఆసుపత్రిలో నెందుకు?

మృాధ...మీరును రాజుగారి క్రొత్త వేటగుఱ్ఱమును ఒక్కసారే రాజద్వారమున అడుగు పెట్టితిరి. మిమ్ము పిచ్చిఆసుపత్రిలోను గుఱ్ఱమును గుఱ్ఱాలసావిడిలోను ఉంచవలసినదని నేనాజ్ఞాపించితిని. నౌకరులు పొరపాటున మిమ్ముగుఱ్ఱాలసావిడిలోను, గుఱ్ఱమును పిచ్చిఆసుపత్రిలోను ఉంచిరి—సేవకా! నీ వీయనను పిచ్చిఆసుపత్రిలోనుంచిరమ్ము.

దాశ—నన్నా?

మృాధ...(సేవకునితో) తీసికొనిపొమ్ము. (ప్రస్థానము.)

మంత్రి...పదండి మారాజా! ఏమీ మాటాడకండి.

దాశ—ఎందుకు?

మంత్రి...పద్ధతి యేమీ బాగోలేదు.

దాశ...బాగోలేదా? (దాశరాజు రాణిప్రవేశించును,)

రాణి...ఇద్దరిక్కో ఇక్కడకి వచ్చావూ?

దాశ...ఓరి బాబో! (వణకును,)

రాణి—ఇక్కడికి పారిపోయొచ్చావా? దిక్కుమాలినోడా! నే అనుదకున్నట్టు చేశావు. పద. యింటికి పద.

దాశ....నేనురాను. ఎందుకొస్తాను?— మంత్రీ!

మంత్రి...మారాజా! యింటికి పదండి. ఏమనకండి. ఇక్కడి మర్యాదమాశారుగా.

దాశ...ఏమైనాసరే నేను ఇంటికిరాను.

రాణి—రావా? (చెవిపట్టుకొనును)

దాశ...వూరుకో వూరుకో. వస్తున్నా పద.

రాణి...పద. (అందఱు పోవుదురు.)

తృతీయదృశ్యము

హస్తినాపురమున రాజగృహము—రాత్రి

(విచారముతో భీష్ముఁడు తిరుగుచుండును.)

భీష్మ...ఔరా!

మ॥ వికటారావములన్ సృగాలములు పృథ్విన్ బట్టి బిట్టేడ్చుఁ జా
యక కన్పట్టెను ధూమకేతువు సతంబాగ్నేయకోణమ్మునన్
బ్రకటంబయ్యెడు నింటికొప్పుల రటద్ధ్వాంతావళుల్, ఘోరదు
శ్శకునంబుల్ బలువయ్యె భావ్యశుభవిస్తారంబు సూచింపుచున్

అకటా! ఈదుశ్శకునంబులకు గతంబేమైయుండును? మహా
రాజు చాలకాలమునుండి కాతరభావముతో రోగశయ్యపై
బడియుండిరి. వారిస్థితి యేమియు బాగుగలేదు. ఏమి కా
నున్నదో తెలియుటలేదు హా జగదీశ్వరా! నాయనగారిని
రక్షింపుము. వలయుచో నాప్రాణములు గొనుము.

(చిత్రాంగదవిచిత్రవీర్యుల ప్రవేశము.) (ప్రస్థానము)

చిత్రాం—అన్నయ్య యేడీ?

విచిత్ర—ఇచ్చటనే యుండవలయును

చిత్రాం...నాయనగారియొద్దకు వెళ్ళినట్లున్నాడు. ఆయన యెప్పు
డును నాయనగారితలయంపిదిక్కున కూర్చుండియుండును

విచిత్ర—అప్పుడప్పు డిచ్చటికే వచ్చుచుండును.

చిత్రాం...ఆయన చాలరోజులనుండి విచారగ్రస్తుఁడుగఁ గన్పట్టు
చున్నాఁడు.

విచిత్ర—మనతో నిప్పు డంతగా ప్రేమాలాపము లాడుటలేదు.

చిత్రాం...ఆయనకు తీరిక యెక్కడ?

విచిత్ర—నీవు అన్నను ప్రేమించెదవా?

చిత్రాం—ప్రేమించెదను.

విచిత్ర...చాల?

చిత్రాం—చాల.

విచిత్ర...నావలె.

చిత్రాం...నీకంటె నెక్కున.

విదిశ—ఉపహాసమట్టిది

చిత్రా...రమ్ము. ఆయన యొక్క దమన్నాఁడో చూతము. (ప్రస్థానము)

[విచారముతో సత్యవతి ప్రవేశించును]

సత్య...చాల మంచివరము, మహర్షీ! ఈ అనంతయౌవనము ముసలితనమను పసుపుపావడిలో యౌవనజీవము కట్టఁబడియుండును. అయినను నేనేమి చేయుదును? నేను విలాసలాలసచే మూఢురాలనైతిని. నేనే స్వయముగ నీవరమును గోరి తెచ్చుకొంటిని అనంత యౌవనమున ననంత సంభోగమను కొంటిని కాని యీవరము మృగతృష్ణవలె సంభోగాభిలాషను ఉత్తేజితము చేయుచున్నదే కాని దాని కెప్పుడును తృప్తిఁగూర్చుటలేదు. ఇది యదృష్టరేఖవలె నాలలాటమున వ్రాయఁబడినది నన్నిది బానిసగాఁ జేసికొనినది రోగకీటాణువులవలె నారక్తమునఁ గలసి యొడలెల్ల వ్యాపించినది. మహర్షీ! నీవరము నీవే తీసికొనుము నన్ను స్వాతంత్రను జేయుము

మాధవుఁడు—(ప్రవేశించి) తథాస్తు రాణీ! నీ వీక్షణమునుండి స్వతంత్రురాలైతివి నీ యనంతయౌవనము నిరాతంకముగ ననుభవింపుము మహారాజు స్వర్గస్థులైరి.

సత్య—ఏమి! మహారాజు స్వర్గస్థులైరా?

మాధ—అవును. ఇంకననంతయౌవనము భోగింపుము. పీడవదలిపోయినది. పతిఘాతుకీ! విచారించుచుంటివా?

సత్య—నేనా?

మాధ—అవును నీవే

సత్య—నేను పతిహత్య చేసితినా?

మాధ—తనచేతితో నెవ్వరేని కత్తిపెట్టి నరకుటయు, అపాయకరమగు విషమిశ్రితమగు మద్యము నొసఁగుటయునే హత్య గాదు సుమ తాపశూన్యమగు వ్యవహారమాయును పట్టునకు

కత్తికన్న నెక్కువ గాయము తగిలించును. భయానకమగు కృతఘ్నత పాము కంటె గాటుగ కాటు వేయును. నీవు నింద్యమగు స్వేచ్ఛాచారముచేతను దుర్వర్తనముచేతను బలిహాత్య సేసితివి, పాపినీ —

సత్య—వృద్ధః దూషకా! ఏమి అసంబద్ధప్రలాపము లాడుచుంటివి? నీవు వృద్ధుఁడవుగాన హాస్తినాపురమురాణి నిన్ను క్షమించుచున్నది. పొమ్ము.

మాధ—పిశాచినీ! కులటా! (ప్రస్థానము.)

సత్య—మాధవా! ఇంత సాహసమా! నీయదరిపాటు వఱచెదను. 'పిశాచిని' కులటా' ఇదియే నిజమగుచో నిందాక్షేపణ మేమున్నది? స్వార్థాంధుఁడగు పురుషుఁడు మొగమున ముడుతలు పడినను, బుగ్గలు సొట్టపోయినను, పళ్ళూడి పోయినను, రోగగ్రస్తుఁడై యింద్రియములు పటుత్వము తప్పినను, జరాజీర్ణుఁడైనను, నవయౌవనవత్యాలింగనమును, ఉష్ణచుంబనమును గోరుచో అది నాదోషమా? అగుఁగాక. మహారాజు మృతుడయ్యెను. ఇప్పుడు నేను పరాధీననుగాను. నేఁడు నాయిచ్చవచ్చిన పని సేయఁగలను. స్వతంత్రను ఆహా! ఏమియుల్లాసము! పరితృప్తి నొందుదును భోగమొందెదను. సంకోచమేల? బాల్యమున ధర్మము విడిచితిని. నేను ధీవరకన్యను. అనంతయౌవనను
(అలక్షితభావముతో శాల్వుఁడు ప్రవేశించును)

శాల్వ... రాణీ!

సత్య...(ఉలికిపడి) సౌభరాజా!

శాల్వ...మహారాజు చచ్చిపోయినాఁడు.

సత్య...వింటిని.

శాల్వ....ఇఁక—

సత్య....ఏమిటందువు?

శాల్వ....ఇఁక మహారాజ్ఞి స్వతంత్రురాలు.

సత్య...అవును. ఎఱుఁగుదును.

శాల్వ....అయితే—(ముందుకుఁబోవును)
సత్య...ఆగుము లంపటా!— నేను హస్తినాపుర మహారాజ్ఞినని మరవకుము.
శాల్వ—హస్తినాపురమహారాజ్ఞీ! ఇంక నీచలమెందుకు?
చ॥ తరుణిరో! నీవెఱుంగనియుదంత మొకింతయు లేదు. హస్తినా
పురమున నీదుపాదముల(ప్రోలను రూపముభిక్షుగోరి నే
జరిపితి నింతకాలమును, సాభపకేంద్రు యథార్థభిక్షు నా
దరణము సేయఁగాఁ గడు స్వతంత్రత గల్గెను గాదె నేటికిన్॥
శా॥ ఆరాకాశశిబింబతుల్యమగునాస్యం బాశరన్నీరజా
కారంబౌకనుదోయి, యాభుజలతల్ కామాఖ్యకెశ్వర్యవ
త్సారంబైనయనంతయావనము, నాసౌందర్యసామ్రాజ్యవై
రాహావ్యర్థములయ్యె నిందనుక వృద్ధాభోగపాత్రంబులై॥
చ॥ కడచినదానికిన్ వగవగాఁ బనిలేఁదికఁ నిప్పుఁడేని యీ
శుఁడు గరుణన్ వహించి గతిసూపెను నిన్ను స్వతంత్రఁజేసియో
వడతిరో! జాలమేల యిఁక భవ్యహిరణ్మయచంద్రశాలలన్
గడుపుము దక్కుకాలము నఖండసుఖంబుల నన్ను నేలుచున్॥
నెలకుపైగావచ్చి నేను హస్తినాపురప్రాసాదమున అతిథిరూపమున నిలచియుంటిని. నేను నీరూపభిక్షుకుఁడనని నీవెఱుఁగుదువు. నేఁడు నీవు బంధవిముక్తవైతివి.
సత్య.. ఆలోచించుటకు సమయమిమ్ము.
శాల్వ...ఆలోచించుసమయము పోయినది.
సత్య—(విచారముతో) నీ వీ శాపరూపముగు వర మేలయిచ్చితివి?—వద్దు వద్దు, పొమ్ము. నీదేశమునకుఁ బొమ్ము.
శాల్వ...ప్రేయసీ!
గీ॥ ఏల సంకోచ మింక యోజించుకొనుము
మిక్కుటపుదుఃఖము విచార మొక్కవంక
స్వేచ్ఛయును జన్మసార్థక్య మింద్రవైభ
వమ్ము సౌఖ్యోన్నతియు నొక్కవంకఁ గలవు॥

సత్య—జాగ్రత్త! రవులుకొనుచున్న లాలసానలమును కుటి
యును మండింపఁబోకుము. ఇది అగ్నిపర్వతము; పొమ్ము.
తొలఁగిపొమ్ము. ఈహృదయములో శృంఖలాసంబద్ధమై యు
న్న కామకేసరికి కోపము కలిగింపకుము.)

శాల్వ....(చేయి పట్టుకొనును)

సత్య—పొమ్ము. నీయీకామస్పర్శము నాయొడలినంతయు రో
మాంచితము చేయుచున్నది. పొమ్ము (చేయి విడిపించు
కొనును)

శాల్వ... ఏమిరూపము! (వెనుకకు తొలఁగును)

సత్య—వద్దు వద్దు. ప్రియతమా! మునిగిపోవుదానను ఈజల
మందే మునిగిపోదును. నిప్పును గాలియు నేకమైనవి. ఇంక
నాజీవితము భస్మమగుఁగాక. ఈశూన్యజీవితమును బ్రళయాం
ధకార మావరించుఁగాక 'ఆయంధకారము' నేఁడు మహా
శూన్యమున దిరుగు జ్వాలామయంబగు రోదసీ పృథ్వీలను
బలె అభిశప్తలగు ఆత్మలరోటిని బ్రదీప్తముచేయుఁగాక.
ప్రాణప్రియతమా! (చేయి పట్టుకొనును.)

(భీష్ముఁడు ప్రవేశించును)

భీష్మ—ఆగుము రమణీ!....ఓహో! ఎంత నైచ్యము! ఏమిభయాన
కము! ఏమి బీభత్సము! ఇదియు ప్రపంచమునందున్న
నా?... దయామయా! ఇదియు నీసృష్టియేనా? ఆహా! శాం
తిప్రదములగు నీశరచ్చంద్రికలు, ఫలపుష్ప భరితయగు
నీపృథ్విని, తారకాఖచితమగు నీనీలాకాశమును,
నిర్మలజలపూరితములగు నీ నదులను, ఈపక్షులమధుర
సంగీతమును, సుగంధబంధురమగు నీమందమారుతమును
సృజించినవానిసృష్టియేనా యిది? స్నేహమయా! రమణీ! తుద
కిదికూడ చేయఁగలవా? సోదరీప్రేమపరిచారకంబగు హృద
యంబున—కన్యాస్నేహసుగంధితమగు హృదయంబున—
క్రమానుగతవనితాప్రేమాలింగనతరంగితంబగు హృద

యంబున — మాతృసుస్నిగ్ధపీయూషధారాప్రవర్తంబగు హృదయమున ఈఘోరభావనలుగూడ జనించునా? ప్రేమగంగాప్రవాహము వెల్లివిరియు చోట —ఆత్మసమర్పణప్రభాభాసితంబగు చోట—నిదియును సంభవమా?—ఓసీ పాపినీ! ఇంకను జనకుని శవ మల్లే పడియున్నది. ఇంకను దానికి దహనసంస్కారము జరుగలేదు ఇంకను జనకుని అంతిమోష్ణనిశ్వాసములచే రాజగృహమందలి గాలివెచ్చగనేయున్నది ఇంకను నాయనగారియాత్మ నిన్ను జుట్టుకొనియేయున్నది. పాపినీ, జాగ్రత్త. పితృస్మారకచిహ్నంబగు నతని పవిత్రతీర్థమును గలుషితము చేయకుము.— (శాల్వునితో) మహారాజా! నేఁడీకలంకపుంజమును నీ నెత్తుటితో కడిగెదను. లే వటా! కత్తిపట్టుము. (తనకత్తి దూయును.)

సత్య... దేవవ్రతా —

భీష్మ—నోరత్తకుము పాపినీ! నేను నేను అంధుఁడనగుచున్నాను ఏమి చేయుచుంటినో తెలియదు. (శాల్వునితో) దుర్మార్గుఁడా! కత్తిదీయుము. లేనిచో నిప్పుడే ఈ యింటిలోనుండి వెడ

సత్య—దేవవ్రతా! ఆజ్ఞ నొసఁగుటకు నీ వెవ్వఁడవు? (లిపొమ్ము.

భీష్మ... నేను భీష్ముఁడను.

సత్య... దేవవ్రతా! వెంటనే ఈ యిల్లు విడిచి పొమ్ము నేను హస్తినాపురమహారాజ్ఞిని, ఆజ్ఞాపించుచుంటిని.

భీష్మ... పోయెదను. కాని పోవుటకుముందు ఈదారిలోనికుక్కను తొలిపోయెదను. (శాల్వునితో) కత్తిదీయుము.

శాల్వ... నేను పోవుచున్నాను. (ప్రస్థానము.)

భీష్మ... పొమ్ము మరల నెప్పుడేని హస్తినాపురమున నడుగుపెట్టినచో శాల్వునికబంధమే యింటికితిరిగిపోవును ఇది నిశ్చయమని యెఱుంగుము. జయము మహారాజ్ఞీ! నేను పోవుచుంటిని (ప్రస్థానము)

[... (సత్యవతి క్రోధముతో పెదవి గొరుకుచు పోవును.)

చతుర్థగర్భాంకము

గంధర్వరాజగు చిత్రాంగదుని ప్రమోదవనము...రాత్రి

(చిత్రాంగదుఁడును. అతనిమిత్రుఁడు చిత్రసేనుఁడును. సభ్యులును కూర్చుండియుందురు నాట్యాంగన యెదురుగ నిలఁబడి యుందురు.)

చిత్రసే...మిత్రమా! వింటివా? మహాప్రతాపశాలియగు హస్తినాపురముమహారాజు చనిపోయెను. ఆయనరాణి అపూర్వసుందరియు అనంతయౌవనయునఁట.

చిత్రాం—అనంతయౌవనయా?

చిత్రసే—నీవు వినలేదా మిత్రమా? ఆమె మహర్షివరముచే ననంతయౌవన యయ్యెను.

చిత్రాం...చిత్రసేనా! ఎవ్వ రాఋషి?

చిత్రసే—పరాశరమహర్షి?

చిత్రాం...శంతనుమహారాజు చనిపోయెనా! ఆయనకు పుత్రులున్నారా?

చిత్రసే—ఆఁ. దేవవ్రతుఁడు పెద్దకుమారుఁడు, ఆయనను భీష్ముఁ డందురు. ప్రపంచములో నెవ్వరును భీష్ముని జయింపలేరు.

చిత్రాం. .ప్రపంచములో భీష్ముని నెవ్వరును జయింపలేరా?

చిత్రసే—కాని ఆయన యిపుడు సన్యాసి అయ్యెనఁట.

చిత్రాం ..ఎందుకు?

చిత్రసే—తెలియదు.

చిత్రాం...అయితే హస్తినాపురసింహాసనమిప్పుడుఖాళీగానున్నదా?

చిత్రసే...లేదు. అనంతయౌవనయగు రాణి పెద్దకొడుకు ఇప్పుడు రాజ్యమున కధికారి.

చిత్రాం... అతనిపేరు?

చిత్రసే—చిత్రాంగదుఁడు.

చిత్రాం—ఏమంటివి?

చిత్రసే...చిత్రాంగదుఁడు.

చిత్రాం...అయితే నాపేరేదైనా? చిత్రసేనా?—

చిత్ర—ఇందు విచిత్ర మేమున్నది?

చిత్రాం—ఆయన పేరు చిత్రాంగదుఁడా! నిజమేనా మిత్రమా?

చిత్ర—ముమ్మాటికి నిజము. నాపేరు చిత్రసేనుఁడెట్లో ఆయన పేరునట్లే నిజముగ చిత్రాంగదుఁడు.

చిత్రాం...అతనిపైకి దాడి వెడలుము—సేనాపతీ!

(సేనాపతి ప్రవేశించును.)

చిత్రాం—సేనాపతీ! హస్తినాపురము రాజు పేరుగూడ చిత్రాంగదుఁడనట. వానినిపట్టి తీసికొనిరమ్ము

చిత్రసే—ఎందుకు మిత్రమా?

చిత్రాం...వానినాప మెట్లుండునో చూచెద.

చిత్రసే—ఎందుకు?

చిత్రాం.. ఊరకయే. తమాషాకు.

చిత్రసే... ఇంతపిచ్చివాఁడవేమి చిత్రాంగదా?

చిత్రాం—ఏమంటివి?

చిత్రసే...ఇంత పిచ్చివాఁడవేమి యని.

చిత్రాం—తరువాత?

చిత్రసే...తరువాత నేమున్నది?

చిత్రాం...ఏమి-పేరుపెట్టి నన్ను పిలిచితివి?

చిత్ర—నీపేరుతోనే, చిత్రాంగదా యని!

చిత్రాం—లెమ్ము. ఇటురా. నిన్ను కౌగిలించుకొందును (లేచును

చిత్ర. (చిత్రాంగదుఁడు-కౌగిలించుకొనిన పిమ్మట) ఇది యెందుకు?

చిత్రాం—నీవు నాపేరు చిత్రాంగదుఁడని జ్ఞాపకము చేసితివి. మిత్రమా! వినుము, ప్రపంచమున కింతకు నేనొక్కఁడనే చిత్రాంగదుఁడను, ఎవ్వఁడేని ఈపేరు పెట్టుకొనినచో అది దొంగతనము. వాఁడు నాకు శత్రువు—సేనాపతీ!

సేనా...మహారాజా!

చిత్రాం. .హస్తినాపురరాజు నాకు ప్రధానశత్రువు యుద్ధమునకు

సన్నాహము చేయుము.

సేనా—చిత్తము స్వామీ! (ప్రస్థానము)

చిత్రసే—చిత్రాంగదా! నీమెదడు చెడిపోయినది. చిత్రాంగదుఁడను పేరు గలవారెల్లను నీకు శత్రువులా?

చిత్రాం—అవశ్యము, వాఁడు తనపేరు తీసివేసికొనినచో నాకేమియు వైరముండదు వాఁడు నాకు పరమమిత్రుఁడు, బంధువుం. పాడండి ' ఈప్రపంచములో నేనొక్కఁడనే చిత్రాంగదుఁడను. ప్రియమిత్రమా! గ్లాసులో మద్యముపోసియిమ్ము.

వేశ్యలనృత్యగీతము.

ఇది హర్షసమ యమమ్మా - మదిరపాత్ర మిటు తెమ్మా
పొదలెఁ దృషానల మార్పుమింక నా - యెదయధీరమమ్మా
ఉష్ణరక్తమది పాఱె ధమనికల - నొలసె మహోత్సాహంబున్
తృష్ణదీర్పుమీ మధువొసంగి పూ - రింపుము శాంతిసుఖంబున్
వీవెనఁగూర్పుము మందసుగంధిని - వితతవాయుసంచారంబున్
గావింపుము మృదంగవల్లకీ - కలితలలితగానంబున్
పాడు మంగనామణిరో మధుర - స్వరమునదిక్కు లుమ్రోయన్
ఆడుము చూపుచు హావభావము లనంగుఁడింకన న్నేయన్ ॥

పంచమదృశ్యము

వ్యాసునియాశ్రమము—ప్రభాతము

(వ్యాసభీష్ములప్రవేశము)

వ్యాస...

గీ॥ సుఖముసుఖమో యటంచు మనుజుఁడు నిరంత
రమ్ము పెనుగులాడుచు మహాశ్రమముఁ బూను
వ్యసనములను నాహార విహారములను
శయనమున, బహుమూల్యవస్త్రముల దాని

జాలివేకేయుఁ బడయఁగాఁ జాలఁడెందు
నతిసహజంబును గను ననాయాసలభ్య
మైన యాసుఖంబును నెందు నరయఁ జేల
కరతలామలకంబయి గ్రాలు నద్ది॥

భీష్మ—ఎట్లు?

వ్యాస—ఔషధములగు సుఖసాధనములు నావద్ద లేవు. కాని నా యవసరములను, నాయభావములను నేను తగ్గించుకొనఁగలను. లాభము సులభము గాదు. కాని హాని సులభము అగచో చూడుము. ఈసామాన్యమగు పర్ణకుటీరమున నే నుందును ఈమృగచర్మములను నేలఁ బఱచుకొందును. తరువల్కలములఁ గట్టుకొందును. భోజనమునకు కందమూలఫలములు గలవు, త్రాగుటకు కొండవాగులనీరు గలదు ధనహీనుఁడనయ్యును నాసుఖసామగ్రి కేమి కొదువ? బీదబ్రాహ్మణుఁడనయ్యును నేనీ పర్ణకుటీరమున చక్రవర్తిని.

భీష్మ—మహర్షీ! మీరు చక్రవర్తులు. గాని చక్రవర్తులు, పర్ణకుటీరమునఁ గూర్చుండి మీరు భరతఖండమునంతయు శాసించుచున్నారు కనుకనే హస్తినాపురమునకు యువరాజును, వీరుఁడను, పరశురామశిష్యుఁడునగు భీష్ముఁడు మీయాజ్ఞాస ద్వారమునఁ గృపాభిక్షుకుఁడై యున్నాఁడు

వ్యాస...నీ జ్ఞానపిపాస తగ్గినదా దేవవ్రతా?

భీష్మ...మహాత్మా! జ్ఞానపిపాస యెన్నఁడేని తీఱునా?

వ్యాస—దేవవ్రతా! నీవు విషపానము చేసితివి ఔషధము సేవించుము.

భీష్మ...అది యేమి మహర్షీ!

వ్యాస.. జ్ఞానవిచారము సేయుట క్షత్రియధర్మముగాదు. యుద్ధక్షేత్రమే క్షత్రియుని కర్మక్షేత్రము పొమ్ము ఆలోచింపకుము. ఆపని చేయుము ఆలోచనకు నేనున్నాను. పొమ్ము. ఇంటికిఁ బొమ్ము. (నిష్క్రమణము)

(మాధవుఁడు ప్రవేశించును.)

భీష్మ...ఇదుగో బాబు ఇచ్చటికే వచ్చిరి, బాబూ! (దగ్గఱకు వెళ్ళును.)

మాధ...నాయనా దేవవ్రతా! [కౌగిలించుకొని. ఇంక జీవించి యుంటివా?

భీష్మ....బాబూ! నాయిచ్ఛలేక నాకు మరణము కలుగదుకాన నేను జీవించుచుంటిని నా సోదరులగు చిత్రాంగదవిచిత్రవీర్యులు సేమమా?

మాధ— ఇంతవఱకు బాగుగనే యున్నారు, కాని నేను తిరిగివెళ్ళి వారిని చూచెదనో లేనో యని సందియము.

భీష్మ—ఏదియేమి బాబూ!

మాధ—గంధర్వరాజగు చిత్రాంగదుఁడు మనరాజ్యముపై దండెత్తివచ్చినాడు. రమ్ము. దేవవ్రతా! రాజ్యమునకు మరలి రమ్ము.

భీష్మ—అది యెట్లు బాబూ? హస్తినాపురమున అడుగు పెట్టుటకు నా కధికారములేదు రాణి నాకు దేశబహిష్కారము విధించినది.

మాధ...రాణి యెవరు? శంతనుని యనంతరము రాజ్యమునకు కర్త కాని నీవే. రమ్ము దేవవ్రతా! రమ్ము, రాజదండము గ్రహింపుము. సింహాసనము స్వాధీనము చేసికొనుము. రామచంద్రుని వలె రాజ్యము పాలించుము.

భీష్మ—కాదు బాబూ! నేను యావజ్జీవము రాజ్యాధికారము వదలుకొంటిని.

వ్యాస—(ప్రవేశించి) పొమ్ము దేవవ్రతా! రాజ్య రక్షణము సేయుము ఆర్తుల నుద్ధరించుము. శత్రురాజులు మదోద్ధతులై దేశము నాక్రమించినపుడు క్షత్రియుఁడు కనులుమూసికొని నిద్రించుట యుచితమా? క్షత్రియులు తమధర్మములను విడిచిననాఁడు ఈసువర్ణభారతవర్షము రసాతలమునకుఁబోవును

ఉ॥ దేశమె పూజ్యదైవతము దేశమె స్వర్గము మోక్షమున్ భువిన్
దేశమె ప్రాణసార్థమును ధ్యేయము గెల్చు న్యాయధర్మముల్
దేశమె క్షత్రియుండు జగతిన్ జనియించు స్వదేశరక్షణో
ద్దేశమునన్, దదుద్ధరణ దీక్షనె యర్పణసేయు ప్రాణముల్॥

శా॥ మహా సామాన్యవిశేషభేదమున ధర్మంబుల్ ద్విధాభూతముల్
మహితప్రజ్ఞ బుధుల్ ప్రజానుభవసంపత్తిన్ జగన్మంగళో
ద్వహకాంక్షన్ విభజించి, రాష్ట్రజ సంత్రాణమ్ము నాత్మీయదే
శహితప్రాణము క్షత్రజాతికి విశేషంబైన ధర్మంబగున్॥

దేవవ్రతా! యాలసింపక దేశరక్షణమున నప్రమత్తుండవు గమ్ము

భీష్మ ..మహర్షీ! తమ యాజ్ఞను శిరసావహించెదను. నమస్కారము

వ్యాస....తాపసాశీః ప్రభావమున నీవిఘ్నము లన్నియు తొలంగి పోవును పొమ్ము భీష్మా!

(మాధవుండును భీష్ముండును కొంచెము ముందుకుం బోవుదురు)

మాధ—(నిలబడి) ఇదియేమి దేవవ్రతా! ఇదియేమి దేవవ్రతా! ఇదియేమి? ఆకసమెల్లెడ కారుమబ్బులు క్రమ్ముటచే దిశ లంధకార బంధురములయ్యెను. మెరపులు మెరయుచున్నవి. ప్రచండవాతము వీచుచున్నది. ఉరుము లురుముచున్నవి.

భీష్మ—(దూరమునంజూచి) ఇదియేమి! ఏమియు గనుపట్టుటలేదు—మహర్షీ!

వ్యాస .భయము లేదు దేవవ్రతా! బ్రాహ్మణునిపని బ్రాహ్మణుండు చేయును మబ్బులెగిరిపోవును ప్రచండవాతము శాంతించును అంధకారము పటాపంచలగును. (మరల వెల్తురు వచ్చును)

భీష్మ.. (దూరమునంజూచి) ఒక అనుల్లంఘనీయమగు పర్వతము హస్తినాపురమార్గము నవరోధించుచున్నది.

వ్యాస... వ్యాసునియందు తపోమహిమయున్నచో నీకొండయిప్పు

పిండియగును (పర్వతము బ్రద్దలగును) హా మన్న దేవవ్రతా!
ఏమియు భయము లేదు [మాధవభీష్ములు నిష్క్రమింతురు]
(గౌరీశంకరుల ప్రవేశము)

శంక—పార్వతీ! తపశ్శక్తి చూచితివా? (ముందునకు పోవును)
వత్సా, వ్యాసా!

వ్యాస—ఎవరు మీరు?

శంక. శంకరుండను. నీశక్తికి మెచ్చితిని నీవు తలచినవరము కోరుము.

వ్యాస—నేను నా తపోబలముచే మానవజాతికి హిత మొనరింతు నుగాక. ఈ వర మనుగ్రహింపుడు.

శంక...తథాస్తు నీకీర్తి శాశ్వతముగ విరాజిల్లుగాక (అందఱు నిష్క్రమింతురు)

షష్ఠదృశ్యము

కాశీరాజు ప్రాసాదవనము—సాయంకాలము

(అంబిక, అంబాలిక పాడుదురు.)

గీతము

ధవళమేఘావళులవే సం - ధ్యాప్రభాంచితములు చెలీ
భువనశోభాజయపతాకల - పోల్కి భాసిల్లెడున్ బళీ
మనము పొందెద మెగిరి యచ్చర - మగువలుండు పురమ్మునన్
ఘనపథమ్మున సాచి ఱెక్కలు - గాలివెంట రయమ్మునన్
గనుమ మానవలోక మెట్టిదొ - కనుమ మహి యెట్టిదియొకో
మనుజజీవిత మింక నెంతా - మాత్రమే నీరసమొకో
ఫలము లేదిటు లెపుడు నుంటా - భరమునం గుందుట సఖీ
అలరి భోగము లొందుటే హిత - మన్నధా బ్రదుకేటికి

అంబి...మంచికీర్తన

అంబా...చాల చక్కనికీర్తన

అంబి—మనమంతట మనమే కీర్తన వ్రాసి మనమే పాడి—

అంబా—మనమే యానందించుచుంటిమి

అంబి—ఇట్టికీర్తనలు చాల అరుదు. (రాగముతో)

ధవళ మేఘావళులవె

అంబా...(అరాగముతోనే) సంధ్యాప్రభా చిత్రములు చెలీ

అంబి—కవితాభావములు నాకు బాగుగఁ దోఁచుచుండును.

అంబా.. ప్రాస యెప్పుడును నాజిహ్వాగ్రమున నుండును ఇక్కడ చూడుము—చెలీ బలీ అనుప్రాసను భావము పోకుండ కూర్చుట యెంతకష్టము!

అంబి....మన మక్క (సెల్లెండ్రు) ముద్దఱము మంచిజతగా కూడితిమి.

అంబా—రెండురత్నములు

అంబి—మనపెద్దక్క మఱియొకమాదిరిది పాటనుపాడలేదు—

అంబా... కవిత్వమును అల్లలేదు.

అంబి...ఎప్పుడును విచారముగ నుండును

అంబా—ఇంతవఱకు పెండ్లికాలేదుకాదు. అందుకని.

అంబి—సరే, పెద్దక్క ఇంతవఱకు పెండ్లియేల చేసికొనలేదు?

అంబా—నేనును సరిగా నిది నే ఆలోచించుచుంటిని.

అంబి...సోదరీ! నీవు పెండ్లిచేసికొనెదవా?

అంబా—ఎందుకు చేసికొనను?

అంబి—నీమగఁ డెట్టివాఁడో ఎఱుఁగుదువా?

అంబా—నీవే చెప్పుము, ఎట్టివాఁడో?

అంబి—ఎఱుగుదువా నామగఁడెట్టివాఁడో? — ఉండుము. కొంచెము కన్నులుమూసికొని వరునిధ్యానించెదను.

(కూర్చుండి కన్నులుమూసికొనును)

అంబా—నేను అట్లేధ్యానించెదను. (కన్నులు మూసికొనికూర్చుండును)

అంబి....నేను నీమగనిని చూచుచుంటిని.

అంబా—చూచుచుంటివా? సరే. ఎట్టివాఁడు?

అంబి—బుఱ్ఱముక్కు

అంబా...బోసినోరు
అంబి—సొట్టముక్కు
అంబా....చప్పిడిదవడలు
అంబ .. తెగినచెవులు
అంబా...తలకుతెవులు
అంబి...నట్టిమడ్డి
అంబా...వట్టియెడ్డి
అంబి...చదువురానిమొద్దు
అంబా....రెండుకాళ్ళయెద్దు
అంబి...ఏమిరానిశుంఠ
అంబా—పనికిరానిపెంట.
అంబి...తాగుబోతు
అంబ...పాఱుబోతు.
అంబి.. బడాయికోరు
అంబా...దగాకోరు
అంబి .. పాచిపళ్ళు
అంబా . చీ[illegible]కళ్ళు
అంబి. మన మిద్దఱము సవతులమైతే
అంబా...బలే బలే ఏమి!
అంబి ఎప్పుడును పోట్లాడుకొందుము
అంబా ...మరల కలియుచుందుము.
అంబి...భగవంతుఁ డట్లు చేయుగాక. మనమిద్దఱము సవతులమే యగుదుము గాక.
అంబా...ఇఁక బ్రతికియున్నంతకాలమునొక్కచోటనేయుండెదము.
అంబి...(ప్రేమతో) అంబాలికా?
అంబా—అంబికా [కౌఁగిలించుకొని ఒకరి నొకరు ముద్దుపెట్టుకొందురు]
అంబి...పెద్దక్క అదుగో పెద్దక్క.
అంబా...సునంద కూడ వెంటనున్నది.

అంబి.... దాగుకొనుము (ఇద్దఱుచెట్టుచాటునకుపోయెదరు అంబయొక్క
మె చెలికత్తెయగు సునందయుమాటలాడుచు ప్రవేశింతురు)
సునంద... ఇందుకనియే రాణికి రాజునకును తగాదాగానున్నది. రా
జు చెప్పుచున్నకొలంది రాణి మండిపడుచున్నది రాణిచెప్పు
చున్నకొలంది రాజు మండిపడుచున్నాఁడు.
అంబ నేను పెండ్లిచేసుకొననిచో బాధయేమి?
సునం... నీకు పెళ్ళికానిచో నీయుద్దఱుచెల్లెండ్రపెళ్ళి యెట్లగును?
నీవన్నియు తెలిసినదానవే పసికూనవు గావు
(అంబ ఆలోచించును.)
సునం—ఇద్దఱుచెల్లెండ్రపెండ్లికిని ఆటంకముగలిగించి తల్లిదండ్రుల
విచారమునకు కారణమై లోకనిందపాలగుట మంచిదా?
అంబ... లోకనింద యెట్లు?
సునం—ఈరాజకన్యను ఒకరాజకుమారుఁడు పరిత్యజించెనని లో
కులు వాకొనెదరు హస్తినాపురయువరాజును ఈకామినినా
పేక్షపాశమునఁ జిక్కి వేఱొకనిని పెండ్లియాడలేదని గ
ర్వపడును
అంబ....(విచారించి) నీవు చెప్పినది నిజము సునందా! పొమ్ము. అ
మ్మతో నేను పెండ్లిచేసికొందునని చెప్పుము.
సునం—మంచిది. నీవు కాశీరాజకన్యకకే తగుదువు, నేను వెళ్ళి రా
ణిగారితోఁ జెప్పెదను. (నిష్క్రమణము)
అంబ—ఆఁ పెండ్లిచేసికొందును. ఎవరిని? దీనికి ఆలోచనయేల?
విషముద్రాగి చచ్చెదను. లేక నీటిలోఁబడి చచ్చెదను. చ
చ్చుట కెల్లననేమి? పెండ్లిచేసికొందును. అందఱికంటె నే
నెక్కువ ప్రేమించునాతనిఁ బెండ్లియాడెదను. (నిష్క్రమణము.)
(అంబికాంబాలికలు మెల్లగ బయటికివచ్చెదరు)
అంబి... వింటిమి.
అంబా... (పోవుచున్న అంబ వైపునకు చూచుచు) ఇసీ

అంబి—అక్క వెళ్ళిపోయినది.

అంబా...మరల వెనుకకుతిరిగినది—ఆఁ ఇప్పుడు పోయినది.

అంబి ..నేను చెప్పలేదు?

అంబా—నీవు చెప్పినది నిజము.

అంబి...అక్క పెండ్లిచేసికొనును.

అంబా—అవును

అంబి ...కాని యెందుకు చేసికొనునో తెలియలేదు.

అంబా....లేదు.(అంబిక గీతము బాడుచు పచారుచేయుచుండును. అంబాలిక మధ్యమధ్య అందుకొనును)

అంబి—(హఠాత్తుగ నాగి) సరే, ఆడవాండ్రు పెండ్లి యెందుకుచేసి కొందురు?

అంబా... అందులో నీగడ్డామిూసాలుగల మగవాళ్ళను.

అంబి ..మనము పెండ్లిచేసికొనవద్దు ఏమి సోదరీ?

అంబా—మంచిది (ఇద్దఱు పాడుదురు)

గీతము

మలయ మారుతము నెక్కిపోవుదము - మనము వియచ్చరపురముకున్
లలితపుష్పమకరందము గ్రోలివి - లాసమూనెదము కరముగన్
మృదుల కేతకీకుసుమశయ్య రచి - యించి పోవుదము నిదురకున్
జలజ జంద్రకిరణమ్ముల స్నానము - సల్పుద మన్మిలిగదుర్కన్
కవిత చామరము వీచును మనకున్ - గలలఁ దెచ్చి చూపించున్
ఉవిద లచ్చరలు నెచ్చెలులౌదురు - దివిజవితతి ప్రేమించున్
చారుసాంధ్యమేఘమకుటంబులు - శక్రచాపము హారంబున్
తారాకర్ణిక సొంగఁ దాల్చెదము - తమ మవగుంఠనపటంబున్
ఇవిరితో నభమెక్కి దిగెద మిా - యవనిపైకి హర్షముతోన్
పోవుద మంబుధి కేళ్ళతోడని - పుగఁ దానెక్క మనిలముతోన్

సప్తమదృశ్యము

(యుద్ధసన్నద్ధులై హస్తినాపురరాజగు చిత్రాంగదుఁడును గంధర్వరాజగు చిత్రాంగదుఁడును కత్తులుదూసి నిలఁబడుదురు.)

గంధ—బాలకా! తల్లిచనుపాలు వదలుకొని యుద్ధమున కేలవచ్చితివి? ఆయుధ మక్కడనుంచుము. నిన్ను జంపనులెమ్ము. నిన్ను నారదశిఖరమునకు గొలుసుతోనంటగట్టి విజయోనాద వార్ధము నానగరమునకు గొంపోయెదను.

హస్తి...నాసేనయంతయు నశించినది, అయినను ప్రాణముండువరకు ఆయుధము క్రిందఁబెట్టను. మాతల్లిఆశీర్వాదముచే నేనీయుద్ధములోఁ జావను. ఆమె తనపాదరజమును నాశిరమునందుంచి 'కుమారా! నేను పతివ్రతనగుచో నీవు యుద్ధములో విజయము పడసి రాఁగలవు' అని చెప్పెను. ఆయాశీర్వాదవాక్య మింకను నాకర్ణపుటముల మ్రోఁగుచున్నది.

గంధ...అయితే ఇంక నే నేమిచేయుదును? యుద్ధము చేయుము కత్తిపట్టుము. కాచికొనుము.

(ఇద్దఱు పోరాడుదురు. హస్తినాపురరాజు దెబ్బదగిలి క్రిందఁబడును.)

గంధ...విజయము లభించినది. ఇంక విజయగర్వముతో హస్తినాపురమునఁ బ్రవేశించెదను. సేనాపతీ! [ప్రస్థానము]

[మాధవ భీష్ములు ప్రవేశించెదరు.]

మాధ...మనచిత్రాంగదుఁ డిచ్చటనే యున్నవాఁడు. వత్సా! నేననుకొనినంత అయినది. అదిగో చూడుము. చిత్రాంగదుఁడు నేలపైఁగూలినాఁడు.

భీష్మ...(ఆతురతతో) ప్రాణ మున్నదా లేదా?

మాధ....(చూచి) చనిపోయినాఁడు. మంటికుప్పవలె కదలకపడియున్నవాఁడు. శరీరము మంచువలె చల్లగానున్నది శ్వాసకూడ లేదు. కుమారా! చిత్రాంగదా!

భీష్మ...(గద్గదస్వరముతో) బాబూ! ఇది. దుఃఖించు సమయముగాదు,

(గంధర్వరాజు ప్రవేశించును.)

భీష్మ....నీవేనా గంధర్వరాజగు వీరచిత్రాంగదుఁడవు.

గంధ ..అవును. నీ వెవఁడవు?

భీష్మ....నేను భీష్ముఁడను.

గంధ...పేరువిన్నాను.

భీష్మ—గంధర్వరాజా! నీ వీబాలకునిహత్య నేలచేసితివి.

గంధ—హత్య చేయలేదు ఇతనిని యుద్ధమునఁ జంపితి.

భీష్మ ..యుద్ధమా? దీని యుద్ధమందురా! చంటిశిశువుఁ జంపి కాఱులఱమట నీకుబాగుగనున్నదా? మనుష్యులకంటె మిాగంధర్వ లుత్తములు. ఈదుర్బలుల ద్రోహముచేయుట. బలాత్కారమున స్వాతంత్ర్యమపహరించుట. ఈశాంతిభంగము చేయుట, ఈదర్పము చూపించుట గంధర్వరాజున కుచితమా? నీ వీయుద్ధమేల తలపెట్టితివో చెప్పుము

గంధ దిగ్విజయమునకై వెడలితిని ఇదియే ఈయుద్ధమునకు గారణము.

భీష్మ ఇది యుద్ధముగాదు. బందిపోటుతనము.

గంధ—గంధర్వులు నీచమనుష్యజాతితో మాటాడరు.

భీష్మ ..పోనిమ్ము. హాస్యచేసెదరా? ఇంక నీవు నీరాజ్యమునకుఁ బొమ్ము గంధర్వరాజా!

గంధ ఓరీమనుష్యుఁడా! అంతకుముందు హస్తినాపురసింహాసన మధిష్ఠించెదను. శంతనునిరాణిఅనంతయౌవనయని వింటిని. ఆసంగతి యేమో చూచెదను. ఒకవేళ—

భీష్మ...జాగ్రత్త. మహారాజ్ఞినిగూర్చి మర్యాదలామీఱితివేని బ్రహ్మాండమున ఇంక నీనామరూపములుండవు. నిముసములో నీతల తెగి నేలపైఁ బొర్లాడును.

గంధ....ఓరీ! పొగరుపోతుకుఱ్ఱడా! హస్తినాపురమునకు దారిచూపుము

భీష్మ—హస్తినాపురముసొచ్చుటకు నీకధికారము లేదు.

గంధ...నన్నెవ్వఁ డడ్డపెట్టును?

భీష్మ....నేను....భీష్ముఁడు.

గంధ...తొలఁగిపొమ్ము హస్తినాపురికి దారి విడువుము.

భీష్మ....నామాటవిని కుశలముగ తిరిగి నీరాజ్యమునకుఁ బొమ్ము. భీష్ముఁడు బ్రతికియుండగా శత్రుఁడు హస్తినాపురమున నడుగు పెట్టలేఁడు.

గంధ—అయితే యుద్ధము చేయుము.

భీష్మ. .యుద్ధమొకరితో? (చేతులుమెలివెట్టి కత్తిలాగిపారవేయును.) పొమ్ము. నీరాజ్యమునకుఁ బొమ్ము. నామాటవినుము. దుర్బలులజోలి కెప్పుడును పోవలదు. గర్వపడవలదు, నీ వింత గొప్పవాఁడవైనను ప్రపంచమున నీకంటెను గొప్పవారు గలరు. లేకున్నను నీస్వేచ్ఛాచారమును నీయన్యాయమును బ్రకృతి సహింపఁజాలదు నీవును ఈబ్రహ్మాండనియమమునకు బద్ధుఁడవే. (గంధర్వరాజు ప్రస్థానము)

భీష్మ వ్యాసమహర్షీ! నీవుచెప్పినది నిజము. క్షత్రియునిధర్మము యుద్ధముగాని శాస్త్రచర్చ గాదు, నేను మూఢుడను. అభిమానమునఁబడి క్షత్రియధర్మమువిడిచినేనే యీసర్వనాశనమును జేసితిని. స్వర్గీయదేవతలారా! క్షమింపుఁడు.

మాధ.. చిత్రాంగదా! చిత్రాంగదా! రక్తసిక్తముఖముతో నీదు మన్నఁ బడియుంటివి వత్సా! ప్రాణాధికా!

భీష్మ....వత్సా!

గీ॥ బాలుఁడవెయయ్యు ధర్మసంశీలుఁడవయి
క్షత్రియోచితకార్యమ్ము నలిపితీవు
సహజకర్తవ్యపరుఁడైన క్షత్రియునకు
బ్రదుకుటయుఁ జచ్చుటయు దేశరక్షకొఱకె॥

ఇదియే క్షత్రియవీరునికర్తవ్యము. ధర్మము. ఇదియే నీకు శోభావహము. నేను అంతసమయమునకు నిట్టిశయ్యనే పొందెదను ఇట్లే నిద్రించెదను బహిరంగముగ నీలాకాశముక్రింద సమర

క్షేత్రమున నాయంతిమశయ్య ఇట్లే పఱచియుండుఁగాక. ఎదుట మరణరక్తసాగరము పొంగుచు గర్జించుచుండునుగాక. నలుదెసలను సమరకోలాహలము వ్యాపించియుండునుగాక.

(తెరవాలును.)

శుద్ధపత్రిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
6	27	పడిపదు	పదు
8	18	నర్మ్మదా	నర్మదా
10	26	నదేచ్ఛేంటో	నచ్ఛేదేంటో
13	8	చన్నాఁడు	చున్నాఁడు
18	15	హృదము	హృదయము
29	20	చుటిరా	చుంటిరా
30	13	లేకున్న	కాకున్న
50	15	వెదుకు	వెందుకు
52	17	దకున్నట్టే	కున్నట్టే
66	4	ప్రభాచిత	ప్రభాంచిత

భీష్మ.

తృతీయాంకము.

ప్రథమదృశ్యము

గంగాతీరమున కాశీరాజు ఉద్యానవము—సాయంకాలము.

(ఖడ్గహస్తుఁడై భీష్ముఁడు నిలఁబడియుండును.)

భీష్మ.... గీ॥ అవియె యాపూర్వపౌదరిందు లదియె మధుర
కలరవాన్విత పూతగంగాస్రవంతి
అదియె యీశాంతసంధ్య మందానిలమ్ము
నటుఁ దావులఁ జిమ్ముచు నరుగుదెంచు॥

సరిగా ఇదియే చోటు. ఈ సంధ్యాసమయముననే యీగానుచెట్టు క్రిందనే—నాటిదినమది. మధ్య నిరువదిసంవత్సరములయంతర మున్నది. గంగాతీరమున, ఈచెట్టుక్రింద కూర్చుండి కొంచెము విశ్రమించెదను. (ప్రస్థానము.)

మాధ—(ప్రవేశించి) దేవవ్రతుఁ డిచ్చటకువచ్చిన నాటనుండియు నింతచింతాక్రాంతుఁడగుటకుఁ గతంబేమి? నాతోడను సరిగా మాటాడుటలేదు. ఏమో ఎవ్వరెఱుంగుదురు? అదుగో చెట్టు కొమ్మకు కరవాలముతగిలించి నేలపైఁబడుకొని ఆప్పయాగ్పక యావైపునకు చూచుచున్నాఁడు. ఉఁహూఁ అతని నిచట నొంటరిగ నుండనీయను. (ప్రస్థానము)

(అంబిక అంబాలిక ప్రవేశింతురు)

అంబి...ఎంతచూచినను తుదకు వీరు మనకు పెండ్లిసేయక వదలునట్లు లేదు.

అంబా...మనకు పెండ్లిసేయనిచో వీరికి నిద్రపట్టునట్టు లేదు.

అంబి....మనకుమాత్రమిందు బాధయేమున్నది? ఏమి సోదరీ?

అంబా—అవును. మనకు పెండ్లియీడుకూడ వచ్చినది.

అంబి...అవును అదియు నిజమే.

అంబా దీనినే స్వయంవరమందురు

అంబి—స్వయముగ వరుని వరించుటచే స్వయంవరమందురు.

అంబా .అమ్మయ్యో!

అంబి ఏమి!ఏమి!

అంబా—రాజులంతయు వచ్చిరా!

అంబి—ఇప్పుడే వచ్చిరి. రాత్రి ఎప్పుడు గడచునాయని చూచుచున్నారు

అంబా—వారికి రాత్రి నిద్రయే పట్టనట్లున్నది

అంబి—పోరు తెలియక గాని తూర్పుగా చూచుచున్నారు.

అంబా .మంచిది. పెద్దక్కకుగూడ ఇప్పుడే స్వయంవరము కును గాదు?

అంబి—ఎందుకుగాదు?

అంబా...కాని ఆమెయింకు చాల ముదిరినది

అంబి అయితే మాప్రులకు ముదిరినట్లుండెను

అంబా పైగా మనకంటె చిన్నదిగా గనుపట్టును.

అంబి కాయకంటె నగుటచే నట్లుండును.

అంబా—కాని నాయనగారు ఎట్లో దానివద్ను యదా ది పెండ్లి చేసెదరు.

అంబి—చేయనివ్వు నీకేమి? నీ వీరాజులలో నెవ్వరినేని చూచితివా?

అంబా—చూడకేమి?

అంబి ఎవ్వరేని నీకు నచ్చిరా?

అంబా—నచ్చకేమి?

అంబి—ఎవ్వరు?

అంబా ...వినదువా? (చెవిలో చెప్పును)

అంబి—పో సిగ్గుమాలినదానా!

అంబా—పో కలహాముఖి! (ఇద్దఱు బిగ్గఱగ నవ్వుదురు)

అంబి...అదగో పెద్దక్క. పెద్దక్క అదుగో

అంబా.... పెద్దక్కయా?

అంబి...ఇంక మనలఁ జూడలేదు.

అంబా...తనలో తానేదియో వాగుకొనుచున్నది.

అంబి...ఊరకో,

అంబా...అబ్బా! (ఇద్దఱును దాగియుందురు.)

(అంబ విచారముతోఁ బ్రవేశించును.)

అంబ...చిత్రవిచిత్రములగు పతాకలచే పత్తనమెల్ల అలంకరింపఁబ డినది. సింహద్వారమువద్ద సన్నాయి ఆనందగీతములు వర్షిం పుచున్నది. మాంగలికవాద్యధ్వనులు సందుసందులనుమాఱు మ్రోగుచున్నవి. కాని యీపీతపతాక నారక్తముచే రంజిత మయినట్లు లున్నది. మఱియు నాద్వారమువద్ద మ్రోగు స న్నాయివాద్యము నాబలిదానవాద్యముగ నున్నది. గుండెకొ ట్టుకొనుచున్నది.కుడికన్నదరుచున్నది. ఈకుంజవనములో నె వ్వరు? (నవ్వి) అంబిక. అంబాలిక ఇద్దఱును రెండుపావుర ములవలె నిర్భయముగ నాడుకొనుచున్నారు. (ప్రస్థానము)

అంబి—వింటివా?

అంబా...ఏమి?

అంబి...అక్క మనలను పావురములఁ జేసినది.

అంబా...మంచికనిచేసినది (అంబిక, అంబాలిక కలసిపాడుదురు.

గీతము

హృదయమువిశ్వ ప్రేమశూన్యమేన్ - వృథయీజన్మమువృథజీవనము
ఇం గొంమాడుమీ యెల్లదెసల వ్యాపించెఁ బ్రేమమే హితసాధనము
[illegible] ములఁదరువ్రుల,లతలఁబుష్పముల,_ప్రకృతియొక్క_శోభాసిలు మన్నది
[illegible] బహువర్ణమ్ముల బహువిధ - గంధమ్ములఁబ్రస రింపుచున్నది
[illegible] పెట్టుటలు [illegible]మించుటలు _ చిక్కులుపడుట చింకులుట
వారిపని
[illegible] వఁగన్నులుమూసి వంశికా - మధురగీతముబువినుట వీరిపని
[illegible] వాదములు - పలుమరుపేయు మచుంట వారిపని

మానసునిచ్చుటయు, కవుగిలించుటలు - మందహాసములుసేత వీరిపని
ఆకలిదప్పికలెటులో వాపుటకు - నన్నపానములుగొనుట వారిపని
చీకుచింతలెడఁబాసికనులుమూసి - సోకుగమధురగోష్ఠులుటయు వీరిపని
ఎండవానలనుకుందులమోహముల - నొందుటమాడుటబాధపడుటయది
పండువెన్నెలలమలయవాతములఁ - బండవయొక్కవిహరించుట యి
య్యది.

అంబి .. అరే ఎవ్వరీయన?

అంబా...ఆఁ ఎవ్వరీయన?

అంబి ఈయన యెక్కడనోవచ్చి అంతయు పాడుచేసినాఁడు.

అంబా....ఛీ!

అంబి ..ఈమాట పాటిపోవలదు.

అంబా.. ఉఁహూ ఈమాటఅపద నెదర్కొండము.

అంబి. .ఊరకో.

అంబా....ఊరకో.

(విచారముతో భీష్ముఁడు ప్రవేశించును.)

అంబి...ఏ వైపునకును చూచుటలేదు

అంబా...ఏదియో ఆలోచించుచున్నాఁడు.

అంబి.. ప్రేమపాశమున చిక్కుకొనినట్లున్నాఁడు.

అంబా—అవునుసుమా?

అంబి....(ముందుకుపోయి) చెప్పెద (దగ్గి) ఆర్యా!

(అంబాలికూడ ముందుకుఁబోయి తగ్గును భీష్ముఁడులికి పడినిలచిపోవును.)

అంబా—మీరెవ్వరు?

అంబి—మీవర్ణమేమి?

అంబా—మీజాతి?

అంబి—దేవతలా?

అంబా...దానవులా?

అంబి—గంధర్వులా?

అంబా...కిన్నరులా?

అంబి—యక్షులా?

అంబా—రాక్షసులా?

అంబి—లేక—

భీష్మ—(భయపడుచు) నేను— నేను

అంబి—ఓహో! మీరా? మొదటనే తెలసినది.

అంబా...మీరు చెప్పనక్కఱలేదు. తెలసినది. మీ రేల యిక్కడ నుంటిరి?

అంబి—ఈసమయమున?

అంబా—ఏమి మీయుద్దేశ్యము

భీష్మ—చిత్తము. నేను—

అంబి—చాలు. మీకల్పితవాక్యము లిచ్చటపనికిరావు.

అంబా—మాకివి నచ్చవు.

అంబి—ముందు మాకీసంగతి చెప్పుడు. మీ రేపనిమీద వచ్చితిరి?

అంబా—దారితప్పివచ్చితిరా?

అంబి—ప్రశ్న యిదియే.

అంబా—తేలికప్రశ్న.

భీష్మ...నాకిక్కడ—

అంబి, అంబా—ముందు నాకనుమాట కర్థము సెప్పుడు.

అంబి...(క్రోధమునటించి) అంబాలికా!

అంబా—(అట్లే) అంబికా!

భీష్మ—నేను— నేను ఎఱుఁగను ఈ—

అంబి....ఇది కావచ్చును. ఎఱుఁగకయే పోవచ్చును.

భీష్మ...నేననుకొన్నది ఈ—

అంబా...అనుకొనియే యుందురు.

అంబి....సరే, మంచిది. మీ రెఱుఁగకపోయినపుడు—

అంబా....మీరనుకొనినప్పుడు—

అంబి...అప్పుడింక చెప్పనదియే లేదు

అంబా...కర్తవ్యమే ముగిసినది.

అంబి—ఇప్పుడు ప్రశ్నయేమన, మీరు—

అంబ...అసలు ఎవ్వరు?— ఇదియే ప్రశ్న.

భీష్మ—నేను హస్తినా—

అంబి—మీరు హస్తి (ఏనుగు) అని ఎవరన్నారు?

అంబా...మీరు హస్తియు కారు, అశ్వమునుగాదు. మాప్రశ్న యిది. కాదు.

అంబి...మీ రెవ్వరని ప్రశ్న?

అంబా...చులకనిప్రశ్న,

భీష్మ...నేను—

అంబి...ఆలోచించి జవాబీయుడు

అంబా....క్లుప్తముగ.

భీష్మ...నేను భీష్ముఁడను.

ఇద్దఱు.... అమ్మయ్యో!— (వెనుకకుపోవుదురు.)

అంబి.. మీరు—మీరు—

అంబా—భీష్ములు— వింతమాట.

భీష్మ—ఇందులో వింతయేమున్నది?

అంబి....వింత లేదా?

అంబా...ఓయిబాబో!

భీష్మ...ఇంక మీ రెవ్వరో చెప్పుడు.

అంబి... మేమా?... మేమెవ్వరమా?—ఇదుగో (బిగ్గరగానవ్వును)

అంబా—మేమా—ఇదుగో (బిగ్గరగానవ్వును.)

అంబి...మేము మేమే.

అంబా—అంతే.

భీష్మ—మీరు కాశీరాజపుత్రికలా?

అంబి... తెలిసికొన్నారే?

అంబా—బాగుగా తెలిసికొన్నారు.

అంబి...భీష్మమహాశయా! మీ రెట్లు తెలిసికొంటిరి—

అంబా... మేము కాశీరాజుకన్యలమని ?
అంబి చూడగనే తెలియుచున్నదా?
అంబా... మా మొగాల వ్రాసియున్నదా?
అంబి—మీకు తెలిసికొనినప్పు డింక మే మొప్పుకొనుటయే మంచిది.
అంబా... నిజము.
అంబి—అవును. మేము—
అంబా.... కాశీరాజకన్యలము. ఈమె పెద్దది —
అంబి—ఈమె చిన్నది
అంబా—వయస్సుకాదు పెద్దది జ్ఞానము పెద్ద.
భీష్మ...మీ రామెకు చెల్లెండ్రా!
అంబి—"ఆమెకు" ఎవరికి?
అంబా...ఈ "ఆమెకు, లోని ఆమె యెవరు?
భీష్మ...అనఁగా—
అంబి ..."అనఁగా" అవసరములేదు. "ఆమె" ఎవరు?
అంబా...ఇంకను తెలియులేదా?
అంబి—ఆఁ తెలసినది
అంబా....ఆర్యా! మీ రింక చెప్పనక్కఱలేదు.
అంబి—మీ రపుడు— (సంకేతము)
అంబా—ఇది చాలమంచిజోడు.
అంబి.. చాలబాగుగనుండును.
అంబా—కాని మీముఖము—
అంబి—చూచెదము. (చూచి)
అంబా...అదే—
అంబి—మీ రెక్కడకో మమ్ము సంశయములో పడ వేసితి రే!
భీష్మ—ఏమి?
అంబి...మీరు భీష్ములు,
అంబా...ఈపేరే చెప్పితిరికాము!
భీష్మ.. అవును దేవి!

అంబి—అదియే.

అంబా—అయితే మమ్ము సంశయములో పడవేసితిరి.

భీష్మ—ఏమి?

అంబి....మీముఖము భీష్మునిదిగా లేదు.

అంబా. .బొత్తుగా లేదు.

భీష్మ...మీరెప్పుడేని ఆయనను (భీష్ముని) చూచితిరా?

అంబి ...లేదు. కాని మీముఖముచూచిన మీపేరు చంద్రకాంతుడని తోచుచున్నది.

అంబా.... లేక యిట్టిదే మఱియొకటి యైయుండవచ్చును.

భీష్మ...ఏమి?

అంబి...ఆ సంగతి తెలియదు. కాని—

అంబా...అటుల తోచుచున్నది,

అంబి. ..మీముఖము కొంచెము గంభీరమే—

అంబా....కాని భీష్మము (భయంకరము) కాదు

అంబి...అటువంటిముఖము నెన్నటికిని పెండ్లి యాడను.

అంబా—పేరుకూడ కొంచెము నీరసముగనున్నది.

అంబి...అయితే భీష్మమహాశయా! మేము పోయెదము.

అంబా....మాకు పెండ్లికదా మాకు చాలపని యున్నది. (వెళ్ళబోదురు.)

అంబి—(వెనుకకుతిరిగి) మహాశయా! మీరేమియు ననుకొనవలదు.

అంబా—(వెనుకకుతిరిగి) మాకు నవ్వులేదు. ఏమి చేసెదము.

అంబి...కాని మాఅక్కతో—

అంబా....అగుచో బాగుగనుండును. జోడుకలసిపోవును. (నవ్వుచుపోదురు.)

భీష్మ.. బాలికలిద్దఱును సుందరులును ఆనందమయులును. రెండునదుల యేకాంతసంగమము ఏమియుఁబని లేదు. నవ్వుట, పాడుట, హృదయస్థలమున కేవలము నిర్మలమగునీలిమ విహరించును అనివారితమును, సంగీతముఖరమును నిర్మలమునగు దానిసలిలము పొంగిపొరలియొడ్డుకట్టఁ గొట్టుకొనును ఈచక్కనినం

పెఁగదిఱుమొగ్గలు రెండును తమసౌరభములనే మగ్నము లైయుంకును. ఇంక నేమియు పనిలేదు ఉషాప్రకాశమున పిల్లతెమ్మెరలయూపులచే నిత్యము సౌందర్యలోకనిశరీర ముపై నొకరు పకుచుందురు. ఒకటిశాంతమగు గిరినిర్ఝర ముయొక్క మధురధ్వనియు ఒకటి దానిప్రతిధ్వనియు —ఆ చప్పుడేమి?

[సాయుధులగుభటులతో శాల్వుఁడు ప్రవేశించును.)

శాల్వ...సమాచారము నిజమే. ఇతఁడే భీష్ముఁడు. భటులారా! ఈ యనను బంధింపుఁడు.

భీష్మ—(ఆశ్చర్యముతో) ఎవ్వరు? సౌభరాజా!

శాల్వ...ముందుకు పొండు. బొమ్మలవలె నిలఁబడెదరేల? బంధిం పుఁడు. ఈతనియొద్ద నిప్పుడు ఆయుధములు లేవు. చూచు టలేదా?

భీష్మ—ఎందుకు సౌభరాజా?

శాల్వ...ఇది హాస్తినాపురిప్రాసాదముగాదు ఇది బహిరంగస్థలము. ఇచ్చట నీబలమేమాత్రమో పరీక్షింపఁబడును.

భీష్మ...ఓహో తెలసినది. మంచిది. (కత్తితీయఁబోవును.) ఇదియేమి కత్తి యచ్చటనే విడిచివచ్చితిని.

శాల్వ...పట్టుడు. కట్టుఁడు. (భటులు భీష్మునిపై కలియఁబడుదురు. భీష్ముఁడు చేతులతో యుద్ధముచేసి ఇద్దఱుముగ్గురుభటులను బడఁగొట్టి తాను పడును)

శాల్వ—కట్టుఁడు [భటులు కట్టుదురు) ఇంకను చూచుటయెందుకు? చంపుడు. భీష్మా! ముందు హాస్తినాపురములోనిఅవమానము నకు బదులు పుచ్చుకొనుము. (తన్నును.)

భీష్మ—నాఖడ్గము! నాఖడ్గము!

శాల్వ....ఇదుగో ఇచ్చుచున్నాను. (మరల తన్నును.)

(ఖడ్గము తీసికొని మాధవుఁడు ప్రవేశించును.)

మాధ...ఇదియేమి! దేవవ్రతుఁడునేలపైఁబడియున్నవాఁడు—మటు

సైనికులు —ప్రక్క సౌభరాజు నిలఁబడియున్నాఁడు. ఏమి సమాచరము?

శాల్వ.. బ్రాహ్మణా! దూరముగనుండుము.

భీష్మ ...కత్తి బాబూ! నాకత్తి కొంచెమిండు.

శాల్వ.. చంపుడు. త్వరగా చంపుఁడు. (భటులు బల్లెముతో భీష్ముని పొడవఁబోదురు.)

మాధ.... నిరాయుధుఁడగు నొకవీరుని హత్యచేయుటకుముందు బ్రహ్మహత్యచేయుఁడు (భీష్ముని కౌఁగిలించుకొనును.)

(సైనికులతో దాశరాజు ప్రవేశించును)

దాశ—ఎవడామొగాడు! (బరిసదూసి శాల్వునిభటుల కెదురుగ నిలఁబడును)

శాల్వ చంపుఁడు చంపుఁడు తక్షణము.

దాశ—నేను నిలబడివుండగానే (భీష్మునితో) నీకేంభయంలేదబ్బాయీ! (తనసైనికులతో) అరే కర్రలెత్తండిరా!

శాల్వ.... నీవెవఁడవు?

దాశ... నేను ధీవరరాజును.

శాల్వ...బెస్తల నాయకుడవా?

దాశ....అయితేయేమి? బెస్తలనాయకుడికికూడా తెలునుచు కత్తి నోళ్ళమీదికి కత్తెత్తకూడదని.

మాధ...సెబాసు ధీవరరాజా!

శాల్వ ..తొలగిపొండు.

దాశ.. ఉఁహూ. ఆమాటొస్తేది. పానంఇస్తాగాని బతికుండగా ఈవి మీద దెబ్బపడనీను. (తనసైనికులతో) ఒరే కర్రలోళ్ళల్లారా! మీరంతా ఒకబంతిగా నిలమడండి. కాస్తచూద్దాం ఈన యేమాత్రం మొగాడో. (కత్తిత్రిప్పును.)

(ఈసమయమున మాధవుఁడు భీష్మునికట్లు తెంపును. భీష్ముఁడు కత్తిదీసికొని నిలఁబడును)

భీష్మ...ఇంక నెవ్వరు నక్కఱలేదు రమ్ము సౌభరాజా!

(శాల్వుఁడు భటులతో పారిపోవును.)

దాశ...ఆపప్పుడకదుకబ్బడా! (తనసైనికులతో శాల్వునెదుర్కొనును)

భీష్మ...యుద్ధముచేయుము క్షత్రియకులాంగారమా!

శాల్వ....(భీష్మునికాళ్ళకడ కత్తినుంచి చేతులుజోడించి మోకరిలబడి) దేవవ్రతా! క్షమింపుము.

దాశ....(ఒకతన్నుతన్ని శాల్వుని క్రిందఁబడఁగొట్టి రొమ్ముపైనెక్కి కూర్చుండును.) ఇదుగో క్షమిస్తున్నాను. బరిసెట్టిముదవనా!

(బరిసెయెత్తును.)

(శాల్వుఁడు దీనదృష్టితో భీష్మునివంకజూచును.)

భీష్మ...విడిచిపెట్టుము (శాల్వునితో) నీకత్తి తీసికొనుము మహారాజా!

(కత్తి ఇచ్చివేయును)

దాశ...మంచిది. అబ్బాయిసెప్పుతుండాదని వొదిలేస్తుండాను. కాని ఈబెస్తలోళ్ళనాయకుణ్ణి మరసిపోమాకు రాజా!

(శాల్వుఁడు వెళ్ళఁబోవును.)

భీష్మ...నిలువుము సౌభరాజా! (శాల్వుఁడు నిలఁబడును) వినుము. నిరాయుధుఁడగు బంధితుని చంపుట క్షత్రియునిధర్మముగాదు జ్ఞాపకముంచుకొనుము. కాలితోఁదన్నినవాఁడును కాళ్ళపైఁబడి క్షమాపణకోరినచో ఆతన్నును బదులుతీర్చుకొనవలసినపని లేదు. పొమ్ము.

(శాల్వుఁడు తనసైనికులతో నిష్క్రమించును.)

మాశ—అసలు సమాచారమేమి! దేవవ్రతా?

భీష్మ...ఈతఁడును క్షత్రియుఁడే!

దాశ...వొదిలేసావు అబ్బాయీ!

భీష్మ...ధీవరరాజా! నీవు చాలసాహసివి.

దాశ.. మైదానంలో పడ్డానంటే ఇంకేరికీ ఎరిసేదిలేదు. ఇంటో మా ఆడుదాన్కొక్క దానికె జడుస్తాను.

భీష్మ—క్షత్రియులనవిట్టివారు. పరశురాముఁ డిట్లే—పోనిమ్ము. ఆసంగతియెందుకు? (ప్రస్థానము)

(మాధవుఁడును దాశరాజును వెంట వెంటఁబోవుదురు.)

మాధ—నీ విచ్చటికేల వచ్చితివి?

దాశ—పెల్లిసేసుకోడానికి.

మాధ—నీకు భార్య యున్నదిగదా?

దాశ...అది ఊరకే పోట్లాడుతుందని. (ప్రస్థానము)

ద్వితీయదృశ్యము.

కాశీరాజు గృహము—ప్రభాతము

(కాశీరాజును రాజకుమారుఁడును ప్రవేశించెదరు.)

కాశీ—ఎంత ఆశ్చర్యము! రాత్రి నాయుద్యానవనములో—

రాజ...ఆశవములు శాల్వునిభటులవని రూఢియైనది.

కాశీ—కాని ఆమృతకళేబరములందు కత్తిగంటులు లేవా?

రాజకు—లేవు నాయనగారూ!

కాశీ—నిన్న సాయంత్రము తోఁటలో అంబికాంబాలికలకును భీష్మునకును సమావేశమైనదా?

రాజకు....అవును అయినది,

కాశీ...ఇదియే సందేహము — కానిభీష్ముఁడంతపనిచేయునా? ఆయనయుద్దేశ్యమేమో తెలియుటలేదు. మంచిది పొమ్ము పోయి స్వయంవరసన్నాహము చేయుము.

(రాజకుమారుఁడు పోవును.)

కాశీ...ఔరా! పెండ్లికిముందుగ—

మాధ....(ప్రవేశించి) తమరేనా కాశీరాజు?

కాశీ...అవును ధరణీసురా! (నమస్కరించి) నేను మిమ్ము గుర్తింపలేను.

మాధ—నేను పూర్వము కీర్తిశేషులగు శంతనుమహారాజుగారికి మిత్రుఁడను. ఇప్పుడు వారిపుత్రులకు హితచింతకుఁడను. హస్తినాపురయువరాజగు దేవవ్రతుఁడు—భీష్ముఁడు హస్తినాపుర

మహారాజగు విచిత్రవీర్యునకుఁగా తమకనిష్టపుత్రికల నిద్దఱి
నుగోరవలసినదని నన్ను తమయొద్దకుఁ బంపెను.
కాశీ...భూసురవరా! అదియెట్లు? ఇది స్వయంవరసభ.
మాధ—అయితే మహారాజుగారు మాప్రార్థన మంగీకరింపరా!
కాశీ...లేదు.
మాధ—నేను నిదియే యనుకొంటిని—శుభము. (ప్రస్థానము)
కాశీ...ఇది యెక్కడిపద్ధతి!
సునంద—(ప్రవేశించి) మహారాజుగారిని రాణిగారొకమాఱు లోనికి
పిలుచుచున్నారు.
కాశీ....ఎందుకు?
సునంద—పెద్దమ్మాయిగారు చాల ఏడ్చుచున్నారు.
కాశీ—ఏడ్చుచున్నదా—ఎందుకు?
సునంద...తెలియదు.
కాశీ—నేను వచ్చుచున్నాను. నీవుపద. (సునంద పోవును) ఈసంగ
తులన్నియు రానున్నయనర్థమును సూచింపుచున్నవి. ఏమి
యు తెలియుటలేదు. (ప్రస్థానము)

తృతీయదృశ్యము

కాశీరాజుస్వయంవరమండపము—ప్రభాతము.
(క్షత్రియరాజులును మంత్రిసహితుఁడగుదాశరాజును కూర్చుండి
యుందురు. కాశీరాజకుమారుఁడును భటులును ప్రక్క నిలఁ
బడియుందురు.)
శాల్వ—కాశీరాజెక్కడ?
రాజకు—వారు కన్యలను దీసికొనివచ్చుచున్నారు.
రాజు—(దాశరాజును జూపి) ఈయన యెవరు?
రాజకు—ఆఁ ఈయన యెవరు!— అయ్యా! మీరెవరు
దాశ....నేను ధీవరరాజును.

రాజకు—ఏమబ్బాయీ! నీవిక్కడ కెందుకు వచ్చితివి?
దాశ—నేనును ఒకపిల్లకు అభ్యర్ధిని.
రాజకు—అభ్యర్ధివెట్లు?
దాశ...నేను పెళ్ళిచేసుకుంటా?
రాజకు—నీవా! నీ కేజాతివాఁడవు?
దాశ—మేం ధీవరులం.
రాజ—బెస్తవాఁడవా!
దాశ—ఊఁహూ' ధీవరులం.
రాజ...సరే! నీవృత్తి చేఁపలుపట్టుటయే కాదు?
దాశ—సరే అట్టాగేఅనుకో. ఏం అయితే తప్పా? అల్లుళ్ళను పట్ట
డంకంటె సేపలుపట్టడం అనేకరెట్లు మంచిది.
రాజకు...అల్లుళ్ళను పట్టుటయెట్లు?
దాశ—లేకపోతే ఇదేంటిమరి? పాపంకొంతమంది పెద్దమనుసులబిడ్డ
లను పిలవడమున్నా ఆళ్ళమెడలపై ఒకగాడిదబరువువేసి కట్ట
డమన్నా. దీనికంటె సేపలుపట్టుకోడంమంచిది. సేపల్ని తిన
న్నాతింటాము. అల్లుళ్ళను ఎవరూ తినరు.
రాజ...ఇతఁడేమో వాగుచున్నాఁడు.
శాల్వ—ఇతనిని బయటకు గెంటుము రాజకుమారా!
దాశ...గెంటుతావా? గెంటూమరిసూద్దాము.
రాజ...ఇది క్షత్రియులసభ. ఇక్కటకు బెస్తలు వచ్చుట కధికారము
లేదు
దాశ...నేను రాజును.
శాల్వ...ధీవరుఁడు రాజెట్లు?
దాశ ..నేను హస్తినాపురం మారాజుమామను.
శాల్వ...మామవెట్లు?
దాశ...శంతనుమారాజు మాఅమ్మాయిని మచ్చగందిని నన్నడిగి
పెళ్ళి సేసుకొన్నాడు.
రాజకు—నిజమా?

దాశ....బొత్తుగా తెలియనివాడల్లే వున్నావే! మంత్రీ! సూసావా? ఎక్కడో బొత్తుగా తెలియనట్టుండాడు.

మంత్రి....సిత్తం.

దాశ....సిత్తంయేంటి? (ఆఁ మారాజా, అను. నేను రాజానని ఎప్పుడూ గ్న్యాపకం వుంచుకో.

రాజకు....క్షత్రియులు నీచజాతివారిపిల్లను పెండ్లిచేసికొనవచ్చును. కాని తమపిల్లను నీచజాతివారి కీయరు.

దాశ...అయితే ఇది సాలా పెద్దఘోరపాటే— ఏం మంత్రీ

మంత్రి—మా మారాజుగారివంశం ఇక్కడున్నారిదికంటె ఏం తక్కువదికాదు—

రాజకు...ధీవరులకొకవంశమా' అదియొకక్షుద్రజాతి.

దాశ—మంత్రీ! సూసావా? ఈళ్ళు నన్ను అవమానం సేస్తూన్నారు.

మంత్రి—సిత్థం. అ. సూస్తే నేవున్నాను.

దాశ—మళ్ళీ సిత్థం అంటావూ? సూస్తూన్నా మారాజా అను.

రాజకు—లేచిపొంను.

దాశ...ఎందుకు లెగాలి!

శాల్వ—నీ విచ్చట నేమి చేసెదవు!

రాజకు....సరిగా లేవనిచో మెడపట్టి గెంటించెదను.

దాశ.. ఏంటి మెడపట్టా!

రాజకు—అవును.

దాశ.. మెడా?

రాజ... మెడ.

దాశ —మంత్రీ!—

రాజకు—ఆసనమునుండి దిగుము. లేనిచో—

దాశ—ఎందుకు దిగుతాను?— మంత్రీ

మంత్రి—(చెవిలో చెప్పును) ఆసనంనుంచి లెగండి.

దాశ...ఎందుకు! ఆసనంమీదనుంచి ఎందుకు లెగుస్తాను? ఆసనం

మించి—
మంత్రి...ముందు తెగించి తర్వాత మాట్లాడుదాం. లేకపోతే—
దాశ...లేకపోతే యేం?
మంత్రి—లేకపోతే అవమానం అవుతుంది.
దాశ...నిజంగా అవమానం అవుతుందా?
మంత్రి—ఇదుగో అవమానం అయింది.
దాశ...ఆఁ ఆఁ.
మంత్రి...తెగించి లేకపోతే ఇంకేం లేదు.
దాశ.. ఆఁ. (లేచును.)
మంత్రి—ఇంక బయటికి పదండి.
దాశ...బాబో పదపద. (వెళ్ళుచు వెళ్ళుచు వెనుకకు తిరిగి) కాని
మంత్రి...కానీ లేదు అర్ధణా లేదు. పదండి (చేయిపట్టుకొని తీసికొని పోవును.)
శాల్వ—వీని నిచ్చుటకు రానిచ్చిన దెవరు? అదుగో మహారాజు వచ్చుచున్నారు.
(కాశీరాజును ఆయన కన్యలు ముగ్గురును ప్రవేశించెదరు.)
ద్వారపాలకుఁడు—మహారాజా బహుపరాకు.
కాశీ...మహారాజులారా! మీరందఱును దయచేయుటచే నా రాజ్యమును, భవనమును, నా సభయు ధన్యములైనవి. రాజులందఱును వచ్చిరా?
రాజులు... ఆఁ నాయనగారు!
కాశీ...నా ప్రియజ్యేష్ఠపుత్రికవగు అంబా! నీమనోనుకూలుఁడగు వరుని వరించుము. (అంబ తనసఖియగు సునందతోఁ బోయి శాల్వునిమెడలో జయమాల వేయబోవును ఇంతలో మాధవునితో భీష్ముఁడు ప్రవేశించును.)
భీష్మ...ఆగుఁడు. (అందఱు నులికిపడి ఆయనవంక జూచెదరు. రాజు ప్రత్యుత్థానము సేయును.)
కాశీ...మహామతీ! భీష్మా! రమ్ము. కూర్చుండుము.

భీష్మ...కూర్చుండ నక్కఱలేదు. కాశీరాజా! నే నిచ్చటకాహ్వానితుఁ
డనై రాలేదు. నేను పెండ్లిచేసికొనఁ గోరుటలేదు నాకై యి
చ్చట ఆసనమును వేయలేదు.

కాశి...అగుచో నే నింక హస్తినాపుర యువరాజిచ్చట కాకస్మిక
ముగ వచ్చుటకుఁ గారణమడుగవచ్చునా?

భీష్మ....నేను కాశీరాజు కనిష్ఠపుత్రికల నిద్దఱను హస్తినాపుర
మహారాజగు విచిత్రవీర్యునకుఁ గోరుచున్నాను.

కాశి....అదియెట్లు యువరాజా! ఇది స్వయంవరసభ.

భీష్మ...అది నే నెఱుఁగుదును. కాశీరాజా! అయినను నేను కాశీ
రాజకన్యల నిద్దఱను గోరుచున్నాను. మహారాజు నా ప్రార్థన
నంగీకరింపనిచో నేను వారిని బలాత్కారముగఁ గొంపో
వుదును.

కాశి...ఇది అసంభవము.

భీష్మ...అగుచో మహారాజు నన్ను క్షమింతురుగాక. నే నీకన్యల
నిద్దఱను గొనిపోవుదును. బలముగలవారు నన్నెదుర్కొన
వచ్చును. రండు. (అంబచేయిపట్టుకొనును.)

శాల్వ...ఇంతసాహసమా! (కత్తిదూయును.)

కాశి...నిజముగ నీతనిమనసు చెడిపోయినది. లేనిచో నీస్వయంవర
సభకు పిలువని పేరంటముగవచ్చి—

భీష్మ...మహారాజా! మీ రీసభకు హస్తినాపురమహారాజు నేల
పిలువలేదో నే నెఱుఁగుదును. ఆయనతల్లి ధీవరకన్యయగు
టయే దీనికిఁగారణము. మీరు మొదటనే శంతనుమహా
రాజుగారి మామయగు దాశరాజును ఈసభనుండి వెడలఁ
గొట్టితిరి. కాని భీష్ముఁడు ప్రాణమున్నంతవఱకు తనతండ్రి
కవమానము రానీయఁడు. ఇది జ్ఞాపకముంచుకొనుఁడు. హస్తి
నా పురాధీశ్వరుఁడగు విచిత్రవీర్యమహారాజునకు భార్యలను
గా నే నీయిద్దఱుకన్యలను గొనిపోవుచున్నాను. శక్తిగలవారు
నన్నెదిరింపవచ్చును.

శాల్వ...మహారాజులారా! (రాజులందఱు సింహాసనములుదిగి ఖడ్గ హస్తులై భీష్మునిపైకి పోవుదురు.)

భీష్మ—సైనికులారా! (సాయుధులగు పదిమంది సైనికులు వచ్చెదరు) మీరీకన్యలను మీవద్దికలోనుంచుకొనిపోయి నారథముపై గూర్చుండఁబెట్టుఁడు. దారిలో నెవ్వరే నడ్డపడుచో శస్త్రప్రహారమునకు వెనుదీయకుఁడు. (మాధవునితో) మీరును వీరితో నుండుఁడు.

[సైనికులు కన్యలను మధ్యనుంచుకొని కొనిపోవుదురు. వెంట మాధవుఁడు పోవును.]

భీష్మ..మహారాజులారా! ఇంక మీరందఱు కలిసిగాని మీలో నొక్కొక్కరుగాని హస్తినాపుర మహారాజునకుఁ బ్రతిపక్షముగనుండఁగోరినచో భీష్ముఁడు మీయందఱను యుద్ధమున కాహ్వానించుచున్నాఁడు.

శాల్వ...కలియఁబడుఁడు. (అందఱు భీష్మునిపైఁ గలియఁబడుదురు.)

భీష్మ....అయితే బయటకురండు. ఈవివాహమండపమును మీరక్తముచేఁ గలుషితము చేయను. (కత్తి త్రిప్పుచు దెబ్బలు తప్పించుకొనుచు పోవును.)

శాల్వ...ఇచ్చటనే చంపుఁడు. (దారికాచును.)

భీష్మ..అగుచో మారణహోమము నిచ్చటనే చేసెదను. (రాజులపైఁగలియఁబడును. భీష్మునికత్తివ్రేటుచే నయిదారుగురు నేలఁగూలుదురు. శాల్వుఁడును క్రిందఁబడును.)

చతుర్థదృశ్యము.

హస్తినాపుర ప్రాసాదము — పూర్వాహ్ణము.

(సత్యవతి యొంటరిగనుండును.)

సత్య....నాకొడుకునకుఁ బెండ్లిఅయినది. నాకు రవ్వంతకబురేని తెలుపలేదు. నాతో సంప్రదించుటగూడ అనావశ్యకమని యెం

చఁబడినది. నాయింటిలోనే నేనిట్టు లేవగింపఁబడుట!

(విచిత్రవీర్యుఁడు ప్రవేశించును)

విచి....అమ్మా! నీవు వింటివా? (దగ్గును)

సత్య....ఏమినాయనా?

విచి...రాజులందఱు నొక్కవైపున, అన్నయ్య యొక్కడు నొక్కవైపున అయినను (దగ్గును) ఈయుద్ధములో నన్నయ్యయే గెలిచినాడు విన్నావా అమ్మా?

సత్య....వింటిని నాయనా!

విచి...అన్నయ్యతో సమానుఁడగు వీరుఁడు మూడులోకములందును లేడు. (దగ్గును)

సత్య...నీకు పెండ్లికూతుళ్ళు బాగుగనున్నారా?

విచి....(తలవంచుకొని) లేదమ్మా!

సత్య.. ఏమి, వారు సుందరులుగారా?

విచి...సుందరులే కాని (దగ్గు) నాప్రకృతితోఁ గలియుటలేదు. (దగ్గు)

సత్య...ఏమినాయనా?

విచి....వీరు చాలచపలలు. ఎప్పుడును నవ్వుచుమాటలాడుచుందురు. మంచిఆరోగ్యముగలవారు. నే నింక నెప్పుడును రోగగ్రస్తుఁడను, విషణ్ణుఁడను. నామనస్సులోఁ జులుకదనము లేదు.

సత్య....ఏమినాయనా?

విచి.. ఎందుకో తెలియదు నే నెవ్వఁడనో నాకే తెలియనట్లుండును (దగ్గును) ఎక్కడనుండివచ్చితినో తెలియదు. భూమికిని నాకును సంబంధమే లేనట్లుండును (దగ్గును) నేను బ్రతికియుంటి నని తెలిసికొనుశక్తిగూడ నాకులేదు అప్పుడప్పుడు నేను జీవించియుంటినా చచ్చిపోతినాయని సంశయము గలుగుచుండును. (దగ్గును) అమ్మా! నేనీరాణులను బ్రేమింపఁజాలను. కాని (దగ్గును) వారిని చూచుచుండుట నాకిష్టము ఏమన (దగ్గును) వారు సుందరులు వారిసంగీతమువినుటకు సొంపుగ

నంతును. (దగ్గును) ఏమన వారికంఠస్వరము మధురము
గను శ్రావ్యముగను నుండును. లేనిచో—

సత్య....అయ్యా! విచిత్రవీర్యా! నీకు విచారమెందుకు? నీవురాజ
పుత్రుడవు. నీముఖమెప్పుడును విచారముగ నుండుటెందుకు

విచి...నాకేమియు తక్కువలేదు. ఇదియే అన్నిటికన్న పెద్దదుఃఖ
ము. ఏదేనికొఱతయున్నచో దానిని తీర్చుకొని సుఖముపొందు
వాడను. నేను రాజపుత్రుడను. నేనేమియు చేయునది
లేదు. నేనుచేయవలసినపని యితరులు చేయుచుందురు
నేను ఇంటిలి ప్రేమకును పాత్రమగు నొకయాటవస్తువును.
ఆటవస్తువువలె నేనును నిర్జీవుడను. కనుకనే నాజీవితము
శూన్యము, జడము. నేను వెళ్ళి అన్నయ్య యెక్కడనున్నా
డో చూచెద. (ప్రస్థానము.)

సత్య....ఇది యేమి వింత? పెండ్లిఅయిననాటనుండియు పిల్లడు బొ
త్తుగా చెడిపోయినాడు. ఒంట్లో ఊపిరి లేనట్లున్నది. (తల
వంచుకొని ఆలోచించుచు పోవును.)

(విచారముతో భీష్ముడు ప్రవేశించును.)

భీష్మ...ఆనాడు ఆమె బాలిక. నేడు నిండుజవ్వనమున నలరారు
చున్నది. అదియే ముఖము, అవియే హావభావములు, అవియే
చూపులు. అంతయు నదియే. కటాక్షములలో తేజరిల్లు నూ
తనవిద్యుద్విలాస మొక్కటే అపూర్వము. దాని నే నిదివఱ
కెన్నడును చూడలేదు. చాల చిక్కిపోయినది. పాలిపోయి
నది. యౌవనమాధుర్య మామెదేహలతపై అంకితమయిన
ట్లున్నది. వసంతసమయమున కెంజిగురాకులను, మొగ్గ
లనుదాల్చి లతలవలె క్రొంజవ్వనమున నామెదేహము భా
సిలుచున్నది—ఇదియేమి! నాహృదయమేల మఱల చంచ
లమగుచున్నది. ప్రలోభనమును నేను కాలితో రాచివేసి
తిని. అయినను ఆచ్ఛాదితమగు దానిగంభీరస్వర మప్పుడ
ప్పుడు నగారామ్రోతవలె మ్రోగుచుండును. మానవునిమన

సింత దుర్బలమా!

(అంబ ప్రవేశించును.)

భీష్మ....(ఉలికిపడి) నీ వెవరవు?

అంబ — కాశీరాజకన్యయగు అంబను. కొంచె మిటుచూడుము. యువరాజా! గుఱుతింపఁగలవో లేవో చూచెద ఏమి యూరకుంటివి? జ్ఞాపకమురాలేదుకాబోలు? జ్ఞాపకముచేయుదునా? ఒకనాఁడు కాశిలో గంగయొడ్డున మేడకు ప్రక్కగానున్న తోఁటలో మఱ్ఱిచెట్టు క్రింద ఎవతెకెదురుగ మోకరిలఁబడి నీవు నీనోటితో "నీరూపద్వారముకడకు వచ్చినభిక్షుకుఁడను," అని చెప్పితివో, ఓకపటసన్యాసీ! ఆమెనే నేను. జ్ఞాపకము వచ్చెనా యువరాజా?

భీష్మ....(తలవంచుకొని) జ్ఞాపకము వచ్చుచున్నది.

అంబ...జ్ఞాపకము వచ్చుచున్నదా! విచిత్రపురుషుఁడవు. పుల్లవిరచినట్లు సత్యమగు గణితసిద్ధాంతమునుబలె నీరసనిశ్చలస్వరముతో చెప్పుచుంటివే! విచిత్రపురుషుఁడవు. ఒకనాఁడు ఎవతెతండ్రికి అతిథివిగనుంటివో, ఎవతె సాయంప్రాతఃకాలములందు నీకుమనోరంజనముసేయుసహచారిణియో, ఎవతెకాళ్ళకడఁ గూర్చుండి—చేతిలో చేయివేసికొని నిత్యము ఎవతెమాటలను మంత్రముగ్ధుని వలె వినెడివాఁడవో, అప్పుడు నీకు ప్రపంచమున వినఁదగినది మఱియొకటి యుండినట్లు లేదు. నిత్యము ఎవతెముఖమును ప్రపంచమున ఇంతకంటె వేఱొకదర్శనీయము లేదనునట్లు చూచెడివాఁడవో, ఒకనాఁడు ఎవతెతో—

భీష్మ....క్షమించుము దేవీ! కడచినవృత్తాంతమును స్మరించుటచే నేమిలాభము? నేఁడు నీకును నాకును మధ్య నొకయపారసాగరము గర్జించుచున్నది.

అంబ—ఎఱుఁగుదును. యువరాజా! నేను నీయొద్దకు ప్రేమభిక్షవడుగుటకు రాలేదు. నీవు నన్ను నాతండ్రియొద్దనుండి బలాత్కార

ముగ తోడితెచ్చితివి. నేను స్వయముగ రాలేదు. "నీకును నాకును మధ్య నొకయపారసాగరము గర్జించుచున్నది." అని నీవు చెప్పినమాట యథార్థము. అంతకంటె నీవును నేనును ఒకమనుష్యలోకమున నివసించుటలేదని చెప్పినను ఉచితమే! యువరాజా! నీవుమనుష్యలోకమున నున్నచో నేను స్వర్గమును పొందలేకున్నను నరకమునకు పోదును. ఈమనుష్యలోకమునమాత్రముండను.

భీష్మ—ఎందుకు దేవీ?

అంబ—పోనిమ్ము—నాకిపు డొకసంగతి చెప్పుము. నన్ను బలాత్కారముగ నిచ్చటికేల తీసికొని వచ్చితివి?

భీష్మ....స్వయంవరమండపమందలి కోలాహలములో నిన్ను గుర్తింపజాలకపోతిని.

అంబ...కోలాహలమున గుర్తింపఁజాలకపోతివా?—అసత్యవాదీ—వంచకుఁడా! నన్ను విడువుము.

భీష్మ...దేవి! ఆజ్ఞయగుచో ఇప్పుడే నిన్ను నీతండ్రికడ విడచి వచ్చెదను.

అంబ—మంచివాడవు. చాల మంచివాఁడవు. యువరాజా! నీకింత శ్రమయేల? అవసరములేదు. నేను నాతండ్రికడకు వెళ్ళను. భర్తకడకు వెళ్ళెదను. నన్నువిడిచి పెట్టుము.

భీష్మ—భర్తకడకా దేవీ! నీభర్తయెవరు?

అంబ—సౌభరాజగు శాల్వుఁడు.

భీష్మ—శాల్వుఁడు నీభర్తయా? సర్వనాశము. నీకతనితో పెండ్లి కాలేదుగదా?

అంబ...అగుఁగాక కాకుండుగాక దానవీకేమి? హస్తినాపురయువరాజా! అయిననేమి కాకున్ననేమి? నేను ఆయనను నాహృదయమున భర్తనుగా వరించితిని. ఆమది నక్కవలె జిత్తులు మారిది గాదు. గాలివలె నిలుకడలేనిది కాదు. పురుషునివలె వంచకురాలు గాదు స్త్రీ ఒక్కమారు ఎవ్వని భర్తనుగా

స్వీకరించునో ఆభాగ్యశాలియే ఆమెకు మరణపర్యంతము భర్త.

భీష్మ—శాల్వుని నీవు ప్రేమించుచుంటివా?

అంబ—ఎందుకు ప్రేమించను? యువరాజా ఈప్రపంచములో నీవొక్కడవే ప్రేమించుటకు యోగ్యుఁడవని తలఁచుచుంటివా? ప్రతియింటను స్త్రీలు నిన్నొక్కనినే పువ్వులతో పూజించుచుంటిరనుకొంటివా?— అవును. నేను శాల్వుని ప్రేమించుచుంటిని.

భీష్మ—జాగ్రత్త దేవీ! శాల్వుఁడు నీచుఁడు లంపటుఁడు.

అంబ—జాగ్రత్త యువరాజ! శాల్వుఁడు నాభర్త.

భీష్మ—ఇది నీచేతితో నిన్నుచంపుకొనుట

అంబ...అగునో నీకేమి?

భీష్మ...నాకేమియనుచుంటివా దేవీ? నేను ఆపగలిగినచో నీయీ ఆత్మహత్యను ఆపనా? దేవీ! నీవు మఱియొకని పతిగాఁ గోరుము. ఆత్మహత్య చేసికొనకుము

అంబ...గొప్పసాహసివి. నిన్ను సలహా ఎవ్వరడుగుచున్నారు నన్ను విడిచిపెట్టుము.

భీష్మ—ఆత్మహత్య చేసికొనవలదు దేవీ!

అంబ...నన్ను విడువుము.

భీష్మ...ఇది నావలన కాదు. క్షమించుము సోదరీ! నిన్నింతగా ప్రేమించుచుండుటచే నేను నీఆత్మహత్య చూడగోరుటలేదు.

అంబ...నీవు ప్రేమించుటవలనను. మానుటవలనను ఇచ్చటనెవ్వరికిని వచ్చునదియు పోవునదియు లేదు. నాపై నీకేమియు నధికారము లేదు. బ్రహ్మచారీ! విడువుము. నేను శపథము చేయుచున్నాను. బ్రతికినను చచ్చినను శాల్వుఁడే నాకు భర్త—విడువుము రాజకుమారా!

భీష్మ—సోదరీ! తథాస్తు ద్వారము తెఱచియున్నది. నీవు నీభర్తకడకు పొమ్ము. ఆశీర్వాదము నొసఁగుచున్నాను. యశస్వినివి కమ్ము. వివాహముచే సుఖమును బడయుము.

భీష్మ...సిద్ధముకమ్ము. తథాస్తు. తగినయేర్పాటు చేసెదను.

(అంబ వ్యర్థకోపముచే తనపెదవులు కొరుకుచుపోవును.)

భీష్మ...ప్రియసోదరీ! నాహృదయమున నింతవరకు ప్రవృత్తుల కొట్టిసంగ్రామము జరుగుచున్నదో నీ వేమి యెఱుఁగుదువు? నిజమైనవీరత్వమన నిదియే!

ఉ॥ బాహుబలంబుతోడుగఁ గృపాణముగైకొని శత్రురాజితో
సాహసమందుఁ బోరి విజయంబును గాంచుట వింతగా దిఁకన్
స్నేహముఖప్రవృత్తులకుఁ జిత్తమునన్ రవణిల్లు యుద్ధస
న్నాహమునన్ జయంబుగనువాఁడె శూరుడువీరుఁ డెంతయున్.

మాధవుడు....(ప్రవేశించి) దేవవ్రతా!

భీష్మ...ఏమి బాబు?

మాధ...విచిత్రవీర్యుడు చాల నేడ్చుచున్నాడు. త్వరగ రమ్ము

భీష్మ...ఏడ్చుచున్నాడా! ఎందుకు?

మాధ.... తెలియదు.

భీష్మ....నేను వెళ్ళుచున్నాను అతనిని యిచటికే తీసికొనివచ్చెద. మీ రిక్కడనే యుండుడు బాబు. కొంచెము మాటలాడవలసి యున్నది. (ప్రస్థానము)

మాధ....ఏపనిచూచినను పాడుగనేయున్నది

(సత్యవతి ప్రవేశించును)

సత్య....ఎవరు? మాధవా?

మాధ...ఎవరు? మహారాణీ!

సత్య...దేవవ్రతుఁ డెక్కడ?

మాధ...అతని వెదుకవలసిన పనియేమి మహారాణీ!

సత్య...అతని నొకమాఱు నాతో కలియుమని చెప్పుము.

మాధ...ఎందుకు?

సత్య....నేను అతనిని యిన్నిగూడ అడుగదలఁచుకొన్నాను. ఈసామ్రాజ్యమున నాకేమియు జోక్యములేదా? రాజపరివారమునకు నేనేమియుఁగానా! విచిత్రవీర్యునకు నే నేమియుఁగానా?

తృతీయాంకము.

మాధ....ఎవరన్నారు?

సత్య...అనవలసినదేమున్నది. పనులను బట్టియే తెలియుచున్నది.

మాధ...ఏపనినిబట్టి మహారాణీ?

సత్య...ఈవిచిత్రవీర్యునిపెండ్లిమాటయే తీసికొనుము. కాశీరాజకూ
తురును బలవంతముగ తీసికొనివచ్చి పిల్లవానికి పెండ్లిచేసితిరి.
నన్ను మాటమాత్రమేని యడుగలేదు. ఇంక— (మాట
రాదు.)

మాధ...మహారాణీ! పిల్లవానికి క్షయరోగము వచ్చినది. ఇతఁడెంత
ఆనందముగనున్న శరీరమునకును మనస్సునకును అంత లాభ
మని వైద్యులు చెప్పిరి.

సత్య...ఇంక—

మాధ—అందుకని మేమీఆనందమయులగు
సుందరుల నిద్దఱను తీసికొనివచ్చి పెండ్లిచేసితిమి

సత్య—ఈమాటయే ముందుగ నొకమాఱు నన్నడిగిన నేమియు
హానిలేదు— ఏమి యూరకుంటివి?

మాధ—దీనిజవాబు మహారాణి కిష్టముగ నుండదు.

సత్య—అయినను వినగోరుచున్నాను.

మాధ...మహారాణి ఒకపుత్రుని చేతులార చంపివేసినది. ఈరెం
డవపుత్రుని మేము చంపనీయఁ దలఁచలేము.

సత్య....జాగ్రత్త బ్రాహ్మణా!

మాధ...ధీవరపుత్రీ! ఎవ్వరిపై కనులెఱ్ఱసేయుట?

సత్య....ఇంతసాహసమా! భటులారా! వీనిని కట్టివేయుడు.

(భటులు మాధవుని కట్టివేయుదురు)

సత్య—వీనిని చెఱసాలకుఁ గొనిపొండు ఈబ్రాహ్మణుని నక్కలకెఱ
చేసెదను. తరువాత కానున్నదియగుగాక.

(భీష్ముఁడు ప్రవేశించును)

భీష్మ—ఇంటిలో నీగందరగోళమేమి? (మాధవునిజూచి తరువాత
రాణివంక(జూచి) ఓహో తెలసినది— భటులారా! కట్లు

విడిపించుడు?
సత్య—(భటులతో) జాగ్రత్త!
భీష్మ.. విప్పుడు (భటులు కట్లువిప్పుదురు)
సత్య—దేవవ్రతా! (భీష్ముఁడటుచూచుచుండగ వెళ్ళిపోవును)
మాధ....మహారాణీ! ఏమిసెలవు.? (మోకరిలబడి త్వామభివాదయే లేచి వెళ్లబోవును.)
సత్య...వసుంధరా! నీవు నాపాదములక్రిందనుండి తొలగిపొమ్ము. ఇంక లజ్జాతిరస్కారములచే మెడకు అనాదరమను ఉచ్చు పెట్టుకొని నేను మహాశూన్యమున వ్రేలాడుదును. అగ్నిప్రవాహము శరీరమంతట ప్రవహించుచున్నది. రోమరోమము నుండియు మిణుఁగురులు లేచుచున్నవి. నేను మండిపోవుచున్నట్లున్నాను. ఈయగ్ని నన్ను కాల్చి యేల బూడిదచేయదు?
విచిత్ర...(ప్రవేశించి) అమ్మా! అమ్మా!
సత్య...కుమారా! కాదు! నేను నీకేమియు కాను. బాలకా! విచిత్రవీర్యా! నే నిప్పుడు నీకు తల్లిఁగాను. నేను విసపుకోఱపెట్టుకొన్న కాలసర్పమును. నేను పునఃపల్లవితప్రసూనితంబగు పాత్రమొద్దును. నీవు రాజపుత్త్రుఁడవు నేను బిచ్చపుదానను. ఈరాజ్యముతో నాకేమియు సంబంధములేదు. కన్నపిల్లనికి తల్లినికూడ కాను. రోగగ్రస్తునివాంతిని భక్షించురాదాఁకుక్కను. నేను నీకుతల్లిఁగాను. భీష్ముడు నీకన్న, నేను నీకేమియు గాను— ఇదియేమి! ఇదియేమి కుమారా! నీయెఱ్ఱనిబుగ్గలపై రెండు ముత్తెములవలె ఈఅశ్రుబిందువు లేలపడినవి.? ఏమివచ్చినది కుమారా!
విచిత్ర. నేను నీకేమియుఁగానా?
సత్య—ఎవ్వ రన్నారు నాయనా?
విచిత్ర—నీవనుచుంటివి.
సత్య...పట్టిది. నేను పట్టిమాట యంటిని. నీవు నాకుసర్వస్వమవు. ఈ ప్రపంచములో నాకింక నెవరుగలరు! రెండుకన్నులుండెడివి.

ఒకకన్ను పోయినది. రెండవకన్ను నీవేనాయనా! నీవు నాకు కనులకు జ్యోతివి, నాశరీరమునకు ప్రాణమవు, నాయాకలికా హారమవు. నాదప్పికకు జలమవు రమ్మునాయనా! నాయొడి లోనికి రమ్ము. నేనుపాపాత్మురాలను. అయినను నీకుతల్లిని. నే నునిన్నెకడుపున మోసితిని. వానిని గాదు. రానాయనా! యొ డిలోనికి రా! నాఅవమానముగంతయు మఱచెదను. రా ప్రియ కుమారా! నా సర్వస్వమా! రమ్ము. (విచిత్రవీర్యుని

(కౌగలించుకొనును)

విచిత్ర....అమ్మా! లోపలికి పద నేను నీయొడిలో తలపెట్టుకొని ని ద్రించెదను. (ప్రస్థానము.) —

— పంచమదృశ్యము :—

శాల్వుని యుద్యానగృహము. —సాయంకాలము

(శాల్వుడును అతని సభాసదులును పరిహాసముచేసికొనుచుం దురు సభాసదులు పరిహాసమునకై చేతకాని ప్రయత్నముచేయుచుం దురు. కాని అట్టహాసము ఆలోపమును దీర్చుచుండును)

౧స...మహారాజా! నాకు చాల వింతగ నున్నది. కాశీరాజుకన్య కులటవలె ప్రవర్తించినది.

శాల్వుడు... ఆమె బుద్ధిపూర్వముగనే భీష్మునిరథముపై నెక్కెనని తెలియగనే నేను ధనుర్బాణములు క్రిందనుంచితిని.

౨స...మహారాజుగారు చాల మంచిపని చేసిరి!

శాల్వు...లేనిచో నాచేతిలోనిపిట్ట పట్టుకొనుటకు భీష్మునకు గుండె యుండెడిదా!

౩స—రాజకన్యకును హస్తినాపురయువరాజునకును పూర్వమే ప్రణయసంబంధమున్నదని వింటిని.

శాల్వు...అదియు యథార్థమే,—

౪స...అయితే రాజకన్య మహారాజుగారి మెడలో జయమాలవేయుట కేల వచ్చినది? ఇదియు నొకసంశయమే?

శాల్వు...ఇందులో సంశయమేమున్నది? (౧సభ్యునివంకజూచును)

౫స—అవును. ఇందులో వింతయేమున్నది మహారాజుగారి ముఖారవిందము జూచి మగవారమగు మనమే ప్రేమపాశమున పడుచుండ నింక కాశీరాజకన్యనుగూర్చి చెప్పునదేమి? (అందఱు నవ్వుదురు.)

౧స .అయితే ఆరాజకన్య భీష్మునిరథముపై నేల వెళ్ళినది?

౨స...కులటలవ్యవహార మిట్లేయుండును.

శాల్వ .ఆమె పూర్తిగా కులటయే.

౩స... పెండ్లికముందు కూడనా?

౪స... భీష్ముఁడామెను వదలివేసెనని వింటిని మహారాజా!

శాల్వ...భీష్ముడు బ్రహ్మచారిగదా!

౧స...అగుచో ఆమె భీష్మునికడ నెన్నిరోజు లుండును! ఆమె ఇచటకు రాకతప్పదు.

శాల్వ.. వచ్చిననేమి! రాకున్ననేమి!

౨స...మహారాజుగారికి నూరుగురుకంటె నెక్కువచక్కనిస్త్రీలున్నారు

శాల్వ...ఒక్కతె ఉన్ననేమెంత! పోయిననెంత!

౩స...ఒకవేళ నిజముగ నామె మహారాజుకడకు వచ్చినచో?

శాల్వ—నేను మరల భీష్మునికడ కంపెదను.

౪స...వచ్చిపాడుచు నాడుచునుండుచో నుండనిండు.

(శాల్వుఁడు నవ్వుచు రవసభ్యుని వీపుచరచును)

౫స—మహారాజుగారికి వేయిమంది వేశ్యలున్నారు ఇంక మరియొకతె యెందుకు?

శాల్వ...ఇదుగో వేశ్యలు వచ్చినారు. వీరందఱు అంబలే రండు ఆడుడు పాడుడు.

(వేశ్యలు ఆడుచు పాడుచు ప్రవేశించెదరు)

— గీతము:—

కడువేగమ్మునఁ బాఱుస్రోతమున విసువు మనోరథనౌకన్
జడియనేల తెరచాపను వదలుము, నడుపుము పడవను వీకన్
సాగి తుపాను ప్రచండవేగమున జలము ప్పొంగెన్ మింటన్

సాగదింక నేయుక్తియు దుఃఖము చనగనిమ్ము మనవెంటన్
కొట్టుకపోదము బిట్టలిచెన మింకట్టహాసమొనరించెదము
ఎట్టకేల కీగట్టుచేరియును నేయర్ధము సాధించెదము.

(అంబ ప్రవేశించును)

౧స.. ఇంకొకతె వచ్చినది.

౨స...అవును.

౩స...సుందరిగనే యున్నది

౪స....మహారాజు దీపవంక తెప్పార్పక చూచుచున్నారేల!

శాల్వ...రమణీ! నీవెవ్వతెవు?

అంబ...నేను కాశీరాజుపుత్రికను.

శాల్వ....ఓహో! తెలసినది— అంబా! చాలవింత! ఇచ్చట కేమని మీదవచ్చితివి? ఊరకుంటివేల!

అంబ...కాశీరాజుకన్య నేను శాల్వనిద్వారముకడకు ఒంటరిగా వచ్చినది. అయినను ఆమె తనకోర్కెను తననోటితో చెప్పవలయునా రాజేంద్రా!

శాల్వ—నిజముగ నాశ్చర్యము. సుందరీ! నీమాటలు నన్నంతకంతకు విస్మయమున ముంచుచున్నవి

అంబ...నాడు స్వయంవరమున నేను నీమెడలో జయమాల వేయుటకు వచ్చితిని. జ్ఞాపకమా? నేను పరిణీతుఁడగు నాపతికడకు వచ్చితిని.

శాల్వ...అది యేమి! నేను నీపతినా!

అంబ....జయమాల వేసిననాడే నీవు నాకు పతివైతివి. గనుక నేను_

శాల్వ...వింతదానవు. రమణీ! నన్ను పతిత్వభిక్షను గోరుచుంటివా?

అంబ....ఇది పతిత్వభిక్షగోరుట కాదు. ఇది పత్నీత్వభిక్ష పెట్టుట. స్వయంవరమంటపమునకు నాఁడునీవు వచ్చినది నన్ను పత్నీత్వభిక్ష నడుగుటకే, నేను నీకాభిక్ష పెట్టితిని. తర్వాత వీరుడగు భీష్ముడు తనశక్తిచే ఈదుర్బలహస్తములనుండి ఆభిక్షను లాగికొనెను. నేను తిరిగి అభిక్షను నీభిక్షాపాత్రమున వేయుటకు తీసికొనివచ్చితిని.

శాల్వ—ఆశ్చర్యము!. గొప్పసాహసము — మరలిపొమ్ము. నేను నీయీ దానమును కోరుటలేదు —

అంబ....కాదు స్వామీ! నాకు నాభిక్షను తిరిగితీసికొనుట కధికారము లేదు. భిక్షను నీకేమియిచ్చితినో యిచ్చితిని. స్త్రీ తానిచ్చున దేమో యొకమాటే యిచ్చును. మరణపర్యంత మిచ్చును. ఇంత సులభముగ, అనాయాసముగ, ధైర్యముతో నింతగొప్పదానమును ప్రపంచములో నెవ్వడును చేయడు. ఒకహృదయరత్నమును, ఒకజీవితమును, ఒకమహోత్కృష్టమగు నాశను, ఒకగొప్పభవిష్యత్తును, సుఖమును, దుఃఖమును, స్వాతంత్ర్యమును, స్వేచ్ఛను, జ్ఞానమును, ధర్మమును, కర్మమును, శాంతిని, మోక్షమును జన్మమును జన్మాంతరమును, సర్వస్వమును ఒక్కరోజులో, ఒకగడియలో ఒక్కయదృష్టపూర్వునకు, ఒక అశ్రుతపూర్వునకు, ఒకయజ్ఞాతచరితునకు, స్వర్గీయదేవతయో లేక నారకీయకీటకమో యనికూడ నెఱుంగనియొకనికి ఇచ్చుట. అట్టివానికి తనసర్వస్వము ధారవోయుట, ఇంతగొప్పదానము స్త్రీదక్క ప్రపంచములో మఱియెవ్వరు చేయగలరు? మహారాజా! నేను చిక్కులో పడితిని. అమృతతరంగిణిలో పడితినో విషకుంభములో పడితినో, ప్రేమాలింగమునకు లక్ష్యమైతినో సర్పదంశమునకో తెలియదు, చిక్కులోబడినదానను పడితిని. ఇప్పు డెవ్వరును క్రిందఁబడకుండ నడ్డఁజాలరు. ఎవ్వరికిని ఇంత శక్తి లేదు.

శాల్వ....(సభ్యులతో) చాలఆశ్చర్యము సభ్యులారా! ఇట్టిధృష్టయాచన సేయు రాజకన్యను ఎచ్చటనేని చూచితిరా? పొమ్ము! సుందరీ! సౌభరాజు భీష్ముని యుచ్ఛిష్టము నెప్పుడును గ్రహింపడు. పొమ్ము నీభర్త భీష్ముఁడు. భర్తవలయుచో నతనియొద్దకే పొమ్ము. భీష్ముఁడు నిన్నొల్లనిచో నా కొల్వుకూటమున నుండుము. ఈవేశ్యలతో పాటుగ నీవును మేళముచేయుచుండుము. నీకు అన్నవస్త్రము లిచ్చెదను.

అంబ....ఓ స్వర్గీయ దేవతలారా!

మ॥ లలనాపాంసవనెత్తిపైఁ బిడుగు నేలా వేయవో వజ్రి! బ్రి
ద్దలుగా వేల ధరిత్రి! యీకులటగాత్రిం బేల ఖండింపవో
జ్వలనా! గొంతుకు కుచ్చువెట్టికొని చావన్ వచ్చితిం గాని యం
దులకున్ ద్రావు లభింపదయ్యె స్మృతియుం దూరంబగుం గాన నన్నరా॥

కల్పకుసుమసుంగధము వదలి దుర్గంధ దూషితమగు నీవాయువును పీల్చుటకు వచ్చితినా!

సౌభనరపతీ! నేను రాజకన్యను గాను! వేశ్యను! దీనిని కాలితో తన్నుము.

౧స...ఏమి రూపము!

౨స....మహారాజా! ఈమెకుఁ బిచ్చి యెక్కినది.

అంబ...మహారాజా! నాకు పిచ్చి లేదు. నీ యాశ్రయభిక్షను గోరుటకు నేను రాలేదు. కుళ్ళిన పీనుగుల గుంటలో నాత్మత్యాగము చేయుటకు వచ్చితిని — ఎందుకో నేను చెప్పను. ఇది ప్రకటించుట దుర్భరముగనున్నది నా జీవితమును ప్రళయాంధకారమావరించును గాక ఆయంధకారమున నేనేను లీనమగుదును గాక. ఇతఁడు చరమును జీవితమును లక్ష్యహీనమగు నరకకుండము. ఇతఁడు నరాధముఁడు. ఇతఁడు నరకీటము. ఇతనిని నేను పతినిగాఁ జేసికొన వచ్చితిని! ఉరిపెట్టుకొనుటకు త్రాడు చిక్క లేదు

౩స...మహారాజా! ఈమె మిమ్ము తిట్టుచున్నట్లున్నది.

అంబ....అగుచో జీవితనాటకమిచ్చటనే ముగియును గాక.

(నడుమునుండి కత్తి తీయఁబోవును.)

౨స....వెళ్ళఁగొట్టుము.

శాల్వ...ఈ భీష్ముని వేశ్యను వెళ్ళగొట్టుడు.

అంబ..(కత్తిదూసి) అగుచో చచ్చుటకు సిద్ధముకమ్ము.

(అతిశీఘ్రమున శాల్వునిహృదయమున కత్తిఁ బొడుచును.)

సభ్యులందరు—ఇదియేమి! ఇదియేమి!

(శాల్వుని చుట్టుకొందురు.)

అంబ—

గీ॥ పరపథంబేయు ధాకిని నగుదు నేను
నిరభిమానను, నిర్లజ్జ నీతిరహిత,
అధమ, కులట సర్వమ్ము నే నగుదుగాని
భీష్మునకు స్వప్నమందును వేశ్యగాను॥

(ప్రస్థానము)

(ఆకాశమున గౌరీశంకరులు వ్యాసుడును ప్రవేశించెదరు.)

వ్యాస—విశ్వంభరా! మీరు చెప్పునది నాకేమియు తెలియుట లేదు. నాశంకి పరాశరుడా! తల్లి సత్యవతియా? తండ్రి మహర్షియు తల్లి ధీవరకన్యయునా?

శంక...లజ్జచే తల యేల వంచుకొంటివి మహర్షీ? పరాశరుఁడు ఋషియే కాని దుర్బలుఁడగు మనుష్యమాత్రుఁడే. తామసము హఠాత్తుగ ఆతని పదస్ఖలితుఁడయ్యెను యుగవ్యాపకమగు తపస్సును, అధ్యయనమును చేసి దానికి ప్రాయశ్చిత్తము చేసికొనెను— పొమ్ము వ్యాసా! స్వయముగ నీవు కాముని జయింపఁజాలినచో తండ్రిని దూషింపుము. మనోవాక్కాయములను కామదేవుని జయింపఁజాలినచో నీవు మహాదేవుఁడవే.

వ్యాస...ప్రపంచములో నెవ్వరును కాముని జయింపలేదా?

శంక—ఒక మనుష్యుఁడు జయించినాఁడు.

వ్యాస...వాని పేరేమి?

శంక—భీష్ముఁడు!

వ్యాస—దేవవ్రతుఁడా?

శంక....అవును. దేవవ్రతుఁడొక్కఁడే యీ ప్రపంచమున కాముని జయించినవాఁడు. కనుకనే వానికి భీష్ముఁడని పేరు గల్గినది. అతఁడు కామదేవుని జయించెను. గాన భీష్ముఁడు ప్రపంచమున నజేయుఁడు.

వ్యాస—భీష్ముఁ డజేయుఁ డెట్లు?

శంక...అతఁడు తన మనశ్శరీరములను కర్తవ్యముయొక్క పాదముల

సర్పించెను. వ్యాసా! నీవే అతనికి కర్తవ్యమహావ్రతదీక్ష నొస
గితివి. నీవే అతనికి గురువు.

వ్యాస—తెలిసినది దేవా!—మంచిది. నమస్కారము (ప్రస్థానము)

శంక...ఏమి ఆశ్చర్యము!

గౌరి....అంత ఆశ్చర్యమేమి ప్రాణేశ్వరా!

శంక—ప్రియసీ! ఈబ్రహ్మాండమంతకు కామునిజయించినవాఁడను నే
నొక్కఁడనేయని యనుకొంటిని. కాని పృథ్విపై నాతో సరిస
మానుడగు నొకమహాపురుషుఁడుగూడ కలడని తెలిసికొంటిని
(గంగ ప్రవేశించి గౌరీశంకరులకు నమస్కరించును)

శంక—గంగా! ఏమి సమాచారము!

గౌరి....సోదరీ! కుశలమా?

గంగ—దేవీ! అందఱుక్షేమమా. మహాదేవా! నీకు ఇద్దరుభార్యలు గ
లరు. ఒకభార్య నీయర్ధాంగమున నివసించును. రెండవది యొ
కనాడు నీశిరమునను౦డెడిది. నేఁడు ఆనీభార్యయే నీకాళ్ళక్రిం
ద— పాపతాపపరితప్తయగు పృథ్విపై నున్నది. మనుష్య
శోకముచే నేను అహోరాత్రములు విలపించుచుంటిని. ఇంక
నేను సహింపఁజాలను.

శంక...ఏమి గంగా!

గంగ....అబలలగు స్త్రీలను పురుషులు ప్రతిదినము పీడించుచు
న్నారు. అదుగో చూడుము. కాశీరాజకన్యయగు అంబ ని
రాకృతయై గడప గడప కేటుల నిక్కటులుపడుచు తిరుగు
చున్నదో ఆమెతండ్రి తనపుత్రికను ఇంటనుంచుకొనఁ గో
రుటలేదు, గావ ఉన్మాదినియై అంబ నేడు భీష్ముని ప్రేమ
ద్వారమున భిక్షుకురాలుగ నిలఁబడియున్నది. నాథా! మూఢు
డగు నీదేవవ్రతుని సత్యపాశమునుండి విముక్తునిచేయుము.

శంక...కాదు గంగా! ప్రపంచమునుండి నేనీమహిమను తీసివేయను.
పృథ్వీశూన్యమగును.

గంగ...అగుచో నీయబల హృదయమునకు శాంతినొసఁగుము.

శంక...ఎవ్వని కేడి యీయఁదలఁచునో వానికవియే యిచ్చెదను. నీ వుపోమ్ము. దేవీ! నీకర్తవ్యమును పాలించుము.

(అందఱు నిష్క్రమింతురు.)

షష్ఠ దృశ్యము.

హాస్తినాపుర ప్రాసాదము. భీష్మునిగది. వెన్నెలరాత్రి.

(అంబయు సునందయు ప్రవేశించెదరు.)

అంబ....సఖీ! కాళ్ళు వణకుచున్నవి.

సునంద...మనస్సు దృఢముచేసికొనుము.

అంబ...యువరాజుతో నేమందును?

సునంద...నీయిచ్ఛవచ్చినది. గోపనమే యబలకు ధర్మము. ఆత్మరక్షణకై సంయమమే ఆమెకు దుర్గము. కాని ఆ అబల యే దాడివెడలునపుడు ఆమెధర్మము ఆమెకు విరుద్ధముగ నుండును.

అంబ...కాని లజ్జయే స్త్రీకి సనాతనధర్మము.

సునంద....ఆసమయము దాటినది. సఖీ! నీ వేమి చేయలేదు! పతిత్వయాచనకై శాల్వుని యింటికి వెళ్ళితివి. తుదకు నరహత్య యను గభీరగహ్వరమున గూడ దిగితివి. ఇపుడుసంకోచమేల రాజకుమారీ! దాడివెడలుము. ఈయుద్ధమున ప్రాణము పణముగ నొడ్డుము. కార్యమేని సాధించెదను, ప్రాణమేనియర్పించెదను. అని ప్రతిజ్ఞ చేసికొనుము. రెండవదారిలేదు.

(ప్రస్థానము.)

అంబ...నిజము చెప్పితివి సఖీ! ఇది సంసారిబ్రహ్మచర్యమే. దేవవ్రతుని యీప్రతిజ్ఞను భంగముసేయనిచో నే నాడుదాననుగాను

(భీష్ముఁడు ప్రవేశించి అంబను చూచి వెనుకకు మరలి పోవును.)

అంబ...దేవవ్రతా! ఎచ్చటికిపోయెదవు? ఆగుము. రాత్రిని చూచి సూర్యుఁడువలె నన్నుజూచి యేలపాఱిపోయెదవు? నేనుఘాతు

కురాలనా; దొంగనా; పులినా; పామునా; వ్యాధినా.దుర్భిక్షమునా? ప్రియతమా! ఇది యేమి? హఠాత్తుగ క్షణములో నీముఖమండలము ఇట్లు మలిన మేల యయ్యెను? ఏదియో యొకమహాభయమునఁ గుందుచున్నటులున్నది. ఇది యేమి! చెప్పుము దేవవ్రతా! నే నేమిచేసితిని? నావలన నేమి మహాపరాధమైనది? కేవలము నిన్ను ప్రేమించితిని. ఇంతకంటె నేనేమియు చేయలేదు.

భీష్మ...నీమాటలను నేను వినియుంటిని దేవీ! కాని నన్ను క్షమింపుము. నేను బ్రహ్మచారిని.

అంబ...అసత్యము! దేవవ్రతా! నీవు సుకుమారుఁడవు. జ్ఞానివి. వీరుడఁవు. కాని బ్రహ్మచారివి కావు అసత్య మేల యాడెదవు దేవవ్రతా?

భీష్మ...నేను బ్రహ్మచర్యవ్రతము ధరించితిని!

అంబ...దానిని విడువుము. దేవవ్రతా! చూడుము. ప్రతియుగమందును ఎందరో ఋషులును మహర్షులును, బ్రహ్మర్షులును కష్టార్జితమగు తపయనంతపస్సును స్త్రీలపాదములకడ ననాయాసముగ నర్పించిరి. నీ వేమియు ఋషివి కావు. ఒకశంకరుఁడే కాముని జయించినవాఁడు. ఆయన మహేశ్వరుఁడు. ఇంకా నీవు ఈశ్వరుఁడవు కూడ కావు. ఏమనుష్యుడును చేయజాలనిపని నీ వెట్లు చేయుదువు? దేవవ్రతా! నీవు కాముని జయించితివా ఇది నిజమేనా?

భీష్మ—నేను కాముని జయింపలేను. కాముని జయించినచో నిన్నింతయో ప్రేమించువాఁడను కాముని జయించినచో నిన్ను చంటి బిడ్డనువలె నిర్భయముగ కౌఁగిలించుకొనువాఁడను. ఆహా! పవిత్రస్త్రీ వక్షస్థలము శిశువుల కమృతప్రవాహతుల్యమో అదియే యువకులపిపాసితనేత్రములందు విషవర్షము గురియును. ప్రాణదానము చేయునదియే ప్రాణనాశనము చేయును ఏది స్త్రీయొక్క మాతృభావమును ప్రకటించునో అదియే కా

మునికి దుర్గము. ఏది సౌందర్యమునకు దేవమందిరమో భక్తి ప్రార్ధనామందిరమో, అదియే లాలసత్వమునకు నివాసభూమి, దొంగలకు కాపురము. కాదు. కాదు. నేను కాముని జయించినవాఁడను గాను. కనుకనే నేను నాకే వెఱచుచున్నాను. గనుకనే స్త్రీయనిన భయపడుచున్నాను. గనుకనే దేనివంక అమ్మా అమ్మాయని పవిత్రప్రేమతీర్థమునకుబోవు తీర్థయాత్రికునివలె పరుగెత్తుకొనిపోవలయునో దానికే అజగరమునకు వలె వెఱచిపాఱిపోవుచున్నాను (వెళ్లబోవును.)

అంబ....ప్రియతమా! ఎచ్చటకు వెళ్ళుచుంటివి? నన్ను అపారసముద్రమున ముంచవద్దు. (మోకరిలఁబడి కూర్చుండును.)

భీష్మ....ఏడువకు దేవీ! నేను ఱొమ్ముసాచి వజ్రప్రహారమును సహింపఁగలను. అడవినున్న పులికడకు పోఁగలను. కాని యాఁడుదానికన్నీటిని చూడఁజాలను. ఆడుదానికన్నీటిలో నాధైర్యము కరగిపోవును.— అంబా! ఇదియేమి! చిత్తము మరల చంచలమగుచున్నది. కాదు. నేడీప్రవృత్తి నణచివేసెదను. సోదరీ! నిన్ను నేఁడీశుభముహూర్తమున నాహృదయసింహాసనమున మాతనుగా గూర్చుండఁబెట్టెద. అంధవాసనకు నేఁడు మరణదండము విధించెదను. కామముయొక్క గొంతు పిసికెదను. ఆసక్తియొక్క అగ్నిజ్వాలను చల్లార్చెదను. పాపమను కంటకవృక్షమును వేఱుతో పెకలించెదను. నీవు నాతల్లివి.

అంబ...(ఉలికిపడి) ఏమి యిట్లు చేసితివి? నిష్ఠురుడా! ఘాతుకుడా! కాదు కాదు. నేను ఒప్పుకొనను. నాకు తలత్రిప్పుచున్నది. పడిపోవుచున్నాను. పట్టుకొను పట్టుకొను ప్రియతమా!

(పడిపోవు అంబను భీష్ముడు పట్టుకొనును.)

భీష్మ....ఇది యేమి! నీవు కాశీరాజకన్యవు. పసిదానవు కావు హీనమగు ఈఆచరణము నీకు దగినది కాదు. ప్రాణాధికమగు మాతా! వెడలిపొమ్ము నేను నిన్ను తల్లిగాజేసికొంటిని.

పవిత్రమగు నీమాతాపుత్రసంబంధమును నీచవ్యవహారముచే కలుషితము చేయకుము. ఈసంబంధ మన్నిసంబంధములకంటె పవిత్రము.

అంబ....అసత్యము దేవవ్రతా! నేను నీకు తల్లిని గాను నీతల్లికి తగు పని నే నేమియు చేయలేదు. మాటమాత్రములో సత్యమును గళింపఁజేయు శక్తి కలదా?

భీష్మ...నీ వేమి యెఱుఁగుదువు? మాతృనామమున ఎంతశక్తి యున్నదో నీ కేమి తెలియును? మాతృనామమున ఇమిడియున్నయర్థము లేనిఘంటువునందును లేవు. మాతృనామమున నున్న యమృతము ఇంద్రుని భాండారమున లేక. రోగశయ్యపై తీసికొనరోగి అమ్మాయని తనబాధను క్రీటించునపుడు అతనిబాధ సగము ఈఅమృతసరోవరములో కరగిపోవును. అతనికి చాల శాంతిగలుగును. మాతృనామమున సత్రువుల గూడ వశమగును మాతృనామము శోకతప్తమగు హృదయమును చల్లపఱచును. కర్ణములయందు స్వర్గీయసంగీతమును వర్షించును మాతృనామ మానందవిహ్వలమగు జిహ్వయందే అంటుకొనియుండును. బయటికి రాదు. ఇది ఆర్తనిశుష్కాధరమున కంపించుచుండును. వాయువుపై నృత్యముచేయుచుండును. మాతృనామమును పొందియే సాక్షాత్తు జగదీశ్వరియగు గౌరియు తన్ను కృతార్థనుగ నెంచుకొనుచున్నది. అమ్మా! నేఁడు నీవు నీకామినీభావము నణచుకొనుము. దేవివి కమ్ము. అమ్మా! నీయుద్దామల స్వేచ్ఛాచారము నణఁచుకొనుము. పృథ్విపై శాంత్యమృతధారల వర్షింపుము. చూడుము అమ్మా! నీఱొమ్ముపై ఈజగత్తు బాలకునివలె నిర్భయముగ నిద్రించుచున్నది

అంబ...కాదు. నేను చెవిటిదానను. నాకేమియు వినఁబడలేదు. నేను వెళ్ళెను. నేను అగాధనరకములో మునిగెదను. తుదిసారి మరల ప్రయత్నించిచూచెదను. ఉజ్జ్వలకాళికారా అంధకార

మున నీ మొగము దాచికొనుము. నక్షత్రములారా! ఆఱిపోండు. విశాలపృథ్వీ! చెవులు మూసికొనుము.

భీష్మ...నీ వేమి చెప్పుచుంటివి?

(అంబ దీపము హెచ్చించి తన మొగముపై ముసుగు తీయును.)

అంబ.... బాగుగ చూడుము దేవవ్రతా! బాగుగ చూడుము.

భీష్మ...చూచుచున్నాను

అంబ...ఏమి చూచుచున్నావు?

భీష్మ...నేను చూచునది నిన్ను కాదు. నే నొకయున్మాదినియగు సుందరిని చూచుచున్నాను ఆమె పసిమిచాయబుగ్గలు కామమనస్యమును దాఁగుటచే నెఱ్ఱఁబడినవి. ఆమె కన్గవయందు నరకకుండమందలి అగ్నిజ్వాల ప్రజ్వరిల్లుచున్నది. దొండపండువంటి రెండు పెదవులు విషహాస్యముచే నిండి లాలసత్వముచే శిథిలమగుచున్నవి. కుటిలకంధరముపై సోగవెండ్రుకలు పాముపిల్లలవలె చలింపుచున్నవి ఒకకాలసర్పము మనుష్యరూపమున నిలఁబడియున్నట్లున్నది. ఒకప్రలోభనము ప్రాణముతో నిలచియున్నట్లున్నది. రక్తమాంసమయమగు శరీరమున దాగినయొకసర్వనాశనమువలె, జాగ్రదవస్థలోని ఒకయభిశాపమువలె నున్నది.

అంబ... రమ్ము ప్రియతమా!

మ॥ ఇటులన్ మూర్ఖపుఁబట్టుపట్టక రయంబే తెమ్ము ప్రాణేశ! సం
కటదుఃఖాత్మకమైన యీజగమునం గాంక్షింపగా యోగ్యవస్తు
జాలంబులా ప్తాత్ముల ప్రేమయొక్కటియె, సంసారంబుసర్వంబునే
మిటికీ పాటియుపేక్ష దాల్చుట స్థిరమ్మే జవ్వన మ్మిమ్మహిన్॥

భీష్మ...(చేతులు విడిపించుకొని) నీయీ ప్రయత్నము వ్యర్థము. భీష్ముని దృఢప్రతిజ్ఞ యెన్నటికిని చలింపదు. ఇది భీష్ముని ప్రతిజ్ఞ. త్యాగివరుని శపథము. గ్రహములు తమనెలవులు తప్పుగాక.

చంద్రు డంగారములు వర్షించునుగాక. నక్షత్రదీపిక లారును గాక. పర్వతములు ఇసుక రేణులువలె చిందరవందరయగు గాక. సముద్రమింకుగాక. ఈ భీష్ముని ప్రతిజ్ఞ యెన్నటికిని చలింపదు. ఈబ్రహ్మాండ భ్రమణములో క్షోభగ్రస్థమగు ప్రపంచకోలాహలములో మనుష్యుని మిథ్యావాదములో భీష్ముని ఈ ప్రతిజ్ఞనక్షత్రములలో ధ్రువతారవలె అచంచలమై ప్రకాశించును.

(తెరవాలును.)

భీష్మ.

చతుర్థాంకము.

ప్రథమదృశ్యము.

పరశురాముని యాశ్రమము. ప్రభాతము

(పరశురాముడగుగుపై కూర్చుండును. ఎదుట అంబ నిలబడి యుండును.)

అంబ.... నేనింక నేమియుఁ గోరుటలేదుస్వామీ! భీష్ముని ప్రతిజ్ఞాభంగమొక్కటియే నాకు కావలసినది. అతఁడు యావజ్జీవిత మొనరించిన సాధనను వ్యర్థము చేసెదను అతని వ్రతమును నష్టము చేసెదను. అతని యీ కృత్రిమ వేషమంతయు భంగపఱచి యథార్థరూపమును లోకమునకు తెలియఁజేసెదను. దేవవ్రతుఁడొక కపట సన్యాసియని తెలియఁ జేసెదను.

పరశు.. దీనిచే నీకేమి లాభము?

అంబ...దీనిచే మరల పృథ్విపై నారీమహిమ ప్రతిష్ఠితమగును. బహిష్కృతమగు నారీ సామర్థ్యము మరల సింహాసనము నధిష్ఠించును. పురుషుఁడు స్త్రీకి న్యాయముగ రావలసిన యధికారము నిచ్చివేయును. ఇదియే లాభము.

పరశు ..ఎట్లు?

అంబ...లోకములో పురుషుఁడు ప్రభువు కాడనియు స్త్రీయే అనియు చరాచర ప్రపంచమంతయు నెఱుగునుగాక. కాంతలరూప ప్రకాశము ప్రసరించుచోట బ్రహ్మచర్యము తన తలవంచుకొనునని నేను చూపించెదను. ఎంత ఆశ్చర్యముస్వామీ! ఏకామదేవుని ప్రభుత్వమును లోకమంతయు నొప్పుకొనుచు

న్నదో ఎవ్వనిపుష్పబాణములు విశ్వమును జయించునవిగదా, ఎవ్వనితండ్రి సాక్షాత్తు మధుసూదనుఁడో, ఎవ్వని భస్మము చేయుటచేతనే శంకరుఁడు మహాదేవుఁడనిపించుకొనునో ఆ కామదేవుని బాణములు నేఁడీక్షుద్ర దేవవ్రతుని ప్రతిజ్ఞను భంగము సేయఁజాలవా? స్వామీ! ప్రకృతియొక్క ఈగొప్ప అనియమమును పోఁగొట్టుము. స్త్రీల యీ సనాతనాధికారమును రక్షింపుము. క్షుద్రపురుషుని యాగర్వము నడంచుము, ఇదియే నాకుకావలసినది.

పరశు...అదుగో దేవవ్రతుఁడు వచ్చుచున్నాడు. నీ విచ్చటనుండి పొమ్ము. (అంబపోవును.)

పరశు...ఇదిసత్యమా? మనుష్యుడీపని చేయజాలునా? మంచిది. దేవవ్రతుని వ్రతమెంత దృఢమో పరీక్షించెదను.

(భీష్ముని ప్రవేశము.)

భీష్మ...దాసుఁడు చరణములకు ప్రణమిల్లుచున్నాడు.

పరశు....దేవవ్రతా! జయమగుఁగాక.

భీష్మ....గురువర్యా! మీరు నన్ను గుర్తించితిరా?

పరశు...ఆఁ. నిన్నుచూచి చాలరోజులైనది. నీవుచాఁ చిక్కిపోతివి. తేజోవంతమును, దర్పపూర్ణమును, సౌమ్యమునగు నీముఖమండలము నేఁడుచాల శాంతముగనున్నది. అతీక్ష్ణదృష్టి నేఁడు నమ్రముగనున్నది. మఱియు స్నిగ్ధముగను మలినముగను అశ్రుపూరితముగను గనుపడుచున్నది. మొగము ముడతలుపడినది. కనులుదించుకపోయినవి. వత్సా! నేఁడు నీవు మనస్సులోనేదియోదుర్భావనను గాఢముగ నిరాశనుధరించి యున్నటులున్నావు. ఏమిసమాచారము?

భీష్మ...గురువరా! అప్పుడు నేను బాలకుఁడను. ఇప్పుడు నడిమివయస్సున నుంటిని. క్రమముగా వార్ధక్యము నాశరీరమున నధికారము చేయుచున్నది.

పరశు...శరీరములో ఆతేజములేదా?

భీష్మ. లేదు. ఆ తేజము లేదు.

పరశు...ఆ దేవవ్రతునకు నీ దేవవ్రతునకు నింతయంతరమా?

భీష్మ...నేఁడు దాసునేల స్మరించిరి?

పరశు....రాజకన్యా స్వయంవరమున నీవు కాశీరాజకన్యకలను హరించి తెచ్చితివి. జ్ఞాపకమా?

భీష్మ...గురువరా! జ్ఞాపకము

పరశు...కాశీరాజు కనిష్ఠపుత్రిక లిద్దఱును హస్తినాపురాధీశ్వరునకు రాణులు కాని జ్యేష్ఠపుత్రికయగు అంబ నేటివఱకు అవివాహిత.

భీష్మ....ఈ సమాచారము వింటిని.

పరశు—ఈ యభాగిని నేఁడు నా యాశ్రమమునకు వచ్చినది.

భీష్మ—తెలిసినది గురువరా!

పరశు—నీవా రాజకన్యను స్పృశించితివి. ఆమె చేయిపట్టుకొంటివి.

భీష్మ...అగుటనను నే నామెను పెండ్లియాడుటయసంభవము

పరశు—అసంభవమా! నీవామెను ప్రేమించుట లేదా?

భీష్మ...ప్రేమించు చుంటిని. ఒకవేళ ప్రమాదవశమున ఆమె సౌందర్య తపోవనమును కలుషితము చేయుదునేమో యని ఆమెను స్పృశించుటకు భయపడునంతగా ఆమెను ప్రేమించు చుంటిని.

పరశు...చాలవింతమాట!—దేవవ్రతా! వివాహము పాపకార్యమా?

భీష్మ....పాపకార్యముకాదు. వివాహము పుణ్యరాజ్యము. కాని నేఁడు నే నా రాజ్యమునుండి బహిష్కరింపఁబడితిని.

పరశు—ఏమి?

భీష్మ...నేను శాశ్వతబ్రహ్మచర్య వ్రతముఁ బూనితిని.

పరశు—ఎవ్వ రాజ్ఞాపించిరి?

భీష్మ—ఈశ్వరుడు.

పరశు...ఈశ్వరుఁడా? ఈశ్వరుడెక్కడ?

భీష్మ—హృదయమందే.

పరశు....ఇది నీకెవ్వరు చెప్పిరి?

భీష్మ—వ్యాసమహర్షి.

పరశు...ఆయాజ్ఞనునీవువింటివా?

భీష్మ....వింటిని గురువరా! జగద్వ్యాప్తమగు స్వార్థసంగ్రామములో ప్రపంచ కోలాహలములో ఆయాజ్ఞను నిరంతరము వినఁజాలను. కాని అప్పుడప్పుడు దాని గూఢస్వరమును దాని గంభీరాహ్వానమును దాని మధుర సంగీతమును వినుచుందును.

పరశు—నీవాయాజ్ఞను వింటివా?

భీష్మ—వింటిని.

పరశు...అసత్యము. నేను నీకు గురువును. నేనాజ్ఞాపించుచున్నాను_ నీవు అంబను పెండ్లియాడుము.

భీష్మ....ఇది అసంభవము గురువరా!

పరశు....ఏమంటివి?

భీష్మ ..అసంభవము

పరశు...అసంభవమా?

భీష్మ ..క్షమింపుఁడు. నేను ప్రతిజ్ఞాపాశమున బద్ధుఁడను. నేను ఆజీవిత బ్రహ్మచారిని.

పరశు...అగుచో నింకనామాట పాటింపవని యనుకొందునా!

భీష్మ...గురువరా! ఏమి చేయుదును. ఇప్పుడునాకు వివాహము చేసికొనుట కధికారమే లేదు. నేను సత్యపాశబద్ధుఁడను.

పరశు.. ఆపాశమును త్రెంచివేయుము.

భీష్మ...క్షమింపుము,

పరశు....ఇదియేనా నీగురుభక్తి? — నీవు నాకు శిష్యుఁడవేనా?

భీష్మ...నేనుతప్పక తమశిష్యుఁడను. కాని నేను భీష్ముఁడను.

పరశు....పరశురాముని యాజ్ఞ నీవు పెండ్లిచేసికొనుము.

భీష్మ......అగుచో నాకుమరణదండన మొసంగుఁడు. నేనీ యాజ్ఞను మన్నింపను.

పరశు...భీష్మా! ఆజ్ఞాపించుచున్నాను. నేను భగవంతుఁడను. నీ

వామెందు పెండ్లియాడుము.

భీష్మ...గురుదేవా! మాతండ్రిగారు మరణకాలమున చేతులు పట్టు కొని పెండ్లియాడవలసినదని బ్రతిమాలిరి. తండ్రియే ఈ ప్రపంచములో ప్రత్యక్షపరమేశ్వరుఁడని నేనెఱుఁగుదును. అయినను నేను వారియాదేశమును మన్నింపలేదు. తండ్రియానతికంటె నాకర్తవ్యమే ప్రధానమని నాతలంపు. దేవా! నేను మీ పాదములపైఁ బడుచున్నాను. నన్ను క్షమింపుఁడు.

(నమస్కరించును.)

పరశు...ఇంక నామాటవినవా?

భీష్మ...స్వామీ! ప్రపంచములో నాకు భీష్ముఁడను పేరెందుకు వచ్చినదో తామెఱుఁగుదురా?— నేను నాభోగవాంఛను తీర్చుకొని యీపేరుసంపాదింపలేదు. గురువరా! ఈ బ్రహ్మచర్యవ్రతము— ఈ కఠోరవ్రతము కుసుమకోమల శయ్యగాదు. నాజీవితము సంభోగ సుఖరహితము. నాజీవితమంతయు స్త్రీప్రేమ శూన్యము. నాబ్రతుకంతయు సంతాన సుఖవిహీనము ప్రపంచములో నెవ్వఁడు సమస్త సుఖములకు మూలాధారముగ నెంచఁబడునో, ఎవ్వాని ముఖారవిందమునుజూచి మానవుఁడు సర్వప్రాపంచిక దుఃఖములను, రోగబాధను, దారిద్ర్యవేదనను, దాస్యపీడను, మానసిక వ్యాకులతను క్షణమాత్రములో మఱచిపోవునో, ఎవ్వఁడు పరదేశమున నిరాశాపూర్ణమగు శూన్యజీవితమును పూర్ణముగఁ జేయునో, మరణానంతరము పరలోకమందలి గాఢాంధకారమును ఎవ్వఁడు ప్రకాశింప జేయునో అట్టి పుత్రుని ముఖముఁ జూచు సౌభాగ్యము నాకీ జన్మములో లేదు. గురువరా!—గురునాజ్ఞను మీఱఁ జేయునిది నాకొక పెద్దసుఖమా?

పరశు...శిష్యా! పెండ్లిచేసి కొనినచో నీ వాసుఖమును పొందఁగలవు

భీష్మ....గురువరా! క్షమింపుఁడు. నేను బ్రహ్మచారిని.

పరశు....భీష్మా! నేను తుదిసారి చెప్పుచున్నాను. నీవు పెండ్లికావల

యునా చావా!

భీష్మ.. అవసర మగుచో నేను చావునే యొప్పుకొందును.

పరశు...మంచిది అయితే ఇంక ఎల్లుండి ప్రొద్దున కురుక్షేత్రములో సశస్త్రుండగు పరశురాముని కలియుము. శస్త్రముతో రమ్ము.

భీష్మ.. శస్త్రమెందుకు?

పరశు ..దేవవ్రతా! నీకు శూరుండనను గర్వము చాలగలదు గను కనే నీవు పరశురాముని ఆజ్ఞనే తృణీకరించితివి నేను నీగర్వ మంతయు నణచెదను.

భీష్మ....నాకు భార్గవునితో యుద్ధము చేయునంతటి సాహసము లేదు.

పరశు.. భయపడుచుంటివా?

భీష్మ...భయమన నేమియో నేనెఱుఁగనే యెఱుఁగను. అయినను గురునితో యుద్ధముఁ జేయకయే ఓటమినొప్పుకొనుచున్నాను.

పరశు...నీవు క్షత్రియ బాలుఁడవేనా? పిఱికివాఁడా! నిన్ను నేను యుద్ధమునకు పిలుచుచున్నాను.

భీష్మ. నా ప్రార్థన యాలింపుఁడు.

చ॥ గురుఁడవు భూసురుండవు నకుంఠిత సాధుతపోనిధానుఁడై
ధరను యశంబుగాంచు జమదగ్నిసుతుండవు నైననిన్ను సం
గరమున డీకొనన్ మనసు గల్గదు క్షత్రియశౌర్యవహ్ని ని
క్కరణిని రెచ్చగొట్టుటలు కార్యముకాదు శుభాభిలాషికిన్॥

పరశు...నేను ఇరువదొక్కమాఱు ఈభారతభూమిని క్షత్రియ రహితను గాఁ జేసితిని.

భీష్మ....అప్పుడు భీష్ముఁడు లేడు.

పరశు...ఇంత సాహసమా!

భీష్మ...గురువరా! శిష్యుఁడు పాదములకు నమస్కరింపుచున్నాఁడు.

పరశు—ఎల్లుండి ప్రొద్దున కురుక్షేత్రమందలి రణరంగమునకు సాయుధుఁడవై రమ్ము.

భీష్మ—మంచిది. గురుని ఈయాజ్ఞను మన్నించెదను. భీష్ముఁడు పాదములకు నమస్కరింపుచున్నాఁడు.

పరశు...హా! దేవవ్రతా! యుద్ధసన్నద్ధుఁడవగుము.
భీష్మ ... నేను సిద్ధముగ నుందును. (ప్రస్థానము.)
పరశు—ఆశ్చర్యము!
మ॥ పరమాశ్చర్యము! క్షత్రియుండవఁగ విశ్వంబందునీ వేసుమీ
యరయన్ భీష్మకనామమెంతయును నీకర్హంబు శీతాద్రిమా
దిరి నీసంయమ మప్రకంప్యము. గుణాబ్ధీ! శిష్యచూడామణీ!
కరమున్ నీజననంబునన్ గులముశ్లాఘ్యంబయ్యెసర్వోన్నతిన్
నీప్రతిజ్ఞాశక్తిని పరీక్షించెదను నీయీప్రతిజ్ఞ కఠోరకుఠారధా
రను సైచఁగలదో లేదో చూచెదను. (ప్రస్థానము.)

ద్వితీయ దృశ్యము.

స్థానము—పడకటిల్లు. సమయము— సాయంకాలము,
(విచిత్రవీర్యుఁడు పరుండియుండును. సత్యవతి దగ్గఱకూర్చుండును.)
సత్య . పగలు గడచినది. ప్రపంచము కాంతిహీనమును, మలినము
నగుచున్నది. సూర్యుడస్తమించుచున్నాఁడు. నిర్భాగ్యురాల
నగు నేను ఒకపుత్రుని పోఁగొట్టుకొంటిని. రెండువవాఁడును
మృత్యుశయ్యపైఁబడి నిట్టూర్పులు నిగుడ్చుచున్నాడు. నేను
చూచుచు చూచుచు నుండగనే వీనిముఖమండలమున మృ
త్యుకళ నెలకొనుచున్నది. మృత్యుగతిని ద్దటకు నాకుశక్తి లేదు
విచిత్రవీర్యుఁడు నవ్వుచున్నాఁడు కలవరించుచున్నాఁడు.
విచిత్ర—(కనులువిప్పి) అమ్మా—అమ్మా!
సత్య...ఏమినాయనా! ఏమి? ఎందుకు ఉలికిపడితివి?
విచిత్ర....అమ్మా! నేనెక్క డనున్నాను?
సత్య—ఏమి! మనయింటిలోనే.
విచిత్ర...ఓహో! ఇప్పుడుదయమా సాయంకాలమా?
సత్య—సాయంకాలము
విచిత్ర....ఓహో! (మరల కనులు మూసికొనును)

సత్య—నీశరీరములో ఎటులున్నది?
విచిత్రా—అమ్మా! (దగ్గు) బాగుగనున్నది
సత్య...నిజముగ బాగుగనున్నదా?
విచిత్ర...నిజముగ బాగుగనున్నది—అన్నయ్య ఏడీ?
సత్య....బయటనున్నాఁడు. పిలుతునా?
విచిత్ర...వద్దు. అప్పుడే అవసరములేదు చచ్చుటకుముందు ఒకమాఱు ఆయనతో కలియవలయును.
సత్య...అదియేమి నాయనా! అట్లెవ్వరేని యందురా?
విచిత్ర—చూడు. మరువఁబోకుము. నేను చచ్చుటకు ముందు ఒక సారి ఆయనను కలియఁగోరుచున్నాను. పిలువుము.
సత్య—నేనిప్పుడే ఆయనను పిలుచుకొని వచ్చెదను.
విచిత్ర—వద్దు ఆయన యెప్పుడును నావద్దనే కూర్చుండును. రాత్రి కన్నుమూయలేదు. ఎన్నియోమాటలు చెప్పినాడు. అమ్మా! ఇటువంటి అన్నయ్య యెవ్వరికిని యుండఁడు. (దగ్గి) అమ్మా! కొంచెము నీళ్ళు ఈయుము. (సత్యవతి నీళ్ళు ఇచ్చును)
విచిత్ర—అదుగో చూడుము. సూర్యుఁడస్తమించినాఁడు చూఁడు మమ్మా! (దగ్గు)
సత్య—ఏమి నాయనా?
విచిత్ర—ఈ మేడ చూడుము. దీనిపై సూర్యుని అంతిమ సౌవర్ణ కిరణములు పడుచున్నవి. ఎంతసుందర దృశ్యము!
సత్య—చాల సుందరదృశ్యము!
విచిత్ర—నాశరీరము మీఁదఁగూడ జీవితముయొక్క అంతిమ కిరణములు వచ్చి పడుచున్నవి మంచిది. అమ్మా! మనుష్యుఁడు చచ్చినపిమ్మట నెచ్చటకు బోవును?
సత్య...ఈమాట లెందుకునాయనా?
విచిత్ర—లేదు. ఊరకయే అడుగుచున్నాను— సరే. ఈ ఆకాశము ఇంత నీలముగా నేలయున్నది?
సత్య....ఇది యంతయు ఈశ్వరుని సృష్టి. ఆయనకే తెలియును.

విచిత్ర...మృత్యువుకూడ నిట్లే నీలవర్ణమును, ఇట్లే అనంతమునని నాకుతోఁచుచున్నది. అమ్మా! అన్నయ్య చూపులకెంత వీరుఁడుగఁ గనుపట్టుఁడు. (దగ్గు) దిండు సరిగా పెట్టుఅమ్మా!

(సత్యవతి దిండుసరిగా పెట్టును)

విచిత్ర—ఆయన శరీరమంతయు ప్రేమచే నిర్మింపఁబడినట్లు నాకు తోచును. కాని చాల గంభీరుడు. రెండవ సముద్రుడే (దగ్గు) ఏమి అమ్మా?

సత్య...నేనెఱుఁగను నాయనా!

విచిత్ర....అన్నయ్య పెండ్లి చేసికొనినచో సుఖపడువాఁడు. అన్నయ్య పెండ్లి యెందుకు చేసికొన లేదు అమ్మా?

సత్య...అబ్బా!

విచిత్ర...ఇదియేమి! చేతులతో నోరు మూసికొనుచున్నావు. ఏడవకుమమ్మా! అన్నయ్య పెండ్లిమాటరాఁగానే నీవు ఏడ్చుచుందువు — ఏడ్వకమ్మా!

సత్య....కాదునాయనా! నీవు ఎన్నేనియడుగుము. ఈమాట ఒక్కటి మాత్రి మడుగకుము.

విచిత్ర....ఎందుకమ్మా? ఈవేళ నీకుచెప్పకతప్పదు. నేనువిని అప్పుడు చచ్చెదను. (దగ్గు) ఇచ్చటనుండి పరలోకమునకుఁ బోయి నీకును ఆయనకును శాంతిసమాచారమేమేని పంపగలనేమో చూచెదను. చెప్పుమమ్మా!

సత్య...మీ అన్న స్వర్గీయ దేవతగాని భూలోక మనుష్యుఁడు గాడు. ఆయనను మనముసరిగా గుర్తింపజాలము. ఆయన స్థూలము కఠినము, ప్రకాశాంధకార మిశ్రితమునగు నీస్వార్థ రాజ్యమునకుఁ జెందినవాఁడుగాడు. ఆయన ఎచ్చటనుండి ఇచ్చటకు వచ్చెనో తెలియదు. స్వార్థత్యాగ మంత్రమును నోటిమాటలతో ప్రచారము చేయుటకు రాలేదు. దానిని క్రియారూపమున ప్రచారము చేయుటకువచ్చినాఁడు.

విచిత్ర.... చెప్పుమమ్మా! ఇంక చెప్పుము. అన్నయ్య మాటలు చె

ప్పము. ఆయన జీవితచరిత్రమును పలుమాఱు నీముఖమున వింటిని. (దగ్గు) నేఁడుమరల చెప్పుము విందును. వారొక మా యాకథవంటివారు. ఎన్నిమాఱులు విన్నను ఇంకను వినవల యునని యుండును. (దగ్గు) కొంచెము నీళ్ళు ఇమ్ము అమ్మా!

(సత్యవతి నీళ్ళుఇచ్చును.)

సత్య...చాలకష్టముగా నున్నదా?

విచిత్ర...లేదు, ఏమియు లేదు. చంద్రుడుదయించుచున్నాడు. ఎంత సుందరముగ నున్నాడు! (చంద్రుని తెప్పలఆర్పక చూచును)

సత్య...మఱియొకమాఱు మందుత్రాగుము నాయనా!

విచిత్ర...ఊరులో అద్భుతము?

సత్య...ఏమి యద్భుతము!

విచిత్ర—అమ్మా! ఒకమాఱు నీ కోడళ్ళను పిలువుము? వారిసంగీతము ఒక్కమారు విందును (దగ్గు) వారిసంభాషణము వారి సంగీతము వినుట నాకు చాల ఇష్టము. వారు నన్ను చాల ప్రేమించెదరు కాని నేను వారిని సుఖపెట్టలేకపోతిని. (దగ్గు) కొంచెము వారిని పిలువుమమ్మా!

సత్య—ఇదుగో పిలిచెదను. (సత్యవతి పోవును.)

విచిత్ర....సంగీతము వినుచు వినుచు చచ్చెదను. ఈ పున్నమ చంద్రుని పండువెన్నెలలో ఈ నల్లని యాకసము క్రింద సంగీతము వినుచు వినుచు చచ్చెదను. (దగ్గును)

(అంబికాంబాలికలప్రవేశము.)

విచిత్ర—అంబికా! అంబాలికా! ఒక్క పాటపాడుఁడు. నాఁడు సాయంకాలము పాడినపాట పాడుఁడు.

(అంబికాంబాలికలు పాడుదురు.)

గీతిక.

అదె యపార వినీల నభమున నలమెపుజ్జ్వలచంద్రికల్
సదనమున నీవేలయిటు మ్రగ్గెదవు పెట్టుచుదీపికల్

దిమ్మునమనఁదల యేల యీసౌధ త్రెంపు ప్రేమపు వల్లికన్
రమ్ము వేగవిలీన మవ్రుదము రాత్రి యిట్టిది రాదికన్॥
గనుము చాతక ఖగవిలాసము క్రమ్మ భూమి నభమ్ములన్
వినుఁద మవ్వల కేగి యాపుము వీణమృదుల రవమ్ములన్
అదుగో మృత్యువ్రు తల్లివలె నిటకడుగుదెంచు ప్రియమ్మునన్
ఇదియె తరుణము చచ్చుటకు నే నిదియె పోదురయమ్మునన్
చాలుచాలును ధూళిఖేలలు చాలు క్రయ విక్రయములున్
ఏల నాకీ గోల యంత ముఁగించి తాయ వ్యయములున్
శరము వలసితి సొలసితిని యిత్తఱిని జేర్పుము సన్నటన్
నిరవధిక ధవళిమయు నిరవధి నీలిమయు గలిసెయు నెటన్॥

(భీష్ముఁడు మాధవుఁడు ప్రవేశించెదరు. వెనుకగా సత్యవతి వచ్చును.)

భీష్మ...తమ్ముఁడా! ఇప్పుడెట్లున్నది? (నాడి చూచి) ఇదియేమి! పట్టి మంచుముద్దవలెనున్నది! శ్వాసకూడ లేదు.

మాధ...(భయముతో) ఆఁ! ఏమి దేవవ్రతా!

భీష్మ...(మరల పరీక్షించి) ప్రాణములేదు.

మాధ.. కుమారా! ప్రాణాధికా! (విచిత్రవీర్యుని శరీరమును కౌఁగిలించుకొనును.)

సత్య....కుమారా! కుమారా! (మూర్ఛితయై నేలపైఁబడును.)

(అంబికాంబాలికలు భీతచేతస్కలై ఒకరినొకరు చూచుచుందురు. భీష్ముఁడు ద్వారముపట్టుకొని నిలచియుండును)

తృతీయ దృశ్యము.

హస్తినాపుర ప్రాసాదము. అపరాహ్ణము

(మాధవుఁడును దాశరాజును ప్రవేశించెదరు.)

మాధ—స్వయంవర సభనుండి నన్ను వెళ్ళఁగొట్టిరా?

దాశ—అవును.

మాధ...నీకు బాగుగ జ్ఞాపకమేనా?
దాశ—బాగా.
మాధ—తర్వాత భీష్మునకును. రాజులకును యుద్ధము జరిగినదా?
దాశ—అవును
మాధ—నీవుకూడయుద్ధము చేసితివా?
దాశ....ఆ. చేశాను
మాధ....ఏపక్షమున?
దాశ...ఏపక్షానా లేదు.
మాధ...మధ్యనుండియా?
దాశ...సరీగ్గా మధ్యనూకాదు.
మాధ—మరి యెట్లు?
దాశ...ఒకపక్క
మాధ...బాణము వేసితివా?
దాశ...ఆ. వేశాను.
మాధ...ఎవ్వరిపై?
దాశ....ఆసంగతి తెలియదు.
మాధ....కన్నులు మూసికొని వేసితివా?
దాశ...అవును.
మాధ...తరువాత పారిపోతివి కాబోలు?
దాశ...ఆఁ పారిపోయాను.
మాధ...ఇన్నిరోజులనుండి యెక్కడనుంటివి?
దాశ....అడవిలో.
మాధ...అక్కడ నేమిచూచితివి?
దాశ...పెద్దపులిని.
మాధ—మొదట రాణిఅని అంటివికాదు?
దాశ....అన్నానుగాముల్ను.
మాధ...తర్వాత?
దాశ...తర్వాత అదినన్నొంబడించింది.

మాధ....ఎవరు? పెద్దపులియా? రాణియా!

దాశ—అది సరీగ్గా తెలియలా

మాధ... వెంబడించినదా?

దాశ....అవును. ఎంబడించింది.

మాధ...ఇంకనీవు ప్రాణాలు దక్కించుకొని పారిపోతివి కాబోలు?

దాశ...ఆఁ పారిపోయాను. పానాలు దక్కించుకొని పారిపోయాను.

మాధ...అక్కడనుండిపారితిన్నగా ఇచ్చటకువచ్చితివా?

దాశ—ఆఁ. తిన్నగా ఇక్కడకు వచ్చితిని.

మాధ...మీామంత్రియెక్కడ?

దాశ.. సచ్చిపోయాడు.

మాధ...ఎట్లుచచ్చెను!

దాశ—నాఅమ్మునచే.

మాధ—నీయమ్ముచేతనా!

దాశ—అవును. చివరికి అట్టాగే తెలిసింది.

మాధ—ఓహో!—నీవుకన్నులు మూసికొని వేసినబాణము నీమం
త్రికితగిలినదికాబోలు.

దాశ. అల్లాగే వుంది.

మాధ ...నీవు చావలేదా?

దాశ— లేదు.

మాధ...బ్రదికి యుంటివా?

దాశ—బ్రతికివున్నానల్లే వుంది.

మాధ ..ఎచ్చట నుంటివి?

దాశ—మధ్య

మాధ. .ఎవరి మధ్య!

దాశ—ఒకవైపునఇద్దము, ఒకవైపున రాణి

మాధ...రాణియా పులియా?

దాశ—పులి

మాధ. .నీవు పిచ్చివానివలె నున్నావు.

దాశ—నాకూ అట్లాగే తోస్తుంది.

మాధ—ఇప్పుడేమి చేసెదవు?

దాశ...అదే ఆలోచిస్తూ వున్నాను.

మాధ—ఇక్కడ నుందువా?

దాశ—అదే ఆలోచిస్తున్నాను.

మాధ...లేక యింటికి పోదువా?

దాశ—అరే బాబో!

మాధ....నీభార్య చూపులకట్టిది?

దాశ—బాబో

మాధ...చూడు ధీవర రాజా! నేను నీకొక యుపాయము చెప్పుచున్నాను.

దాశ—యేమిటి?

మాధ...ఇంటికి పొమ్ము.

దాశ—రాణి దగ్గరకా?—బాబో!

మాధ...ఆమది యెట్టిదేని కానిమ్ము. ఆమెవలె నక్కఱకు వచ్చు మనుష్యుఁడు మఱియొకఁడు లేఁడు.

దాశ—ఎట్లా?

మాధ...చూడు. నెలజీతమిచ్చి పనివానిని పెట్టుకొనుము.—ఇంక తమాషాచూడు. వంటచేయువాఁడు అంట్లుతోమును. అంట్లుతోము వాఁడు పిల్లల పోషణము చూడఁడు. కాని పెండ్లాముచే చెప్పులు కట్టుట మొదలుకొని భగవద్గీత పారాయణము వఱకుకూడ చేయించవచ్చును. అట్టి పెండ్లామును విడువకుము.

దాశ...నిజమైనమాటే—అమ్మ బాబో! (వణకును.)

మాధ—ఏమి?

(దాశరాజు వ్రేలితో తెరవంకకు చూపించును.)

మాధ....మంచిది. నీరాణి ఇప్పటికే వచ్చినది. ఇదుగో నేనుతగవంతయు తీర్చెదను.

(ధీవరునిరాణి ప్రవేశించును.)

రాణి...ఓరి సిగ్గుమాలినోడా సివరికి అల్లుడింటి దగ్గిరి మకాం పెట్టా వూ! దౌర్భాగ్యుఁడా!
మాధ—ఇంత తొందరా—ఇంత తొందర మంచిదికాదు. నీవనిన మాటలు అశ్లీలములు.
రాణి ..అయితే యాం?
మాధ—ఇది పతిభక్తికి లక్షణముకాదు.
రాణి...ఇసుమంటి పతిమీాదనేనా బత్తి?
మాధ—పతిఎట్టివాఁడేని కానిమ్ము, అతఁడు పతియే, ఈజన్మములో మరియొక పతిగల్గు నుపాయములేదు. గాన వానితోఁగలసి మెల సియే యుండవలయును. లేనిచో జీవితమునకు శాంతియుండదు.
రాణి—నిజమే. మంచిది. ఇంకకాఇటింకి పోదాము
మాధ....పొమ్ము ధీవరరాజా! నీభార్య నిన్ను చాలకోమలభాషతో పిలుస్తున్నది— పొమ్ము
దాశ...ఇది నన్నెప్పుడూ అవమానం చేస్తువుంటుంది.
రాణి—నేను కాబట్టి నీకు అవమానమన్నా చేస్తున్నాను లేకపోతే నిన్ను అవమానం చేశేవాళ్ళు కూడాలేరు. కావలిస్తే ఎక్క డకన్నా వెళ్ళి చూడూ ఎవరు అవమానం చేస్తారో చూద్దాము.
దాశ—ఎందుకు సేయరు? ఆవాళ్ల స్వయంవరంలో ఆళ్ళు అవమా నం సేయలా?
రాణి—నిన్ను అవమానం చేశారా? ఇదియేమిటి! ఎక్కడనైనా మడసి మడసిని అవమానం చేస్తారు. మట్టిసుద్దను ఎవరు చే స్తారు?— (మాధవునితో) నీవు ఎక్కడైనా విన్నావూ?
మాధ—ఛీఛీఛీ! నీభర్త మట్టిసుద్దా! ఇంక అవమానము చేయకుము.
రాణి...మంచిది— ఇంక ఇంటికిరా. అవమానం సేయనులే. రా.
మాధ....పొమ్ము. పోయి చెయ్యి పట్టుకొనుము.
ధీవరరాజు మెల్లమెల్లగాజడియుచువచ్చితన భార్యచేయిపట్టుకొనును.)
మాధ...ఇది బాగుగ లేదు. జడియకుము.

దాశ....ఏంచేయను!
మాధ...కొంచెము ప్రేమతో చేయిపట్టుకొనుము.
రాణి—ప్రేమ గీమ తర్వాత చూద్దాము. (లాగికొనిపోవును.)
మాధ...నిజముగ నిద్దఱును విచిత్రమైన వారే.

చతుర్థదృశ్యము.

స్థానము—గంగాతీరము. సమయము ప్రాతఃకాలము.

(జనులు స్నానము చేయుచు పాడుచునుందురు.)

గీతము

(అయిభువన మనోమోహినివలె)

అయిపతిత జనావనిగంగే
శ్యామవిటపిఘనతట విప్లావిని
సలిల స్నాత నరనారీ పావని!
బహు నగ నగరీ జనపద తీర్థవి
చుంబిత పాదయుగే శుభే ॥అయి॥
ప్రవహాసి యుగే యుగే భారతవర్షే
స్తన్య సుధామపి వితరసి జనని
సస్యశ్యామలాం కురుషే మనుమపి
శీతలపుణ్య తరంగిణి ॥అయి॥
నారదకీర్తన పులకిత మాధవ
విగలిత కరుణామయి అయిమాతః
బ్రహ్మకమండ లూచ్ఛలిత ధూర్జటి
జటిల జటాపతితేఽద్భుతే ॥అయి॥
నభసోజ్యోతిరి వాంధతమ సతలే
శతధాపతితా హిమగిరి గహ్వరే
హిమగిరితో భువ మవతరితాసి హే
జనని! మహోదధి సంగతే ॥అ॥
త్యక్త్వా భవ సుఖదుఃఖాన్నాతః
అంతిమశయనే శేష్యేఽహం యదా

వర్షకర్ణయుగే మమజల కలరవ
మంబ! సుష్తిమపి వర్షనేత్రయుగే! అయి!
వర్షశాంతిమపి శంకితహృదయే
వర్షసుధామపి మమ కలేబరే
జనని భాగీరథి సురధుని గంగే
కలకల్లోలిని జాహ్నవి! అయి!
(అంతఱుచు పోవుదురు.)

గంగ...(ప్రవేశించి) ఈనదీతీరముననే చాలరోజులనుండి భీష్మపరశురాములకు ఘోరసంగ్రామము జరుగుచున్నది. ఇందెవ్వఁడును గెలుచుటయులేదు. ఓడుటయులేదు. ప్రపంచము భయముచే నిస్తబ్ధమయి యాయుద్ధము నాలోకించెను. విస్మయముతో సముద్రగర్జనమువంటి యాసమరకల్లోలము నాకర్ణించెను. ఇన్నిరోజు లేకదీక్షతో పోరాడియు భీష్ముఁడలయలేదు. ధన్యుఁడవు భీష్మా! ధన్యుఁడవు కుమారా!

(వ్యాసుని ప్రవేశము)

వ్యాస...అమ్మా జాహ్నవి! వ్యాసుఁడు నీపాదములకు ప్రణమిల్లుచున్నాఁడు.

గంగ...వ్యాసా! ఏమిసమాచారము?

వ్యాస—అమ్మా! నీయొద్దుననేఁడు నేనట్టివింత చూడవలసి వచ్చినది. మానవునకును భగవానునకును విధివిరుద్ధమగు ఘోరయుద్ధము జరుగుచున్నది! క్షత్రియునకును బ్రాహ్మణునకును, శిష్యునకును గురువునకును సంగ్రామము న్యాయముగ నున్నదా? తల్లివగు నీవు భయముచే మెదలక యీదుర్ఘటనను చూచుచుంటివా?

గంగ...భయముచేఁగాదు వ్యాసా! మిక్కుటమగు నానందముతో మెదలక చూచు చుంటిని పుత్రగౌరవాభిమానముచే నేఁడు నాయొడలు పుప్పొంగుచున్నది. ఒకవైపునగురువు, రెండవవైపున శిష్యుడు. బ్రాహ్మణుని క్షత్రియుడు ప్రతిఘటించినాఁడు. భగ

వంతునితో తనచే పుట్టింపఁబడిన మానవుఁడు తలపడినాఁడు. అయినను హిమాచలమువలె నిశ్చలుఁడై నాపుత్రుఁడగు భీష్ముఁడు యుద్ధముచేయుచున్నాడు. ఇట్టి యద్భుతము నెక్కడ నేని యెవ్వడేని చూచెనా? వ్యాసా! ఇట్టినిర్వికారవిక్రముండగు పుత్రుఁడెవరికిఁగలడు?

వ్యాస...అమ్మా! అయినను బ్రాహ్మణునితో క్షత్రియుఁడిట్లు యుద్ధము చేయుట యుచితముకాదు.

గంగ...అట్లుకాదు. వత్సా వ్యాసా! భార్గవుఁడు ఇరువదొక్కమాఱు ఈపృథ్విని క్షత్రియశూన్యముగాఁ జేసెను. వారిరక్తబీజమునుండియే క్రొవ్విన బాపని గర్వమడంచుటకు భీష్ముఁడు జన్మించెను.

వ్యాస—కాని ఈశ్వరునితో మానవుఁడు యుద్ధముచేయుట ఏమి న్యాయము తల్లీ?

గంగ...వత్సా! వ్యాసా! ఈమానవ జీవితము ఈశ్వరునితోడి యొక అనంత సంగ్రామముగాదా? ఒకవైపున మృత్యువును దాని నల్లని పిశాచసైన్యమును మఱియొకవైపున అసహాయుఁడును దుర్బలుఁడునగుమానవుఁడు. మానవుని దుఃఖములఁజూచి నేనరోజును ఏకాంతస్థలమున నేడ్చుచుందును ఏడ్చిప్రయోజనములేదు. వ్యర్థముగ ఱాతిపై తలపగులగొట్టుకొనుట వంటిది. వ్యాసా! నీవేమనుకొంటివి?

వ్యాస...అమ్మా! అయినను—

గంగ—వ్యాసా! మానవుడు భ్రాంతిసాగరమున పడియున్నను తనశక్తిచే తరంగ గర్జనము నడఁచుచు నిర్భయభావముతో తిరుగుచుండును. ఇదిసామాన్య విషయమా? మానవుఁడు గాఢాంధకారమునుండి వెడలి సూర్యునివలె ప్రకాశపూర్ణమగు సభ్యతామార్గమున నడచుచుండును. ఇది సామాన్యమా! మానవుఁడు అభావగర్భమున జన్మించి స్వార్థసంగ్రామోత్సంగమున పెరిగినాఁడు.అయినను అతఁడుతనశక్తిచే సార్థత్యాగ శిఖరము నధిష్ఠించెను ఇదితక్కువ గౌరవమా? ఆమానవజాతిలో నాపుత్రు

డగు భీష్ముఁడు సర్వశ్రేష్ఠుడు. ఎవ్వాని స్వార్థత్యాగశాఖాకాశ మునకు వెఱచి మృత్యువుకూడ తలవంచుకొని ఎవని పాదముల క్రింద శాంతస్వరూపముతో నివసించి యున్నదో అభీష్ముడు సామాన్యుఁడా?

వ్యాస.. కాని ఈశ్వరునితో—

గంగ...నాకు ఈశ్వరుఁడొక శంకరుడే. ఆయన ఆజ్ఞను శిరసావహించె దను.

(శంకరుని ప్రవేశము,)

శంక...గంగా! అయితే నేను ఆజ్ఞాపించుచున్నాను! నీవీయుద్ధమును ఆపివేయుము. శాంతిమయమగు జలముతో ఈఅగ్నిని చల్లా ర్పుము, దేవవ్రతుఁడు స్వచ్ఛందమరణుఁడు పరశురాముఁడు అమరుఁడు. ఈయుద్ధమునకు అంతము లేదు కుటికొన్ని రోజుల వఱకిట్లే యుద్ధము జరిగినచో నింక ప్రళయము కల్గును!

గంగ—చిత్తము స్వామీ! కాని, శంకరా! నీవుమాత్ర హృదయము నుండి మాతృగర్వమును హరించితివి

శంక....కాని ఈయుద్ధములో పరశురామునకే అపజయము కల్గును.

(ప్రస్థానము.)

గంగ—తథాస్తు. మంచిది, ఋషివరా! ఇఁక నీవుపొమ్ము.(ప్రస్థానము)

వ్యాస—ఇప్పుడు ద్వేషము నశించినది. చరాచరప్రపంచమున భ్రాం తినశించినది. ఎంతప్రమాదము! శంకరా! నీవు నిజముగ శంక రుఁడవు. (ప్రస్థానము.)

(భీష్ముని ప్రవేశము.)

భీష్మ...భార్గవుడెచ్చట? ఈదిబ్బపైనెక్కి ఆయనరాకచూచెదను. (దిబ్బపైనెక్కి) ఎంతదూరము కనిపించుచున్నది! అద్దారిని నల్లని చెట్లతోపులపై ఉషాసౌవర్ణ కిరణములు స్వాగత చుంబనము వలె వచ్చిపడుచున్నవి— ఈదిక్కున తెల్లని ఇసుక తిన్నెలు గనుదవ్వున గనపడుచున్నవి. మధ్య జాహ్నవిదేవి విరాజిల్లు చున్నది. అమ్మా! అతివిశాలమును జలమయమునునగునీయా

వక్షస్థల మపారకరుణచే నిండియున్నది. ప్రతివానికి నాశ్రయ మిచ్చుటకు సిద్ధముగనున్న నీయీయుత్సంగము మనస్సును ముగ్ధముగజేయుచున్నది. ద్వేషమును బోగొట్టుచున్నది. ప్రజ్వరిల్లుచున్న ఈర్ష్యాహంకారభావము అను శమింపజేయుచున్నది. అమ్మా! పాదములకునమస్కారము. (నమస్కరించి కూర్చుండును.)

(పరశురాముని ప్రవేశము.)

పరశు— దేవవ్రతుఁడు ముందుగనే వచ్చియున్నాఁడు. దేవవ్రతా!

భీష్మ....(ఉలికిపడి) గురుదేవా! వచ్చితిరా! (నమస్కరించును.)

పరశు.......శూరుఁడా! లెమ్ము. నేఁడు నిర్మలప్రభాతకాలమున ఈగంగా తీరమున, ఈ అరుణ కిరణ రంజితమగు నీలాకాశముక్రింద మూఁడెడముగ నిలఁబడి భీష్ముఁడును పరశురాముఁడును కవచ శిరస్త్రాణములఁ దాల్చి, కరమునఁ గరవాలముఁబూని, కన్నులెఱ్ఱచేసి యుద్ధము చేసెదరు. నేఁడు బాహుబలమున భీష్మ పరశురాములలో నెవ్వరధికులో నిర్ణయముకాఁ గలదు. లెమ్ము, కత్తిబూనుము.

భీష్మ....గురువరా! యుద్ధమెందులకు? ఇంచుక దృష్టిబఱపి అటుగాంచుఁడు— ఎట్టిఅపూర్వదృశ్యము! అవ్వలియొడ్డున సూర్యనారాయణుఁడు మెల్ల మెల్లగా తూర్పుదిక్కున ప్రకాశమును విఱజిమ్ముచు వచ్చుచున్నాఁడు. ఈ దినరాత్రముల ప్రశాంత సంధిస్థలములో, ఈ గంగాతీరమున ఇప్పుడు యుద్ధమెందుకు?

పరశు— ఈ ద్వాపరయుగమున బ్రహ్మక్షత్రియులలో నెవ్వరధికులో చూచెదను.

భీష్మ— చూచుచు చూచుచు గురుదేవుని శరీరముపై నేను బాణప్రహారమెట్లు చేయుదును?

పరశు...నీపాపము లన్నియు నీగుధిరప్రవాహమున ప్రక్షాళితములగును భీష్మా! యుద్ధముజేయుము. నేను నిన్నుయుద్ధమున కాహ్వానము జేసితిని నీవు నీకత్తి పట్టుము. ఇరువదొక్కమాఱు ఈ పృథ్వి

నిక్షత్రియరహితముగఁజేసినవాయిగాఁ గొడ్డలినినేను పట్టెదను—
భీష్మా! ఖడ్గము ధరింపుము.

భీష్మ—మంచిది. అట్లేయగుగాక— ఓస్వర్గమర్త్య పాతాళలోకవాసులారా! మీరీ యపూర్వ సంగ్రామమును శ్రద్ధతోఁ జూడుడు

పరశు—దేవవ్రతా! ఈదెబ్బకాచుకొనుము.

(ఇద్దఱుపోరాడుదురు.)

భీష్మ—ఇంక చాలును, గురుని శరీరము గాయము కల్గించితిని.

పరశు...ఏమియులేదు. భీష్మా! ఏమియులేదు. నాయెడమకాలున సామాన్యమైన గాయముకలిగినది. శస్త్రము ధరింపుము. రమ్ము. యుద్ధము చేయుము. ఇంక — భీష్మా! చాల రోజులనుండి నేనిట్టి యుద్ధమును చేసియుండలేదు. నాప్రతి యంగము నందును ఉష్ణరక్తము సమరోత్సాహముచే తాండవమాడుచున్నది. యుద్ధము చేయుము. ఇంక. ఇంక!

భీష్మ...ఇంకచేయను. గురుసన్నిధిని శిష్యుఁడు ఓటమినిఒప్పుకొనుచున్నాఁడు.

పరశు—కాని నేను నా శస్త్రబలముచే లబ్ధము గాని జయమును ఒప్పుకొనను— దేవవ్రతా! మఱల కత్తిపట్టుము.

భీష్మ....గురుదేవా!

పరశు—ఇప్పుడీఅనునయ వినయములు పనికిరావు. రమ్ము. యుద్ధముచేయుము. ఇంక నాకేమియు నక్కఱలేదు.—యుద్ధము చేయుము. చాలరోజులనుండి ఇట్టి యుద్ధమును జేయలేదు. భీష్మా! రమ్ము. యుద్ధము చేయుము. (మఱల నిద్దఱును యుద్ధముచేసెదరు. భీష్ముని ఖడ్గప్రహారముచే పరశురాముని చేతనుండి పరశువు నేలఁబడును. పరశురాముఁడు వంగిదానిని తీసికొన్నను.)

భీష్మ....ఇంక యుద్ధము చేయను. (కత్తిపాఱవేయును.)

పరశు....ఇదియేమి భీష్మా! నేను ఓటమినొప్పుకొనను. యుద్ధము చేయుము, యుద్ధముచేయుము.

భీష్మ....స్వామీ!—

పరశు—యుద్ధము చేయుము. దేవవ్రతా! ఇదియే నాకుగురుదక్షిణ యుద్ధముచేయుము. యుద్ధముచేయుము— ఇదియే తుదిసారి ఈమాఱుపరీక్షయగును. భీష్మా! కత్తిపట్టుము. విలంబము సహింపను. (గొడ్డలియెత్తును,)

(ఇంతలోనిద్దఱ మధ్యను గంగప్రవహించును. క్రమముగ విశాలము గును. అందు పరశురాముడంతర్ధానమగును. నదీమధ్య మునుండిగంగాదేవి ప్రత్యక్షమగును.)

గంగ—సెబాసు దేవవ్రతా! సెబాసు. కుమారా!ధన్యుఁడవు. అటు జూడుము. ఆకాశమునుండి నీపైదేవతలు పుష్పవర్షము గురి యుచున్నారు.

(పరశురాముని ప్రవేశము)

పరశు....వీరవరా! చూడుము. పరశురాముఁడునేఁడు శిష్యగౌరవల బ్ధమగునానందమును బట్టఁజాలకున్నాఁడు. దేవవ్రతా! ధన్యుఁ డవు. నేనునునీవంటిశిష్యుఁడుగల్గుటచే ధన్యుఁడను. నేను కేవల ము నిన్ను పరీక్షింపఁగోరితిని. భీష్మునిఁజంపుటకై పరశురాము డిచటకు రాలేదు. వీరత్వమందును, విక్రమమందును, సాహస మందును స్వార్థత్యాగమందును, నిన్ను బోలినవాఁడు ఈభూ మండలమున లేడని నేఁడెఱుఁగనుగొంటిని. శిష్యాగ్రణీ! నీవుధన్యుఁ డవు. దేవవ్రతా! రమ్ము. నిన్నుకవుఁగిలించుకొందును.

పంచమ దృశ్యము.

హస్తినాపుర రాజాంతఃపురము. రాత్రి.

సత్యవతి యొంటరిగా పాడును,

గీ త ము.

ఏల నాకింక బ్రదుకు
నాదు కన్నుగవపోయె బొత్తవసి
వారవిచంద్రులు నస్తమించిరి.
మేదురముగ నలుదిక్కుల నలమెను
మిక్కటంపు ఘోరాంధకారము ॥ఏల॥
ఆసలన్నియును నేలఁగలసినవి
ఆవరించెఁగదు నైరాశ్యమ్మిద
ఏసుఖమ్మునే జూరకొందునిఁక
నేమి తెరవు నాపాడు బగిసికివి

సత్య....నాపుత్రుల నిద్దఱను పోఁగొట్టుకొంటిని. నేఁడు నేను పదద
ళితయు, ఘృణితయు, అనాధయునగు మహారాజ్ఞిని. అయినను
అనంత యౌవనను,—మహర్షీ!చాలమంచివరము!జగదంబా
నీదయకు మేఁరలేదు అమ్మా! దయామయుమయ పేరెంతయు
నీకు తగును—కాదు. కాదు. ఇదియంతయు వ్యర్థము. ఇందె
వ్వరి దోషమును లేదు. దోషమంతయు నాదే. ఈదర్పము ని
యమమును ధిక్కరించెడిది— ఇది ఆకాశమునకు తలయెత్తి
నది. అమ్మా! నీవొక్కతవ్ములోనే దీనిని మట్టిలోఁ గలిపితివి.
మదోన్నత్తనై ప్రపంచములో నేధర్మదుర్గముపైకి నేను దాడి
వెడలితినో అది యిప్పటికినిఅట్లే అక్షతమును, అస్ఖలితమునై
దర్పముచే తలయెత్తుకొని నిలచియున్నది. ఇంకనేనునిందితను,
పదదళితను అయి కుందుచుంటిని. మహేశ్వరీ! నీ నియమ
శృంఖలకు జయమగుఁ గాక. ప్రచండనూర్యుని అమేఘము
గప్పివేయు చున్నది. జలకణమిశ్రితమగు శీతలవాతము వీచు
చున్నది. అల యటచే కన్నులు మూతలు పడుచున్నవి.నిద్రిం
చెదను. (నేలపైనిద్రించును.)

(భీష్ముఁడు, వ్యాసుఁడు ముక్తయునుదాసియుప్రవేశించెదరు)

ముక్త....ఇంతకు మున్నిక్కడనే చూచితిని.

భీష్మ...అదుగో అక్కడ పరుండియున్నది.
వ్యాస....ఈమెయే నాతల్లి
సత్య—(నిద్రావస్థలో) వద్దు వద్దు ముట్టుకొనవద్దు—
నన్ను ముట్టుకొన వద్దు—నేను కన్యను.
ముక్త....ఇదుగో కలవరించు చున్నది.
భీష్మ—మధ్య మధ్య నిట్లే వాగుచుండునా?
ముక్త...చిత్తము.
భీష్మ—ఇంత దుర్బలయయ్యెనా?
సత్య...వద్దు బ్రాహ్మణా'—నేను వరము ను గోరుటలేదు. నాకు
వరము అక్కర లేదు. నన్ను విడువుము. నీకాళ్ళపైఁబడెదను.
విడువుము.
వ్యాస—అభాగ్యురాలా!
సత్య...నాకొడుకు ఎక్కడ? నా—
వ్యాస—ఇదుగో నీకొడుకు నిలుచున్నాఁడు. అమ్మా!
సత్య ఎవరు? ఎవరు? (లేచి నిలుచుండును.)
భీష్మ—ఈయన వ్యాసమహర్షి.
వ్యాస...మఱియొక గుర్తుకలదు. —ద్వీపమందు నేను పుట్టుటచే
నన్ను ద్వైపాయనుఁడందురు. నేను నల్లనివాఁడను. అందుచే
కృష్ణద్వైపాయనుఁడని కూడ నందురు
సత్య—ద్వీపమునందు పుట్టితివా?
వ్యాస...నాతండ్రి పరాశర మహర్షి.
భీష్మ—పడుచున్నది—పట్టుకొనుము. (ముక్త సత్యవతిని పట్టుకొనును)
సత్య...(మెల్లగ) తర్వాత?
వ్యాస—మాతల్లి సత్యవతి—శంతను మహారాజురాణి
సత్య...కుమారా! కుమారా! ఇదియేమి! తల తిరుగుచున్నది.
దేవతలారా! క్షమింపుఁడు. నాపాపములను హరింపుడు.
నాపుత్త్రుని పుత్త్రుఁడని పిలుచు నధికారము నాకిండు.
పుత్త్రా! వ్యాసా! —కాదు కాదు. నేనేమి ప్రలాపించుచుం

టిని! మహర్షీ! నేను ఈధీవరకన్య, ఈఅభాగ్యురాలు, శంతను మహారాజు విధవాంగన లోకారాధ్యుఁడగు వ్యాసమహర్షికి తల్లియా?

వ్యాస...అవును. నీవు నాకు తల్లివి.

సత్య -నీతల్లినా! —కుమారా! సత్యమా? నేను నీకు తల్లిని, నీవు నాకు పుత్త్రుఁడవునా! నేను కళంకినిని. నీవు భారత ప్రసిద్ధుఁడవగు వ్యాస మహర్షివి! కుమారా! వ్యాసా! ఈమాట విని నీవు నన్ను ఏవగించుట లేదా! వద్దు. వద్దు. ఏవగించవద్దు. నిష్ఠుర ప్రపంచమున "మత్స్యగంధి పాపాత్మురాలు, భ్రష్టురాలు- పతిఘాతుకురాలు" అని చాటింపఁజేయుము. కాని కుమారా! నీవు ఏవగించవద్దు. నేను కళంకినిని—

వ్యాస....అయినను కొడుకునకు తల్లి తల్లియే. ఎప్పుడును ఆశీర్వదించుము. అమ్మా! (మోకరిలఁ బడును.)

భీష్మ—పాపిని పాదములకడ వ్యాసమహర్షి!

వ్యాస...తల్లిపాదములపై తలయుంచి పుత్త్రుఁడు ప్రార్థనము చేయును. తల్లియే శిష్యునకు గురువు. గురునియాచరణముపై నాలోచించు అధికారము శిష్యునకు లేదు. తల్లి బ్రాహ్మణునికన్న కూడ ఎక్కువది. తల్లి స్వర్గముకంటె నధికప్రియమైనది.

భీష్మ... కాని కులటయగు స్త్రీ—

వ్యాస—దేవవ్రతా! నీవు మహాత్ముఁడవే. అయినను క్షత్త్రియ పుత్త్రుఁడవు. క్షమామహిమ నెఱుంగుశక్తి నీకు లేదు. భీష్మా! నీవు క్షత్త్రియులలో చాలగొప్పవాఁడవు. కాని బ్రాహ్మణుల కన్న చాల తక్కువవాఁడవు.

భీష్మ... పరశురాముఁడును బ్రాహ్మణుఁడే. ఆయన కులటయగు తనతల్లిని నఱికివేసెను.

వ్యాస—భీష్మా! పరశురాముఁడు" బ్రాహ్మణుఁడా? అవును బ్రాహ్మణుఁడే. పరశువు వాని అస్త్రము. తనధర్మమువదలి యేబ్రాహ్మణుఁడు క్షత్త్రియధర్మమును గ్రహించునో వాఁడు బ్రాహ్మ

ణుఁడుగ గణింపఁబడఁడు. శాస్త్రమును విడిచి శస్త్రచర్చసే యుట బ్రాహ్మణుని పనికాదు. గనుకనే భార్గవుఁడు రామచంద్రునకు ఓడెను. భగవంతుఁడు మానవునకు ఓడెను.

భీష్మ... నేను నాగురుని నిందింపఁజాలను. (వెళ్ళఁబోవును.)

వ్యాస—దేవవ్రతా! ఆగుము. వినుము. నీవు క్షత్రియుఁడవు. శస్త్రచర్చ సేయుము. కాని శాస్త్రచర్చ చేయకుము. నీవు నీ హద్దును దాటకుము. ప్రియమగుచు (సత్యవతితో) దేవీ! జననీ! వ్యాసునిపుణ్యబలముచే నీపాపములన్నియు ప్రక్షాళితములగుఁగాక. నావరములో స్నానముచేసి నీవు సర్వపాప వినిర్ముక్తవుగమ్ము. నీవు వ్యాసుని తల్లివి—నీపాదపరాగముచే నాశిరమును పవిత్రముఁజేయుము.

సత్య...ఇది స్వప్నమా లేక యథార్థమా? ఇది యేటి సమస్య! ఇది యెట్టి వ్యంగ్యము! ఇదియేమియు నాకు గోచరమగుట లేదు.

(సత్యవతి పడఁబోవును. ఇంతలో గంగవచ్చి ఆమెను పట్టుకొనును.)

గంగ—సత్యవతీ! స్థైర్యము వహింపుము.

సత్య—(క్షీణస్వరముతో) నీవెవతెవు?

గంగ—నేను నీసవతినగు గంగను. నాగర్భమునుండియే దేవవ్రతుఁడు జనించెను. ఎప్పుడును మనుష్యుని దుఃఖమును జూచి విలపించుచుందును. సోదరీ! భగవంతుఁడు నాకీమహాధికారము నేయొసంగెను సముద్ధతమగు గర్వమును చూర్ణము చేయుచుందును. దుఃఖతునిఁ జూచి కంటఁదడి పెట్టెదను. సహానుభూతితో నిందితునిఁ గౌగిలించుకొందును. శాంతిజలముతో పశ్చాత్తాపమును కడిగి వేసెదను సోదరీ! నాఅశ్రుజలముచే నీపూర్వపాపములన్నియు ప్రక్షాళితములగుఁగాక.

షష్ఠ దృశ్యము.

స్థానము—పర్వతమువద్ద శ్మశానము. సమయము.—రాత్రి.
(పర్వతశిఖరమున గూర్చుండి అంబ తపస్సుచేయుచుండును)
శ్మశానములో శంకరుని యెదుట భూతగణములు పాడుదురు.

గీతము.

భూతనాథ భవభీమ మహేశ్వర విభూతిభూషణ త్రిశూలధారి
వామదేవ శితికంఠ ధూర్జటే గౌరీధవ పశుపతే పినాకి (దే
మహాదేవ మృడశంభో నృషధ్వజ వ్యోమకేశ త్ర్యంబక త్రిపురా
స్థాణో కపర్ది శివపరమేశ్వర మృత్యుంజయ గంగాధర స్మరహర
పంచవదన హరశశాంక శేఖర కృత్తివసన కైలాసవిహారి ॥

[క్రమముగ తెల్లవారును. భూతగణము లదృశ్యులగుదురు]

శంక.. (అంబతో) నీవెవతెవు? ఈపర్వతశిఖరముపై నీవేల తపస్సు చేయుచుంటివి?

అంబ—(కన్నులు తెరచి) తమ రెవరు?

శంక.. నేను శంకరుడను.

అంబ—(లేచి) శంకరుడవా! (పర్వతశిఖరమునుండి దిగును.)

అంబ—కాశీరాజుకన్యయగు అంబనమస్కరించుచున్నది.

శంక—కుమారీ! నీవీఘోరతపమేల చేయుచుంటివి? అన్నపానములను విడిచి కుసుమ కోమలమగు శరీరమును నీవేల కష్టపెట్టుచుంటివి? నీవేమి కోరుచుంటివి?

అంబ—భీష్ముని మృత్యువును. అదియును నాచేతిలోనే—ఇదియే కోరుచుంటిని.

శంక—రమణీ! ఇదియేమి వరము? నీవు కేవలము ప్రతిహింసకొరకే ఈ యౌవన ప్లావితమగు సుందర శరీరమును పాడుచేసి కొనుచుంటివా! రాజకుమారీ! ఇది రమణికి శోభావహమా!

అంబ...ఎందుకు కాదు? మహేశ్వరా! స్త్రీలు పురుషుల అన్యాయముల క్రోధమునుసహించుచు వారి ప్రేమ రహితమగు ఘోర పిశాచ ఖడ్గమునకు మెడ యొగ్గుచు వారి హృదయ

ధకమగు దుర్వ్యవహారమునకు మాఱుగవారిపై ప్రేమామృతో
ముసు వర్షింపుచు నుండవలయు నని పురుషులు కోరవలయునా

శంక.. స్త్రీలకిది యేపని— ఇదియే కర్తవ్యము.

అంబ...ఇంక పురుషులపని సత్యము నన్యాయము సేయుటయు. స్త్రీల
ను పీడించుటయునా?—కాదు కాదు ద్రోహము సేతపురుషు
ని ధర్మమనియు, మొదలక తలవంచుకొనిసహించుట స్త్రీల ధ
ర్మమనియునే నొప్పుకొనజాలను.

శంక—ఇదియే స్త్రీకర్తవ్యము. స్త్రీజాతికి సహనశీలతయే ఒక ప్రధాన
గుణము. స్త్రీయొక్కటును ఈప్రపంచములో స్నేహశీలయు,
ప్రేమమయియు, సేవామయియు నయి యుండును. ఆమె పు
ష్పములలో కమలము వలె నిర్మలసరోవరజలములో వికసి
తమై శోభాసౌందర్యమును పోషింపుచుండును. ఇదియే రమణీ
ధర్మము రమణి రమణీధర్మమును పరిత్యజించినచో సంఘదృష్టి
నుండి గౌరవ మెగిరిపోవును.

అంబ—శంకరా! ఎగిరిపోవునుగాక. ఇందు నాకేమి? బ్రహ్మాండ
రక్షణ భారము నేనేమియు వహింపలేదు. ఈసృష్టిచేసిన
వారే దానిరక్షణమునకై యాలోచింతురుగాక.

శంక...అమ్మాయీ! వినుము.

అంబ....వినుటకు సమయములేదు. భీష్ముని జంపుటయే నాప్రతిజ్ఞ.
అణుమాత్రమును దానినుండి మీరునన్ను తొలగింపజాలరు.
వరము నిచ్చెదరా లేదా? నేనుప్రతిహింసను గోరుచున్నాను.
చెప్పుడు. ఇచ్చెదరా లేదా?

శంక...ఇవ్వనిచో?

అంబ...మరలతపము చేసెదను. శంకరా! ఈవరమునీయవా? నీకు ఈ
యకతప్పదు నీవునియమమునకు కట్టుబడి యుండలేదా? విశ్వే
శ్వరా! నీవు స్వేచ్ఛాచారివా? నీవు ఇచ్చియే తీఱవలయును.
మహోపాఖ్యానములతో చేసిన సాధన యెన్నటికిని వ్యర్థ
ముగాదని వింటిని. ప్రభూ! ఇచ్చట పాపపుణ్యములకు భేదము

లేదు. ఏకాంత సాధన సఫలమయి తీరును. ఈజన్మమునందో మఱియొక జన్మమందో అది సఫలముగాక తప్పదు. తపము ప్పటికిని నిష్ఫలముకాబోదు. చెప్పుము. ఇచ్చెదవా? లేదా?

శంక...ఈవరము నేనీయజాలను నీవు మఱియొక వరము కోరుకొనుము. దేవవ్రతుఁడు స్వచ్ఛంద మరణుఁడు. అతని ఇచ్ఛకు విరుద్ధముగ అతని జంపుట సాధ్యము కాదు.

అంబ—నాసాధనాబలముచే దేవవ్రతుఁడు చేతులు జోడించి మోకరిలఁబడి స్వయముగ మృత్యువును ప్రార్థించును—శంకరా! నేను వివాదము చేయఁగోరుట లేదు—భీష్మునిమృత్యువుగోరుచున్నాను. అదియును కుసుమ కోమలమగు నీచేతులలోనే. చెప్పుము. ఇచ్చెదవా లేదా?

(కొంచెముదూరమునసన్యాసి వేషమున భీష్ముఁడుప్రవేశించును)

శంక....మఱియొక వరము కోరుకొనుము.

అంబ...నాకుమఱియొక్కటి అక్కఱలేదు.

శంక...గొప్ప సంపద కోరుకొనుము.

అంబ—నాకక్కఱ లేదు.

శంక...అనంత యౌవనము?

అంబ—నాకేమియు నక్కఱలేదు. నాకిది యొక్కటియే కావలయును ఇచ్చెదవా లేదా?

శంక—విచిత్రమైనదానవు.

అంబ....అవును. విచిత్రమైనదాననే.

శంక—విచిత్ర మగుప్రతిహింస

అంబ—చాల విచిత్రము ఈ వరమిచ్చెదవా లేదా! చెప్పుము ఇవ్వకిచో పొమ్ము —నేను మరల తపమారంభించెదను. చెప్పుము మృత్యుంజయా! ఈవరమిచ్చెదవా లేదా?

శంక...తథాస్తు కాని ఈజన్మములో కాదు. రెండవజన్మములో రమణీ! నీవు మఱల ఈ ధాత్రిపై ద్రుపదరాజునకు కన్యవై పుట్టెదవు. కాని ఈప్రతిహింసా ప్రవృత్తిచే నీవుస్త్రీ స్వభావ

మును వదలవలసి యుందువు. రెండవ జన్మములో నీవు సగ మాడుదానవును సగము పురుషుఁడవును అగుదువు. పురుష హత్యను చేయునది యే ఆడుదియేని యగుఁగాక. నేని పైశాచిక వరము నీయఁజాలరు. గనుక నీవరమిచ్చుచుంటిని.

అంబ— ఈదాసి కృతార్థ అయినది నమస్కారము.

శంక....విచిత్ర స్త్రీ! (అంతర్ధాన మగును.)

అంబ...ఇంక ప్రపంచ మంతయు ఆడుదాని ప్రతిహింసా ప్రతాపమును జూచునుగాక. రమణీ ప్రతిహింసను దేవతలుచూతురుగాక. రమణీ ప్రతిహింస చచ్చినను పోదు. ఇంక రమణిని ఎవ్వరును అబలయనరు. ఇంక ఆడుదాని క్రోధాయణ నేత్రములను జూచి యెవ్వరును నవ్వరు. ఇంక పురుషుఁడు నిర్భయముగ ఆడుదానిని హింసింపడు. ఆడుదియేడ్చినచో దాని ప్రతి కన్నీటి చుక్కయు నిప్పురవ్వవలె ప్రజ్వరిల్లును. ఆడుదానిదీర్ఘ నిశ్వాసములు పురుషుని కర్ణములకు సర్పఘూత్కారమువలె నుండును. ఆడుదాని యార్తనాదము పురుషునకు మృత్యుశాపము నొసఁగును. భీష్మా! ప్రేంచుమా! ఆడుదాని పైశాచిక మూర్తిని జూడుఁడు ఆడుదాని హృదయమునుండి భక్తి ప్రేమ, క్రోధము, జుగుప్స, అన్నియు పోవును. కాని ప్రతిహింసపోదు. ప్రతిహింస! ప్రతిహింస!

(ప్రస్థానము)

భీష్మ...రాజ కుమారీ! తెలిసినది. పరిత్యక్తవగుట కితన నే నీవీభైరవ రూపమును దాల్చితివి— ఆహా! నాశరీర హృదయములు కరగి నేనొక కరుణాసముద్ర మగుచో ఆనీటి చేతనే యీపాపం టను ఆర్పువాఁడను—జగదీశ్వరా! నాకీవర మొసఁగుము. నేను నవ్వుచు నవ్వుచు నా రక్తము ఈమెకు ఈయఁగల్గుదును గాక. (తెర వాలును.)

భీష్మ.

పంచమాంకము.

ప్రథమదృశ్యము.

స్థానము— కౌరవసభ. సమయము— ప్రాతఃకాలము.

[భీష్మ ద్రోణ దుర్యోధన దుశ్శాసనాదులు కూర్చుండియుందురు
కృష్ణుఁడెదుట నిలఁబడి యుండును.]

కృష్ణు... దుర్యోధన మహారాజా' స్వర్గస్థుఁడగు విచిత్రవీర్య మహారాజునకు ధృతరాష్ట్రుఁడు జ్యేష్ఠపుత్రుఁడును పాండురాజు కనిష్ఠపుత్రుఁడును అగుదురు. ధృతరాష్ట్రుఁడు పుట్టుగ్రుడ్డియగుటచే పాండురాజే సింహాసన మధిష్ఠించెను. ధృతరాష్ట్రపుత్రులగు మీఅన్నదమ్ములు నూటొక్కరును, రాజపౌత్రులుగాని రాజపుత్రులుగారు. పాండుపుత్రులగుటచే యుధిష్ఠిరాదులయిదుగురును రాజపుత్రులే. ఈరాజ్యమువారిదే, కనీసము ఈరాజ్యములో సగపాలు వారిది కాదని యెవ్వరును చెప్పఁజాలరు.

దుశ్శా— కాని వారిభాగమునే గాక వారిభార్యనుగూడ యుధిష్ఠిరుఁడు జూదములో ఓడినాఁడు. దయతలఁచి మేము వారిభార్యను వారికిచ్చివేసితిమి.

కృష్ణు... ఆజూదమునకు తగిన ప్రాయశ్చిత్తమును వారుబాగుగ అనుభవించిరి. రాజపుత్రులయ్యు పండ్రెండు సంవత్సరములు వనవాసము చేసిరి. ఒకసంవత్సరమజ్ఞాత వాసమునసుంకి యొరులకు దాస్యముకూడచేసిరి. ఇప్పుడు వారయిదుగురును అయిదు ఊళ్ళను మాత్రమడుగు చున్నారు.

దుర్యో.... రాజ్యము వలయునో వారు యుద్ధముచేసి తీసికొందురుగాక. భీముఁడు నాఁడు నిండుసభలో గదచే నన్ను నుగ్గుచేసెదననియు దుశ్శాసనుని నెత్తురు త్రావెదననియు బెదరింపుచు

చెప్పనే చెప్పె.

దుశ్శా— అన్నా! మనకా మాటలతో నిప్పుడు పనిలేదు. రాజ్యము మాట, మేము తిరిగి ఈయము, ఎంకకు తొంబది మాటలు.

కృష్ణ... కాని యుధిష్ఠిరుఁడు అర్థరాజ్యము కూడ అడుగుటలేదు.

దుశ్శా... మేము నాల్గవపాలు కూడ ఈయము.

కృష్ణ ... వారు అదియును అడుగుటలేదు. అయిదు ఊళ్ళను మాత్రమే అడుగుచున్నారు.

దుశ్శా— మేము ఒక్కటికూడ నీయము.

దుర్యో... యుద్ధముచేసి తీసికొందురుగాక. భీముఁడు చాల—

దుశ్శా—మరల నదే. అన్నా! నీవు భీముని పేరెందుకెత్తెదవు? రాజ్యమీయమని తిన్నగ ఒకమాట చెప్పిన చాలదు?

కృష్ణ...శకునీ? దుర్యోధనుని చెవిలో నేమిచెప్పుచుంటివి! నీవే యీ కుట్రకంతకును కారణమవు.

శకుని— (ఆశ్చర్యమభినయించుచు) నేనా?

కృష్ణ... దుర్యోధన మహారాజా! నేను నిన్ను ఉదారుఁడవు కమ్మని కాని, దాతవుకమ్మనికాని, దేవతవు కమ్మనికాని చెప్పుటలేదు. నీవిప్పుడు హాస్తినాపురరాజువు. భారతచక్రవర్తివి. న్యాయముచేయుట రాజునకు కర్తవ్యము. న్యాయము చేయుము. వారు నీసోదరులు. వారు బలవంతులని విరాటుని యుద్ధములో ధృవమైనది. వారు క్షమావంతులు. ద్వైతవనములో గంధర్వరాజు యుద్ధమున నీకీసంగతి యనుభవము. వారు నిరీహులును సరళస్వభావులును గనుకనే వారు తమ రాజ్యమంతయు వదలి అయిదు ఊళ్ళను మాత్రమే అడుగుచున్నారు. ఇట్టిసోదరులతో వైరము పెట్టికొని వారికి కోపము తెప్పించకుము. ఇట్టి సోదరులను శత్రువులఁ జేసికొనకుము లేకున్న నీకు సర్వనాశనమగునని జ్ఞాపకముంచుకొనుము.

ద్రోణ.... వాసుదేవా! మీ పవిత్ర్యుఁడు. మీయుపదేశమిచ్చటఫలింపనేరదు. ఇదియూషరక్షేత్రము. ఇచ్చట వర్షోదకము నిలువదు.

కృష్ణ...శకునీ! నీవుచేయఁదలచిన పాపము చేసివేసితివి. ఇంకదానిని హెచ్చింపఁకుము. పాపము పండినది. ధర్మమిప్పుడు సహింపఁజాలదు. చూడుము నీవు కోరినచో, ప్రయత్నముచేసినచో యుద్ధమాగఁగలదు.

శకుని...(ఆశ్చర్యముతో) నేనా?

కృష్ణ...అవును, నీవే. నీవీతనికిమామవు. నీవీతనికి మంత్రివి. నీవేళకిఁ త్రియను మద్యము త్రావించి దుర్యోధనుని మత్తిలఁజేసితివి. నీవీ రాజభవనమును పాపపాషాణములచేఁ గట్టుచుంటివి. నీ వే మంత్రబలముచే వీరిని, ముఖ్యముగ అబోధోపహతుడగు నీమేనల్లుని (దుర్యోధనుని) వశపఱచుకొంటివో తెలియదు.

శకుని...(ఆశ్చర్యముతో) నేనా! కాదు వాసుదేవా! ఈవ్యవహారములో నాకు జోక్యము లేదు.

కృష్ణ—అయితే యిప్పుడు నీవు దుర్యోధనుని చెవిలోచెప్పినదేమి?

శకుని—(ఆశ్చర్యముతో) నేనా! ఆఁ అది. నేను చెప్పినదేమన నేఁడు బాగుగ మబ్బుగనున్నది. ఈవేళఆఁ—ఆఁ— ఈవేళ ఆఁ పులగము వండించిన బాగుగ నుండునేమోయని.

కృష్ణ....వండవలసిన పులగమువండితివి. చాలబాగుగవండితివి!

శకుని....కొంచెము—

కృష్ణ—నాకు తెలియును. నీవుసర్వము నెఱుఁగుదువు. నీవుగొప్పకూటనీతినిపుణుఁడవును బుద్ధిశాలివియు నీవు ఆత్మీయ వ్యవహారముచే రాజ్యమున కనర్థము తెచ్చిపెట్టుచుంటివను మాటయెఱుఁగవని నేననుకొనను.

శకుని—శ్రీకృష్ణా! నేనేమియుచేయుటలేదు. అంతయుదైవమే చేయుచున్నాఁడు. లేనిచో ధర్మమూర్తియగుయుధిష్ఠిరుఁడు అడవికి వెళ్ళుటయు ఆయన స్థానమున దుర్యోధనమహారాజు—

దుర్యో—మామా! యేమియనుచున్నావు!

శకుని—ఇంకదుర్యోధనుఁడు—భీష్మద్రోణ విదురకృపాది మహాను భావులుండ శకుని మంత్రినిచేసికొనుటయా!

దుర్యో—మామా! యేమి అట్లనుచుంటివి?

శకుని—దైవలిఖితము నెవ్వఁడును తప్పింపఁజాలఁడు. భీమ్ముఁడు దుశ్శాసనుని రక్తమును త్రాగునని భాగ్యమున వ్రాసియున్నచో నతఁడు తప్పక త్రాగును.

దుశ్శా—ఎట్లు త్రాగును?

శకుని...అదృష్టమున వ్రాసియున్నచో భీమసేనుఁడు తనగదతో దుర్యోధనుని తొడలు తప్పక విఱుగఁగొట్టును.

దుర్యో...ఏమిమామా! అట్లనుచుంటివి.

శకుని—ఓయీ! మామా మామా యనియేల యట్లఱచెదవు? మీ మామ మామయే. మీమామను ఎవ్వరును ఎత్తుకొనిపోరు. దైవలిఖితము నెవ్వరునుతప్పింపజాలరు. మీమామ మామయే

కృష్ణు...అయితే పాండవులకడ కీసందేశమే కొంపోవలయునా?

దుర్యో....అవును. దుర్యోధనుఁడు యుద్ధముచేయకుండ పాండవులకు సూదిమొనమోపునంత నేలయేని యీయఁడని చెప్పుము.

కృష్ణు—మంచిది ఇంక నేనుపోయెదను.

శకుని...అదియేమి! మేము మిమ్ముల నాహూతులఁ జేసితిమి. ఈఉత్సవ సామగ్రియంతయు మీకొఱకే. చూచుచుంటిరా?

కృష్ణు...ఆఁ చూచుచున్నాను. చాలపెద్దసన్నాహము. కాని యిందు భక్తికన్న బడాయిమెక్కువగనున్నది.

దుర్యో...అదియెట్లు?

కృష్ణు—(శకునితో) శకునీ! వీరికేమియు తెలియలేదు. మనముభయులమే తెలిసికొంటిమి. మంచిది వెళ్ళుచున్నాను మహారాజా!

శకుని—కొంచెము ఫలాహారముపుచ్చుకొని పొండు. సత్కారమును స్వీకరింపుఁడు.

కృష్ణు—అవసరములేదు. సంభాషణముచేతనే తృప్తుఁడనయితిని. ఇంకనేమియు నవసరములేదు. (వెళ్ళబోవును.)

దుర్యో—(దుశ్శాసనునితో) పట్టుకొనుము.

కృష్ణు—నన్నుపట్టుకొందువా? ఔరా! మూర్ఖుఁడా! నేనుపట్టు ఈయని

చో సన్నివర్తని పట్టుకొనఁగలరా? శకునీ! ఇప్పుడు వీరునితో డీకొనుట.

దుర్యో—పొమ్ము. పట్టుకొనుము. ముందుకుఁబొమ్ము. (దుశ్శాసన కర్ణాదులు కృష్ణుని బట్టుకొనుటకు ముందుకుఁబోయెదరు. విశ్వరూపము ధరించి కృష్ణుఁడు విగ్రహగనవ్వును. వానిని తేఱిపార జూచి వారు విస్మయముతో తలవంచుదురు.)

కృష్ణ....ఇంక పోయెదను మహారాజా! (అంతర్ధానమగును.)

దుర్యో—ఎవ్వరును పట్టఁజాలకపోయిరా?

దుశ్శా—లేదు. ఆయన నేత్రములలో నెట్టియద్భుత దృశ్యములను చూచితిని! సృష్టిస్థితి-లయములన్నియునందే యున్నట్లుండెను. నేను నిశ్చేష్టుఁడనయితిని.

దుర్యో...ఇంక మీరో?

కర్ణ—నాకు నట్లేయయ్యెను.

దుర్యో....ఎట్లు?

కర్ణ....దానిని నేను చెప్పజాలను. ఒక్కమాటుగ భయము ఉల్లాసము, విచారము, కరుణ, ప్రేమ, అన్నియు, ఆ దృష్టిలో నుండెను. అప్పటి పరిస్థితిని సరిగా తెలుపఁజాలను.

దుర్యో...మీ రెందుకును కొఱగారు, మిమ్ము నమ్ముకొనియే నేను పాండవులతో కయ్యమున కియ్యకొంటిని.

శకుని...దైవమా!

దుర్యో—కృష్ణుఁడెక్కడకు వెళ్ళినాఁడు?

కృపా....పాండవుల యింటికి.

దుర్యో—అయితే ఆయన పాండవుల పక్షమున నున్నాఁడా?

కృపా...అవును మహారాజా!

దుర్యో—మామా! కృష్ణుఁడీ యుద్ధమున మనపక్షమున నుండునని చెప్పితివి కదా?

శకుని....అవును అబ్బాయీ! ఇందులో నేమియు సంశయము లేదు. నేను గణితము వేసి చూచితిని.

దుర్యో—ఏమి గణితము వేసి చూచితివి?
శకుని... ఇదియే! ఈయుద్ధములో మీకు కృష్ణప్రాప్తి కలదు. నాగణితములో పొరపాటు ఉండునా? మీకు కృష్ణప్రాప్తి కలుగునంత వరకు నేను మిమ్ములవిడువను. వెళ్ళి అనన్నాహము చేసెదను. గణితములో తప్పవతురాదు. (వెళ్ళును)
దుశ్శా—అన్నా! ఏమియు భయములేదు. కృష్ణుఁడు తన పదికోట్ల సైన్యమును మనకిచ్చినాడు. తానీయుద్ధములో శస్త్రము పట్టనని ప్రతిజ్ఞ చేసెను. నిరాయుధుఁడై పాండవులపక్షమున నుండి మాత్రమతఁడేమిచేయఁగలఁడు?

(గాంధారిప్రవేశించును.)

గాంధారి...దుర్యోధనా!
(దుర్యోధనుఁడు సింహాసనము నుండిదిగును అందఱునతమతమయాసనముల నుండి దిగుదురు)
దుర్యో—కౌరవమాత రాజసభ కేల వచ్చినది?
గాంధా... అంతే ఇంక సంధికుదురదా?
దుర్యో—సంధి యసంభవము.
గాంధా...కుమారా! రాజ్యము యుధిష్ఠిరున కిచ్చివేయుము.
దుర్యో—అదియెట్లు జరుగును?
గాంధా...రాజ్యము యుధిష్ఠిరునిదేకదా.
దుర్యో...అదియెట్టులమ్మా?
గాంధా....దుర్యోధనా! నేను నీకు తల్లిని. నేను ఆజ్ఞనొసగుచున్నాను—రాజ్యము యుధిష్ఠిరునకిచ్చి వేయుము.
దుర్యో....కాని నాయనగారు—
గాంధా...మీనాయనగారు వృద్ధులు నంధులును. అనలేదృష్టిహీనతచే నంధులు పుత్రప్రేమచే మఱియు నంధులగుచున్నారు వారియనుమతి కావలయునా? —నేనాజ్ఞాపించుచున్నాను. యుధిష్ఠిరునకు రాజ్యముఇచ్చివేయుము.
దుర్యో...కాని నాయన గారు— ఎప్పటికిని నాయనగారే

గాంధా—ఇంకతల్లి యెప్పటికిని తల్లి కాదుకాబోలు! అబ్బాయీ! నిన్ను తొమ్మిది నెలలు గర్భమున మోసినదెవరు? పాలిచ్చి నిన్ను పెంచిన దెవరు? దాసివలె నీకు నిరంతరము సేవచేసిన దెవరు?

తంత్రియా—తల్లియా? అకటా! ఈశ్వరా! వీఁడాపుత్రుఁడు! గర్భవేదనచే మూర్ఛితయగు తల్లి మూర్ఛానంతరము అంధుఁ డగు పకీరు బిచ్చములోడబ్బులకు వెదకి కొన్నట్టుల చేతులు సాచి తన సంతానమునే వెదకికొనును, పుత్రుని ముఖమును జూచి తల్లికి తీవ్రమగు ప్రసవవేదన కూడ సుఖముగ నుండును ఆపుత్రుఁడు అటు పిమ్మట గూడ కేవలము మాతృ ప్రేమచే తనే పెరిగి పెద్దవాఁడగును. కాని పెద్దవాఁడయిన పిమ్మట తల్లితో తనకేమియు జోక్యము లేనట్లు తలఁచును. తల్లిమాట కేమియు విలువ లేదు. అది మోకరిలబడి కన్నుల నీరు పెట్టుకొని చేతులు జోడించుకొని వేడుకొను బిచ్చగాని దుర్బల ప్రార్థన వంటిది. ఓరిమూర్ఖుడా! ఓరీఅజ్ఞానుఁడా! తల్లి నిన్నిప్పుడు కోరుభిక్షకూడ నీమంచికొరకే. తన కొరకు కాదు. కుమారా! యుధిష్ఠిరునకు రాజ్య మిచ్చి వేయుము.

దుర్యో.... ఎప్పటికిని లేదు. అమ్మా! ఇది యెన్నటికిని జరుగదు.

ంధా— ఓరీ మొండిపిల్లవాడా! నేఁడు మదాంధుఁడవై తల్లియాన తిని తిరస్కరింపకుము. నీకు సర్వనాశము గలుగనున్నది.!

శకుని.... పాండవదూతయగు కృష్ణుఁడు అంత్యోత్తరమును పుచ్చుకొని వెళ్ళినాఁడు. అక్కా! ఇంక సంధిచేయుట కుపాయము లేదు.

గాంధా— ఉపాయమున్నది. మూర్ఖుడా! ధర్మమార్గమెప్పుడును తెరచి యుండును, రాజ్యమిచ్చి వేయుము.

దుర్యో...ఇది నావల్లగాఁజాలదు అమ్మా!

గాంధా— అగుచో పుత్రులున్నను పోయినను సరే. ధర్మమునకే జయమగు గాత! (ప్రస్థానము)

దుర్యో.... ఇదియేమి!

దుశ్శా— ఉరుము చున్నది.

దుర్యో... ఇంటిపై!

(దుర్యోధన భీష్మ ద్రోణులు దక్క అందఱును భయముతో పోవుదురు.)

భీష్మ— దుర్యోధనా! నీమొగము వెల వెలఁ బోవుచున్నదేల? వణఁకెదవేల? ఈసందర్భమున రానున్నదాని విషయమై నీకింకను సంశయమా?

దుర్యో... ఏమి యట్లనెదరు? పితామహా! నేను యుద్ధములో తప్పక జయించెదను. భీష్మద్రోణ కృపాంగ రాజకర్ణాదులు నాపక్షమున నుండగా—

భీష్మ— పాండవుల పక్షమున జనార్దనుఁడు గలఁడు.

దుర్యో... కౌరవుల పక్షమున పదికోట్ల యాదవసైన్యము గలదు.

భీష్మ— కాని పాండవులకు శ్రీకృష్ణుఁడు గలఁడు.

దుర్యో.... ఇచ్చట కొన్ని అక్షౌహిణుల సైన్యము,—

భీష్మ—ఒకవైపున అనేకాక్షౌహిణుల సైన్యమును, రెండవవైపున ధర్మమును, సర్వధర్మములకును మూలమగు జనార్దనుంకును గలరు.

"యతో ధర్మ స్తతః కృష్ణోయతః కృష్ణ స్తతో జయః"

దుర్యో.... ఇదియేటి ఘోరాంధకారము! కాలమేఘము లనంతాకాశము నంతయు నావరించినవి. కడవలతో కుమ్మరించినటుల వానకురియుచున్నది! జయము! పరాజయము! ఇదివీరులజూద మాట- ఇందులో విచిత్రమే పణము—కాదు. కాదు.ప్రాణమేసి యిచ్చెదనుగాని మానము నీయను- ఎవరు? ఓహో! గురువు ద్రోణాచార్యులా! రెప్పయార్పక చూచుచుంటిరేమి?

ద్రోణ—నాయెదుట స్నానమునకై యొకగొప్ప రక్త గంగానది ప్రవహించుటను చూచుచుంటిని. అందులో స్నానముచేసి పాండవులు బయటకువచ్చిరి.

దుర్యో...ఏమిగురుదేవా?

ద్రోణ—భీష్మమహాత్ముని వచనము వింటివా—యతో ధర్మ స్తతః

కృష్ణోయతః కృష్ణస్తతో జయః॥ ఈభీష్మవచన మెన్నటికిని అసత్యము కాదు.

దుర్యో...అయితే పితామహులు కౌరవపక్షమున నేలయుండిరి?

ద్రోణ...భీష్ముని నేనెఱుంగను. కాని భీష్ముని మాట యసత్యము కాదనుట నిశ్చయము.

(దుర్యోధనుడు దక్క- అందఱు పోవుదురు.)

దుర్యో—ముందుకు పోయిన కొలఁది అంధకారము మఱియు దట్ట మగుచున్నది.—ఎవరు—మామా!

శకుని... (ప్రవేశించి.) ఆఁ నే నే

దుర్యో...సభకు మరల నేలవచ్చితివి మామా?

శకుని—మహారాజా! నేను భవిష్యత్తు చూచితిని.

దుర్యో—ఎవరిది?

శకుని—ఈ యుద్ధముది. ఈయుద్ధములో నెవరికో యొకరికి జయము తప్పక కలుగును. కాని నాప్రాణమునిచ్చెదను గాని రాజ్యము గొంచెము కూడ నీయనని నీవు చేసిన ప్రతిజ్ఞయు భంగము కాదు. ఇదినిశ్చయమని నేను తెలసి కొంటిని.

దుర్యో....ఎవరు చెప్పిరి?

శకుని....ఇది మేఘశ్యామల పటమున విద్యుదక్షరములతో వ్రాసి యుంచుటను గాంచితిని.

దుర్యో—చూచితివా?

శకుని...ఆఁ చూచితిని. ఏమియు భయములేదు.

దుర్యో—హఠాత్తుగ ఎదురు గాలివీచినది. (ప్రస్థానము.)

శకుని—మూర్ఖుఁడా! నీకు ఏమియు తెలియులేదా? నీవింత యంధుఁడవు! ఈ యుద్ధములో కౌరవకులము నిర్మూలమగును—ఇం దులో నాకేమి లాభము? ఏమియు లేదు—సాధారణమగు సంతోషము మాత్రమే. తిన్నయింటి వాసాలులెక్క- పెట్టు టయు తిన్నయింటిని ధ్వంసము చేయుటయు నాకు స్వభావము.

(ప్రస్థానము.)

ద్వితీయదృశ్యము.

కౌరవరాజాంతఃపురము — సాయంకాలము.

(అంబికా అంబాలికలు పాడుదురు.)

గీతము.

ఈ-తటిబలముమాయెడఁదఁగూర్పుమాయీశ్వర! లోకరక్షాకర శ్రీకర,
సంతసమ్ము దరహాస మొసఁగ నీజగము త్యజించెద మోకగుణాకర!
బ్రదికి చాముకొను భాగ్యమేమి? జీవన కష్టములు జరానష్టమ్ములు
ఇదదళితమ్ములు గాగ నేగెదము బళిర! మాకివే వేలభిష్టముల్
వెనుకకు తిరిగియు చూచుకొనముమావితతదుఃఖములనెవలెక్కించము
ఘనదీనులకు సుఖమ్ముగూర్చెదము కలిగిన మానిన చింత వహించము!

అంబి... మంచిపాట.

అంబా— చాల మంచిది.

అంబి.... ఇప్పుడు మన మేమని పాడుదము.

అంబా— ఏమి! విధవలగు మాత్రమున పాటయే పాడకూడదా!

అంబి.... కాని యిప్పుడు నీవు ముసలిదానవైతివి.

అంబా— ఎప్పటి నుండి?

అంబి... అదిమాత్రము తెలియదు. కాని ముసలిదానవైతివి.

అంబా— బాగుగనున్నది!— ముదుసలినైతినఁట. తెలియదఁట. ఇది పెద్ద చిక్కుగా నున్నది.

అంబి... నీవెందుకిక లన్నియు నెరసినవి.

అంబా— నెరియనిమ్ము. మనస్సు మాత్రము నెరియలేదు. అట్లే యున్నది.

అంబి....ఆమాట నిజమే సోదరీ' మానవసృష్టికి పృథ్వియంతయు నట్లే నూతనముగ నున్నది. జీవితమింతవఱకు మధుమయమగు నొక మధుర స్వప్నము.

అంబా— అది యెంత మధురము గనుకనే వైధవ్యముకూడ ఆ స్వప్నమును బోఁగొట్టఁజాలక పోయెను. మృత్యువుకూడ ప్రాణ భయముచే నాస్వప్నమును భంగిపఱచఁ గోరలేదు.

అంబి....అంబాలికయేడ్చును.

అంబా—ఛీ!

సత్య....కౌరవకులము నాశనగుచో—

అంబా—అంబిక యేడ్చును

అంబి...పోనిమ్ము. దీనివలన వచ్చునదేమి పోవునదేమి?

సత్య—ఉభయకులములు నశించుచో—

అంబి.. అత్తా! జీవితముయొక్క చెడుభాగమునే శంకించుకొని యేల వృథా కష్టపడెదవు?

అంబా—ఏదైన విపత్తు వచ్చినచో ఏమువచ్చును. దానికై యిప్పటినుండియు చింతించుట యెందుకు!

అంబి....ప్రపంచములో దుఃఖము నిన్ను పట్టుకొనుటకై తిరుగుచున్నది. దానిని తప్పించుము— దానినుండి తప్పించుకొనుము.

అంబా—అంతే మోదించుము.

అంబి...దుఃఖమువచ్చి నెత్తిమీదపడినచో—

అంబా—మందహాసముచే దానినియెగురగొట్టుము.

అంబి.. వీలైనంతవరకు

అంబా—అంతే,

అంబి.... అదుగో చూడుము సోదరీ! పావురముల గుంపొకటి యెగిరిపోవుచున్నది. చూడు—చూడు!

అంబా— వహ్వా! (ఇద్దఱునుపోవుదురు.)

సత్య....ఈ సుందరమగు హృదయమందలి అనంతయౌవనము వ్యాధియొక్క జడిపింపులకు జడియదు— దానిని దాసినిగా జేసికొనును. వార్ధక్యపు దోపిడితో సంధిచేసికొనును. భయమును నిద్రపుచ్చును. విశ్వమంతయు దానందమయమగు నొకసంగీతమును వ్యాపింపజేయును, దీనిముందు ఈఅనంతయౌవన మెందుకునక్కి వచ్చును. ఈహృదయము శ్మశానమువలె నిరానందమగునపుడు వంగిన నడుమును, అశిథిల మగు శరీరమును, దృఢములగు దంతములును, నెఱయని వెండ్రుకలును ఏమిచేయగ

లవు! మహర్షీ! చాలమంచి వరమిచ్చితివి! విషసర్పమువలె నన్నుచుట్టుకొనియున్నది. నీవరము నీవే తీసికొనుము. సుందరీ! ఈఅనంతయౌవనమను కారాగృహమునుండి నన్ను విడిపింపుము. ఈఅంతస్సారరహితమగు సుందర జీర్ణభవనము విరిగిపడి పోవును. చూర్ణమయిపోవును. రూపముయొక్క ఈవ్యంగ్యాభినయమును సమాప్తముచేయుము (ప్రస్థానము.)

తృతీయ దృశ్యము.

(కృష్ణుఁడొంటరిగ నిలుచుండి పాడుచుండును.)

గీతము

హేలబృందావనపుఁ బూఁబొదరిండ్లనాటిప్రసంగముల్
ఏలనా కీవేళ తలఁపున కెక్కుచుండె సుఖాంగముల్
యమునయొడ్డున నాపచాపలనలరుబెత్తుఁబుగుచ్చుటల్
విమలశారదచంద్రికలమౌనమున ద్వారముసొచ్చుటల్
మోవిఁబిల్లనగ్రోవి చెంగమున మొలకనవ్వుల తేటలున్
అలినినీల కళిందకన్యక యలరు తరఁగల పాటలున్
దవ్వులకు పరతెంచు నూపురధ్వనులుచక్కఁగ వినబడున్
ఆ విచిత్రములన్నియును నేఁడనుభవమ్మునఁ గనపడున్

(యుధిష్ఠిరుఁడు మున్నగు పాండవులు ప్రవేశించెదరు.)

కృష్ణు...ఏమిధర్మరాజా! ఈరాత్రివేళ సపరివారముగ నాయొద్దకేల వచ్చితివి? నీవునుఁ నిద్రపోవవు, మఱియొకరిని నిద్రపోనీయవు.

యుధి...నీవు నిద్రపోవుచుంటివా వాసుదేవా!

కృష్ణ—నిద్రపోవుచుంటినో లేదో తెలియదు. కాని యొకస్వప్నము గాంచుచుంటిని. యెంత మధుర స్వప్నము! భగ్నమైపోయెను మంచిది పోనిమ్ము. ఏదియో క్రొత్తకబురు తెచ్చినటులున్నారు.

యుధి...కబురేమియు లేదు.

కృష్ణ—అయితే మఱియెందుకు?

యుధి...సలహాకొఱకు వచ్చితిని.

కృష్ణ—రాత్రియా?

అంబి—అయితే అత్తగారు పైకి వర్ధునాలుగేండ్ల వయసువలె నుండును కాని లోపల ముసలిదే.

అంబా... మనస్సులో నెప్పుడు నేమి యాలోచించుకొనుచుండునో తెలియదు. తనలో తాను ఎప్పుడువాగుకొనుచునే యుండును.

అంబి— మఱియేమియు లేదు. ఆమె భీష్మతర్పణము చేయుచుండును.

(సత్యవతి ప్రవేశించును.)

సత్య— అంబికా!

అంబి... (ముందుకు బోయి) ఏమి అత్తగారూ!

సత్య— మీరిద్దఱు నిచ్చట నుంటిరా?

అంబా.... (ముందుకుఁ బోయి) అవును. ఇచ్చటనే యుంటిమి.

సత్య— ఇచ్చట మీరిద్దరు నేమి చేయుచున్నారు?

అంబి... బాల్యచేష్టలు చేయుచున్నాము.

అంబా— మీ రెప్పుడు నాలోచించుచుందు రెందుకు అత్తగారూ?

సత్య... నేనెందుకాలోచించు చుంటినా? మీ రాలోచించుట లేదా!

అంబా... ఎక్కడ! మాకేమియు తెలియుట లేదు అక్కా! నీకు తెలియుచున్నదా!

అంబి— లేదు—మంచిది. మేము ఆలోచింపనేల అత్తగారూ

సత్య—ఎందుకా ఆలోచించుట! కౌరవులకును పాండవులకును మహాయుద్ధము వాటిల్లినది. మీ మీ మనుమలొకరితో నొకరు ప్రాణము నరకు సేయక యుద్ధము చేయుచున్నారు. ఇంక మీకు ఆలోచించుటకే కనుపట్ట లేదు.

అంబి...ఏదీ? లేదు. అంబాలికా! నీకింతలో నేమైన యాలోచింపవల గినది కనుపట్టుచున్నదా!

అంబా...ఏదీ? నాకేమియు తెలియుటలేదు.

సత్య....మీరు మనస్సులో మీ మీ మనుమలకు జయమభిలషించుచుంటిరా!

ఇద్దఱు—జ్ఞాపకము వచ్చుటలేదు.

సత్య... మంచిది మీ మనుమలకు ఘోరయుద్ధము జరుగుచున్నది

గతి మీకిప్పుడు తెలిసియుండును.

ఇద్దరు...అవును తెలసినది.

సత్య...ఈయుద్ధములో మీరేపక్షమునకు జయముకోరుచుంటిరి?

ఇద్దరు....ఉభయపక్షములకు.

సత్య....హాంశి! ఉభయపక్షములకు నెక్కడనైనజయము కల్గునా!

అంబి...ఎందుకు కలుగదు?

అంబా...చెప్పుడు.

సత్య...ఈయుద్ధములో కౌరవ పాండవులలో నెవ్వరోయొకరు నిర్మూ లమయి పోదురు. మీకీవిషయమై చింతలేదా?

అంబి...ఎక్కడకీ నీకున్నదా చెల్లెలా!

అంబా...బొత్తుగాలేదు.

అంబి....కానున్నది యగును...ఏమి చెల్లెలా!

అంబా—చింతించుటచే నేమిలాభము? ఏమి అక్కా!

సత్య.... బహుశః రెండువంశములును నిర్మూలములగును.

అంబి— ఇదియును కావచ్చును. ఏమి చెల్లెలా?

అంబా... కాకేమి?

సత్య— మృత్యుసహచరములును, కృష్ణవర్ణములు నగు ప్రేతములు తమ నిడుపుకాళ్ళతో రణభూమియందలి దుర్గంధవాయువు నందు తిరుగుచుండును.

అంబి...తెలియుటలేదు. సోదరీ! నీకేమైన తెలిసినదా?

అంబా...లేదు. చాలకఠిన సంస్కృతములో చెప్పఁబడినది.

సత్య—మీరు మనస్సులో నేపక్షమునకు జయముకోరుచున్నారు!

అంబి....ఉభయపక్షములకు జయము కలుగదా?

సత్య...లేదు. ఒకపక్షమునకే కలుగును.

అంబా...జయము సమానముగ నుండదా?

సత్య...లేదు.

అంబి...అగుచో అంబాలికా పౌత్రులకే జయమగుగాక

సత్య...ఇదియేమి! పాండవకులము నాశనమగుచో—

యుధి....మీయుపదేశము గోరుచున్నాను.

కృష్ణ...ఉపదేశము గోరుచుంటివా?—ఏవిషయమున? నేను ఉప దేశము బాగుగ నీయఁగలను.

యుధి...వాసుదేవా! భీష్మపితామహుని యొక్కనిచే పాండవ సైన్య మంతయు నాశనమగుచున్నది.

కృష్ణ...పాండవ సైన్యము నిత్యము తరిగిపోవుచున్నమాట సత్యము

యుధి....ఈయుద్ధములో మాకు గెలిచెదమను నాశలేదు.

కృష్ణ....ఇప్పటిస్థితి చూడగ నట్లేయున్నది.

భీముఁడు—తుదకు నీవును ఈమాటయే చెప్పుచుంటివా వాసుదేవా?

కృష్ణ—చెప్పక యేమిచేయుదు. నీవు పెద్దభీరుఁడవు కాబోలు? నీగద యెచ్చటనున్నది? ఏమియూరకుంటివి? గదాధరా! దుశ్శాస నుని రక్తమును త్రాగెదవా? త్రాగుము. అర్జునా! నీవు ఖాండ వవనము గాల్చితివి. విరాటుని యుద్ధములో నెల్లరనోడించితివి నీగాండీవమిపుడు నిద్రపోవుచున్నదా?

భీము...ఈసమయమున నిట్టిపరిహాసము బాగుగనుండదు వాసుదేవా!

కృష్ణ—బాగుగాయుండు పరిహాస మన్ని వేళల తోఁచుచుండదు. ఏమినకుల సహదేవులారా! ఒకమూల కూర్చుండి కన్నులుచిం పుకొని నావంక కేల చూచుచుంటిరి?

యుధి...మిత్రమా! ఇపుడు దీనికుపాయమేమో చెప్పుము. ఉపదేశ మొసఁగుము.

కృష్ణ....అదియే ఆలోచించుచుంటిని. సహదేవా! నాపిల్లనగ్రోవి యిటు తెమ్ము.

యుధి—పిల్లనగ్రోవి యెందుకు?

కృష్ణ—వాయించి చాలరోజులయినది. కొంచము తీసికొనిరమ్ము.

యుధి...అది యిప్పుడు—

కృష్ణ—కొంచెము మనస్సు శాంతపఱచుకొననిమ్ము.

(కృష్ణుఁడు వేణువు వాయించుచున్నాఁడు)

నకులుఁడు—పిల్లనగ్రోవి పారవశ్యం భ్రమించితివా!

సహ—ఈవ్యవహారమునకును పిల్లనగ్రోవికిని సంబంధమేకనఁబడుటలేదు.

కృష్ణ—(వేణువు క్రిందనుంచి గంభీరభావముతో) యుధిష్ఠిరా! భీష్ముఁడు బ్రతికియుండగా ఈపక్షము జయించునను ఆశలేదు. ఇంక నేను ద్వారకకు వెళ్లుదునా?

సహ...ఔరా! పోట్లాట కల్పించి తనకిక జారుటకు ప్రయాణమా?

నకు—దీనినే చెట్టు నెక్కనిచ్చి నిచ్చెన లాగివేయుట యందురు

యుధి—కృష్ణా! ఈఘోరవిపత్తిలో మాకు నీవొక్కరుఁడవే యాధారము.

కృష్ణ....నే నేమి చేయుదును? ఈయుద్ధములో శస్త్రము పట్టనని నేను ప్రతిజ్ఞచేసియుంటిని. నా యాదవసైన్యమంతయు శత్రుపక్షమున నున్నది. అర్జునుఁడు మనఃపూర్తిగా యుద్ధము చేయుటలేదు. నే నేమి చేయుదును?

యుధి—అర్జునుఁడు మనఃపూర్తిగా యుద్ధముచేయుటలేదా?

కృష్ణ—లేదు. యుద్ధభూమిలో సారథిగానుండుటకే నే నియ్యకొంటిని. కాని నేనతనికంటె నెక్కువ పని చేయుచున్నాను.

భీమ—ఏమిచేయుచున్నావు బూడిద!

కృష్ణ—చేయుటలేదా! యుద్ధప్రారంభమున యుద్ధభూమిలో మూడుగంటలసేపు అర్జునునకు కర్తవ్య మువదేశించితిని. ఉపదేశమొనఁగు షరతు లేకున్నను అట్లుచేసితిని. కాని నాయుపదేశమంతయు వ్యర్థమయ్యెను. అర్జునునిలో ప్రాణమే లేనట్లును, కాళ్ళుచేతులు చల్లవడినట్లును అయ్యెను. బాణము వేయును, కాని వెంటనే నల్లమందు తిన్నవాని వలె నావలించును. అర్జునుఁడు మనఃపూర్తిగ యుద్ధము చేయుచో—ఇంద్రునివలన అస్త్రశిక్షయు, శంకరునివలన పాశుపతమును బడసిన అర్జునుఁడు—శస్త్రశిక్షాబ్రహ్మచారియగు అర్జునుఁడు ధ్యానముంచుచో జయము గుప్పిటనున్నది. కాని యతఁడు యుద్ధక్షేత్రమున బాహుయుద్ధమును మాని వాగ్యుద్ధమును జేయుచో—ఇంక నాకు సెలవింక.

యుధి...అర్జునా! నీవు మనఃపూర్తిగ యుద్ధము చేయుటలేదా?

అర్జు—అన్నా! నేనేమి చేయుదును? బంధువర్గమును, గురుజనమును జంపుటకు నాకు చేతులు లేవవు, హృదయము విషాదముచే శిథిలమగును. నేనేమి చేయుదును అన్నా!

కృష్ణు...చేతులెత్తుము. హృదయము దృఢముచేసికొనుము.

యుధి—(కాతరభావముతో) అర్జునా!

కృష్ణ—అర్జునుఁడు మాత్రమేమి చేయును. యుద్ధప్రారంభమున నీవే తర్కముజేసి యితని యుత్సాహమును శాంతింపఁ జేసితివి. జ్ఞాతివధ యని అరచి గందరగోళము చేసితివి. ఎవ్వరికేది లభ్యము కావలయునో, ఎవ్వరివిషయమై ఎవ్వరేమి చేయవలయునో నేను చెప్పెదను. విచారణచేయుటకు మీరెవరు? అర్జునుఁడు పూనుకొనినచో భీష్మవధ యెంతపని?

అర్జు...భీష్మపితామహుఁడు స్వచ్ఛంద మరణుఁడు.

కృష్ణ—ఇంకనేమి! చక్కగానిద్రపొమ్ము—వాదము జేయకు మర్జునా నీకర్తవ్యమును నీవుచేయుము. క్షాత్రధర్మమును పాలించుము. తక్కినభారము నేనువహించెదను.

యుధి....(అనునయముతో) అర్జునా!

అర్జు...మంచిది అన్నా! అట్లేచేసెదను.

కృష్ణ—భీష్ముని స్వచ్ఛందమృతికి తగినఉపాయము చేసెదను. రమ్ము యుధిష్ఠిరా! నీ వొక్కపని చేయవలయును. మంచిది చేయవలసినపని తర్వాత చెప్పెదను. ఇప్పుడు మీరుపొండు. (కృష్ణుడు దక్క అందఱుపోదురు. కృష్ణుడు వేణువు వాయించును.)

(వ్యాసుని ప్రవేశము.)

కృష్ణ—ఎవ్వరు? వ్యాసమహర్షియా? పాదములకు నమస్కారము.

వ్యాస...పరమేశ్వరా! ఎవ్వఁడు ఎవనికినమస్కరించుచున్నాడు? ప్రభూ నీలీలలు తెలిసికొనుట కష్టము. (నమస్కరించును) మాయ! మాయ! నారాయణా! భవిష్యత్కాల జ్ఞానము లేని మానవులు నీపదాంకముల ననుసరింపుచో ఈపృథ్వి మాయాజాల

ముచే తప్పించబడును.

కృష్ణ...జాగ్రత్త! మానవా! మీమానవజాతి సీమబద్ధము. ఈశ్వరుఁడు అసీముడు. ఉభయులధర్మము భిన్నమైనది. మానవా! నేను విశ్వములో మనుష్యకతంగ కీటాదులహత్యలనెన్ని చేయుచున్నానో నీవేమి యెరుఁగుదువు? మేకమనుష్యుల కాహారము. కప్ప పామునకు భోజనము. పురుగులు బల్లికిభక్ష్యములు జీవమే జీవమునకు జీవనము. ఈబ్రహ్మాండములో ఆత్మరక్షణకై నిత్యము ఘోర సంగ్రామము జరుగుచున్నది. ఇదియే ఈశ్వరుని పని.

వ్యాస....ఎందుకు?

కృష్ణ....జాగ్రత్త! ఆమహోద్దేశ్యము మనుష్యన కవేద్యము.

వ్యాస—మనుష్యుఁడు దానికిబాహ్యుఁడా?

కృష్ణ...ఎప్పటికినికాదు. వ్యాసా! ఈమహాసంగ్రామములో మనుష్యుడొక్కరుఁడే స్వార్థత్యాగము చేయుటకు సమర్థుఁడు వానికివెలుపలఁస్వార్థప్రసారము కలదు. బాహ్యము బాహ్యముతోయుద్ధముచేయుచుండును. ఇదిగాక అంతరంగమున నేను మఱియొకయుద్ధమును గల్పించితిని, అది తనప్రవృత్తితో తనప్రవృత్తియేయుద్ధముసేయుట. బ్రహ్మాండములో సర్వమునేనే. దాని సారాంశము మనుష్యుడు. పాలలోని నెయ్యి మనుష్యుఁడు. ఈ వృక్షముయొక్క కోమల పుష్పము మనుష్యుఁడు. వ్యాసా ఈసృష్టినాదే. మనుష్యుఁడు యథార్థముగ మనుష్యుఁడగుచో వాఁడు ఈశ్వరునికన్న గొప్పవాడు కాజాలును.

వ్యాస—ఇదియెట్లు నారాయణా! ఈశ్వరునికన్న మనుష్యుడు గొప్పవాఁడు కాజాలునా!!!

కృష్ణ....తప్పకగల్గును. అయితే ఆమనుష్యుఁడు యథార్థమనుష్యుడు కావలయును.

వ్యాస—ఇదియేమి శ్రీకృష్ణా! నీకన్నులలో వర్షజలమున్న పెదవులపై చిఱునవ్వును!

కృష్ణ—ఏందుకా ధ్యానమహర్షీ! వేణువు వాయించుదునా?

(వేణువు వాయించును.)

చతుర్థ దృశ్యము.

స్థానము—కురుక్షేత్రము. సమయము—రాత్రి.

(భీష్ముఁడు ఒంటరిగా నిలచియుండును.)

భీష్మ....శూన్య జీవితమిప్పుడు బాగుగ నుండుట లేదు. ఆనాఁటి కా వాఁడు ఆయువు క్షీణించుకొని వచ్చుచున్నది. సహచరులు బంధువులు అనుచరులు మున్నగువారు ఒక్కరొక్కరుగ కాలసముద్రమున మునుగుటను గాంచితిని శైథిల్యభారమున క్రుంగుచు విగతవైభవుడనై నేను కాల ప్రవాహమున శీర్ణ పర్యవసానమును గ్రహించి కొట్టుకొని పోవుచున్నాను! జీవిత కర్మక్షేత్రమున క్రమముగ నంధకారము వ్యాపించుచున్నది. హిమావృతంబగు హిమాలయమువంటి జీవితశిఖరమున నిలఁబడి భూతకాల శిఖరాసన్న భూమిని గాంచుచుంటిని. ఈ శుష్కశూన్య జీవితమిప్పుడు బాగుగ నుండుటలేదు.

(గాంధారియు, కుంతియు, ప్రవేశించెదరు.)

భీష్మ...ఎవ్వరు? కుంతి!

(ఇద్దఱును నమస్కరించెదరు.)

భీష్మ...కుంతీ! ఏమి సమాచారము? పాండవులు కుశలమా!

కుంతి...అదియే కుశలము నేఁడు నా పుత్రులుత్సాహశూన్యులును భయాకులులును, విక్షిప్తులు నగుచున్నారు.

భీష్మ...ఏమి అమ్మా?

కుంతి—యుధిష్ఠిరుఁడు జయాశను వదలి మరల అడవికి ప్రయాణమ్మగుచున్నాఁడు.

భీష్మ....ఎందుకు? శ్రీకృష్ణుఁడు తన పక్షమున నుండ వారికి భయ మెందుకు? కుంతీ! మహర్షులుకూడ నిరంతరము చరణకమలముల ధ్యానము చేయుచుండియు సన్నిధిని పొందఁజాలరో అట్టి శ్రీకృష్ణుఁడు. తన స్నేహపాశమున బద్ధుఁడయియుండ

అతనికి జయమెట్లు కలుగును!

కుంతి—దేవా! జయమెట్లు కలుగును! ఈ తొమ్మిది రోజుల యుద్ధమునకే పాండవుల సేన సగము నశించినది. మిగిలినదికూడ అర్ధార్థము చేసి దిగులమగుచున్నది. ఇట్లైన మీ నిశిత శరధారలముందు ఎన్నిరోజులు నిలువఁగలదు! మేము యుద్ధములో జయము గోరుటలేదు. మరల నడవికి వెళ్ళుచున్నాము. అందుకనియే నేను అక్కగారగు గాంధారిని కలియవచ్చితిని.

భీష్మ...నీపుత్రుఁడగు అర్జునుఁడు మహావీరుఁడు.

కుంతి....అర్జునుని వంటి నూర్గురు వీరులును ఒక భీష్మునికి సరిరారు. ఒక అర్జునుఁడేమి చేయఁగలఁడు!

గాంధా...మీరు గొప్ప బుద్ధిశాలులు. మీరు దుర్యోధనుని పక్షము విడువుఁడు.

భీష్మ...అదియెట్లు గాంధారీ!

గాంధా....ఎఱుఁగుదును. మీరు కౌరవులకు పితామహులగువట్లు పాండవులకును అవుదురు. యుద్ధములో ఒకమనుమల పక్షమునుండి రెండవమనుమలపై బాణము బ్రయోగించుట భీష్మునకు సరిగాదు. మీరు దుర్యోధనుని పక్షము విడువుఁడు.

భీష్మ— ఇది నావల్లకాఁజాలదు గాంధారీ! దుర్యోధనుఁడు రాజు. నేను ప్రజను. రాజునకాపత్కాలమున సాయము చేయుట ప్రజకు కర్తవ్యము.

గాంధా... దుర్యోధనుఁడు రాజుకాఁడు. వాఁడు ఇతరుల అధికారమును హరించిన దొంగ. ఇతరుల సంపత్తిని హరించి సింహాసనమున కూర్చుండుమాత్రమున నెవ్వఁడును రాజుకాఁజాలడు దేవా!

భీష్మ— అది యేమి గాంధారీ? దుర్యోధనుఁడు నీపుత్రుఁడు.

గాంధా... అవును. దుర్యోధనుఁడు నాకొడుకు. అయ్యా! తల్లికి కుమారుఁడెట్టివాఁడో మీరెఱుఁగుదురా? అతఁడామె శరీరమునకు బలము, కనులకు జ్యోతి, అంధునకు చేతికఱ్ఱ, రోగికౌషధము, ఆసన్నమరణునికి రామనామము. అతఁడామె జీవితము ను

కష్టములకు సెల కోయు. సంసారసాగరమును దాటుటకు నావ. ఈజన్మములోని సర్వస్వము. పరలోకమున ఆశ, జన్మ జన్మాంతరములందలి పుణ్యరాశి. అతఁడు ఆమెకు వేదనా సమయమున సఖుఁడు, శోకసమయమున సాంత్వన, దీనావస్థయందు శ్రీ, నిరాశాసమయమున ధైర్యము. దుర్యోధనుఁడు నాకు పుత్రుఁడే కాని యాపుత్రుఁడే సత్యన్యాయధర్మవివేకములను తప్పు నాఁడు నాకేమియుఁగాఁడు. ఆపుత్రుఁడే పాకసింహాసనమునఁ గూర్చుండి అన్యాయమను రాజదండము గ్రహించి పృథ్విని దుర్నీతితో పరిపాలించు నాఁడు నాకేమియుఁగాఁడు. ఆపుత్రుఁడే రాజ్యమున అశాంతియు, అరాజకత్వమును, నిరంకుశతయు, అన్యాయమును వ్యాపింపఁజేయు నాఁడు అయ్యా! మీకు నేనేమని చెప్పుదును—అగ్నిహత్య చేసికొనవలె ననిపించును. బాల్యమునందే విషముపెట్టి వీని నెందుకు చంపితిని కాదాయని విచారముకల్గును. అయ్యా! నేను దుర్యోధనుని తల్లినే. మీరు దుర్యోధనుని పక్షము విడువుఁడని ప్రార్థించుచున్నాను.

శ్రీకృష్ణ— కాని గాంధారీ! నేనాతని యన్నము తినితిని.

గాంధా... ఇంతసమ్రాటా! ఈసామ్రాజ్యము దుర్యోధనునిది కాదు. దుర్యోధనుని తండ్రిది కాదు. ఈసామ్రాజ్యము శ్రీకృష్ణునిది—దుర్యోధనుని యన్నము మీరు తినితిరా? కాదు దుర్యోధనుఁడే నీటిదనుక మీదయచే లభ్యమగు అన్నము తినుచున్నాఁడు—పోనిండు. మీమాటయే నిజమగుచో అన్నదాత హత్యచేయుట కాదేశించిన మీరు చేసెదరా?

శ్రీకృష్ణ— ఇది హత్యయా!

గాంధా... అవును. ఇది హత్య. ఇది ఒకహత్యయే కాదు. సహస్ర హత్యల సముదాయము. యుద్ధమును మీరు పెట్టినచో మాతృమున హత్య భ్రాతృహత్య కాదా? మహారాజా! పాండుపుత్రులు శతసోదరు అయిదుగురు మాత్రముండగా మహాంధుఁడగు

దుర్యోధనుఁడు యుద్ధముచేయుటకై సూదిమొనయంత భూమియు నొసంగననియె. అధర్మపూర్ణమగు స్వేచ్ఛాచారమును ధర్మవి ధులగు భీష్ములు తమబాహుబలముచే ప్రచారము చేయుచు న్నారు.

భీష్మ— గాంధారీ! ఇది అన్యాయమని యెఱుఁగుదును. కాని ఆపత్స మయమున నేను రాజపక్షమును విడువఁ జాలను. భీష్ముఁడు తనజీవితములో కృతఘ్నుడు కాఁజాలఁడు.

గాంధా... కుంతీ! ఇది అరణ్యరోదనము. భీష్మదేవుఁడెంతయు రాజ భక్తుఁడు. కర్తవ్యమునకై తల్లి కొడుకును విడువఁగలదు. కాని భీష్మదేవుఁడు రాజును విడువఁజాలఁడు. రమ్ము సోదరీ! (వెళ్ళబోవుదు.)

భీష్మ... ఆగుడు.

(ఇద్దఱును ఆగుదురు.)

భీష్మ— వద్దు. వెళ్ళుఁడు.

(గాంధారియు కుంతియు వెళ్ళుదురు. భీష్ముఁడచ్చటనే తిరుగుచుండును.)

భీష్మ... అగుచో నింకనదియే యగుగాక—ఆత్మహత్యచేయుట పా పము. అయినను నేనా పాపము చేసెదను. అధర్మకాలమున ధర్మరాజ్యమును స్థాపించుటకు నేను నరకమునకు పోదును. ని జముగ నేను అధర్మపక్షమున నున్నాను. కానిరాజభక్తిని, కృతజ్ఞతను విడువఁజాలను. చాలసంకటముగ నున్నది! నేను స్వచ్ఛంద మరణుఁడనగుట కూడ అన్యాయము. అయితే యి వ్విధమున తనమృత్యువును పిలుచుకొనుట ఆత్మహత్య కాదా అది యేయగుఁగాక—ఎవ్వరువారు? ఆఛాయారూపి యెవరు!

ఛాయామూర్తి— ప్రతిహింస

భీష్మ... ప్రతిహింసయా!

ఛాయా— భీష్మా! శివుని వత్తుకుచే నాప్రతిహింస పూర్తియగును

భీష్మ— ఎట్లు? ఎవ్వతెవు నీవు! నామృత్యుసమాచారమును చె

ష్యము. చేశ్వాము.

భామా... రేపు మరల కురుక్షేత్రపు మైదానమున నన్ను చూచెదవు
(అదృశ్యమగును)

భీష్మ— మూర్తి అంధకారమున లీనమయినది. ఆశ్చర్యము! మంచిది. ఇంక శంకలేదు.

(కౌరవుల ప్రవేశము.)

దుర్యో... పితామహా!

భీష్మ— (ఉలికిపడి) ఎవ్వరు? కౌరవా! ఏమి సమాచారము?

దుర్యో... పితామహా! నీపరాక్రమము నిర్వక్రము. పాండవులు రణభూమి విడిచి పాఱిపోవుచున్నారు. అదుగో వారిపలాయనధ్వని వినంబడుచున్నది.

భీష్మ— అబ్బాయీ! అది పలాయన ధ్వనికాదు అది పాండవుల ఉల్లాసపూర్ణమగు ఉత్సవకోలాహలము.

దుశ్శా.... ఉత్సవ కోలాహలమా!

భీష్మ— అది పదవనాడు భీష్ముఁడు యుద్ధమునఁ గూలుటను సూచింపుచున్నది.

దుర్యో... యుద్ధమున భీష్ముఁడు గూలుటయా!

భీష్మ— దుర్యోధనా! నేఁడు తుదిసారి చెప్పుచున్నాను. యుద్ధము నిలిపి వేయుము. ఇఁకను సమయమున్నది. లేనిచో ఈయుద్ధమున కౌరవకులము నిర్మూలమగుట తప్పదు.

శకుని... భీష్ముని మాట యెప్పుడును అసత్యముకాదు.

దుశ్శా... మామా!

శకుని— విజయలక్ష్మి యెంతయు చంచల.

భీష్మ... అబ్బాయీ! తుదిసారి చెప్పుచున్నాను. యుద్ధమాపివేయుము.

దుర్యో— ఎన్నటికిని కాదు. పితామహా! ప్రాణములిచ్చెదముగాని కౌరవుల మర్యాదను పోనీయను.

భీష్మ... దైవేచ్ఛయిటులున్నది. మనుష్యమాత్రుఁడనగు నేనేమిచేయఁగలను! నేను భవిష్యత్తును జూచుచున్నాను. నేఁడే కురుక్షేత్ర

ముచే కప్పఁబడును.

కృష్ణ...జాగ్రత్త! మానవా! మీమానవజాతి సీమబద్ధము. ఈశ్వరుఁడు అసీముడు ఉభయులధర్మము భిన్నమైనది. మానవా! నేను విశ్వములో మనుష్యపతంగకీటాదులహత్యల నెన్ని చేయుచున్నానో నీవేమి యెఱుఁగుదువు? మేకమనుష్యుల కాహారము. కప్ప పామునకు భోజనము. పురుగులు బల్లికిభక్ష్యములు జీవమే జీవమునకు జీవనము. ఈబ్రహ్మాండములో ఆత్మరక్షణకై నిత్యము ఘోర సంగ్రామము జరుగుచున్నది. ఇదియే ఈశ్వరుని పని.

వ్యాస....ఎందుకు?

కృష్ణ....జాగ్రత్త! ఆమహోద్దేశ్యము మనుష్యునకవేద్యము.

వ్యాస—మనుష్యుఁడు దానికిబాహ్యుఁడా?

కృష్ణ...ఎప్పటికినికాదు వ్యాసా! ఈమహాసంగ్రామములో మనుష్యుడొక్కఁడే స్వార్థత్యాగము చేయుటకు సమర్థుఁడు వానికి వలపు, స్వార్థపరిహారము కలదు. బాహ్యము బాహ్యముతో యుద్ధముచేయుచుండును. ఇదిగాక అంతరంగమున నేను మఱియొకయుద్ధమును గల్పించితిని, అది తనప్రవృత్తితో తనప్రవృత్తియే యుద్ధముసేయుట. బ్రహ్మాండములో సర్వము నేనే. దాని సారాంశము మనుష్యుఁడు. పాలలోని నెయ్యి మనుష్యుఁడు. ఈవృక్షముయొక్క కోమల పుష్పము మనుష్యుఁడు. వ్యాసా ఈసృష్టినాదే. మనుష్యుఁడు యథార్థముగ మనుష్యుఁడగుచో వాఁడు ఈశ్వరునికన్న గొప్పవాఁడు కాఁజాలును

వ్యాస—ఇదియెట్లు నారాయణా! ఈశ్వరునికన్న మనుష్యుడు గొప్పవాఁడు కాఁజాలునా!!!

కృష్ణ...తప్పకగల్గును. అయితే ఆమనుష్యుఁడు యథార్థమనుష్యుడు కావలయును.

వ్యాస—ఇదియేమి శ్రీకృష్ణా! నీకన్నులలో నశ్రుజలములు, పెదవులపై చిఱునవ్వును!

నాకన్నుల నీరుగమ్ముచున్నది. భక్తా! పురుషోత్తమా! పుణ్యశ్లోకా! మహాభాగా! వీరవరా! శౌరీ! ఆదర్శత్యాగీ! నిన్ను పాపము స్పృశించునా? దానికంత సాహసమా? చూడుము ఆపాపము నీమహిమచే నీపాదముల క్రిందపడి కరిగి పోవుచున్నది.

పంచమదృశ్యము.

స్థానము— యుద్ధరంగము. సమయము. ప్రదోషకాలము

(కృష్ణార్జునులును శిఖండియు ప్రవేశించెదరు.)

కృష్ణుడు....అర్జునా! యేమి చూచుచుంటివి? సమర భూమియందు విస్మయముచే స్తంభితుడ వైతివేల? రథమధిష్ఠింపుము, యుద్ధముచేయుము

అర్జున....కృష్ణా! ఎట్టిఆశ్చర్యము! ఇటుచూడుము.

కృష్ణ. ఏమి అర్జునా!

అర్జు—ఇట్టి యుద్ధమును. నీవెప్పుడేని చూచితివా వాసుదేవా? అదుగో చూడుము భీష్మ కార్ముక నిర్ముక్తంబులగు బాణంబులు ప్రళయ మేఘంబుల పగిదిసూర్యకిరణంబులఁ గప్పివేసినవి. ఇదుగో చూడుము! మెరుపువలె కత్తి మెరయుచున్నది. ఒక్కభీష్ముడు నూర్గురు భీష్ములవలె యుద్ధము చేయుచు శత్రుహృదయముల వజ్రములవంటి బాణములు నాటుచున్నాఁడు. వేలకొలఁది యోద్ధలొక్కుమ్మడి ఆయనను గవిసియు నిమేషమాత్రమున నిహతులై నేలగూలుచున్నారు అవిగో సహస్రభేరీ భాంకారములునురణకోలాహలములును, ఆర్తనాదములును దిక్కులు పిక్కటిలఁ జేయుచున్నవి. హాయ హేషలును, కరిబృంహితములను జీల్చుకొనుచు భీష్ముని ధనుష్టంకారము మాఱు మ్రోగుచున్నది. భీష్ముఁడిట్టి యుద్ధము చేయుటను నేనెప్పుడును చూడలేదు

కృష్ణ....అర్జునా! నిజముగా నిది చాల వింతగానున్నది.

అర్జు...అదుగో చూడుము. పాండవసేన పాఱిపోవుచున్నది. మేఘము వెంట పవను డట్లు దాని వెనుక భీష్ముఁడొక్కరుఁడును తన

యారదమును పరుగెత్తించుచున్నాఁడు. ఉత్సాహముచే
నాయన వక్షము రెట్టింపు పెరిగినది. ధనువును గట్టిగా
పిడికిట బిగియఁబట్టి పాదముల బాగుగా మోపియున్నాఁడు వృద్ధశ
రీరమున చెమ్మటవడిగా కారుచున్నది. పెదవులను కరుచు
చున్నాఁడు. సాక్షాత్తుమృత్యుస్వరూప మాయనయందు కనుప
ట్టుచున్నది. నేత్రములయందు ప్రళయజ్వాల వెడలుచున్నది.
ఈయన వృద్ధ భీష్ముఁడా లేక వజ్రపాణి యగు ఇంద్రుఁడా? పితా
మహా! ధన్యుఁడవు ఏమి యుద్ధము! ఏమియుల్లాసము! ఈనాటి
భీష్ముఁడు పూర్వపు భీష్మునికన్న విక్రమమున మించినవాఁడు.

తెరలో—పాఱిపొండు. పాఱిపొండు.

(ధనుర్బాణములు ధరించి యుధిష్ఠిరుఁడు ప్రవేశించును.)

యుధి—అర్జునా! నీవిచట నిలఁబడి యుంటివా!

కృష్ణ....ఏమియు ననకుము అర్జునుఁడు యుద్ధదృశ్యమును చాల బాగు
గఁ జూచుచున్నాఁడు.

యుధి....అర్జునా! అర్జునా!

అర్జు....(ఉలికిపడి) అన్నా!

యుధి—ఇచ్చట దేనికి నిలఁబడితివి?

అర్జు....ఇంచుక విశ్రమించుటకు.

యుధి...ఇచ్చట పాండవసేనా సంహార మగుచున్నది.

తెరలో...పారిపొండు. పారిపొండు.

యుధి—ఆయార్తనాదము వినుము అటుచూడుము. భీష్మ పితామ
హుఁడు రథచక్రములు ధ్వనిచేయ శత్రుహృదయముల గజగజవ
ణికింపుచు విజయోల్లాసముచే పిడుగువలె నీదిక్కునకే వచ్చుచు
న్నాఁడు. అర్జునా! యుద్ధమునకు సాగుము.

అర్జు...ఇదిగో యుద్ధమునకు వెళ్ళుచున్నాను. ఏమియుభయములేదు

కృష్ణ....అర్జునా! కనులు తెరచితివా!

అర్జు...నేడిక భీష్మార్జునుల మహాసమరమున ప్రళయము రాను
న్నది. సారథీ! రథమును నడుపుము.

కృష్ణ...శిఖండీ! నీవు అర్జునునికి ముందుండుము.

దృశ్య పరివర్తనము.

స్థానము—యుద్ధభూమిలో నొక భాగము.

(భీష్ముఁడు యుద్ధవేషమున నుండును.)

భీష్మ...ఇది శిఖండి బాణములు గావు. నాహృదయమున వజ్రము లువలె నాటుకొనునివి అర్జుని బాణములు. అర్జునా! నీవు వేయఁజాలిన బాణములు వేయుము. నేను నాఁడొమ్ము తెఱచి యుంచితిని. నేఁడంతయు సమాప్తమగును—సారథీ! రథమును యుద్ధమధ్యమునకు గొంపొమ్ము. భీష్ముఁడండటి సమత్వమున నే యుద్ధభూమిని వ్రాలును. ప్రపంచమంతయు చూచుఁగాక.

—o—

సప్తదృశ్యము.

స్థానము. కౌరవుల యంతఃపురము. సమయము, సంధ్యాకాలము

(అంబికాఅంబాలికలు మాటలాడుచు నుందురు.)

అంబి—పదిరోజులనుండి నిరంతరాయముగ సాంపరాయము జరుగు చున్నను విజయలక్ష్మి మౌనమువహించి కూర్చున్నది.

అంబా...నిద్రపోవు చున్నటులున్నది.

అంబి....కలగనుచున్నది

అంబా...గుఱ్ఱుకొట్టుచున్నది.

అంబి...భీష్ముఁడు యుద్ధము చేయుచున్నాఁడా!

అంబా—చేయక మరియేమి చేయుచున్నాఁడు?

అంబి...పది దినములనుండి ఎడతెంపులేక యుద్ధముచేయుచున్నాడా?

అంబా...ఆఁ చేయుచున్నాఁడు.

అంబి—ఈ ముసలాయన అమరుఁడగుట మొటింగి వీరు ఆయనచే చాలపని చేయించుచున్నారు.

అంబా—అమరుఁడెట్లు! భీష్ముఁడమరుఁడెట్లు?
అంబి ..అమరుఁడన్న మాటయే.
అంబా....అమరుఁడా? లేక స్వచ్ఛందమరణుఁడా?
అంబి—ఎట్లయిన నొకకే బుద్ధిపూర్వకముగ ఎవ్వఁడు తనకు చావుకో
రును?
అంబా. .నిజము అక్కా! బుద్ధిపూర్వకముగ ఈమనోహర ప్రపంచ
మును ఎవ్వఁడు విడువఁగోరును?
(వ్యాకుల భావముతో వెంట్రుకలు విరియఁబోసికొని గాంధారి ప్రవే
శించును.)
గాంధారి....వింటిరా అమ్మా?
అంబికాంబాలికలు.. ఏమి! అమ్మాయీ!
గాంధా—ఈదారుణ సంగ్రామమున నేఁడు భీష్ముఁడు పడిపోయెను
(అంబికాంబాలికలు శిలా ప్రతిమలవలె నిలఁబడుదురు)
గాంధా.. ఏమమ్మా! మెదలక శిలాప్రతిమలువలె నిలబడినారు.నాకు
చూచుచుంటిరేమి? ఏడ్వరేమి? ఏడ్వుడు— నేనును మీతో
ఏడ్చెదను. నాకు ఏడ్పువచ్చుటలేదు. ఎవ్వరోనాగొంతు పిసి
కినట్టులున్నది. ఏడ్వుడమ్మా
అంబి—గాంధారీ!
గాంధా—ఏమి! ఆగితివేమి! చెప్పుము! ఏడ్వుము. ఏమి! మరలనేడ్వ
వేమి! (అంబాలికతో) ఏమి! పెదవులు చప్పరించుచుంటివి.
ఏమి చెప్పుచుంటివి? బిగ్గరగా! ఇంకబిగ్గరగా! ఈప్రళయపు తు
పానులో నాకేమియు వినిపించుటలేదు. ఇంకను బిగ్గరగా.
అంబా...భీష్ముడు పడిపోయెనా? పృథ్విపై భీష్ముఁడులేడా?
గాంధా....ఉన్నాడు—యుద్ధభూమిని శరశయ్యపైఁబడి ఉత్తరాయ
ణము నిరీక్షించుచున్నాఁడు. ఇంతదనుక మృత్యువాయనను
స్పృశించుటకు సాహసించలేదు దూరముగ నిలబడి యున్నది.
కాని తర్వాతయేమియగును?
అంబా....తర్వాత ఏమియగును?

గాంధా... తెలియదు. భీష్ముని మరణానంతర మేమి కానున్నదో తెలియదు. ఈ ఆకాశమిటులే నీలముగ నుండునా? మనుష్యులు సంచరించుచు సంభాషించుచు నుందురా? ఇంక మనము బ్రదికి యుందుమా?

అంబి — ఏమిచెల్లెలా!

అంబా — ఏమిఅక్కా!

గాంధా — దేవ! నీవీ సుదీర్ఘశుష్క శూన్యజీవితము నితరుల కొఱకే ధరించితివి. నేడుచచ్చినదియు నితరుల కొఱకే. ఇంత మహోత్కృష్టమగు జీవితము ఇంతమమకారము, ఇంతశక్తి అన్నియు నితరులకొఱకే! ఇంక నీకొఱకు అక్షయకీర్తి యొక్కటియే.

అంబి — ఇదియేమి? ఈదుఃఖ భారముచే కృంగిపోవు చున్నటులను మట్టిలోకలిసి పోవుచున్నటులును అవుచుంటిని — రాజర్షి శ్రేష్ఠుడెచ్చటకు పోయినాడు? వేరి ప్రభావముచే దుర్భర పతి వియోగ దుఃఖమును నవ్వుచు సహించితినో ముసలితనములో, ఇంతవఱకు నీవిధమున నుంటినో ఆ సౌహార్ద్రము, ఆదీప్తి, అంతఃకరణమందలి ఆ అనంతయౌవనము ఎచ్చటకుపోయెను! సోదరీ!

అంబా... ఎప్పుడును నేను ఏడ్చియుండలేదు. గనుకనే నిలిచియున్న ఆదుఃఖప్రవాహము నేడు సందుపొంది యుప్పొంగుచున్నది. నాహృదయమును చూర్ణము చేసికొని కొట్టుకొనిపోవుచున్నది అక్కా!

అంబి — ఏడ్వుము. బిగ్గరగ ఏడ్వుము. దుఃఖము కన్నీరుగమాఱి కొట్టుకొని పోవునుగాక. మనరోదనధ్వని పర్వతత్రి వ్యాపించుగాక.

గాంధా.... ఎవరువారు?

(వృద్ధారూపమున సత్యవతి ప్రవేశించుచు.)

సత్య... ఓసీ! మీరింకను బ్రతికియున్నారా?

గాంధా — ఇదుగో సత్యవతియు వచ్చినది. ఇదియేమి! క్షణములో నీమె జరాక్రాంత యయ్యెను. ఆ అనంతయౌవన—

సత్య—ఎచ్చట! ఎవ్వరును లేరు!
అంబి—మేమిచ్చట నుంటిమమ్మా!
సత్య....అంబాలికా!
అంబా—ఆఁ నేను ఉన్నాను,
సత్య—ఎచ్చట? నాకు కనుపించుట లేదు.
గాంధా....ఇదియేమి! గుడ్డిదికూడనయ్యెనా!
సత్య—అంబికా! అంబాలికా! ఎచ్చట మీరిద్దఱు?
ఇద్దఱు...మేమిచ్చటనే యుంటిమమ్మా!

సత్య...ఆఁ అమ్మాయని పిలువుఁడు అమ్మా యని పిలువుఁడు. (రొమ్ముపై చేయిపెట్టుకొని) ఇచ్చటనే ఇచ్చటనే పిలువుఁడు అమ్మాయని పిలువుడు. నాడు అతఁడు నన్నట్లే పిలిచెను. ఒకరోజున నన్నతఁడు అమ్మాయని పిలిచెను. తర్వాత—
అంబి...(గాంధారితో) అమ్మాయీ! అమ్మకు ధైర్యము చెప్పి ఓదార్చుము.
గాంధా—అందఱ దశయు నొక్కటే. ఎవ్వరెవ్వని నోదార్చెదరు! ఎవ్వరెవ్వనికి ధైర్యముచెప్పెదరు!

సత్య—రండు బిడ్డలారా! నాఒడిలోనికి రండు. నన్ను కౌగిలించుకొనుఁడు. మీరెచ్చటనున్నారో నాకుకనిపించుటలేదు కౌగిలించుకొనుము. (ఏడ్చి) కౌగిలించుకొనుడు బిడ్డలారా! మిమ్ము కౌగిలించుకొని నిద్రపోయెదను (ఇద్దఱును కౌగిలించుకొని) ఏది! చల్లదనములేదు. మండిపోవుచున్నాను. మండిపోవుచున్నాను. అమ్మా!
గాంధా—అమ్మా!
సత్య...ఎవ్వరు? గాంధారీ! నీవింకను బ్రదికియుంటివా? మంచిది. రమ్ము. మనమందఱము కలిసి బిగ్గరగ ఏడ్చెదము. ఏకస్వరములో నేడ్చెదము.

గీతము.

అతఁడె నా నిఖిలప్రపంచంబతఁడె నా హృదయంబునున్
అతఁడె నాకనుదోయి జ్యోత్స్నయునతఁడె నాహాస్యంబునున్
అతఁడె మామక హృదయజ్వాలయు నతఁడెనాగళహారమున్
అతఁడె నాదు విచిత్రచంద్రిక అతఁడె గాఢాంధకారమున్
అతఁడె నాకష్టంపు చావును అతఁడె నా సుఖగానమున్
అతఁడె రాతిరి తెల్లవాఱట యతఁడె నా యవసానమున్
అతఁడె నా యిహలోక జీవిత మతఁడె పరమహాకారియున్
అతఁడె హాహాకారమును మఱి యతఁడ నాజయభేరియున్

సత్య...కుమారా! ప్రాణాధికా! (గాంధారిని కౌఁగిలించుకొనిమూ ర్ఛపోవును.

అంబికాంబాలికలు—అమ్మా! అమ్మా!

గాంధారి... వీణాతంత్రి తెగిపోయినది—చనిపోయినది

అంబికాంబాలికలు—చనిపోయినదా?

గాంధా...అవును. చనిపోయినది.

(అంబికాంబాలిక లొండొరులవంక చూచుకొందురు.)

స ప్త మ దృ శ్య ము.

స్థానము— యుద్ధభూమి. సమయము— ప్రాతఃకాలము

(అర్జునుఁడును శిఖండియు వెళ్ళుచుందురు.)

శిఖండి—అర్జునా! యుద్ధములో భీష్ముఁడు పడిపోయెను, ఇంకనీవు చింత వహించెద వేల? మోహగ్రస్తునివలె తడఁబడుచు నడ చెద వేల?

అర్జు....శిఖండీ! నాహృదయముచాలదుఃఖమగుచున్నది ,,అర్జునా! యేమిచేసితివి? ఏరొమ్ముపై నీవు నిద్రించువాఁడవో దానినే వజ్రము వంటి బాణముతో నెట్లుగొట్టితివి? ,, అనుఆవిటువు పలుకులు ఇంకను నా చెవులందు ప్రతిధ్వనించుచున్నవి. పితా మహుఁడు —వృద్ధపితామహుఁడు—మనుమఁడు తన పెదద తొడఁదను కలికి ములుకులు నాటుటఁ జూచి అతివిచార

ముతో అతి సంక్షోభముతో విల్లమ్ములు క్రిందనుంచి తనతో మ్మును ముందుకు సాచెను. అనయయమున యుద్ధములో నేను ఉన్మత్తునివలె నగుటచే ఈమాట నాలోచింపలేకపోతిని అర్జునుని బాణములచే నిరాయుధుఁడగు భీష్మునివధ జరిగినది!

శిఖండి...వీరవరా! ఈమాట యెవ్వరనిరి? భీష్మపతనమునకు నా బాణములే కారణములు.

అర్జు....శిఖండీ! క్రింద బాగుగ త్రవ్వబడినపుడు పర్వతము వ్రేలితో నెట్టిన క్రిందపడును.

శిఖండి....నీయీ చిత్తక్షోభము వ్యర్థము. కానున్నది అయినది.

అర్జు...నీవుచూడలేదు. నేఁడు భీష్ముడెట్లు పడెననుకొంటివి? ప్రచండ మధ్యాహ్నమార్తాండుఁ డాకసము నుండి పడినట్లు పడెను. ప్రపంచమంతయు కంపించెను. వెంటనే ఆకాశమున ప్రళయాంధకారము గ్రమ్మెను. నాకవాసులహాహాకారము నాకు స్పష్టముగ వినఁబడెను. మఱియు—(గద్గదస్వరముతో) పద, పితామహునియొద్దకు పోదము.

శిఖండి...(పోవుచుపోవుచు) అర్జునా! భీష్మపతనముచే నాహృదయమున నేఁడీ యుల్లాసమేల వెల్లివిఱియుచున్నది? ఎవరో నా చెవులలో నేఁడు నీప్రతి హింస తీరినది అని చెప్పుచున్నటులున్నది. ఇదియేమి అర్జునా?

అర్జు—ఇదియేమి శిఖండీ!

శిఖండి....నేను రాను. నీవుపొమ్ము అర్జునా!

అర్జు—ఏమి వీరవరా?

శిఖండి...నేను రాఁజాలను. నీవుపొమ్ము అర్జునా!

(ఇద్దరును ఇరుప్రక్కలనుండి పోవుదురు.)

—o—

అష్టమ దృశ్యము.

స్థానము—కురుక్షేత్రము. సమయము— సంధ్యాకాలము

(భీష్ముఁడు శరశయ్యపై పరుండియుండును. విదుర ద్రోణకృపాచార్యులును కౌరవ పాండవులునుఎదుట నిలచియుందురు.)

ద్రోణ...పాండవులారా! కౌరవులారా!పుత్రులారా నేఁడు పరీకాండమగు సంహారకాండ మారంభమైనది. సమరమున భీష్ముఁడు పడిపోయెను. కాల కరాల కృష్ణపటమున రుధిరాక్షరములతో తొలు దొలుత భీష్ముని నామము వ్రాయును. ఈజాబితా త్వరలోనే పూర్తియగును.

విదుర...ఏమిచింత లేదు. ఈ కాల సంగ్రామమున కౌరవపక్షము వారెవ్వరును బ్రతుకఁబోరు.

కృష్ణ—భీష్మపతనము నేఁడు కాఁబోవు యుద్ధపరిణామమును సూచించినది.

యుధి...పితామహా! చాలబాధగ నున్నదా?

భీష్మ....ఏమియు లేదు— దుర్యోధనా!

దుర్యో—పితామహా!

భీష్మ—తల క్రిందకు వ్రేలాడుచున్నది. దిండు పెట్టుము

(దుర్యోధనుఁడొక మెత్తని దిండును తలక్రింద పెట్టును)

భీష్మ....(దాని నవతలికి త్రోసి) భీష్మున కీదిండా! అర్జునా! అర్జునా!

(అర్జునుఁడు తన యమ్ముల పొదిని భీష్ముని తలక్రిఁద పెట్టును.)

భీష్మ....అర్జునా! భీష్మహృదయము నీవే యెఱుఁగుదువు! ఏమి అర్జునా!

అర్జు...(కంట నీరుపెట్టుకొని) పితామహా! క్షమింపుము నాతల తిరిగిపోవుచున్నది. కన్నులయందు చీఁకటి గ్రమ్ముచున్నది.

భీష్మ....కాదు కాదు, కుమారా! నీవు ధనంజయుఁడవు నేనుచేయజాలని దానిని నీవు చేసితివి— నీవు కర్తవ్యము నెఱవేర్చితివి దుర్యోధనా! జలము—

దుర్యో—(స్వర్ణకలశముతో నీరు తెచ్చి) పితామహా! జలము త్రాగుము.

భీష్మ....ఈజలమా!—అర్జునా! నీవు జలమిమ్ము.

(అర్జునుఁడు గాండీవమున బాణము సంధించి భూమిపై గొట్టగా పాతాళగంగ ఊర్ధ్వధారగా వచ్చి భీష్మునినోటఁబడును.)

భీష్మ...కుమారా! తృప్తిఅయినది.

(ఉద్భ్రాంతభావముతో గాంధారియు ఆమె వెంట కుంతియు ప్రవేశించెదరు.)

గాంధా...నాయనా! నాయనా! (కాళ్ళపైఁబడును.) భీష్మదేవా! ఎచ్చటకు పోయెదవు?—ఈ ప్రపంచమును దరిద్రముచేసి ఎచ్చటకుపోయెదవు? దీనమగు ఈమానవ లోకమున అంధకారముగిప్పి ఎచ్చటకుపోయెదవు? నాయనా! వెళ్లవద్దు మానవగౌరవమార్తాండా! కౌరవకల్యాణా! నాపుత్రులు నీశరణుచొచ్చిరి వారీ విపత్తి సాగరమున సంకటములో నీమీాదనే ఆశపెట్టుకొని యున్నారు. వారిని ఒంటరులుగ జేసి యెచ్చటకు పోదువుదేవా?

భీష్మ...అమ్మాయీ! గాంధారీ! ధైర్యము వహింపుము నీవిట్లధైర్యము పూనుటసరిగాదు. నీకు నూర్గురుపుత్రులున్నారు.

గాంధా...ఈ నూర్గురు పుత్రులును శోకము పెంచువారలే. నాయనా! నీవు మొదటనుండియు కౌరవులకు సహాయకుండవు. వెళ్ళవద్దు. లెమ్ము. ధనుర్బాణములు ధరింపుము కౌరవవిపక్షులను భస్మము చేయుము.

భీష్మ....శోకింపకుము. ధర్మమునకు జయము కలిగినది. గాంధారీ! సంతోషింపుము.

గాంధా...నీవు చెప్పినది సత్యము. నాయనా! ధర్మమునకు జయమయినది. ఏమియు చింతలేదు. విజయమయినది. ఏమియుచింతలేదు. విజయవాద్యముల వాయింపుము. ద్రోణుని బలియాయెను. కర్ణుని బలియాయెను దుర్యోధనుని బలియాయెను. కాని ధర్మమే జయించును. నాయనా! ఏమియు దుఃఖములేదు.

(గంగా ప్రవేశము.)

గంగ...నాయనా! దేవవ్రతా! ఎచ్చటనుంటివి. వత్సా! దేవవ్రతా

భీష్మ—పూర్వపరిచితమగు ప్రియస్వరముతో బాల్యమున మాయమ్మ పిలుచుపేరుతో నన్ను పిలుచునదెవరు?

గంగ—నేను— ఆ నీతల్లినే కుమారా!

భీష్మ—పాదములకు నమస్కారము. పాండవులారా! కౌరవులారా! నమస్కరింపుడు, (అందఱు నమస్కరించెదరు.)

గంగ—ఈ అన్యాయయుద్ధమున నాపుత్రుని బాణములతో గొట్టినదెవరు?

కుంతి—అన్యాయయుద్ధమునఁగాదు. న్యాయయుద్ధముననే పితామహుఁడు పడిపోయెను

గంగ—న్యాయయుద్ధమున నాపుత్రుని వధింపఁజాలినవాఁడు నేటిదనుక మూఁడులోకములందును పుట్టలేదు. న్యాయయుద్ధమున జంపఁబడుపుత్రుల నేనుగర్భమున మోయలేదు. నాపుత్రుని వధించినవాఁడెవఁడు! చెప్పుఁడు!

అర్జు—(ముందుకుబోయి) ఆనరాధముఁడ నేనే యమ్మా!

గంగ-నీవా? క్షుద్రుఁడవగు నీవు న్యాయయుద్ధమున భీష్ముని వధించితివా! ఇది యసంభవము— ఇదుగో శాపమొసఁగుచున్నాను అన్యాయ యుద్ధమున నాపుత్రుని హృదయమున బాణము నాటినవాఁడును ఆత్మ పుత్రశోకముచే గుందుగాక.

భీష్మ—ఇదియేమి, ఇట్లుచేసితివి.— అమ్మా జాహ్నవీ! నీశాపము నుపసంహరించుకొనుము.

అర్జు...వద్దు వద్దు పితామహా! అమ్మా! జాహ్నవీ! శాపమిమ్ము. నీవు కోరినంత, నీవలన నగునంత శాపమిమ్ము. పుత్రశోక మతితుచ్ఛము. అమ్మా! నేను భీష్ముని వధించితినను దుఃఖము నూరు పుత్రశోకములతో సమానముగ నాహృదయమును పీడించుచున్నది. శాపమిమ్ము. నీచేత నగునంత దుఃఖము నిమ్ము. ఈ మహాదుఃఖమను అగ్నికుండమున నేను భస్మ

దుర్యోధన— పితామహా! (మాటరాదు)

భీష్మ...కుమారా! అర్జునా! ధైర్యము వహింపుము. నన్నెవ్వరును చంపలేదు. మృత్యువు నావశముననుండును— అమ్మా! పోవుటకనుజ్ఞ యీయుము.

గంగ....పొమ్ము పురుషసింహమా! నీలోకమునకు పొమ్ము, వత్సా! దేవవ్రతా! ప్రాణాధికా! నీవు దేవతవు. నీవు భూతలమున దేవతలువలె అనాసక్తము, నిష్కళంకమును, దుర్జయమును, ఉజ్జ్వలమునగు జీవితము గడపితివి. పొమ్ము. పుత్రా! నాపాదరజమును మస్తకమునఁ దాల్చి ఈ శుభయాత్ర చేయుము. (ప్రస్థానము.)

భీష్మ...కౌరవ పాండవులారా! రాత్రివచ్చినది. చీఁకటిపడుచున్నది. మీమీ శిబిరములకు పొండు, ఈబహిరంగపుయుద్ధరంగమున శరశయ్యపై పరుండి నేనొంటరిగా మేలుకొందును. శిబిరములకు పొండు అమ్మాయీ! గాంధారీ! కౌరవపాండవులారా! పొండు.

(భీష్ముని యొద్దనుండి అందఱును పోదురు. చీఁకటిదట్టమగును.)

భీష్మ—ఓకరుణామయా! నేఁడు నాకుదర్శనమిమ్ము. జగద్గురూ! శ్రీకృష్ణా నీవే పాపుల కంతిమ సమయమున నాధారమవు. నేనుపాపాత్ముఁడను. నరాధముఁడను. దర్శనమిమ్ము. ఈజీవనమరణముల సంధిస్థలమున ఈ సంకటమున వచ్చి దర్శనమిమ్ము స్వామీ! నాకు ఎదుట దిగంత వ్యాప్తమగు నిస్సీమ మహాసముద్రము గనిపించుచున్నది. దాని గంభీర గర్జనము వినిపించుచున్నది. దయామయా! హరీ! దర్శనమిమ్ము.

(శ్రీకృష్ణుఁడు ప్రత్యక్షమగును.)

కృష్ణ—ఇదుగో వచ్చితిని దేవవ్రతా! ఏమియు భయములేదు.

భీష్మ....దయామయా! హరీ! అంతిమ మార్గమును చూపించుము. నీపాదనౌకను సహాయముగనిమ్ము.

కృష్ణ—ఓ త్యాగీ! సన్యాసీ! భీష్మా! యోగీ! ధర్మవీరా! అదుగో చూడుము. గగనచుంబితమగు కాలశిఖరమున ప్రకాశ పూర్ణమగు ధర్మమందిరము విరాజిలుచున్నది. అదుగో ధూపపరిమళము వచ్చుచున్నది. అదుగో వినుము శంఖము మ్రోగుచున్నది. త్యాగీ! వీరవరా! పొమ్ము. ఏమియు చింత లేదు. ఒద్దన నావసిద్ధముగ నున్నది. దానిపై నెక్కి ఆత్మీయపుణ్య ధ్రువజ్యోతిః ప్రకాశమానమగు మార్గమునఁబొమ్ము నీవు ధన్యుడవు. నీ అక్షయకీర్తి ప్రపంచమున సర్వదా భక్తిపూర్వముగ గానము చేయఁబడును.

(తెర వాలును.)

సమాప్తము.

—o—

శుద్ధపత్రిక,

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
75	18	వన్సుయ	వయస్సు
88	14	అ	అది
102	27	అభిక్ష	అభిక్ష
106	22	శున్నదో	చున్నదో
116	6	గూఢ్వర	గూఢస్వర
123	10	మనుగలిసెయు	మయుగలిసెను
127	11	ఇటింకి	ఇంటికి
135	14	యిమయ	మయియగు
147	11	నిశ్చితు	నిశ్చేష్టితు
167	15	ప్పివేసి	గప్పివేసి

ఆంధ్ర గ్రంథ రత్నాకర ప్రచురణములు.

—o—

1. దుర్గాదాసు (నాటకము.) రు 1—4—0
2. మేవాడుపతనము ,, 1—4—0
3. చంద్రగుప్త ,, 1—0—0
4. రాణాప్రతాపసింహ ,, 1—4—0
5. భీష్మ ,, 1—4—0
6 కాళిదాసభవభూతులు (నాటకవిమర్శనము.) 1—0—0
7. సాత్రాజితీపరిణయము (ప్రబంధము) 0—12—0

అచ్చులోనున్న గ్రంథములు.

1. గులిస్తాను (చక్కనినీతికథలు) రు 1—0—0
2 సొరాబురుస్తుము. (నాటకము) 0—12—0
3. షాజహాను ,, 1—0—0
4 సంఘసంస్కారసమస్య 0—4—0
5. శివానందలహరి } (సంస్కృతశ్లోకఆం 0—6—0
6. అమరుకకావ్యము } ధ్రపద్యసహితము) 0—6—0

☞ అర్ధణాబిళ్ళ పంపిన మాకాట్యలాగు ఉచితముగ పంపబడును. జవాబుగోరువారు రిప్లయికార్డు వ్రాయవలయును.

మేనేజరు

ఆంధ్ర గ్రంథ రత్నాకరము.

(కృష్ణా జిల్లా) గుడివాడ.

ఆంధ్రగ్రంథ రత్నాకరము

గుడివాడ

ఆంధ్రసారస్వతమున కత్యావశ్యకములును అపూర్వములునుగు గ్రంథరత్నములఁ బ్రకటించి యథాశక్తి ఆంధ్రవాఙ్మయము నందలి కొఱఁత దీర్చుటయే ఈ గ్రంథమాల యొక్క ప్రధానోద్దేశ్యము. ఇందు సంవత్సరమునకు మూడునాలుగు గ్రంథరత్నములు వెలుఁవడును. ఇవిగాక కొన్ని అనుబంధ గ్రంథములుగూడ వెలువడును. ఎనిమిది అణాలు ప్రవేశరుసుము ఇచ్చి చందాదారులుగ చేరువారికి మేము ప్రకటించు గ్రంథములన్నియు రూపాయికి నాల్గుఅణాలు చొ॥ తగ్గించి ఈయబడును. అనుబంధములు కొనవలసిన నిర్బంధము లేదు కోరినచో అవికూడ తగ్గింపుధరలకే ఈయఁబడును చందాదారులు రత్నములను మాత్రము తప్పకకొనవలయును. మా గ్రంథమాలకు ఒకేమాఱుగ రు 116, 50, 25 రూపాయలు విరాళము లిచ్చువారి నామములు క్రమముగ రాజపోషకులు, ప్రధానపోషకులు, పోష కులు అను శీర్షికలక్రింద ప్రతిరత్నమందును ప్రకటింపఁబడును మా రత్నములన్నియు వారికి ఉచితముగ నొసఁగఁబడును. ఏజంటులకు మంచికమీషను ఈయఁబడును.

ఇందు వెలువడిన గ్రంథములు

౧వ రత్నము.

దుర్గాదాసు

ఇదినూతనముగ ఆంధ్రప్రపంచమున నవతరించిన యొక అత్యు త్తమనాటకము ఆధునికనాటక లేఖకులలో నగ్రగణ్యుఁడగు శ్రీ ద్వి జేంద్రలాల్ రాయల బంగాళీనాటకమున కిది తేటతెలుఁగున కనువాద ము. ద్విజేంద్రుఁడు నాటకకళావ్యాపనమునకై యవతరించిన మహాపు రుషుఁడుగాని సామాన్యుఁడుగాడు. అతని నాటకములలో పవిత్రత, ఔదార్యము, దేశభక్తి, స్వార్థత్యాగము, విశుద్ధహాస్యమును నిండియుం డును. అందు ఉన్మాదక శృంగార మేమాత్రము నుండదు. ప్లాటులో

నింక ద్విజేంద్రునిచే పెట్టినదిపేరు. ఇది ప్రఖ్యాతిజెందిన కలకత్తాథియేటరులలో ప్రదర్శింపఁబడినపుడు ప్రేక్షకులెల్లరు జయధ్వానములచే నాట్యశాలలను ప్రతిధ్వనింపజేసిరి. ఇట్టిసర్వాంగశోభితమగు నాటకము "నభూతో న భవిష్యతి." హిందూమహమ్మదీయుల నైకమత్యము నుద్బోధించు నిట్టిగ్రంథము నిదివర కెవ్వరును వ్రాయలేదు సినీమాలో ప్రదర్శింపఁబడి పెక్కుఆంధ్రుల హృదయముల కొల్లగొనినది ఈనాటకరాజమే ఈగాంధీయుగమందు ద్విజేంద్రుని గ్రంథముల ప్రచారమత్యావశ్యకము వెల రు 1-4-0 చందాదారులకు రు 1-0-0

౨వ రత్నము

కాళిదాసభవభూతులు

ఇదియు ద్విజేంద్రునిదే. సంస్కృతనాటక వాఙ్మయమున అగ్రస్థానము వహించిన ఇద్దఱు మహాకవుల యొక్క సర్వోత్తమ నాటకముల విమర్శనము. ఇది పేరునకు 'కాళిదాస భవభూతులు' గాని ఇందు ప్రాసంగికముగ ఇంగ్లీషు, జర్మను, ఫ్రెంచి, గ్రీకుభాషలలో ధురంధరులగు కవుల నాటకములు గూడ చక్కగ విమర్శింపఁబడినవి. నాటకకళ, కవిత్వకళ, పాత్రపోషణము, ప్లాటుమున్నగు నెన్నియో గంభీర విషయములు కడుహృద్యముగ చర్చింపఁబడినవి నాటకతత్త్వ మెఱుంగఁగోరువారి కింతకంటె నుత్తమగ్రంథము వేఱొకటిలేదు.

వెల రు 1—0—0. చందాదారులకు రు 0—12—0.

3వ రత్నము.

సాత్రాజితీ పరిణయము

బిల్వనాథీయము, ఆంధ్రమత్స్య పురాణము మున్నగు ననేక గ్రంథములు రచించిన శ్రీ అడవి సాంబశివరాయ కవిశిఖామణిచే రచింపఁబడిన ఐదాశ్వాసముల చక్కని ప్రబంధము.

వెల 12 అణాలు. చందాదార్లకు 9 అణాలు.

౪వ రత్నము

చంద్రగుప్త

మౌర్యసామ్రాజ్యస్థాపకుఁడగు చంద్రగుప్తుని చరిత్ర ఇంత మనోజ్ఞముగ నిదివఱ కెవ్వరును గవించలేదు విశ్వప్రేమ, దేశభక్తి పితృభక్తి మున్నగు మహోన్నతభావము లిందు కడు హృదయంగమముగ చూపింపబడినవి ఇందు ఛాయా, హెలీనాల అపూర్వచరిత్రము చదివిన రోమాంచితమగును చాణక్య, చంద్రగుప్త, మురా చంద్రకేతుల చరిత్రములు చక్కగ చిత్రింపఁబడినవి. ఇందు అమృత గుళికలంబోలు చక్కనిపద్యములును గీతికలును గలవు. ప్రదర్శన యోగ్యము. వెల 1—0—0. చందాదారులకు 12 అణాలు.

౫వ రత్నము.

రాణా ప్రతాపసింహ

మొగలుల యుచ్ఛిష్టమున గాసింపక మాతృదేశమునకై కఠోర దారిద్ర్యవ్రతము నవలంబించి మరణాంతమువఱకు తనప్రతిజ్ఞను పాలించిన రాణా ప్రతాపసింహుని యుజ్జ్వలచరిత్రము ఈనాటకమున మనోహరముగ చిత్రింపఁబడినది రాజపుత్రుల ప్రబోధమునకై తనజీవితము నర్పించిన జోషీ బాయి యొక్కయు శక్తసింహుఁడు, పృథ్వీరాజు, దౌలతున్నిసా, మేహరున్నిసా మున్నగు పాత్రలయొక్కయు చరిత్రములు నిందు చదివి తీరవలయును ఇంపగు వచనమును పద్యములును వీరరసమును వర్షింపును. (అచ్చునసున్నది)

వెల 1—4—0. చందాదారులకు రు 1—0—0.

౬వ రత్నము

భీష్మ

ఇది ద్విజేంద్రలాల్ రాయ్ యత్యుత్తమమగు పౌరాణిక నాటకము. ఇందు భీష్ముని బ్రహ్మచర్యము, పితృభక్తి, స్వార్థత్యాగము

మున్నగు గుణములు కడుమనోహరముగ చూపింపఁబడినవి. భీష్ముని చరిత్రమునింత యుజ్జ్వలముగనింతవఱకు నేనాట్యకారుఁడును చిత్రింపలేదు. కాశీరాజు పుత్రియగు అంబచరిత్రము అద్భుతముగ నుండును దాశరాజుప్రసంగము కడుపు చెక్కలుచేయును ఆంధ్రదేశమున పెక్కు నాట్యసమాజములవారు దీనిని ప్రదర్శించుటకు ప్రయత్నించుచున్నారు పద్యములు రసవంతములు

వెల రు 1—4—0 చందాదారులకు 1—0—0.

అనుబంధములు

౧వ అనుబంధము

అర్ధానుస్వార శకటరేఫచంద్రిక

ఎచ్చట అఱసున్న లుంచవలయునో ఎచ్చట శకటరేఫము వ్రాయవలయునో దీనివలన సుగమముగ తెలిసికొనవచ్చును స్కూలు విద్యార్థులకును తెలుగున వ్యాసములు వ్రాయువారికిని మిక్కిలి ఉపయోగకరము వెల 6 అణాలు చందాదారులకు 4 అణాలు

౨వ అనుబంధము

సాసూను వైద్యశాలలోని గాంధిమహాత్ముడు

మహాత్ముని పై భారతదేశీయులకేగాక విదేశీయులకుఁగూడ నెట్టి ప్రేమభావమున్నదియు వారి సాన్నిధ్యముచే సాసూను వైద్యశాల ఎట్లు ప్రేమవాతావరణముగ మారినదియు ఇందు చక్కగ వ్రాయఁబడెను

గ్రంథకర్త శ్రీమహాదేవదేశాయిగారు

వెల 1½ అణాలు చందాదారులకు 1 అణా

---

3 అనుబంధము

మయూరధ్వజ చరిత్రము

ఇదియొక చక్కనిహరికథ ఇందలిపద్యములును గేయములును చాలహృద్యములుగ నుండును.

వెల రు 0-8-0 చందాదారులకు వెల రు 0-6-0

శ్రీ

౪ వ అనుబంధము

మేవాడుపతనము

ఇది యొక యపూర్వనాటకము ఇందు కళ్యాణి, సత్యవతి, మానసియను పాత్రలచే క్రమముగ పతిభక్తి, దేశభక్తి, విశ్వప్రేమయను మహోన్నత భావములు హృద్యముగ నిరూపింపఁబడినవి. ఇదియును దుర్గాదాసువలె ప్రస్తుతకాలమునకు అనుగుణముగ నుండును నాటకశైలియు, గీతములును సరళముగను మనోహరముగ నుండును

వెల రు 1—4—0 చందాదార్లకు రు 1—0—0

---

౫ వ అనుబంధము

శుద్ధాంధ్రనిర్వచన శతకంఠరామాయణము

భాష అచ్చతెనుఁగైనను సులభమగు వాడుకశైలిలో నుండి చదువరులకందిని హృదయరంజకముగ నుండును 5 అణాలచీట్లు పంపు గ్రంథాలయముల కిది ఉచితముగ పంపఁబడును

వెల రు 1—4—0 చందాదార్లకు రు 1—0—0

మావద్ద విక్రయమునకుదొరకు ఇతరగ్రంథములు

హిందీ - తెలుఁగునిఘంటువు

లేఖకులు.—పండిత జంధ్యాల శివన్న శాస్త్రిగారు

స్వయముగా హిందీనేర్చుకొనువారికి ఇదియున్న ఇంక నే నిఘంటువును అక్కరలేదు దీనిమూలమున హిందీ గ్రంథములన్నియు సులభముగ అర్థముచేసికొనవచ్చును ఇందు ౨౧ వేలకుపైగా హిందీ ఉర్దూ ఫార్సీ శబ్దములకు అకారాదిక్రమముగ తెలుగుఅర్థము వ్రాయఁబడినది మఱియు ప్రతిశబ్దమునకును పుంలింగ స్త్రీలింగ విశేష్య విశేషణ అవ్యయాది భేదములు వ్రాయఁబడియున్నవి గ్లేజు కాగితములు, క్యాలికో బైండు వెల 2 రూపాయలు.

ఆంధ్ర హిందీనిఘంటువు

అకారాదిక్రమముగ తెలుగుమాట లన్నిటికిని హిందీ ఉర్దూ ప్రతిపదములు వ్రాయఁబడినవి హిందీలో వ్యాసరచనయు, గ్రంథ రచనయు, అనువాదమునుచేయు ఆంధ్రులకు దీనిఉపయోగము చెప్ప నలవికాదు. చక్కనిబైండు వెల 1 రూపాయి

హిందీ తెలుఁగువ్యాకరణము

హిందీప్రచారమునందు చిరకాలానుభవముగల పండిత శివన్న శాస్త్రిగారు దీనిని కడుసులభశైలిని వ్రాసిరి. హిందీనభ్యసించుఆంధ్రులకు సహజముగఁదోఁచు సందేహములు దీనిచే నివారింపఁబడును. ఇది సర్వహిందీవ్యాకరణముల యొక్క సారము. బహుకాల పరిశ్రమము యొక్క ఫలముఅని చెప్పవచ్చును దీని సహాయమున ఎట్టివారును సులభముగ హిందీ నభ్యసింపవచ్చును. వెల 14 అణాలు.

శ్రీమదాంధ్రరామాయణాద్భుతోత్తర కాండము	రు 1—4—0
జగన్నాథీయము (అపూర్వ ప్రబంధము)	0—8—0
శ్రీశైల హనుమచ్ఛతకము	0—1—0
బాలశతకము (స్త్రీనీతులు)	0—1—0
కన్యావిక్రయము	0—2—0
వరవిక్రయము	0—3—0
యోగసారము	0—4—0
పరమేశనుతి కదంబము	0—4—0
హరిస్తుతి కదంబము	0—2—0

చిరునామా:—

ఆంధ్రగ్రంథ రత్నాకరము,

గుడివాడ

కృష్ణాజిల్లా.

శ్రీ

బాలభారతీ గ్రంథనిలయము

చాగలమఱ్ఱి

కర్నూల్ (జిల్లా)—దత్తమండలము

స్థాపితము 1923

ఇందు వెలువడిన గ్రంథములు

(ప్రథమ రత్నము)

సువర్ణకేసరీ కృష్ణసేన (నవల)

కథాచమత్కృతి అద్భుతము ఇందు సందర్భానుసారముగా పెక్కు సాంఘిక విషయములు చర్చింపబడినవి వెయ్యేల చదువ మొదలిడిన అంత్యముగుదనుకును విడువరు

వెల చందాదారులకు	రు 0-12-0	పోస్టేజి వేరు
ఇతరులకు	1- 0-0	

ద్వితీయ రత్నము

కలియుగదర్పణము (నాటకము)

వృద్ధ వివాహములు, అతిబాల్యవివాహములు, కలియుగానర్థములనియు—యవ్వనకంటకములనియు—ప్రదర్శించుటకు "కలియుగదర్పణమే" దర్పణము.

వెల చందాదారులకు	రు 0-12-0	పోస్టేజి వేరు.
ఇతరులకు	1- 0-0	

తృతీయ రత్నము

మనోరమా విజయము (చరిత్రాత్మక నాటకము)

గ్రంథకర్త: గండ్లూరి నరసింహారావుగారు

రిటయిర్డు రివిన్యూయినస్పెక్టరు, జంబులమడుగు

వెల చందాదారులకు రు 0-12-0

ఇతరులకు 1- 0-0

ప్రియదర్శిని

చిత్రపట శోభితమును చరిత్రాత్మకమును నగు నవలా రాజము. మూగ్రంథకర్త: పాలపర్తి సూర్యనారాయణరావుగారు.

వెల చందాదారులకు రు 0-12-0 ఇతరులకు రు 1-0-0

గండికోట

ఒకపురాతన పట్టణముయొక్క చరిత్రము చక్కగ చిత్రింపఁబడినది. చందాదారుల కుచితము. ఇతరులకు ౨ అణాలు మాత్రమే.

ప్రేమ.

భక్తియోగాది బహుగ్రంథకర్తలగు శ్రీబాబూ అశ్వనీ కుమారదత్తు గారి బంగాళీ గ్రంథమునకు శ్రీమతి గుడిసేవ నాగమణిదేవిగారి తేటతెల్లమగు ఆంధ్రానువాదము. ఇందు ప్రేమను గూర్చి విపులముగ వ్రాయబడినది. వెల రు 0—6—0

ఆంధ్ర గ్రంథ రత్నాకరము, గుడివాడ.